# 1 భారతదేశ భౌగోళిక లక్షణాలు

భారత దేశ చరిత్రకు, భౌగోళిక పరిస్థితులకు అత్యంత సన్నిహిత సంబంధం ఉంది. ఒక దేశ చరిత్రను బాగా అర్థం చేసుకోవడానికి ఆ దేశ భౌగోళిక స్వరూపం గురించి తెలుసుకోవడం అవసరం. భారత దేశం అనే ఉపఖండం, ఐరోపా ఖండంలో రష్యాను తీసివేస్తే ఆ ఖండం ఎంత విస్తీర్ణం కలిగి ఉండునో అంత విస్తీర్ణం కలిగి ఉంది. ఇది ఎత్తైన పర్వత శ్రేణులు, పెద్ద పీఠభూములు, ప్రత్యేక మైదాన ప్రాంతాలు, ఇసుక ఎడారులు, పెద్ద నదులు, మెట్ట భూములు, సారవంతమైన నదీలోయలు మరియు అనేక రకాలైన అడవులను కలిగి ఉన్నది. అత్యధిక శీతల వాతావరణ పరిస్థితుల నుండి అత్యధిక ఉష్ణ వాతావరణ పరిస్థితుల వరకు అన్ని రకాల వాతావరణ పరిస్థితులు కలిగి ఉన్నది. దానివల్ల భారతదేశం అనేక ప్రాంతీయ విభాగలుగా విడిపోయి, ప్రతి ప్రాంతం ఒక ప్రత్యేకతను కలిగి ఉన్నది. సహజ హద్దులు ఈ దేశానికి ఉన్నాయి. ఉత్తరాన హిమాలయాలు, మూడువైపులా మూడు సముద్రాలు ఉండుట వల్ల ప్రత్యేక దేశంగా వృద్ధి చెంది, ప్రత్యేక సాంస్కృతిక మరియు రాజకీయ విభాగంగా అభివృద్ధి చెందింది. సహజ సిద్ధమైన సరిహద్దుల వలన కాని, విశాలంగా ఉండటంవల్ల కాని, భౌగోళిక పరిస్థితులకారణంగా గాని మాతృభూమి అనే భావం అందరిలో కలిగింది. కాని విశాల ప్రాంతం మరియు భౌగోళిక పరిస్థితుల కారణంగా ఐక్యత సాధించలేకపోయాం. అయినా సాంస్కృతిక ఐక్యత చాలా ప్రస్ఫుటంగా కన్పిస్తుంది. సాంస్కృతిక ఐక్యత వలన ఉమ్మడిభాష, వాఙ్మయం, మతాల వలన దేశం సామాజిక వృద్ధితో మనుగడ సాగిస్తున్నది. ఇట్టి కారణాల వల్ల మనం భిన్నత్వంలో ఏకత్వమనే కోణం నుండి భారతదేశంలో మనం అనేక అంశాల్ని అర్థం చేసుకోగలగుచున్నాం.

# 2 చరిత్ర పూర్వ సంస్కృతి

ఏ దేశ చరిత్ర అయినా లిఖిత పూర్వక ఆధారాలు లభ్యమగుటతో ప్రారంభమౌతుంది. లిఖిత పూర్వక ఆధారాలు లభించని కాలాన్ని చరిత్ర పూర్వ యుగం (PRE HISTORIC PERIOD ) అన్నారు. లిఖితాధారాలు లేనందువల్ల పురావస్తు త్రవ్వకాల్లో బయల్పడిన పరికరాలను బట్టి చరిత్ర పూర్వ యుగాన్ని గూర్చి తెలుసుకొనవచ్చును. పురావస్తు త్రవ్వకాల్లో లభించిన అనేక రకాల వస్తువులు, పరికరాల ద్వారా మానవుని గతాన్ని తెలుసుకొనే శాస్త్రాన్ని 'పురావస్తు శాస్త్రం' అంటారు. పురావస్తు శాస్త్రజ్ఞులు ఈ త్రవ్వకాలు జరిపి వాటి నుండి బయల్పడిన కట్టడాలు, శాసనాలు, నాణేల అధ్యయనంనుండి, పరికరాలను బట్టి ఆదిమ మానువుని చరిత్ర తెలుసుకోగల్గుతారు. భారతదేశంలో మానవుడు మొదట రాతి పరికరాలతో జంతువులను వేటాడి, ఆకలి తీర్చుకొని తరువాత తన జీవన విధానాన్ని మెరుగుపరచుకొనుటకు ఉపయోగించుకొన్నాడు. ఈ పరికరాలను వాడటం వల్లనే మానవుడు జంతు ప్రపంచం నుంచి వేరైనాడు. ప్రాచీన పరికరాలు అన్ని రాతితో చేయబడినందున ఈ యుగాన్ని రాతి యుగం అన్నారు.

ఆదిమ మానవుడు ఆహార సేకరణకు వేటగాడిగా ఉండి ఆ తర్వాతి కాలంలో ఆహారం ఉత్పత్తి చేసే స్థాయికి ఎదిగాడు. ఈ అభివృద్ధి కొన్ని వందల వేల సంవత్సరాల్లో వివిధ దశలలో జరిగింది. ఈ యుగంలో మానవుడు ఉపయోగించిన పరికరాలనుబట్టి ఈ రాతి యుగాన్ని ప్రాచీన శిలా యుగం, మధ్యశిలా యుగం, నవీన శిలా యుగం, తామ్ర శిలాయుగంగా విభజించారు.

# 3 హరప్పా నాగరికత - ప్రధాన లక్షణాలు

మీరు భారతీయ చారిత్రక పూర్వ సంస్కృతుల గురించి గత పాఠంలో చదువుకున్నారు. రాగి లేదా ఇత్తడి వస్తువులను ఉపయోగించిన ఈ సంస్కృతులు చాలా వరకు గ్రామీణమైనవి. అయితే రాతిని ఉపయోగించిన స్థలాలను పరిగణించినట్లయితే ఈ సంస్కృతి భారతదేశంలోని చాలా ప్రాంతాలకు విస్తరించిందని తెలుస్తోంది. వీరికి రాగిని తగరంలో కలిపి కంచు తయారుచేసే విధానం తెలియదు. అంతేకాక వీరికి 'లిపి' పై కూడా అవగాహన లేదు. అయితే ఈ వస్తువులను వాడిన సింధూనాగరికత ప్రధానంగా పట్టణ నాగరికత. రాగి కన్నా బలమైన, ఉపయోగకరమైన కంచు వస్తువులను ఉపయోగించారు. 'లిపి' పై అవగాహన కలిగిన ఈ నాగరికత భారతఖండంలోని పశ్చిమోత్తర భాగంలో విలసిల్లిన మొట్టమొదటి నాగరికతగా భావిస్తున్నారు.

భారతదేశంలోని శిలా–లోహ యుగ సంస్కృతుల కన్నా ఈ హరప్పా సింధూ నాగరికత చాలా ప్రాచీనమైనది. అయినప్పటికీ సాంకేతికంగా ఇతర విషయాలలో చాలా ప్రగతి దాయకమైనది. దీనినే హరప్పా నాగరికత అని కూడా అంటారు. క్రీ.శ.1921లో హరప్పా దగ్గర ఈ నాగరికతను కనుగొన్నందువల్ల దీనికి ఆ పేరు వచ్చింది. ఇది ప్రస్తుత పాకిస్తాన్‌లోని పంజాబ్ పశ్చిమ ప్రాంతంలో ఉంది.

హరప్పా ప్రజలు ప్రణాళికాబద్ధంగా నిర్మించిన నగరాలలో నివసిస్తూ 'లిపి' ని అభివృద్ధి చేశారు. అయితే నేటికి ఆ లిపిని చదవలేకపోతున్నారు. నిపుణులైన వృత్తి పనివారుగా ఉన్న హరప్పా ప్రజలు వ్యవసాయ రంగంలో కూడా ప్రగతి సాధించారు. ఇంకా వారు మెసపటోమియాలోను, పశ్చిమాసియాలోని మరికొన్ని దేశాలతో వాణిజ్య సంబంధాలను కల్గి ఉన్నారు. క్రీ.పూ. 2500 ప్రాంతంలో ఈజిప్ట్‌లోని నైలునది లోయ, యూఫ్రటీస్, టైగ్రీస్ పరీవాహక ప్రాంతం, చైనాలో హొయాంగ్ హో, మధ్యధరా, ఏజియన్ సీ పరీవాహక ప్రాంతాలతో పాటు సింధూ నది పరివాహక ప్రాంతం కూడా నాగరికతకు కేంద్రంగా అభివృద్ధి చెందింది.

# 4 హరప్పా నాగరికత - ప్రాముఖ్యత

హరప్పా నాగరికత ప్రధాన లక్షణాలను గత పాఠంలో చదువుకున్నారు. భారత సమాజంలోని అనేక ప్రాంతాలకు ఈ సంస్కృతి విస్తరించింది. ఈ నాగరికత క్రీ.పూ. 2,500 నుండి క్రీ.పూ 1750 వరకు పరిఢవిల్లింది. రాజస్థాన్‌లోని కాళీబంగన్, బెలుచిస్తాన్ ప్రాంతాల్లో ఈ స్థావరాలు బయల్పడ్డాయి.

ప్రాచీన భారతదేశ ప్రజలపై, జీవితంపై హరప్పా సంస్కృతి చెరగని ముద్ర వేసింది. ఈ నాటికి కూడా మత సంబంధ కార్యక్రమాలలో ఇతర సంప్రదాయాలపై హరప్పా సంస్కృతి ప్రభావాన్ని మనం చూడవచ్చు. ఈ పాఠ్యాంశంలో మనం హరప్పా సంస్కృతి ప్రాముఖ్యత, అది అందించిన సేవలను గురించి చదువుకుంటాం.

**1. హరప్పా నాగరికత ప్రాముఖ్యత గురించి వ్యాసం రాయుము?**

**లేదా**

**హరప్పా మతం హరప్పా నాగరికత అనంతరకాలంలో మత విశ్వాసాలకు, భావాలకు ఎట్లు దోహదంచేసింది?**

జవాబు – హరప్పా నాగరికతను మూల భారతీయ నాగరికత అని పిలుస్తారు. హిందూ సంస్కృతి వారసత్వ లక్షణాలు అనేకం హరప్పా సంస్కృతి నుండి పరంపరగా అంది పుచ్చుకొన్నవేకాకుండా గమనించదగ్గ విషయం త్రిమూర్తులలో ఒకరైన ఈశ్వరుని పూర్వరూపం పశుపతి పేరుతో హరప్పా నాగరికత కాలంలో పూజలందుకొన్నాడు. హిందూ దేవతలకు బంతువు వాహనంగా కలిగే ఉండే సాంప్రదాయ హరప్పా నాగరికత వారసత్వమే.

హరప్పా ప్రజలు పూజించిన మహిమగల లింగాన్ని హిందువులు శివలింగపూజ రూపంలో కొనసాగించారు. పునరుత్పత్తి మహిమగల దేవతగా భూమిని పూజించడం. అమ్మతల్లిని గ్రామదేవత రూపంలో గ్రామాలలో పూజించడం వంటి హరప్పా సంస్కృతి సాంప్రదాయాలు హిందూ సమాజంలో కొనసాగుతున్నాయి.

హరప్పా నాగరికత కాలంలో రావిచెట్టు కొమ్మల మధ్య ఉన్న దేవుడి చిత్రాన్ని పూజించేవారు. తూనికలకు సంబంధించిన బరువులలో 16 సంఖ్యతో కూడిన భాగాలను ఉపయోగించారు.

16. అణాలు ఒక రూపాయిగా లెక్కించడం నేటిక వాడుకలో ఉన్నది. హరప్పా ప్రజలు ఉపయోగించిన ఇత్తడి, కంచు పాత్రలనే దావాలయాలలో, ఇళ్ళలో విరివిగా వాడటాన్ని మనం గమనిస్తాము. ధాన్యం నిల్వ చేసుకొనే ప్రక్రియను హిందూసమాజనికి హరప్పా ప్రజలు అందించారు. హరప్పా నాగరికత యొక్క వ్యవసాయ ఆర్థికవ్యవస్థ నేటి సమాజం ఉనికి మూలాధారంగా ఉండటమన్నది ఆ నాగరికత యొక్క ప్రాధాన్యతను చాటుచున్నది.

**3. పశ్చిమాసియా నాగరికతలకంటే హరప్పానాగరికత ఎట్లు భిన్నమైనది? ఇది స్వదేశీయమైనదేనా?**

జవాబు – మెసపటోమియన్లకు సింధూనాగరికతతో క్రీపూ. 2350 నుండి వాణిజ్య సంబంధాలుండేవి. పశ్చిమాసియాలోని నాగరికతలతో సరిపోల్చినపుడు హరప్పా నాగరికతలో ప్రత్యేకతలు స్పష్టంగా కనిపిస్తాయి. సాంకేతికంగా హరప్పా ప్రత్యేక ప్రతిపత్తిగల అభివృద్ధిచెందిన నాగరికత. మెసపటోమియన్లు అడ్డదిడ్డంగా ప్రణాళికారహితంగా పట్టణాలు నిర్మించుకొన్నారు. హరప్పా ప్రజలు దీర్ఘచతురస్రాకారం లేదా గ్రిడ్ పద్ధతిలో ఇళ్ళు నిర్మించుకొన్నారు.

పశ్చిమాసియా నాగరికతలలో మురుగునీటి పారుదల వ్యవస్థలేదు. హరప్పా పట్టణాలలో రహదారుల ప్రక్కన మురుగునీటి పారుదల వ్యవస్థ అభివృద్ధి చేశారు. నిర్మాణాలలో కాల్చిన ఇటుకలు వాడటంలో హరప్పా ప్రజలు కనబరచిన నైపుణ్యం పశ్చిమాసియా నిర్మాణాలలో కనబడదు. కుండలు, ముద్రికలు తయారీలో హరప్పా ప్రజలు పశ్చిమాసియా నాగరికత ప్రజలకంటే భిన్నమైన శైలిని ఉపయోగించారు. ఈజిప్టు, మెసపటోమియా ప్రజల లిపికంటే భిన్నమైన బొమ్మలలిపిని హరప్పా ప్రజలు కనుగొన్నారు.

హరప్పా నాగరికత దాదాపు ఒక మిలియన్ కిలోమీటర్లపైగా విస్తరించి వుంది. ఈజిప్టు, మెసపటోమియా నాగరికతలు రెండింటిని కలిపినా ఇంత విస్తీర్ణం లేదు. హరప్పా నాగరికత మీద గల ప్రపంచ నాగరికతల ప్రభావం దాని ప్రత్యేక ప్రతిపత్తిని భంగపరచలేదు. హరప్పా నాగరికత స్వదేశీయమయిన నాగరికత అని నిర్ధారించవచ్చును.

**4. వైదిక సంస్కృతికంటే హరప్పా సంస్కృతి మిన్న రెండు కారణాలు తెలపండి?**

జవాబు – వైదిక సంస్కృతితో పోల్చినట్లయితే హరప్పాసంస్కృతి ఆధునికమైనది. ఋగ్వేద ఆర్యులు గ్రామీణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రాధాన్యతనిచ్చారు. హరప్పా ప్రజలు వ్యవసాయ వ్యాపార ఆర్థిక వ్యవస్థ ప్రాతిపదికగా గల నగరాలలో నివసించేవారు. తొలి వేదకాల ఆర్యులకు ఇతర ప్రాంతాలతో ఎటువంటి సంస్కృతి వ్యాపార సంబంధాలుండేవి కావు. హరప్పా ప్రజలకు సుమేర్, మెసపటోమియా వంటి నాగరికతప్రజలతో వ్యాపార సంబంధాలుండేవి. కావున హరప్పా సంస్కృతి వైదిక సంస్కృతికంటే గొప్పది అని పేర్కొనవచ్చును.

**ఈ క్రింది వాటి జవాబులు వ్రాయుము**

**ఎ) మెలుహా ఎక్కడ ఉంది?**

జ. సింధు పరివాహక ప్రాతం

**బి) హరప్పా కాలంలో సాధారణంగా ఉపయోగించే తూనిక ఏది?**

జ. 16 సంఖ్య మరియు దాని గుణింతాలతో కూడుకొన్న తూనిక

**సి) హరప్పా ప్రజలకు తెలియని లోహమేది?**

జ. ఇనుము

**డి) హరప్పా సంస్కృతి ఏ సంవత్సరంలో పతనమైనదని సాధారణంగా చెబుతారు?**

జ. క్రీపూ. 1750

## ఒక్క మార్కు ప్రశ్నలు

**1. హరప్పా కాలం నుండి నేటి వరకు ప్రజల చేత భక్తి శ్రద్ధలతో కొలవబడుచున్న చెట్లు**

జ. రావి చెట్టు / పీపల్

**2. హరప్పా ముద్రలపై కనబడే ఏ జంతువును నేటికి హిందువులు పవిత్రంగా కొలుస్తారు?**

జ. నంది – ఆబోతు

**3. హరప్పా ప్రజల ఇష్టదైవం?**

జ. అమ్మతల్లి / భూమాత

**4. హరప్పా ప్రజలు ఎచట జీవించేవారు?**

జ. పట్టణాలు

**5. ఋగ్వేద ఆర్యులు ఎచట జీవించేవారు?**

జ. గ్రామాలు

**6. హరప్పా పట్టణ నిర్మాణ రూపకల్పన ...................... పద్దతిలో ఉండగా మెసపటోమియా పట్టణాలు అడ్డదిడ్డంగా క్రమపద్దతి లేకుండా పెరుగుదల కలిగి ఉన్నాయి.**

జ. క్రమ

**7. అద్భుతమైన హరప్పా మురుగుపారుదల వ్యవస్థను ...................... మురుగుపారుదల వ్యవస్థతో పోల్చవచ్చు**

జ. నోసాస్‌లోని క్రీట్

**8. హరప్పా లిపి ...................... స్వభావం కలది.**

జ. బొమ్మల

**9. ప్రాచీన మెసపటోమియా రికార్డులు ...................... సంబంధాలు కలిగి ఉన్నట్లు తెలుపుతున్నాయి**

జ. మెలుహాతో

# 5 ఋగ్వేద యుగం

క్రిందటి పాఠంలో అభివృద్ధిచెందిన హరప్పా సంస్కృతి గురించి చదువుకున్నారు. హరప్పా వాసులు రాగితో తయారుచేసిన పనిముట్ల సహాయంతో అభివృద్ధిచేసుకొన్నారు. అంతేకాక, ఎన్నో రకాలైన చేతి పనులుచేసుకొనేవారు. అదనపు ఉత్పత్తికై దగ్గరలో ఉన్న మొహంజదారో మరియు ఈజిప్టు దేశాలతో వర్తక వ్యాపారాలు కొనసాగించారు. చక్కటి ప్రణాళికాబద్ధమైన పట్టణాల అభివృద్ధి హరప్పా సంస్కృతికి ప్రధాన లక్షణం. ప్రస్తుత పాఠంలో సుమారు క్రీ.పూ.1500 సంవత్సరాల కాలంలో ఆర్యులు భారతదేశానికి బయట నుండి చిన్న చిన్న గుంపులుగా వచ్చినట్లు చదువుతున్నారు. ఇది వరకు మనం చదువుకున్నట్లుగా భారతదేశానికి ఉత్తరాన సరిహద్దులుగా ఎత్తైన హిమాలయ పర్వతశ్రేణులు, అలాగే ఎన్నో కనుమలు ఉన్నాయి. అయినప్పటికీ ప్రాచీన కాలం నుండి బయటి దేశాల నుండి ఎంతోమంది ఈ కనుమల ద్వారా మన దేశంలోకి అడుగిడినారు. ఆర్యులు కూడా ఈ కనుమల ద్వారా మన దేశానికి వచ్చినట్లు ప్రతీక. మొదట వీరు పంజాబ్ ప్రాంతంలోని సప్త సింధూలోయ లేదా ఏడు నదుల సంగమ ప్రాంతంలో నివసించినట్లు తెలుస్తుంది.

క్రీ.పూ. 1500 నుండి 1000 సంవత్సరాల మధ్యకాలంలో ఉన్న తొలి ఆర్యుల జీవన విధానం ఋగ్వేదం ద్వారా తెలుస్తుంది. ఈ ఋగ్వేదం అనే గ్రంథం ఒక ప్రాచీన గ్రంథం. ఇందులో ఉన్న శ్లోక సమూహాలు ఎన్నో శతాబ్దాలవి. ఆనాటి కాలంలో ఉన్న పూజారి కుటుంబీకులు దైవారాధనలో, పూజా సమయంలో చెప్పుకొనే శ్లోకాలు ఉన్నాయి. ఋగ్వేద ఆర్యులు సంచార జీవితాన్ని సాగించటంవల్ల వీరికి సంబంధించిన పురావస్తు ఆధారాలు లభించలేదు.

# 6 మలి వేదకాలం

క్రిందటి పాఠంలో ప్రాచీన భారతదేశ చరిత్రలో క్రీ.పూ. 1500 నుండి 1000 వ సంవత్సరం కాలం నాటి ఋగ్వేద యుగంతో ఒక నూతన శకం ఆరంభమైనదని చదువుకున్నారు. దక్షిణ రష్యా మరియు మధ్య ఆసియా నుండి చిన్న చిన్న గుంపులుగా భారతదేశానికి ఆర్యుల రాక ఈ యుగపు ప్రత్యేకత. వారి పాలన గణరాజ్యాల ఆధారితం. సమాజంలో కులాల వర్గీకరణ ఇంకా జరగలేదు. ఋగ్వేద కాలంలో మతం సరళంగాను, ప్రకృతి శక్తులపై ఆధారపడి ఉండేది.

ఆర్యుల ప్రాబల్యం క్రమ క్రమంగా భారతదేశ ఉపఖండంలోకి విస్తరించబడింది. క్రీ.పూ. 1000–600 మధ్యకాలాన్ని మలి వేదకాలంగా పేర్కొన్నారు. ఈ కాలంలో ఆర్థిక, పరిపాలన, మతం మరియు సామాజికాభివృద్ధి మొదలైన రంగాల్లో మనం ఋగ్వేద, మలివేదానికి సంబంధించిన కొన్ని పోలికలను గమనించవచ్చు.

# 7 వేదాల ప్రాముఖ్యత

ఇంతకు ముందు పాఠంలో వైదిక ఆర్యుల సామాజిక ఆర్థిక జీవన విధానంలో సంభవించిన ముఖ్య మార్పులను గురించి చదివాం. పశుపోషణాధారిత ఆర్థిక వ్యవస్థ స్థానంలో వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ, చేతి వృత్తులు, కళలు చోటుచేసుకున్నాయి. తెగల వ్యవస్థ చిన్నాభిన్నమై దాని స్థానంలో వర్ణ వ్యవస్థ పుట్టుకొచ్చింది. అనేక సువిశాల రాజరిక రాజ్యాలు ఆవిర్భవించనవి. ఆర్థికాభివృద్ధి వలన సమాజంలోని ఒక వర్గం, తమ కాలాన్ని, విజ్ఞాన, తాత్త్విక విషయాలను తెలుసుకోవటానికి వీలు కలిగింది.

ఈ పాఠంలో, ఈ యుగంలో వెలువడిన వాఙ్మయ గ్రంథాల గురించి చదువుతాం. వేదవాఙ్మయం కేవలం మౌఖికమైనది. ఇవి తరతరాలుగా గురువుల నుండి శిష్యులకు సంక్రమిస్తూ వచ్చాయి. లిపి ఈ యుగంలో లేదు. అందువల్ల ఇవి గ్రంథ రూపం దాల్చటానికి చాలాకాలం పట్టింది. తొలి రచనలు, సూక్తులు (ప్రార్థనా గీతాలు, మంత్రాలు)గా నుండుట వల్ల వీనిని 'సంహితలు' గా పిలిచారు. అవి రుక్ సంహిత, యజు స్సంహిత, సామ సంహిత, అధర్వణ సంహితలు.

వేదవాఙ్మయం మత పరమైన క్రతువులు, వేదాంత చర్చలనే గాక నాటి సామాజిక వ్యవస్థలో సంభవించిన వర్ణము, వర్ణాశ్రమ ధర్మములను సైతం వివరించింది. ఈ పాఠంలో మనం వేద వాఙ్మయ వృద్ధి, సామాజిక వ్యవస్థలు, మత విశ్వాసాలు మున్నగు వాటి గురించి తెలుసుకుంటాం.

### 1. వేద సాహిత్య ప్రాముఖ్యత గురించి వ్యాసం రాయుము?

జవాబు – వేద వాఙ్మయాన్ని సంహితలు అని అంటారు. ఆర్యులు సంకలనం చేసిన నాలుగు వేదాలలో మొదటిది ఋక్ సంహిత. యజర్ సంహిత, సామసంహిత, ఆధర్వ సంహితలు తరువాత స్థానంలో నిలుస్తున్నవి.

10 మండలాలు కలిగిన ఋక్ సంహితలో నాటి ప్రజల భౌతిక కోర్కెల గురించి వివరాలున్నాయి. ఆహారం, పశువులు, గుర్రాల సంపద పెంచమని యుద్దాలలో విజయాలు కలిగించమని, బిడ్డ ఆయురారోగ్యాలు కాపాడమని వీరు ఇంద్ర, వరుణ, సూర్యదేవతలను ప్రార్థించేవారు.

**ఋక్ సంహిత**

ఋక్సంహిత వలన తొలి ఆర్యుల రాజకీయ, ఆర్థిక, మత, సామాజిక విషయాలు తెలియుచున్నవి.

**సామసంహిత**

మలివేద కాలానికి చెందిన సామసంహితలో యజ్ఞ నిర్వహణకు సంబంధించిన ప్రార్థనా గీతాలున్నాయి సామ

సంహిత ప్రార్థనాగీతాలు శ్రావ్యంగా గానం చేయటం వలన మత్రశక్తిగల తన్మయ అనుభూతిని పొందేవారు.

**యుజుసంహిత**

యుజు సంహితలో క్లయుజసంహిత, కృష్ణయుజ సంహిత అను రెండు భాగాలున్నాయి. ఈ రెండింటిలో యజ్ఞాలకు సంబంధించిన చర్చలు ఉంటాయి.

**అధర్వణ సంహిత**

అధర్వణసంహిత మంత్రాలు, తంత్రాలు, యంత్రాలు కూడుకొని ఉంటుంది. వీటిని రోగనివారణకు, ప్రియుల ప్రేమను పొందడానికి సాధనాలుగా ఉపయోగించేవారు. వైదిక ప్రజలు స్థానికులతో సంబంధాలు ఏర్పరచుకొనడం వలన ఈ అనార్య మంత్ర తంత్ర భావాలు వారిలో కూడా ప్రవేశించాయి.

**బ్రాహ్మణులు**

వచన రూపంలోగల నాలుగు వేదాల వ్యాఖ్యాన సమాహారమే బ్రాహ్మణములు. ఐతరేయ, జైమినీయ, శతపథ, తైత్తరీయ మొదలగునవి బ్రాహ్మణాలలో ముఖ్యమయినవి.

**అరణ్యకములు**

తాత్విక, తపోచర్చ, క్రతుచర్చలతో కూడుకొన్నవే అరణ్య క్రమలు. వానప్రస్థాశ్రమంలో అరణ్యాలలో ఈ చర్చలు జరిగాయి.

**ఉపనిషత్తులు**

ఉపనిషత్తులనే వేదాంతములు అని అంటారు. ఇందులో గురు శిష్యుల మధ్య జరిగిన తాత్కాలిక చర్చలు ఉంటాయి. బృహదారణ్యక, ఛాందోగ్య, ఐతరేయ, ముండక, కౌషీతకి మొదలగునవి ఉపనిషత్తులలో ముఖ్యమైనవి. మహాదాస, ఐతరేయ, యాజ్ఞవల్క్య, సత్యకామ, శాండిల్య మొదలగువారి వేదాంత చర్చలు ఇందులో పొందుపరచబడినవి. ఇవి భారత తత్త్వ శాస్త్రానికి మూలాధారాలు. ఇవి మనకు ప్రముఖ వారసత్వం.

## 2. వైదిక పురుషార్థ భావన ఎట్టిది?

జవాబు – హిందూ ధర్మానికి మూలాధారం వేదాలలోని పురుషాధిక్య సమాజం. వ్యక్తి నడవడికకు సంబంధించిన నీతి, నియమాల సమహారమే చతుర్విద పురుషార్దాలు. పురుషార్థాలు నాల్గు. అవి.

1. ధర్మ: అనగా సరైన నడవడిక కలగి ఉండటం
2. అర్థ: జీవనోపాధిని సమకూర్చే ఆర్థిక వనరులు
3. కామ: అన్ని రకాల కోర్కెలు
4. మోక్ష: చలిత పరమార్థం

వీటిని ఆచరించడం వలన మానవుడు ప్రాపంచిక సుఖాలను అనుభవిస్తూనే మోక్షాన్ని పొందవచ్చు. ధర్మ సూత్రాలకు కట్టుబడి అర్థ, కామ పురుషార్దాలు ఆచరింపజేసి సామాజిక పరిరక్షణను కాపాడాలని వైదిక పురుషార్థకర్తలు భావించారు.

### 3. ఆశ్రమ ధర్మ వ్యవస్థను వర్ణించండి?

జవాబు– పురుషార్థాలను ఆచరణలో పెట్టడానికి ఋషులు వ్యక్తి జీవితాన్ని చతుశ్రమ ధర్మములుగా విభజించారు. బ్రహ్మచర్యము, గృహస్థాశ్రమము, వానప్రస్థాశ్రమము, సన్యాసాశ్రమము అనునవి శతురాశ్రమ ధర్మాలు.

**బ్రహ్మచర్యం** – ఆశ్రమంలో వ్యక్తి ఉపనయన సంస్కారనంతర గురువుకు సేవలు చేస్తూ విద్యను అభ్యసిస్తాడు. ఈ దశలో వ్యక్తి భాధ్యతాయుతమైన కుటుంబీకుని లక్షణాలు అలవర్చుకొంటాడు.

**గృహస్థాశ్రమము** – ఈ దశలో వివాహం చేసుకోవడం, జీవనోపాధిని సమకూర్చుకోవడం, కుటుంబం, సమాజం పట్ల విధులు నిర్వహించడం వంటి కర్తవ్యాలు వ్యక్తి నిర్వహిస్తాడు. అనగా ఈ దశలో అర్ధ, కామ, పురుషార్ధ విధులను వ్యక్తి నిర్వహిస్తాడు.

**వానప్రస్థాశ్రమము** – ఈ దశలో వ్యక్తి ప్రాపంచిక సుఖాలను సంసారాన్ని వదిలి అరణ్యాలకు వెళుతాడు. ఇచట చర్మవస్త్రాలను ధరించి, పండ్లు కూరగాయలు భుజిస్తూ నియమబద్ధమైన ధ్యాన జీవితాన్ని గడుపుతాడు.

**సన్యాసాశ్రమము** – ఈ దశలో వ్యక్తి ప్రాపంచిక సంబంధాలు వదలి సన్యాసిగా మారుతాడు. మరణానంతరం మోక్షం పొందుతాడు. చతురాశ్రమ ధర్మాలు వ్యక్తి మోక్షానికి సోపానాలు వంటివి.

### 4. వేదకాలంలో వర్ణవ్యవస్థ వృద్ధి చెందిన వైనమెట్టిది?

జవాబు – ఋగ్వేదకాలంలో వర్ణము ఆధారంగా ఆర్యులు, ఆర్యేతరులు అను రెండు వర్గాలు ఏర్పాడ్డాయి. సారవంతమైన తూర్పు భారతదేశం వైపు కదలివెళ్ళిన ఆర్యులు వంశపారంపర్య వృత్తులు అవలభించేవారు. స్థానికులైన ఆర్యేతరుల నుండి తమ ప్రత్యేకతను కాపాడుకోవడానికి ఆర్యులు తమ వర్గానికి చెందిన వారినే వివాహమాడారు. వర్ణాంతర సహపంక్తి భోజనాలను నిషేదించారు. మలి వేద కాలంలో వంశపార్యంపరమైన వృత్తులు ఆధారంగా చాతుర్వర్ణవ్యవస్థ ఏర్పడింది. సమాజం సక్రమంగా నడవడానికి నాలుగు వర్ణాలకు విడివిడిగా కొన్ని విధులు నిర్దేశింపబడినవి. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య శూద్ర అనునవి నాలుగు వర్ణాలు.

**బ్రాహ్మణుల విధులు** – వేదాధ్యయనం, బోధన, యజ్ఞ యాగాది క్రతువుల నిర్వహణ లేదా పౌరోహిత్యం వీరివిధులు. వీరు ధర్మాన్ని ఆచరిస్తూ దానాలు, దక్షిణలు స్వీకరించేవారు. వారికి సమాజంలో ఉన్నత స్థానం ఉంటుంది.

**క్షత్రియ విధులు** – క్షత్రియులు యజ్ఞయాగాది క్రతువులు నిర్వహించి బ్రాహ్మణులకు దానధర్మాలు చేసేవారు.

**వైశ్యుల విధులు** – పశుపోషణ, వ్యవసాయం, వర్తక వ్యాపారాలు చేయడం వీరి విధి. వీరి ఆర్ధిక కార్యకలాపాలలో మానవవనురల అవసరం కనుక వీరు శూద్రులతో సంబంధాలు కలిగి ఉండేవారు. అందువలన సమాజంలో వీరికి బ్రాహ్మణ క్షత్రియుల కంటే తక్కువ స్థానం పొందారు.

**శూద్రులు విధులు** – వ్యవసాయం, పశుపోషణ, సేవలు చేయడం వీరి విధులు, వీరు సమాజంలో అట్టడుగు స్థాయికి

చెందినవారు. వేదకాలం నాటి ఆర్థిక పరిణామాల కారణంగా వర్ణవ్యవస్థ ఏర్పడింది. సమాజంలో పరస్పర సహకారం, పరస్పర ఆధారం, శాంతియుత సహజీవనం పెంపొందించడానికి ఏర్పడిన వర్ణవ్యవస్థ, తరువాత కాలంలో అనేక దూరాచారాలు, అంటరానితనం ఏర్పడటానికి కారణమైనది.

**5. షడ్దర్శనాలపై లఘు వ్యాఖ్య రాయండి?**

జవాబు – మోక్ష మార్గాన్ని తెలియజేయుటకు ఉపనిషత్తుల నుండి స్వీకరించిన వివిధ సిద్ధాంతాలను షడ్దర్శనాలు అని అంటారు. న్యాయ, వైశేషిక, సాంఖ్య, యోగ, మీమాంస, వేదాంత అనునవి షడ్దర్శనాలు. మనిషి గత జన్మలో చేసిన పాప, పుణ్యాలే మరుజన్మను నిర్దేసిస్తాయి.

ఈ జన్మలో పుణ్యకార్యాలు చేయడం వలన మనిషి మరు జన్మలో ఉన్నత సామాజిక హోదా కలిగిన జన్మను పొందుతాడు. మనిషి షడ్దర్శనాల ద్వారా పుణ్యకార్యాలు లేదా మంచి పనులు చేయడానికి మార్గాలు తెలుసుకొని మోక్షానికి అర్హత సంపాదిస్తాడు. పునర్జన్మ లేకుండా చేసుకోవడమే మోక్షము.

**1. యంత్రములు అనగానేమి?**

జ:– సూక్తులు లేక శ్లోకాలు

**2. యుజుసంహితలోని రెండు భాగాలు ఏవి?**

జ:– శుక్ల యుజుర్వేద మరియు కృష్ణయజుర్వేద

**3. వేదాంత తాత్త్వికుల పేర్లు మూడు వ్రాయుము?**

జ:– ఐతరేయ, యాజ్ఞవల్క్య, శాండిల్య

**4. వేదాలపై బ్రాహ్మణములు ..........................**

జ:– వ్యాఖ్యానాలు

**5. వేద వాఙ్మయంలో ధర్మమనగా ఏమని చెప్పబడింది?**

జ:– సమాజంలో వ్యక్తి యొక్క ప్రవర్తన తననడవడికను నిర్దేశించే నీతి నియమావళి.

**6. చతుర్విధ పురుషార్థాలేవి?**

జ:– ధర్మ, అర్థ, కామ, మోక్ష

**7. గృహస్థాశ్రమ ధర్మ ప్రాముఖ్యం ఏమి?**

జ:– వివాహం, సంతానం, కుటుంబం, సమాజం పట్ల మానవునికున్న బాధ్యతలను తెలుపును.

**8. వర్త అనగానేమి?**

జ:– పశుపోషణ, వ్యాపారం, వ్యవసాయం

**9. 'మాయ' అనగానేమి?**

జ:– ఆత్మపరమాత్మల యొక్క మాయా ప్రపంచం

**10. పునర్జన్మ సిద్ధాంతాన్ని ఏమంటారు?**

జ:– ఆత్మ మరొక శరీరంలో ప్రవేశించుట (కర్మసిద్ధాంతం)

**11. షడ్దర్శనాల పేర్లు రాయండి?**

జ:– న్యాయ, వైశేషిక, సాంఖ్య, యోగ, మీమాంస, వేదాంతం

**12. జతపరచండి**

| | | |
|---|---|---|
| సంహిత | – | సూక్తుల సంకలనం |
| అరణ్యకాలు | – | ఆటవిక గ్రంధాలు |
| ధర్మ | – | నీతి నియమావళి |
| మోక్ష | – | ముక్తి |
| ఆత్మ | – | వ్యక్తిగతం |

# 8 జైన, బౌద్ధ మతాలు

మనం ఇప్పటివరకు వైదిక మత సాంప్రదాయాలు, సమాజంలో తీసుకొచ్చిన సంక్లిష్టత గురించి చదువుకున్నాం. మోక్ష సాధనలో జంతుబలుల అవసరాన్ని వైదిక మతం నొక్కి చెప్పింది. ఈ కాలంలో మత వ్యవహారాల్లో ఈ జంతుబలుల ప్రాముఖ్యత అధికంగా ఉంది. అదేవిధంగా కులవ్యవస్థ కూడా బ్రాహ్మణులకు సమాజంలో అత్యున్నత స్థానాన్ని కల్పించింది. ఇది సమాజంలో 'పెద్ద' చిన్న కులాలుగా విడిపోవడానికి దారితీసింది.

వైదిక యుగ చివరి దశలో ఖరీదైన మత సాంప్రదాయాలకు జంతుబలులకు నిరసనగా ప్రజలలో తీవ్ర నిరసన వ్యక్తమైంది. అంతేకాకుండా వారు కులవ్యవస్థను, బ్రాహ్మణుల ఆధిక్యాన్ని కూడా నిరసించారు. మత సంస్కరణలకు ఇదే సరైన సమయమని కూడా వారు భావించారు. దాంతో క్రీ.పూ 6వశతాబ్దంలో వైదిక మత సంప్రదాయాలకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు ప్రారంభమయ్యాయి. జైన, బౌద్ధ మతాల పుట్టుక కూడా ఇలాంటిదే. ఈ రెండు మతాలు కూడా ఖరీదైన మత వ్యవహారాలను నిరసిస్తూ సమాజంలో సోదర భావాన్ని పెంపొందించడానికి కృషి చేసాయి. అవి ప్రజలు ఎదుర్కొంటున్న ఈ విభేదాలకు కారణాలను విశ్లేషిస్తూ పరిష్కారాలను సూచించడం వల్ల త్వరలోనే అవి ప్రజాభిమానాన్ని పొందగలిగాయి. ఆ మతాలు బోధించిన అహింస సిద్ధాంతం అత్యధిక ప్రజానీకాన్ని ఆకర్షించింది. అంతేకాకుండా దేశంలోని వివిధ ప్రాంతాలతో పాటు ఇతర దేశాలతో కూడా సాంస్కృతిక సంబంధాల బలపడటానికి ఈ మతాలు దోహదపడ్డాయి.

వివిధ ప్రాంతాలలో లభించిన జైన, బౌద్ధ మతాలకు సంబంధించిన ధార్మిక గ్రంథాలు, కట్టడాలు, నిర్మాణాలు అవశేషాల ద్వారా జైన బౌద్ధ మత చరిత్రను పునర్నిర్మించడం సాధ్యమవుతుంది.

జైన మత సాహిత్యంలో ప్రధానంగా అంగాలు, ఉపాంగాలు, ప్రకరణాలు, ఛేద సూత్ర, మూల సూత్ర వంటివి ఉన్నాయి. అదే విధంగా జైన దేవాలయాల్లో రాజ్‌గార్, మధుర, శ్రావణబెల్గొలా, మౌంట్ అబూ, ఒరిస్సాలోని ఎలిఫెంట్ గుహలు, ఉదయగిరిలో లయన్‌కేవ్‌లు జైన వాస్తుకళకు నిదర్శనంగా ఉన్నాయి.

ఇక బౌద్ధ మత సాహిత్యంలో త్రి పీఠికలు – వినయ పీఠిక, సూత్రపీఠిక అభిదమ్మ పీఠిక జాతక కథలు ప్రధానంగా ఉన్నాయి. ఇందులో జాతక కథలు బుద్ధుడి పూర్వజన్మ వృత్తాంతాలను తెలియజేస్తున్నాయి. బౌద్ధ మత వివరాలు అందిస్తున్న సాంచి, బర్హాట్, అమరావతితో పాటు విదేశాలలో ఉన్న కట్టడాలు ఆనాటి వాస్తు నిర్మాణ శైలి, శిల్ప, చిత్రలేఖనాల గురించిన ఆధారాలుగా ఉన్నాయి.

గుప్తుల కాలంలో ఫాహియన్, హర్షవర్ధనుని కాలంలో హ్యూయన్‌త్సాంగ్ భారతదేశానికి వచ్చిన చైనా యాత్రికులు. వీరు లోయ రచనలలో ఆనాటి సమకాలినాంశాలను, మత వ్యవహారాలను చర్చించారు.

# 9 జైన, బౌద్ధ మత సేవలు

మత సంస్కరణోద్యమాలుగా ప్రారంభమైన జైన బౌద్ధ మతాల గురించి గత పాఠంలో చదువుకున్నారు. వేదాల ఆధిక్యతను, ఆడంబరంతో కూడిన కర్మకాండలను, వర్ణవ్యవస్థను అవి వ్యతిరేకించాయి. ప్రజల దైనందిన జీవితంలో ఇవి అనేక మార్పులు కలిగించాయి. ధార్మిక వ్యవస్థ, వాస్తు, నిర్మాణాలు, సాహిత్యం వంటి అనేక విషయాలపై ఈ జైన బౌద్ధ మతాల ప్రభావం కన్పిస్తుంది. బౌద్ధమతం విదేశాలకు కూడా వ్యాప్తి చెందడం వల్ల ఆసియా దేశాలలో భారతదేశానికి సాంస్కృతిక సంబంధాలు ఏర్పడ్డాయి.

జైన బౌద్ధాలు భిన్న మతాలైనప్పటికీ అవి రెండూ కూడా వైదిక మత భావనలను వ్యతిరేకించాయి. రెండింటి మధ్య సారూప్యాలున్నప్పటికీ కొన్ని విషయాల్లో ఈ రెండు మతాలు కూడా తమ ప్రత్యేకతను ప్రదర్శించాయి. ఉదా: బౌద్ధమతం వ్యక్తిగత ప్రవర్తనలో అతివాద, మితవాద వైఖరి కాకుండా, మధ్యేమార్గాన్ని అవలంబించడం వల్ల విదేశాల్లో కూడా వ్యాప్తి చెందగలిగింది. జైనమతం మాత్రం వ్యక్తిగత ప్రవర్తనలో కఠినమైన విధానాలవల్ల సంప్రదాయ భారతీయ సమాజ పరిధులను దాటి పోలేకపోయింది.

**1. భారతదేశ అన్ని జీవన అంశాల్లో బౌద్ధం ప్రభావాన్ని చూపింది – వ్యాఖ్యానించండి**

జవాబు:– బౌద్ధమతం భారత సాహిత్య, రాజకీయ, ఆర్థిక, సామాజిక, నైతిక, సాంకేతిక రంగాలలో తన ప్రభావాన్ని చూపింది. విలువల పరంగా గుణాత్మకమైన మార్పులు సమాజంలో వచ్చాయి. భారతదేశం యొక్క ఖ్యాతి అంతర్జాతీయ స్థాయిలో మార్మోగింది.

**సాహిత్యరంగం:**

బౌద్ధ సాహిత్యంలో వినయ, సుత్త, అభిదమ్మ పీఠికలను త్రిపీఠకాలంటారు. ఇవి బౌద్ధమత ప్రధాన గ్రంథాలు.

భారతదేశానికి ఖ్యాతి తెచ్చిన అశ్వఘోషుడు, వసుమిత్రుడు నాగార్జునుడు బౌద్ధమతానికి చెందిన గురువులు.

బౌద్ధమతం పాళీ, సంస్కృత భాషల అభివృద్ధికి కృషి చేసింది.

**రాజకీయరంగం:**

బౌద్ధమతాన్ని అవలంభించిన అశోక చక్రవర్తి సహనం, ధర్మపాలన వంటి అంశాలను పరిపాలనలో అంతర్భాగం చేసారు.

అశోకుని కాలంలో భిన్న వర్గాల మధ్య రాజకీయ ఐక్యత ఏర్పడటం గమనించదగిన విషయం.

ప్రజాస్వామిక సూత్రాలపట్ల విశ్వాసంగల బౌద్ధ సంఘారామాలు ప్రజాభిప్రాయంపై ప్రభావం చూపాయి.

అశోకుని ప్రజా సంక్షేమ చర్యలు భారతీయ రాజులకు మార్గదర్శకాలయ్యాయి.

**ఆర్థిక రంగం:**

బౌద్ధమతస్తుల అహింసా విధానం వలన పశుసంపద పెరిగింది.

వ్యవసాయానికి, అందులో పెద్ద ఇనుప నాగళ్ళు లాగడానికి పశువుల అవసరాన్ని బౌద్ధమతస్తుల గురించి పశు సంపద రక్షణకు తీవ్రకృషి చేసారు.

**సామాజిక రంగం:**

బౌద్ధమతంలో వర్ణ వ్యవస్థకు స్థానం లేదు. కాబట్టి తారతమ్యాలు లేకుండా, ధనిక, పేద వర్గాల వారు సమానంగా జీవించసాగారు.

బౌద్ధ సంఘారామాలు నాడు సామాజిక సేవా కేంద్రాలుగా పని చేసేవి.

**నైతిక రంగం:**

బౌద్ధమతం అహింస నిజాయితి, విశ్వసనీయత, కరుణవంటి విలువలకు ప్రాధాన్యతనిచ్చింది. ఈ విలువలను అందరూ ఆచరించాలని ప్రబోధించింది.

**సాంస్కృతిక రంగం:**

బౌద్ధ విహారాలు, సంఘారామాల్లో కార్యకర్తలు వివిధ శాస్త్రాల అధ్యయనం చేసేవారు.

బీహార్‌లోని నలంద, గుజరాత్‌లోని విక్రమశిల విశ్వవిద్యాలయంలోని గురువుల బోధనలు పలు దేశాల విద్యార్థులను ఆకర్షించాయి.

**వాస్తు, కళలు:**

బుద్ధ విగ్రహారాధనతో భారత దేశంలో విగ్రహారాధన ప్రారంభమయింది.

బుద్ధుని జీవిత ఘట్టాలకు నిలయమైన బోద్‌గయ, సాంచీ, బార్హూత్‌లలోని చిత్ర, శిల్పకళ భారతదేశ చరిత్రలో నూతన శిల్పకళకు నాంది పలికింది.

జాతక కథల నుండి తీసుకోబడిన భావనలతో రూపొందించిన ప్రఖ్యాత ఫ్రెస్కో చిత్రాలు అజంతా గుహలలో ఉన్నాయి.

ఇండో గ్రీకు శిల్పకళా సమ్మేళనం వలన బౌద్ధయుగంలో “గాంధార శిల్పం” అను నూతన శిల్ప రీతి పుట్టుకొచ్చింది. స్వదేశీ చిత్రకళకు అద్దంపట్టే మధుర శిల్పాలు ఈ యుగానికి చెందినవే.

**అంతర్జాతీయ రంగం:**

తూర్పు, దూర ప్రాచ్య దేశాలలో బౌద్ధమతం వ్యాపించింది. దీనివలన భారతదేశానికి ఆసియా దేశాలకు మధ్య

సాంస్కృతిక సంబంధాలు బలపడ్డాయి.

జావా, కంబోడియా వంటి అనేక దేశాల్లో వాస్తు కళా రంగాలలో స్థానిక శైలుల్లో భారతీయ శైలి కలిసిపోయింది.

**2. బౌద్ధ, జైనుల మధ్య పోలికలు ఏవి?**

జవాబు: బౌద్ధ, జైన మతాల మధ్య ఈ క్రింది పోలికలు కనిపిస్తాయి.

1. బౌద్ధ, జైన మతాలు రెండూ క్రీ.పూ. 6వ శతాబ్దంలో హిందూ మతానికి వ్యతిరేకంగా ఆవిర్భవించాయి.
2. రెండు మతాలు వర్ణవ్యవస్థను నిరసించాయి
3. రెండు మతాలు జంతు వధను, వేదాల ఆధిక్యతను వ్యతిరేకించాయి.
4. రెండు మతాల వారు కింది కులాల వారి పట్ల ఉదారతను కనబరచాయి.
5. బౌద్ధ, జైన మతాలు రెండూ అహింస, మంచి ప్రవర్తన మోక్ష మార్గాలని పేర్కొన్నాయి.

ఈ అంశాలన్నీ బౌద్ధ, జైన మతాల మధ్య సారూప్యతను తెలియజేస్తాయి.

**3. బౌద్ధ మతం, జైన మతాల మధ్య వ్యత్యాసాలు ఏవి?**

జవాబు: బౌద్ధ జైన మతాల మధ్య ఈ క్రింది విధంగా తేడాలు కనిపిస్తాయి.

1. బౌద్ధుల అహింసా విధానం సరళతరమైనది. కాగా జైనుల అహింసా విధానం కఠినతరమైనది తెలియకుండా సూక్ష్మ క్రిములను చంపడం కూడా జైనుల దృష్టిలో హింస అవుతుంది.
2. తీవ్రమైన అహింసకు, కృత్రిమమైన ఆడంబరాలతో కూడిన జీవితానికి మధ్యేమార్గంగా బౌద్ధమతం ప్రజలను ఆకర్షించింది.

   ఆహారం తీసుకోకుండా శరీరాన్ని శుష్కింప చేసుకొని నిర్యాణం పొందడం ద్వారా మోక్షం లభిస్తుందని జైన మతం బోధిస్తుంది.
3. బౌద్ధమతం స్వతంత్రమైన ప్రత్యేక మతంగా అభివృద్ధి చెందింది.

   జైనమతంలో ఆత్మ, పునర్జన్మ వంటి హిందూమత ఆచారాలు కనిపిస్తాయి.
4. బౌద్ధమతం విదేశాలలో కూడా వ్యాప్తి చెంది అంతర్జాతీయ మత గౌరవాన్ని పొందింది. జైనమతం భారతదేశంలో కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితమయినది.

**1. జైన సాహిత్యంలో మూడు ప్రధాన భాగాలను పేర్కొనండి?**

జవాబు: తత్వ శాస్త్రం, మతగ్రంధాలు, లౌకిక గ్రంధాలు

**2. జైన సాహిత్యం ద్వారా అభివృద్ధి అయిన రెండు భారతీయ భాషల పేర్లను రాయండి?**

జవాబు: మరాఠీ, గుజరాతీ

**3. జైన మతం ఏ రంగంలో అభివృద్ధికి విశేషంగా తోడ్పడింది?**

జవాబు: వాస్తు, సాహిత్యరంగాలు

**4. జైన మత గ్రంధాలలో ప్రధానమైనవేవి?**

జవాబు: అంగాలు, ఉపాంగాలు, ప్రకరణాలు

**5. జైన వాస్తు నిర్మాణాలలో గొప్పదిగా గుర్తించబడినవేవి?**

జవాబు: రాజ్‌గిర్-గిర్నార్, మౌంట్ అబు

**6. భారత దేశంపై అశోకుని సంక్షేమ విధాన ప్రభావమేమిటి?**

జవాబు: ప్రజల మధ్య భిన్నత్వం ఉన్నా ఏకత్వం పెంపొందించింది.

**7. దేని రక్షణకోసం బౌద్ధమతం ఎందుకు పట్టు పట్టింది?**

జవాబు: నూతన వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ శక్తివంతమైన ఎద్దులచే లాగించబడిన ఇనుప నాగలి కర్రుపై ఆధారపడినది.

**8. బౌద్ధ కళా ప్రభావానికి లోనైన రెండు ఆసియాదేశాల పేర్లు పేర్కొనండి?**

జవాబు: జావా, కంబోడియా

**9. బౌద్ధ సాహిత్యంలోని త్రిపీఠికాల పేర్లు?**

జవాబు: వినయ, సుత్త, అభిదమ్మ పీఠికాలు

**10. విశ్వవిద్యాలయాలుగా రూపాంతరం చెందిన ప్రఖ్యాత విహారాలు ఏవి?**

జవాబు: నలంద, విక్రమశిల, వల్లభి

**11. బౌద్ధమత అభివృద్ధి వ్యాప్తి ఏ శిల్ప శైలి అభివృద్ధికి దోహదపడింది?**

జవాబు: గాంధార, మధుర శిల్పశైలి

**12. గొప్ప కళాత్మకత కల్గిన బౌద్ధ కట్టడాలు ఏవి?**

జవాబు: సాంచి, అమరావతి

**1. జైన సాహిత్యంలోని మూడు ప్రధాన భాగాలను పేర్కొనండి?**

జవాబు: తత్వశాస్త్రం, మతగ్రంధాలు, లౌకిక రచనలు

**2. జైన సాహిత్యం ద్వారా అభివృద్ధి అయిన రెండు భారతీయ భాషలపేర్లను రాయండి?**

జవాబు: మరాఠీ, గుజరాతి

**3. భారతదేశంపై అశోకుని సంక్షేమ విధానం ప్రభావం ఏమిటి?**

జవాబు: ప్రజల మధ్య భిన్నత్వం ఉన్నా ఏకత్వం పెంపొందించుట

**4. దేని రక్షణకోసం బౌద్ధమతం ఎందుకు పట్టు పట్టింది?**

జవాబు: నూతన వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ శక్తివంతమైన ఎద్దులచే లాగించబడిన ఇనుప నాగలి కర్రుపై ఆధారపడినది.

**5. బౌద్ధ కళా ప్రాభవానికి లోనైన రెండు ఆసియాదేశాల పేర్లు పేర్కొనండి?**

జవాబు: జావా, కంబోడియా

**6. బౌద్ధ, జైన మతాల్లో గల రెండు పోలికలు పేర్కొనండి?**

జవాబు: రెండు మతాలు అహింస బోధించి, కుల వైషమ్యాల్ని ఎదిరించాయి.

**7. బుద్ధుని "మధ్యేమార్గం" అనగానేమి?**

జవాబు: సుఖలాలస జీవితానికి, కఠిన నియమాలతో కూడుకొన్న జీవితానికి మధ్యస్థంగా ఉండే జీవన విధానం.

**8. జైనులు వ్యవసాయాన్ని వృత్తిగా ఎందుకు తీసుకోలేదు?**

జవాబు: వ్యవసాయ పనులలో క్రిమి, కీటకాల వంటి ప్రాణుల మరణం అనివార్యమైనందున

**ఖాళీలు పూరింపుము**

9. జైనమతం వాస్తు, సాహిత్య రంగంలో అభివృద్ధికి విశేషంగా తోడ్పడింది.

10. జైన మత గ్రంథాలలో ప్రధానమైన అంగాలు, ఉపాంగాలు, ప్రకరణాలు

11. జైన వాస్తు నిర్మాణాలలో గొప్పగా గుర్తించబడేవి రాజ్‌గిర్ గిర్నార్, మౌంట్ అబు.

12. బౌద్ధ సాహిత్యంలోని త్రిపీఠికాలు వినయపీఠిక, సుత్త పీఠిక, అభిదమ్మ పీఠిక

13. విశ్వ విద్యాలయాలుగా రూపాంతరం చెందిన ప్రఖ్యాత విహారాలు బీహార్‌లోని నలంద, విక్రమశిల గుజరాత్‌లోని వల్లభి

14. బౌద్ధమత వ్యాప్తి గాంధార, మధుర శైలుల అభివృద్ధికి దోహదపడింది.

15. సాంచి, అమరావతి స్తూపాలు గొప్ప కళాత్మకత కల్గిన బౌద్ధ కట్టడాలు.

# 10 మగధ సామ్రాజ్య విజృంభణ, పారశీక మరియు గ్రీకు దండయాత్రలు

భారతదేశ చరిత్రలో క్రీస్తు పూర్వం 6వ శతాబ్దం ఒక ముఖ్యమైన ఘట్టం. ఆ కాలం ఒక 'సంధియుగం' వంటిది. ఇంతకుముందు పాఠంలో మనం, బ్రాహ్మణమతంపై మత, సామాజిక నిరసనలు, బౌద్ధ జైనమతాల రూపంలో పెల్లుబికినట్లు తెలుసుకున్నాం. అదే విధమైన మార్పులు రాజకీయ విధానంలో కూడా అభివృద్ధి చెందినట్లు గుర్తించవచ్చు. వాయువ్య బీహార్ నుండి గల ఉత్తర భారతదేశంలో 'ప్రాంతీయ రాజ్యల ఆవిర్భావం' అనే నూతన ఒరవడి ప్రారంభాన్ని మనం గమనించగలం.

ఈ కాలంలో ఉత్తర ప్రదేశ్ తూర్పు ప్రాంతం మరియు బీహార్ ప్రాంతంలో విరివిగా ఇనుము ఉపయోగంలోకి రావటం, ప్రాంతీయ రాజ్యల ఆవిర్భావం ప్రముఖ పాత్ర పోషించిందని భావించవచ్చు. ఛోటా నాగపూర్ ప్రాంతంలో ఇనుపఖనిజం సమృద్ధిగా (నేటికీ) లభిస్తుంది. ఇనుము లోహంతో తయారు చేసిన బలమైన ఆయుధాలు వాడకంలోనికి రావటం వల్ల క్షత్రియ వంశాలవారు ఈ కాలంనుండే సమాజంలో ముఖ్య పాత్ర పోషించసాగారు. ఇనుప పనిముట్లతో అడవులను సులభంగా నరికి అధిక భూమిని వ్యవసాయయోగ్యం చేయటానికి వీలు కలిగింది. అంతేగాక ఇనుప పనిముట్ల సాయంతో రైతులు వారికి కావలసిన దానికంటే అధిక ఆహార ధాన్యాన్ని పండించటం సాధ్యమైంది. మిగులు ఉత్పత్తిని రాజులు సంగ్రహించి దాన్ని సైనికులకు, రాజ్య ఉద్యోగులకు జీతంలో కొంత భాగం కింద ఇచ్చేవారు. ఒక్కొక్కసారి మిగులు ఆహార ధాన్యాన్ని దగ్గరలోని పట్టణాలకు, నగరాలకు తీసుకొనిపోయి అక్కడ అమ్మేవారు. తత్ఫలితంగా వ్యాపారం ఒక క్రమ పద్ధతిలో అభివృద్ధి చెందటమేగాక వ్యాపార కేంద్రాలు కాలక్రమేణా గొప్ప పట్టణాలుగా ప్రాచుర్యంలోనికి వచ్చాయి.

భౌతిక ప్రయోజనాలు గణ రాజ్యపాలకులను తమతమ పొరుగు ప్రాంతాలను ఆక్రమించి తమ రాజ్యాలను విస్తరింపజేయాలనే కోరికను కలిగించాయి. పట్టణాలు, నగరాలను, అధికారిక కేంద్రాలుగా చేసుకొని పెద్ద రాజ్యాలు అభివృద్ధి చెందటం కూడా ప్రాంతీయ రాజ్యల అభివృద్ధి వ్యూహాన్ని ప్రోత్సహించినట్లయింది. ఆయా ప్రాంత ప్రజలు వారి వారి తెగల కంటే జన పదాలకు లేదా రాజ్యాలకు రుణపడటమేగాక అభిమానాన్ని పెంచుకొని విశ్వాస పాత్రులై ఉండ నారంభించారు. అంటే దేశభక్తి అనే నూతన భావం ప్రారంభమైంది.

**1. క్రీ.పూ. 6వ శతాబ్దంలో ఉత్తర భారతదేశ రాజకీయ పరిస్థితులెట్లుండెటివి?**

జవాబు: క్రీ.పూ. 6వ శతాబ్దంలో ఉత్తర భారత దేశంలో షోడశమహాజనపదాలను 16 రాజ్యాలు ఉండేవి.

వీటిలో 14 రాజరిక వ్యవస్థలు 2 గణతంత్ర వ్యవస్థలు.

మగధ, కోసల, వత్స, అవంతి మహాజన పదాలలో శక్తివంతమైన రాజ్యాలు.

మగధ శక్తివంతమైన రాజ్యం దీని రాజధాని గిరివ్రజపురం వజ్జి రాజ్యం తిర్హూత్ ప్రాంతంలో ఉన్నది. ఈ ప్రాంతంలోనే వైశాలి రాజధానిగా చేసుకొని శక్తివంతమైన లిచ్ఛవి రాజ వంశంవారు పరిపాలించేవారు.

కాశి రాజ్యం రాజధాని వారణాశి. భాగల్పూర్ ప్రాంతంలలో అంగరాజ్యం ఉండేది. కోసల రాజ్యానికి రాజధాని శ్రావస్తినగరం కోసలపాలకులు కాశి రాజ్యాన్ని యుద్ధంలో జయించారు.

మల్ల గణతంత్ర రాజ్యం కోసల పొరుగునున్న రాజ్యం బుద్ధుడు మల్ల రాజ్యంలోని కుశినగరంలోనే నిర్యాణం చెందాడు.

వత్సరాజ్యానికి రాజధాని కౌశాంభి, కురు, పాంచాల రాజ్యాలు పశ్చిమ ఉత్తర ప్రదేశ్‌లో ఉన్నవి. మలివేదకాలం నాటి ప్రాధాన్యత ఈ రాజ్యలకు క్రీ.పూ.68లో తగ్గింది.

మధ్యప్రదేశ్‌లోని అవంతి రాజ్యానికి రెండు రాజధానులుండేవి.

ఉత్తర ప్రాంతానికి ఉజ్జయిని, దక్షిణ ప్రాంతానికి మహిష్మతి రాజాధానులుగా ఉండేవి.

ఇనుప ఆయుధాలు అధికంగా తయారు చేయడానికి కేంద్రమయినందున ఉజ్జయిని బలమైన ప్రాంతంగా రూపొందింది.

మహాజనపదాలలో కొన్ని రాజరిక రాజ్యాలు మరికొన్ని గణతంత్ర రాజ్యాలు

రాజరిక వ్యవస్థలో రాజరికం వంశపారంపర్యంగా జరిగేది. నాటి రాజులలో బింబిసారుడు, అజాత శత్రువు, మహాపద్మనాదుడు, ధననందుడు, కాలాశోకుడు పేరు పొందిన రాజులు. గణతంత్ర రాజ్యాలలో ప్రజాసభలు రాజ్యపాలనను జరిపేవి. ప్రజా సభలే రాజులను ఎన్నుకొనేవి.

కాలక్రమేణా మగధ శక్తివంతమైన రాజ్యంగా రూపొందింది.

**2. మగధరాజ్య విజృంభణకు దారి తీసిన పరిస్థితుల గురించి రాయుము?**

జవాబు: మగధ సామ్రాజ్యం షోడశ మహా జనపదాలలో కెల్ల శక్తివంతమైన రాజ్యంగా రూపొందింది. బింబిసారుడి పరిపాలనా కాలంలో (క్రీ.పూ. 544–492) మగధ గొప్ప సామ్రాజ్యంగా ఆవిర్భవించింది.

ప్రకృతి సిద్ధంగా నెలకొనివున్న నదులు, పర్వతాలు మగధకు సహజ రక్షణగా ఏర్పడ్డాయి.

సారవంతమైన వ్యవసాయ భూమి ఉండటం వలన సంపద సమకూరింది.

గంగానది ఉపనది అయిన సోన్‌నది వాణిజ్యాభివృద్ధికి దోహదపడింది. వాణిజ్యం వలన లభించే ఆదాయానికి అదనంగా

భూమిశిస్తు ఆదాయం లభించేది.

మగధ ప్రాంతంలో లభించే ఇనుప ఖనిజం రాజ్య ఆయుధశక్తిని పెంచుకోవడానికి ఉపయోగపడింది. ఆ ప్రాంతంలోని ఏనుగులు సైన్యంలో గజబలం వృద్ధికి ఉపయోగపడ్డాయి. బింబిసారుడు దండయాత్రచేసి అంగరాజ్యాన్ని, వివాహ సంబంధాల ద్వారా కాశీని తన రాజ్యంలో కలుపుకొన్నాడు.

తరచూ దండయాత్రల తాకిడికి గురయ్యే వాయవ్య సరిహద్దు ప్రాంతానికి మగధ దూరంగా ఉన్నది. కావున శాంతి భద్రతల మధ్య రాజ్యాభివృద్ధి సాధ్యమయింది.

### 3. బింబిసారునిపై ఒక లఘు వ్యాఖ్య రాయండి

జవాబు: బింబిసారుడు క్రీ.పూ. 544–492 మధ్య కాలంలో మగధను పరిపాలించాడు. ఇతను హార్యాంక వంశానికి చెందినవాడు. ఇతని కాలంలో మగధ గొప్ప రాజ్యంగా రూపొందింది.

రాజ్యవిస్తరణ: యుద్ధాలు, వైవాహిక సంబంధాల ద్వారా మగధను బింబి సారుడు శక్తివంతమైన రాజ్యంగా రూపొందించాడు. బింబిసారుడు గొప్ప వర్తక కేంద్రమైన అంగరాజ్యరాజధాని చంప నగరాన్ని జయించి రాజ్యంలో కలుపుకొన్నాడు. అవంతి పాలకునితో సుదీర్ఘయుద్ధాలు చేసాడు. అయినప్పటికి అవంతి రాజు ప్రద్యోతను యొక్క అనారోగ్య చికిత్సకోసం బింబిసారుడు జీవకుడనే వైద్యుని పంపాడు.

కోసల, వైశాలి, మాద్ర రాజ్యాలతో వైవాహిక సంబందాలు ఏర్పరచుకొన్నాడు.

పరిపాలన: బింబిసారుడు తనరాజ్యంలో చక్కని పరిపానా వ్యవస్థను ఏర్పరచాడు.

వర్ధమాన మహావీరుడు, గౌతమ బుద్ధుడు ఇరువురూ తమ మత సిద్ధాంతాలను ప్రచారం చేసుకోవడానికి బింబిసారుడు అవకాశం కల్పించాడు. బింబిసారుని వధించి అజాత శత్రువు రాజ్యాధికారం చేపట్టాడు.

### 4. భారతదేశంమీద పారశీక దండయాత్ర ప్రభావం గురించి రాయుము.

వాయువ్య ప్రాంతంలోని కాంభోజ, గాంధార, మాద్ర రాజ్యాలు సంపదకు కేంద్రాలుగా ఉండేవి.

ఇచటి సంపద చేత ఆకర్షితులైన పారశీకులు రాజకీయ అనైక్యతకలిగిన వాయవ్య భారత దేశం మీద దండెత్తారు.

అఖీమినియస్ వంశానికి చెందిన పర్షియా పాలకుడు సైరస్ (క్రీ.పూ. 558–530) మొదట సింధూ ప్రాంతం వరకు దండయాత్ర చేసాడు.

ఇతని వారసుడు డేరియస్ (క్రీ॥పూ 522–486) పంజాబ్‌లో కొంత ప్రాంతాన్ని ఆక్రమించాడు.

సింధునది మీద జరిగిన నౌకాయుద్ధంలో స్కైలాక్స్ నాయకత్వంలోని పారశీక నౌకా బలం స్థానిక పాలకుల సైన్యం మీద విజయం సాధించింది.

ఈ విజయాల వలన వాయవ్య సరిహద్దు ప్రాంతం, సింధు, పంజాబు ప్రాంతాలు పౌరశీకుల “సాత్రపి”లుగా (రాష్ట్రాలు)

మారాయి.

ఓడిన పాలకులు పారశీకులకు 360 టాలెంట్ల బంగారు రజను కప్పంగా చెల్లించారు.

పారశీకుల సైన్యంలో భారతీయులు కూడా చేరారు. ఈ భారతీయ సైనికులను గ్రీకులతో జరిగిన యుద్ధాలలో పారశీకులు ఉపయోగించుకొన్నారు.

అధిక జనాభాతో సారవంతమైన భూభాగం కలిగివున్న పంజాబ్, సింధు ప్రాంతాలు పారశీకులకు మరింత ఆదాయాన్ని సమకూర్చాయి.

**5 భారత దేశంపై అలెగ్జాండర్ దండయాత్ర గురించి రాయండి**

జవాబు: గ్రీకు సంస్కృతి వ్యాప్తికై దండయాత్ర ప్రారంభించిన మాసిడోనియా రాజు అలెగ్జాండార్ ఆసియా మైనర్ ఇరాక్, ఇరాన్ రాజ్యాలను జయించాడు.

భారతదేశ సిరిసంపదల పట్ల ఆకర్షితుడై క్రీ.పూ. 4వ శతాబ్దంలో భారత దేశం మీద దండెత్తాడు.

ఆ సమయంలో వాయవ్య భారతదేశంలోని తక్షశిల రాజు అంభి, జీలం ప్రాంత రాజు పురుషోత్తముని మధ్యవిబేధాలతో అనైక్యత ఏర్పడి ఉండేది.

క్రీ.పూ. 326లో జరిగిన జీలం యుద్ధంలో అలెగ్జాండర్‌తో వీరోచితంగా పోరాడినప్పటికి పురుషోత్తముడికి అపజయం తప్పలేదు. అలెగ్జాండర్ అతని ధైర్య సాహసాలకు ముగ్దుడై అతని రాజ్యాన్ని తిరిగి అతనికే ఇచ్చేసాడు.

ఈ దండయాత్ర క్రమంలో అలెగ్జాండర్ బియాస్ నది ప్రాంతంలోని కొన్ని రాజ్యలను కూడా జయించాడు.

తూర్పు భారత దేశంలోని మగధ రాజ్యం మీద దండయాత్రను కొన్ని కారణాల వలన మానుకోవలసి వచ్చింది.

మగధ పాలకులైన నందరాజుల సైనిక శక్తి, పరాక్రమం గురించి విని గ్రీకు సైనికులు యుద్ధానికి వెనుకాడారు.

భార్యా బిడ్డలను, స్వస్థలాలను చూడాలనే కోరికల కారణంగా తూర్పుదిశగా అలెగ్జాండర్ దండయాత్రసాగలేదు.

అలెగ్జాండర్ తిరుగు ప్రయాణంలో శిబి, క్షుద్రక, హలవలు వంటి గణరాజ్యాలను జయించాడు.

అలెగ్జాండర్ క్రీ॥పూ. 323 సం॥లో 32 సంవత్సరాల వయస్సులో బాబిలోనియాలో మరణించాడు.

ఇతని మరణాంతరం పశ్చిమాసియాలోని తూర్పు గ్రీకురాజ్య ప్రాంతానికి సెల్యూకస్ అధిపతి అయ్యాడు.

అలెగ్జాండర్ దండయాత్ర వలన చిన్న రాజ్యాలు అంతరించి భారత దేశంలో రాజకీయ సమైక్యత ఏర్పడటానికి అవకాశం కలిగింది.

**1. ప్ర. ఏవైనా నాలుగు మహాజనపదాల పేర్లు రాయండి?**

జ. కాశీ, కోసల, అవంతి మరియు మగధ

**2. ప్ర. మగధ రాజ్యానికి బింబిసారుడు ఏ విధంగా ప్రాభవాన్ని తెచ్చాడు?**

జ. అతని విజయ యాత్రలు, వైవాహిక సంబంధాలు మరియు రాజనీతిజ్ఞత.

**3. ప్ర. నందవంశ రాజులు ఎందుకు అపఖ్యాతి పాలయ్యారు?**

జ. వారు క్రూరులు, మరియు అహంకార స్వభావులు ప్రజలను అధిక పన్నులతో పీడించారు.

**4. ప్ర. అలెగ్జాండర్ ఏ కాలంలో భారత దేశంపై దండెత్తాడు**

జ. క్రీ.పూ. 4 శతాబ్ది కాలంలో

**5. ప్ర. కపిళ నగరాన్ని ధ్వంసంకావించిందెవరు?**

జ. అఖిమినియన్ సామ్రాజ్యం స్థాపకుడైన సైరస్ చక్రవర్తి

**6. ప్ర. దేరియస్ జయించిన భారత రాజ్యాలేవి?**

జ. వాయువ్య భారతదేశం, పంజాబ్, సింధునందలి భూభాగాలు

**7. ప్ర. జెరాక్సస్ చక్రవర్తికి భారతీయులు ఏవిధంగా సహాయ పడ్డారు.**

జ. గ్రీకులతో జరిగిన సుదీర్ఘ యుద్ధంలో జెరాక్సస్ భారతీయ సైనికులను ఉపయోగించుకొన్నాడు.

**8. ప్ర. గ్రీకులు భారతదేశంపై ఎందుకు దండయాత్ర చేశారు.**

జ. అందలి సిరిసంపదలు, భూభాగాలు పొందడానికి.

**9. ప్ర. అలెగ్జాండర్ ఎందుచేత గొప్పవాడుగా పేరుపొందాడు?**

జ. అతను అఖిమిలియన్ సామ్రాజ్యాన్ని నాశనం చేసి ఆసియా మైనర్, ఇరాక్, ఇరాన్ మరియు భారత దేశంలోని కొన్ని ప్రాంతాలను జయించాడు.

**10. ప్ర. అలెగ్జాండర్ మగధపైకి ఎందుకు దండెత్తలేదు?**

జ. నందరాజుల గొప్పతనం, సైనిక బలం గురించి విని తూర్పు దిశగా దండయాత్ర చెయ్యడానికి నిరాకరించారు.

**11. ప్ర. అలెగ్జాండర్ దండయాత్ర మౌర్యుల కాలంలో వాయవ్య భారతదేశ సమైక్యతకు ఎలా దోహదపడింది?**

జ. చిన్న చిన్న రాజ్యాలన్ని అలెగ్జాండర్‌చే ధ్వంసం చేయబడినవి.

# 11 మగధ సామ్రాజ్య ప్రాభవ ప్రాధాన్యత మరియు విదేశీ దండయాత్రల ప్రభావం

ఉత్తర భారతదేశంలో క్రీ.పూ. 6వ శతాబ్దంలో వెలసిన పదహారు జనపదాల్లో మగధ చివరకు ఒక ప్రముఖమైనదిగా ఆవిర్భవించినట్లు మీరు గత పాఠంలో తెలుసుకున్నారు. మగధ సామ్రాజ్యం సువిశాలమైనదే గాక అతిశక్తివంతమైనదిగా రూపొందింది. ఇది పర్షియాకు చెందిన అఖామినియన్ మహా సామ్రాజ్యానికి సమకాలీనమైనది.

ఉత్తర మరియు మధ్య భారతదేశపు రాజ్యముల మధ్య జరిగిన ఆధిపత్య పోరాటంలో మగధ ఒక బలీయమైన రాజ్యంగా అవతరించినట్లు మీరు ఇంతకు ముందే తెలుసుకున్నారు. తన దిగ్విజయాలతో, రాజనీతితో బింబిసారుడు మగధ సామ్రాజ్యానికి పునాదులు వేశాడు. బింబిసారుని వారసులు దానిని మరింత పటిష్టం చేశారు. మగధ, పరిసర ప్రాంతాలలో లభించే ఇనుప ఖనిజమును, భౌగోళికంగా కీలక స్థానాలలో ఉన్న రాజధాని నగరాలను వినియోగించుకొని వారి వారి స్థానములను మగధ పాలకులు పటిష్టపరచుకొనుట వంటి ప్రయోజనాలను మగధ సామ్రాజ్యం పొందినట్లు మీరు ఈ పాఠంలో తెలుసుకుంటారు.

### 8 మార్కుల ప్రశ్నలు

**1. మగధ ఒక శక్తివంతమైన రాజ్యంగా ఆవిర్భవించడానికి దారితీసిన పరిస్థితులు ఏవి?**

జవాబు: బౌద్ధ, జైన మతాల ఆవిర్భావానికి కేంద్రమైన మగధ రాజ్య ప్రాంతంలో ఒక పెద్ద సామ్రాజ్యానికి కేంద్రంగా మారింది. ఈ పరిణామానికి క్రింది పరిస్థితులు దోహదపడ్డాయి.

1. సారవంతమైన భూమి, అధిక వర్షపాతం, తగిన శీతోష్ణస్థితి కారణంగా పంటలు సమృద్ధిగా పండి సంపద సమకూరింది.

2. మగధ రాజ్యంలోని గంగా, గండక్, శోణ్, సరయూ నదులు– సైనిక రవాణా మార్గాలుగాను, వాణిజ్య రవాణా మార్గాలుగా ఉపయోగ పడ్డాయి. నదీ వ్యాపారం మీద విధించిన సుంకాల ద్వారా మగధ పాలకులకు అధిక సంపద సమకూరింది.

3. మగధ మొదటి రాజధాని అయిన రాజగృహం ఐదు పర్వతాల మధ్యన ఉన్నందున – దుర్భేద్యమైన దుర్గంగా పేరుపొందింది. మగధ తరువాతి కాలంల రాజధాని అయిన పాటలీపుత్రం గంగా, గండక్, శోణ్ నదుల సంగమ ప్రాంతంలో ఉన్నందున – శత్రు దుర్భేద్యమైన “జలదుర్గం”గా పేరుపొందింది.

4. మగధ గజబలం శక్తివంతమైనది మగధ గజబలం గురించి వినిన అలెగ్జాండర్ సేనలు ఆ రాజ్యంపై దండెత్తే సాహసం చేయలేకపోయాయి.

5. మగధ ప్రాంతంలో విరివిగా లభించే ఇనుప ఖనిజంతో ఆయుధాలు, వ్యవసాయ పనిముట్లను తయారు చేసుకోగలిగారు. మగధ ఆర్థిక స్థాయి పెరగడానికి ఇవి ఉపకరించాయి.

6. సంపన్నులైన వైశ్యులకు ఉన్నత సాంఘిక హోదాను కల్పించే తీరుగా, వ్యవసాయానికి ఉపయోగపడే పశువులను బలి ఇచ్చే సాంప్రదాయాన్ని నిరుత్సాహపరచే నూతన మతాలను రాజ్యపాలకులు ఆదరించారు. జైన, బౌద్ధ మతాలను ఆదరించడం వలన ప్రజలకు అనేక ఉపయోగాలు కలిగాయి.

7. అన్ని వర్గాలు, జాతుల సమ్మేళనంతో సామరస్యంగా జీవించే అవకాశం కల్పించే జైన, బౌద్ధ మతాలను రాజులు ఆదరించారు.

నూతన సాంఘిక హోదాను పొందిన వివిధ జాతుల సమ్మేళనమైన మగధ ప్రజలు రెట్టించిన ఉత్సాహంతో మగధ అభివృద్ధికి కృషి చేసారు.

8. కేంద్రీకృత పాలన కలిగిన మగధ యొక్క రాజులు బింబిసారుడు, అజాత శత్రువు, మహాపద్మనందుడు మగధ రాజ్యాన్ని విస్తరింపచేయడానికి విశేష కృషి చేసారు.

**2. మౌర్య వాస్తు శిల్పకళలపై పారశీక కళా ప్రభావము గురించి 50 పదముల వ్యాఖ్యను వ్రాయుము?**

జవాబు: పారశీకుల ప్రభావం మౌర్యుల పరిపాలన కళలు, లిపి, మతరంగాలలో కనిపిస్తుంది.

1. మౌర్యులు పారశీకుల పరిపాలనా విధానాన్ని అనుసరించి సామ్రాజ్య పరిపాలన చేసారు. పారశీక సత్రపి అను హోదాగల రాష్ట్ర గవర్నర్‌ను మౌర్య రాజ్యంలో క్షాత్రపను రాష్ట్ర గవర్నరు పేరుగా వాడారు.

2. అశోకుని కాలంనాటి ఖరోష్ఠి శాసనలిపికి మూలమైనది పారశీకుల అరమిక్ లిపి.

3. గంట ఆకారంలోని మకుటంగల అశోకుని కాలంనాటి ఏకశిలా స్థంభ శాసనం పెర్సిపోలిస్‌లోని విజయ స్థంభాలను పోలి యున్నవి.

4. చక్రవర్తి, జన్మదినం రోజున జరిపే అభ్యంగన స్నాన ఉత్సవం, జ్వలిస్తున్న అగ్నిహోత్రం వద్ద కూర్చొని రాజు–రాజ వైద్యుని, సన్యాసులను సంప్రదించే సాంప్రదాయములు – పారశీక సాంప్రదాయాలకు అనుకరణ.

**3. భారతదేశ చరిత్రపై అలెగ్జాండర్ దండయాత్ర ప్రభావమెట్టిది?**

జవాబు: 1. అలెగ్జాండర్ దండయాత్ర వలన భారత్‌కు పశ్చిమ దేశాలకు మధ్య సముద్ర, భూ మార్గాలు తెరవబడినవి. దీనివలన భారత్, ఐరోపాల మధ్య సన్నిహిత సంబంధాలు ఏర్పడ్డాయి.

2. అలెగ్జాండర్ మిత్రుడు నియర్కస్ సింధు ముఖద్వారం నుండి యూఫ్రటిస్ నది వరకు చేసిన భౌగోళిక అన్వేషణల వలన, మనకు విలువైన భౌగోళిక సమాచారం తెలస్తున్నది.

3. గ్రీకు, భారతీయ శిల్పకళల సమ్మేళనం వలన గాంధార శిల్పమను నూతన శిల్పరీతి పుట్టుకొచ్చింది.

4. భారతీయులు గ్రీకులనుండి బంగారు, వెండి నాణేలను తయారు చేయటం నేర్చుకొన్నారు.

5. అరియన్, నియర్కస్, మెగస్థనీస్ వంటి గ్రీకుల రచనల ద్వారా భారతదేశంలోని సామాజిక చరిత్ర వివరాలు తెలుస్తున్నవి.

6. అలెగ్జాండర్ దండయాత్ర కాలము క్రీ.పూ. 326. ఈ కాలాన్ని గుర్తుగా పెట్టుకొని, ఆ కాలానికి ముందు తరువాత భారతదేశ చరిత్రలో జరిగిన సంఘటనలను కాలక్రమ పద్ధతిలో కూర్చుటకు వీలు కలిగింది.

7. వాయవ్య భారతదేశంలోని గణరాజ్యాలు అలెగ్జాండర్ దండయాత్ర వలన అంతరించాయి. కావున ఈ ప్రాంతంలో చంద్రగుప్త మౌర్యుడు తన ఆధిపత్యాన్ని ఏర్పరచుకోవడానికి మార్గం ఏర్పడింది.

# 12 మౌర్యయుగం

మౌర్యుల పాలన ప్రాచీన భారతదేశ చరిత్రలో అత్యంత ప్రాధాన్యత కలిగిన యుగంగా అభివర్ణించవచ్చు. మౌర్య చక్రవర్తులు మొట్టమొదటిసారిగా భారత ఉపఖండంలోని రాజకీయ వైవిధ్యంతో కూడుకొన్న చిన్న చిన్న రాజ్యాల్లో రాజకీయ ఏకత్వాన్ని సాధించి ఒకే పరిపాలన కిందకు తీసుకొనివచ్చారు.

మౌర్య సామ్రాజ్య స్థాపకుడు చంద్రగుప్త మౌర్యుడు. చంద్రగుప్త మౌర్యుడు సమర్థవంతమైన, విశ్వసనీయమైన ప్రభుత్వ యంత్రాంగాన్ని రూపొందించాడు. ఇతని వారసులైన బిందుసారుడు మరియు అశోకుడు మౌర్య సామ్రాజ్య కీర్తి ప్రతిష్ఠలను మరింత ఇనుమడింపచేసారు. మౌర్య యుగంలో సాంఘిక సమైక్యత కోసం అశోకుడు రూపొందించిన 'దమ్మ' సమకాలీన సమాజానికి కూడ ఉపయోగకరమైనదని చరిత్రకారుల భావన. చివరి మౌర్య రాజుల అసమర్థత వల్ల ఈ రాజ్యం పతనమైంది. భారతదేశ సంస్కృతికి మౌర్యులు విస్తృతమైన సేవలను అందించారు.

# 13 విదేశీ దండయాత్రలు

ముందు చదివిన పాఠంలో మౌర్యవంశ రాజులైన చంద్రగుప్తుడు, బిందుసారుడు, అశోకుడు మొదలైన వారు రాజకీయ, సాంఘిక, మతరంగాల్లో సాధించిన అభివృద్ధిని గురించి తెలుసుకొన్నాం. చివరి మౌర్యరాజుల కాలంలో మౌర్య సామ్రాజ్య వ్యవస్థ విచ్ఛిన్నానికి గురైంది.మౌర్యరాజ్యం బలహీనమై ఈ రాజుల కాలంలో చిన్న చిన్న రాజ్యాలుగా విడిపోయింది.

ఇదే సమయంలో మధ్య ఆసియాలోని సెల్యోసిడ్ సార్వభౌమాధికారంలో కుడా మార్పులొచ్చాయి. సెల్యోసిడ్ పాలకుల అసమర్ధత కారణంగా, సామ్రాజ్యంలోని వేర్వేరు ప్రాంతల్లో స్వతంత్ర రాజ్యాలు ఏర్పడ్డాయి. స్కిధియన్‌ల దండయాత్రవలన మధ్యఆసియా తెగలు అనివార్యంగా భారతదేశంవైపుకు వలసవచ్చాయి. ఈ పాఠంలో వాయవ్య భారతదేశంలో ప్రవేశించి కాలక్రమేణ భారతదేశంలో స్థానికంగా స్థిరపడిపోయిన బాక్ట్రియన్ గ్రీకులు, శకులు, పార్ధియన్‌లు,కుషాణులను గురించి, తెలుసుకుంటారు.

# 14 శాతవాహన యుగం

అశోకుని మరణానంతరం మౌర్య సామ్రాజ్యం త్వరితగతిన విచ్ఛిన్నమైనది. వాయువ్య ప్రాంతాన్ని గ్రీకులు, శకులు, పార్థియన్‌లు మరియు కుషాణులు ఆక్రమించుకొన్నారు. మగధలో మొదట శుంగులు తరువాత కణ్వ వంశస్థులు అధికారాన్ని ఏర్పరచుకొన్నారు.

దక్కన్‌లో మౌర్యుల స్థానంలో శాతవాహనులు అధికారాన్ని స్థాపించుకొన్నారు. శాతవాహనులు ఆంధ్రులు. నర్మదానదికి దక్షిణంగా ఏర్పడిన శాతవాహన రాజ్యం క్రీ.పూ. 28 నుండి క్రీ.శ.219 వరకు కొనసాగింది. రాజ్యం చిన్నదైనప్పటికీ, ఇది ఉత్తర భారతదేశం నుండి దక్షిణ భారతదేశానికి విదేశీ శక్తుల విస్తరణను అడ్డుకొన్నది.

ఈ పాఠంలో దక్కన్‌లో శాతవాహనులు రాజకీయ ఐక్యతను, సాంస్కృతిక ఏకత్వాన్ని సాధించిన విధానం గురించి తెలుసుకొంటాము.

# 15 గుప్త సామ్రాజ్యం

గుప్తరాజ్య స్థాపనకు ముందు కాలంలో భారతదేశంలో రాజకీయ అనైక్యత వుండేది. క్రీ.శ. 3వ శతాబ్దం నాటికి మాళ్వ, గుజరాత్‌లలో శకులు, ఉత్తర భారతదేశంలో కుషాణులు, దక్కన్‌లో శాతవాహనులు తమ రాజకీయ అధికార ప్రాబల్యాన్ని కోల్పోయారు.

ఉత్తర ప్రదేశ్ ప్రాంతంలో కుషాణుల సామంతులుగా వుండిన గుప్తులు క్రీ.శ. 300లలో స్వతంత్ర రాజ్యశక్తిగా మారారు. ఉత్తరప్రదేశ్, బీహారులలో కనిష్కుని సామ్రాజ్యం స్థానంలో గుప్తరాజ్యం ఆవిర్భవించింది. వీరికాలంలో శాస్త్ర విజ్ఞానం, కళలు, మతం, సాహిత్య రంగాలలో గణనీయమైన అభివృద్ధి సాధించడం జరిగింది.

# 16 గుప్త యుగం నాటి పరిస్థితులు

ఒకటవ చంద్రగుప్తుడు, సముద్రగుప్తుడు, రెండవ చంద్రగుప్తుడు యొక్క సమర్ధవంతమైన పాలన వలన ఈ ప్రాంతంలో వంద సంవత్సరాల పాటు రాజకీయ ఐక్యతను ఏర్పరచగలిగారు. అదే విధంగా సాంస్కృతిక రంగంలో కూడా గుప్తులు గణనీయమైన ప్రగతిని సాధించారు.

లభిస్తున్న శాసనాలు, సాహిత్యాధారాలను బట్టి ఈ కాలం నాటి సాంఘిక, ఆర్థిక, మత పరిస్థితుల గురించిన సమాచారం మనకు లభ్యమగుచున్నది. వీరు ప్రజల కందించిన సమర్ధవంతమైన పరిపాలనా విధానం వలన గుప్తుల కాలాన్ని "స్వర్ణయుగంగా చరిత్రకారులు పేర్కొనడం జరిగింది. అట్లని గుప్తుల యుగంలో లోపాలు లేకపోలేదు. గుప్తుల యుగంలో కుల వ్యవస్థ ఆవిర్భావం, బ్రాహ్మణ మతం హిందూమతంగా రూపొందడం వంటి ముఖ్యమైన పరిణామాలు సంభవించాయి.

**8 మార్కుల ప్రశ్నలు**

**1. భూస్వామ్య ప్రభువుల వ్యవస్థ ఏర్పడటానికి గుప్తుల పాలనా విధానాలు ఏవిధంగా దోహదపడ్డాయి?**

జవాబు: గుప్తరాజుల కాలంలో భూస్వామ్య ప్రభువుల వ్యవస్థ సామంత రాజ్యాలలో ఏర్పడింది.

గుప్తులతో వివాహ సంబంధాలు కలిగిన సామంత ప్రభువులు గుప్తరాజులకు ఆర్థిక, రాజకీయ, సైనిక సేవలు చేసేవారు.

వీరికి ప్రాంతీయ సామంత పాలకులుగా గుప్తులు అధికార గుర్తింపును ఇచ్చేవారు.

దీనికి ప్రతిగా సామంత ప్రభువులు గుప్తరాజులుకు కప్పం బహుమానాలు చెల్లించేవారు.

గుప్తరాజుల నుండి వారసత్వ హక్కులు కలిగిన భూములు పొందిన పురోహిత వర్గం పన్నులు విధించడం, న్యాయ నిర్వహణ వంటి బాధ్యతలు కలిగి వుండేవారు.

సామంత భూస్వాముల వద్ద, పురోహితుల వద్ద వ్యవసాయం పనులను కౌలుదార్లు నిర్వహించేవారు.

ఈవిధంగా గుప్తుల కాలంలో భూస్వామ్య వ్యవస్థ కౌలుదారు వ్యవస్థ, ఉచిత నిర్బంద సేవా విధానం భూయాజమాన్య నిర్వహణకు ప్రాతిపదికగా ఉండేది.

శ్రీలంక రాజు మేఘవర్మ విజ్ఞప్తి మేరకు గయలో బౌద్ద విహార నిర్మాణానికి అనుమతిచ్చాడు.

కవిరాజు బిరుదు గల సముద్ర గుప్తుడు సాహిత్యాభిమాని సంగీతంతో ఇతనికి పరిచయం ఉంది.

అశ్వమేధయాగం నిర్వహించిన సముద్ర గుప్తుడు సాంస్కృతిక విజయాలు సాధించిన ఘనుడు.

**రెండవ చంద్రగుప్తుడు క్రీ.శ. 335-380**

చంద్రగుప్తుని చంద్రగుప్త విక్రమాదిత్యుడని కూడా పిలుస్తారు. వాకాటక రాజు రుద్రసేనునికి తన కుమార్తె ప్రభావతినిచ్చి వివాహం చేసాడు.

వాకాటకులతో ఏర్పడిన బంధుత్వ బలంతో చంద్రగుప్తుడు, మాళ్వా, గుజరాత్‌లలోని శకుల మీద విజయం పొందాడు. సాహిత్యాభిమాని అయిన చంద్రగుప్తుడు "నవరత్నాలు" అను 9 మంది కవులను పోషించాడు. కాళిదాసు వీరిలో ముఖ్యుడు.

ఇతని కాలంలో ఉజ్జయిని రాజకీయ, మత, వాణిజ్య కార్యకలాపాలకు కేంద్రంగా మారింది. ఉజ్జయిని వీరికి రెండవ రాజధాని.

ఇతని కాలంలో వచ్చి రాజ్యంలో పర్యటించిన చైనా యాత్రికుడు ఫాహియాన్ రచనలవలన గుప్తుల కాలంనాటి విశేషాలనేకం తెలిసాయి.

**హుణుల దండయాత్ర**

చంద్రగుప్తుని తరువాత కుమారగుప్తుడు క్రీ.శ. 414-415, స్కందగుప్తుడు క్రీ.శ. 455-467 వరుసగా పరిపాలించారు.

వీరికాలంలో హూణులు దండయాత్ర చేయగా స్కందగుప్తుడు వారినెదిరించి నిలువరించాడు.

తరువాత తోరమానుడు, మిహిరకులుడు అను హూణ సేనా నాయకులు గుప్తరాజ్యం మీద దండయాత్ర చేసారు. మిహిరకుడు క్రూర స్వభావం కలవాడు.

మాళ్వారాజు యుద్ధంలో మిహిరకులుని ఓడించాడు. దీనితో హూణుల దాడులు ఆగిపోయాయి.

హూణులు కాశ్మీరు, గాంధార, సింధులోయలలోని కొన్ని ప్రాంతాలలో స్థిరపడి భారత సమాజంలో కలిసి పోయారు.

**గుప్త సామ్రాజ్య క్షీణత**

1. గుప్తుల మత వర్గాల వారికి విరివిగా భూదానాలు చేయడం వలన ప్రభుత్వ ఆదాయం తగ్గిపోయింది.
2. రోమన్‌లు సిల్క్ తయారీని నేర్చుకొని, భారత్‌నుండి సిల్క్ దిగుమతి చేసుకోవడం మానివేసారు. కావున వాణిజ్య ఆదాయం గుప్తరాజ్యంలో తగ్గింది.

3. స్థానేశ్వరంలో పుష్యభూతి వంశంవారు బెంగాల్‌కు చెందిన సామంతులు గుప్తుల అధికారాన్ని ధిక్కరించి స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించుకొన్నారు.
4. గుప్తుల వద్ద తగిన సైన్యం లేకపోవడం వలన గుప్తులు తిరుగుబాట్లను అణచలేక పోయారు.
5. హూణుల దండయాత్ర వలన మాళ్వా, పంజాబ్, రాజస్థాన్ ప్రాంతాలను పోగొట్టుకొన్న గుప్తరాజులు పరిపాలనా నియంత్రణ కోల్పోయి రాజ్యం క్షీణించింది.

**2. గుప్తుల యుగంనాటి ముఖ్య సాంఘిక పరిణామాలను ఉపకులాల పుట్టుక, స్త్రీల ఉనికిని గురించి రాయుము**

బ్రాహ్మణ మత పునరుద్దరణను చేసిన గుప్తులు, వర్ణ వ్యవస్థ అమలుకు కట్టుబడ్డారు.

వర్ణవ్యవస్థలో సహజంగానే బ్రాహ్మణులు ఆధిపత్యం పొందారు.

హుణుల వంటి విదేశీయులు రావడం వలన ఉప వర్ణాలు పుట్టుకొచ్చాయి. ఈ పరిణామాన్ని గుప్తులు ఆపలేకపోయారు. హూణులు రాజ పుత్రులుగా భారతీయ సమాజంలో స్థిరపడ్డారు.

గుప్తుల కాలంలో భూములను పొందిన ప్రాంతీయ నాయకులు సమాజంలో గౌరవాన్ని పొందారు. కానీ సామాన్య వర్గాలు మాత్రం వెనుకబాటు తనాన్ని అనుభవించాయి.

సమాజానికి దూరంగా నివశించే చండాలురు దుర్భర జీవితాన్ని గడిపేవారని ఫాహియాన్ తన రచనలలో రాసాడు.

గుప్త యుగంలో స్త్రీల సామాజిక హోదా క్షీణించింది. పురాణ ఇతిహాసాలను స్త్రీలు వినరాదని, విద్యకు స్త్రీలు అనర్హులని స్త్రీల పట్ల ఆంక్షలు ఉండేవి. స్త్రీ ధనం పొందడానికి తప్ప ఆస్తిహక్కు స్త్రీకి ఉండేది కాదు. సతీసహగమనం వంటి దురాచారాలు స్త్రీలను మరింత దుర్భర పరిస్థితులలోకి నెట్టి వేసాయి.

నాడు స్త్రీలు గృహసంబంధమైన పనులకు పరిమితమై ఉండేవారు.

ధనవంతులు వేట, చదరంగం, జూదం, వినోదాలతో సౌకర్యవంతమైన జీవితాన్ని గడిపేవారు.

**3. గుప్తయుగంలో వ్యాపారం, వాణిజ్య పరిస్థితులను వివరించుము?**

గుప్తులకాలంలో రోమన్లు చైనీయుల నుండి సిల్క్ తయారీని నేర్చుకోవడం వలన, హూణుల దండయాత్రవలన విదేశీ వాణిజ్యం క్షీణించింది. పట్టణాలలో జనావాసాల సంఖ్య తగ్గింది. దంతపని, లోహపరిశ్రమ, ముత్యాల తయారీ, నేతపని, పూలమాలల తయారి, కుమ్మరి పని వృత్తులు నాటి ముఖ్య వృత్తులు. ప్రతి వృత్తికి ఒక శ్రేణి ఉండేది. శ్రేణికి ప్రత్యేకంగా "శ్రేణిబలం" అను రక్షక బలగం ఉండేది. శ్రేణులు కార్యనిర్వాహక, ఆర్థిక, న్యాయపరమైన అధికారాలను కలిగి ఉండేవి.

రాజులు శ్రేణి ధర్మాన్ని పాటించాలని ధర్మశాస్త్రాలు పేర్కొనడం నాటి రాజులు వ్యాపారానికి, వృత్తిపనులకిచ్చిన ప్రాధాన్యతను తెలుపుతున్నది.

ఈ కాలంలో పూజారి మత వర్గం ధనిక భూస్వామ్య వర్గంగా రూపొందింది.

నాడు ధనికులు బంగారు నాణేలను, సామాన్యులు గవ్వలను ద్రవ్యంగా ఉపయోగించేవారు.

**4. గుప్తుల యుగంలో మతరంగంలో వచ్చిన పరిణామాలను పేర్కొనుము?**

గుప్తుల కాలంలో ప్రాచీన బ్రాహ్మణ మతం హిందూ మతంగా రూపొందింది.

బౌద్ధమత స్థానంలో బ్రాహ్మణ మతం రాజాదరణను పొందింది.

విష్ణువు యొక్క "దశావతార సిద్ధాంతం" వీరికాలంలో అందరి ఆమోదం పొందింది.

మొదటి హిందూ దేవాలయాలు ఈ కాలంలోనే నిర్మించబడ్డాయి. విగ్రహారాధన ప్రారంభమయింది.

ప్రయాగ, బెనరస్‌లు ప్రధాన పుణ్యక్షేత్రాలుగా ప్రసిద్ధికెక్కాయి. విష్ణువు, శివుడు, బ్రహ్మ ప్రధాన దైవాలుగా పూజలందు కొన్నారు.

ఈ యుగంలో సూర్యుడు, గణపతి, దుర్గ మొదలగు దేవతలను ప్రజలు పూజించేవారు.

"ఉపనిషత్తులు" ఆధారంగా హిందూ మతంలో "భాగవత" శాఖ పుట్టుకొచ్చింది.

"భగవద్గీత"కు గుప్తుల కాలంలో ప్రాచుర్యం పెరిగింది.

అజంతా, ఎల్లోరా గుహలలోని గుప్తులకాలంనాటి చిత్రాలు బౌద్ధమతానికి నాడు గల ప్రజాదరణను తెలుపుతున్నాయి.

గుప్తులకాంలో మతరంగంలో వచ్చిన పరిణామాలు భారత దేశ మత చరిత్రలో మైలురాయి వంటిది.

**5. ఫాహియాన్ తన రచనలలో నాటి సామాజిక, మత పరిస్థితులను ఏ విధంగా వర్ణించాడు?**

జవాబు: రెండవ చంద్రగుప్తుని కాలంలో ఫాహియాన్ భారతదేశాన్ని సందర్శించాడు.

బౌద్ధ గ్రంథాల సేకరణ కోసం ఫాహియాన్ పంజాబ్, మధుర, కనోజ్, కపిలవస్తు, పాటలీపుత్రం, తామ్రలిప్తి సిలోన్, జావాలను సందర్శించాడు.

ఫాహియాన్ తన రచనలలో ఆనాటి సామాజిక మత విషయాలను పేర్కొన్నాడు.

ప్రజలు విద్యావంతులు, మర్యాద గణం కలవారు. ధర్మాన్ని పాటిస్తూ శాఖాహారాన్ని భుజించేవారు. వైశ్యులు దానధర్మాలు చేసేవారు, వైద్యసేవలు చేసేవారు. యాత్రికులకు సత్రాలు, ఆహార సౌకర్య, వైద్య సౌకర్యాలు కల్పించారు.

నాడు ఉరిశిక్ష వంటి కఠిన శిక్షలు లేవు.

ప్రజలు దొంగల భయం లేకుండా స్వేచ్ఛగా సంచరించేవారు. ప్రజలు నమ్మకస్తులు, వంచన తెలియదని ఫాహియాన్ రాసాడు.

ఫాహియాన్ నాటి మత పరిస్థితుల గురించి కూడా రాసాడు. పాటలీపుత్రంలో మహాయాన బౌద్ధమతం, హీనాయాన బౌద్ధమతానికి చెందిన 600 మంది భిక్షకులతో కూడిన విహారాలుండేవి.

పంజాబ్‌లో బౌద్ధమతం, మధ్య భారతదేశంలో బ్రాహ్మణ మతం ప్రాచుర్యంలో ఉండేవి.

రెండు మతాల వారు సహనంతో శాంతియుతంగా జీవించేవారని ఫాహియాన్ రాసాడు.

**6. గుప్తుల పరిపాలనలో రాజు స్థానం ఎటువంటిది?**

గుప్తుల కాలంలో రాజును విష్ణు యొక్క ప్రతిరూపంగా భావించేవారు. రాజరికం వంశపారంపర్యంగా నడుస్తుండేది. రాజు "రాజధర్మాన్ని" అనుసరించి పరిపాలన చేసేవాడు. రాజులు పరమభట్టారక, పరమేశ్వర అను బిరుదులు ధరించేవారు.

అవసర సమయాలలో రాజు సైనిక నాయకత్వం చేపట్టేవాడు.

ప్రతిభావంతులైన వారిని మంత్రులుగా రాజు నియమించేవాడు. రాజ్యంలో రాజు సర్వాధికారాలు కలిగి ఉండేవాడు.

**7. అంటరానివారు ఎవరు? గుప్తయుగంలో వారి సామాజిక ఉనికి ఏమిటి?**

అంటరాని వర్గంగా పరిగణించబడే చండాలురు జనావాసాలకు దూరంగా నివసించేవారు.

గ్రామంలోకి తమ రాకను చాటింపు ద్వారా తెలిపి తరువాత ప్రవేశించేవారు. చండాలుర దుర్భర జీవన పరిస్థితుల గురించి ఫాహియాన్ తన రచనలలో పేర్కొన్నాడు.

**8. భారత్, రోమన్, సామ్రాజ్యాల మధ్య వాణిజ్య క్షీణతకు గల రెండు కారణాలు తెల్పుము?**

హూణుల దండయాత్ర వలన విదేశీ వాణిజ్యం క్షీణించింది.

రోమన్లు చైనీయుల నుండి సిల్కు తయారీని నేర్చుకొన్నారు. కావున ఎగుమతులు తగ్గి సిల్కు పనివారు నష్టపోయారు.

## 2 మార్కుల ప్రశ్నలు

**1. కుమారామాత్యులు**

గుప్తుల కాలంనాటి కేంద్ర ప్రభుత్వానికి చెందిన ముఖ్య పాలకమండలిని కుమారామాత్యులని అంటారు. మహామంత్రి మహాదండనాయక, సంధి విగ్రహ వంటి మంత్రులను ఈ మండలి నుండి ఎంపిక చేసి నియమించేవారు.

**2. విష్ఠి**

ప్రభుత్వోద్యోగులకు, సైన్యానికి గ్రామీణులు ఉచిత నిర్బంధ సేవలను అందించేవారు. ఈ సేవలనే "విష్ఠి" అని అంటారు. ఈ సాంప్రదాయం రాజ్యంలోని కొన్ని ప్రాంతాలకు పరిమితం.

**3. భాగవత శాఖ**

గుప్తుల కాలంలో ఉపనిషత్తుల ఆధారంగా భాగవత శాఖ ఏర్పడింది. భాగవత శాఖ వారు విష్ణువును, శివుణ్ణి పూజించేవారు.

**4. ఫాహియాన్**

రెండవ చంద్రగుప్తుని కాలంలో ఫాహియాన్ భారత దేశానికి వచ్చాడు. పంజాబ్, మధుర, కనోజ్, కపిలవస్తు పాటలీపుత్రం, తామ్రలిపి మొదలగు నగరాలలో పర్యటించాడు. భారత దేశ చరిత్రకు సంబంధించిన అనేక విశేషాలు ఫాహియాన్ తన రచనలలో పేర్కొన్నాడు.

**5. హుణులు**

చైనా ప్రాంతానికి చెందిన హూణులు క్రూరులు. వీరి బాల్క్ రాజ్యంలో భారత భూభాగమైన గాంధార ఒక భాగంగా ఉండేది. గుప్తుల కాలంలో ఈ రాజ్య పాలకుడు తోరమానుడు భారతదేశం మీద దురాక్రమణ జరిపాడు.

**6. రాయగుప్తుడు**

గుప్తరాజైన రాయగుప్తుడు శకులు ఆక్రమించుకొన్న రాజ్య భూభాగాన్ని తిరిగి పొందడానికి తన భార్య ధృవా దేవిని శకులకు అప్పగించాడు. ఇతని తమ్ముడు రెండో చంద్రగుప్తుడు శకరాజును వధించి ధృవాదేవిని రెండో చంద్రగుప్తుడు శకరాజును వధించి ధృవాదేవిని రాజ్యానికి తీసుకొచ్చాడు.

**1 మార్కు ప్రశ్నలు (పాఠ్య ప్రశ్నలు)**

1. మహారాజాధిరాజ, పరమభట్టారక పరమేశ్వర అనునది గుప్తరాజుల బిరుదు.

2. గుప్తుల యొక్క ముఖ్యమైన ఉద్యోగి కుమారామాత్య

3. గుప్తుల కాలంనాటి భూమిశిస్తు 1/4 నుండి 1/6 వరకు వసూలు చేసేవారు.

4. గుప్తుల పరిపాలనలో ముఖ్యమైన విభాగాలు, విభాగాలకు అధిపతులను పేర్కొనుము?

జవాబు: భుక్తి – ఉపరిక

విషయము – విషయవతి

గ్రామ – గ్రామిక

**5. కులాల వర్గీకరణ ఆవశ్యకత ఎందుకు కలిగింది?**

జవాబు: హుణుల వంటి విదేశీయుల రాక వలన కులాల వర్గీకరణ ఆవశ్యకత ఏర్పడింది.

**6. ఏ వర్గం వారిని రాజపుత్రులని పిలిచారు?**

జవాబు: హుణులు

**7. ఏ ఆధారం వలన మనకు అంటరానితనం గురించి తెలియుచున్నది?**

జవాబు: ఫాహియాన్

**8. గుప్తుల యుగంలో పుట్టుకొచ్చిన స్త్రీ సమాజానికి సంబంధించిన దురాచారాలు తెల్పుము?**

జవాబు: బాల్య వివాహాలు, సతి, విద్యకు అనర్హత, ఆస్తికి హక్కులేదు, కుటుంబ కార్యకలాపాలకు పరిమితం.

**ఖాళీలను సరైన పదంతో పూరింపుమువద**

9. గుప్తుల యుగంలో వాణిజ్యం క్షీణించింది

10. గుప్తయుగానికి చెందిన మారక ద్రవ్యం గవ్వలు

11. శ్రేణులను ఈ విధంగా పేర్కొనవచ్చు ఆర్థిక వాణిజ్యమండలి

12. గుప్తరాజులు భాగవత మతస్తులు

13. విష్ణు స్మృతి గ్రంథం న్యాయశాస్త్ర గ్రంథం

14. భగవద్గీతలో పేర్కొనబడిన ఔతార పురుషుడు కృష్ణుడు

15. ఫాహియాన్ చైనా యాత్రికుడు

16. బౌద్ధమతం పంజాబ్ ప్రాంతంలో ఆచరణలో ఉండేదని ఫాహియాన్ తెలిపాడు.

17. ఈ కాలంలో అంటరానితనం ఉంది.

18. గుప్త వంశరాజులు ఉదారవాద పాలకులు

# 17 హర్షుడు (క్రీ.శ. 606-647)

గుప్తసామ్రాజ్య పతనానంతరం, వారి సువిశాల సామ్రాజ్యం విచ్ఛిన్నమై, దానిస్థానంలో అనేక రాజ్యాలు వెలిశాయి. వానిలో ముఖ్యమైనవి: మగధలో ఆనంతర గుప్తులు (వీరికి మహగుప్తులకు సంబంధం లేదు). కనోజ్‌లో మౌఖరీలు, వల్లభిలో మైత్రీకులు, స్థానేశ్వరంలో పుష్యభూతులు. వీనిలో పుష్య భూతులు శక్తివంతులు. ఈ వంశీయుడైన హర్షుడు ఉత్తర భారతంలోని అత్యధిక భాగాన్ని తన ఆధీనంలోకి తెచ్చాడు.

ఈ పాఠంలో హర్షవర్ధనుని గుణ గణాలు: అంటే విజేత, పాలనా దక్షత, సారస్వతాభిమాని, స్వయంగా పండితుడు, బౌద్ధమతాభిమాని, దానశీలత, నలందా విశ్వవిద్యాలయ పోషకుడు మున్నగు అంశాలను గురించి తెలుసుకొంటాం. ఈయన కాలంలోనే చైనా యాత్రికుడైన హుయన్‌సాంగ్ భారతదేశాన్ని సందర్శించాడు.

**1. హర్షుని పాలన ఫ్యూడల్ స్వభావం కలదని ఎలా చెప్పగలరు?**

జవాబు: హర్షుని రాజ్యంలో 20 మంది సామంత రాజులుండేవారు. వీరందరూ హర్షుని సార్వభౌమాధికారాన్ని గుర్తించారు. యుద్ధ సమయాలలో వీరు రాజుకు సైనిక సేవలు అందించేవారు. హర్షుడు ప్రభుత్వోద్యోగులకు, పండితులకు నగదుకు బదులు భూములు ఇచ్చేవాడు. హర్షుని పాలనా వ్యవస్థ నిరంతరం అభివృద్ధి చెందే భూస్వామ్య స్వభావం కలది.

**2. కనోజ్ పరిషత్ ముఖ్య సంఘటనలను పేర్కొని, అది ప్రయాగ పరిషత్‌కు ఎట్లు భిన్నమైనదో తెల్పుము?**

జవాబు: కనోజ్‌లో జరిగిన బౌద్ధమహాయాన సభకు హూయాన్‌త్సాంగ్ అధ్యక్షత వహించాడు. ఈ కనోజ్ పరిషత్‌కు 20 మంది సామంతులు, 3000 మంది మహాయాన హీనాయాన భిక్షువులు, 100 నలందా ఆచార్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బుద్ధుని బంగారు విగ్రహంతో కూడిన గోపురాన్ని హర్షుడు నిర్మించాడు. ఇచట జరిగిన మహాయాన మత చర్చలలో హుయాన్‌త్సాంగ్ ప్రముఖ పాత్ర నిర్వహించాడు. 18 రోజుల పాటు జరిగిన సభలు విజయవంతంగా ముగిసాక, దానధర్మాలను హర్షుడు చేసాడు.

**ప్రయాగపరిషత్**

ఐదు సంవత్సరాల కొక్కసారి జరిగేమహామోక్ష పరిషత్ 6వ సమావేశం ప్రయాగలో జరిగింది. ఈ సమావేశంలో రాజులు, మంత్రులు, ప్రభువర్గం, భిన్నమతస్థులు, పేదలు, అనాథలు మొదలగువారు ఒక లక్షమంది పాల్గొన్నారు. ఈ

సభలో మతభేదాలు లేకుండా ఖజానాలోని సంపదనంతా హర్షుడు దానం చేసాడు. తను ధరించిన వస్తువులను సైతం దానంచేసిన హర్షుడు తన సోదరి రాజశ్రీ ఇచ్చిన పాతవస్త్రాలు ధరించిన దానశీలి.

కనోజ్ పరిషత్ మతపరమైన చర్చావేదిక. ప్రయాగ పరిషత్ హర్షుని దానధర్మాల కార్యక్రమాల వేదిక. కనోజ్ పరిషత్‌లో హర్షుడు స్వదేశీయులతో పాటు విదేశీయులకు చర్చలలో భాగస్వామ్యం కల్పించాడు. ప్రయాగ పరిషత్‌లో హర్షుడు ప్రభువర్గంతో పాటు సామాన్య ప్రజలను కూడా ఆదరించి దానధర్మాలు చేసాడు. కనోజ్ పరిషత్ బౌద్ధమతం పట్ల హర్షుని అభిమానాన్ని తెలుపుతుంది. ప్రయాగ పరిషత్ హర్షుని మానవతావాద దృక్పథానికి అద్దం పట్టుతుంది.

**3. భారతీయుల గురించి హుయాన్‌త్సాంగ్ తన రచనలలో ఏమి చెప్పాడు?**

జవాబు: హుయాన్‌త్సాంగ్ క్రీ.శ. 629లో చైనా నుండి బయలుదేరి క్రీ.శ. 645లో తిరిగి చైనాకు చేరుకొన్నాడు. బౌద్ధమత గ్రంధాలను బుద్దుని ధాతువులను సేకరించాలనే లక్ష్యంతో ఇతను భారతదేశానికి వచ్చాడు. తనురాసిన సి-యు-కి గ్రంధంలో 7 శతాబ్దం నాటి భారతదేశ స్థితిగతులను పేర్కొన్నాడు.

నాడు ప్రభువర్గం, పురోహితవర్గం విలాసవంతంగా జీవిస్తుండేవారు. బ్రాహ్మణులు, క్షత్రియులు సాధారణ జీవితం గడిపేవారు. శూద్రులు వ్యవసాయదారులుగా పిలువబడేవారు. అంటరాని వారు ఊరువెలుపల నివశించేవారు.

ప్రజలు కోపిష్టులని, నిజాయితీపరులని హుయాన్‌త్సాంగ్ రాసాడు. సమర్ధవంతమైన హర్షుని పరిపాలనలో - రాజ్యంలోని ప్రజలు సుఖశాంతులతో జీవించేవారు. కానూజ్ ప్రజలు సంపన్నులని సిల్కు వస్త్రాలు ధరించేవారని, సంస్కృతం మాట్లాడేవారని రాసాడు.

**4. హర్షుని ఘనవిజయాలను, అతడు ప్రవేశపెట్టిన సంక్షేమ చర్యలను వివరించండి?**

జవాబు: పుష్య భూతివంశానికి చెందిన హర్షుడు క్రీ.శ.606 నుండి 647 వరకు పరిపాలించాడు. హర్షుడు తూర్పు పంజాబ్, నేటి ఉత్తరప్రదేశ్, బీహార్, బెంగాల్ రాష్ట్ర ప్రాంతాలతో కూడిన రాజ్యాన్ని పరిపాలించాడు. యుద్ధ విజయాలను, దానశీలత వంటి అనేక ఘనవిజయాలను హర్షుడు తన పాలనాకాలంలో సాధించాడు.

**హర్షుని సైనిక విజయాలు**

ఉత్తర భారతదేశంలోని అత్యధిక భాగాన్ని జయించి హర్షుడు పరిపాలించాడు. వల్లభి రాజుతో జరిగిన యుద్ధంలో విజయం పొందాడు. కాని దక్షిణాపథంవైపు సాగిన హర్షుని పురోగమనాన్ని చాళుక్య రెండవ పులకేశి నర్మదా ఒడ్డున అడ్డుకొన్నాడు.

**సమర్ధవంతమైన పరిపాలన**

హర్షుని రాజ్యంలో 20 మంది సామంతరాజులుండేవారు. పరిపాలనా సౌలభ్యంకోసం హర్షుడు తన సామ్రాజ్యాన్ని భుక్తులుగా, విషయాలుగా విభజించాడు. ఉపరిక భుక్తికి, విషయపతి విషయానికి, గ్రామ్యక్ గ్రామానికి అధిపతులుగా ఉండేవారు. ప్రభుత్వోద్యోగులకు, పండితులకు నగదుబదులు హర్షుడు భూములు ఇచ్చేవాడు.

**ఆర్థిక పరిస్థితులు**

భూమిశిస్తుగా పంటలో 1/6 వంతు మాత్రమే హర్షుడు నిర్ణయించాడు. పన్నుల భారం తక్కువ, వ్యాపారులకు రుసుముల భారం తక్కువ. వర్తక వ్యాపారాలు విరివిగా సాగి సంపద పెరిగింది. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేవారు. శిక్షలు కఠినంగా ఉన్నప్పటికి నేరాలు తగ్గలేదు.

రాజ్యం సిరిపంపదలతో తులతూగుతున్నదని భారతదేశానికి మధ్య ఆసియా, ఆగ్నేయాసియా రాజ్యాలకు మధ్య వాణిజ్యం విస్తృతంగా జరుగుతున్నదని హుయాన్‌త్సాంగ్ రాసాడు.

**బౌద్ధమతసేవ-కనోజ్ పరిషత్**

హర్షుడు జరిపిన కనోజ్ పరిషత్‌లో మహాయాన బౌద్ధమతం గురించి చర్చలు జరిగాయి. ఈ సభకు హుయాన్‌త్సాంగ్ అధ్యక్షత వహించాడు. బౌద్ధమతాభిమాని అయిన హర్షుడు కనోజ్‌లో 18 రోజులు బౌద్ధమత సభలను నిర్వహించాడు.

మహాయాన్ బౌద్ధమత చర్చలలో తిరుగులేని వాదనలు వినిపించిన హుయాన్‌త్సాంగ్‌పై జరిగిన హత్యాప్రయత్నాన్ని నివారించగలిగాడు. హర్షుడు హుయాన్‌త్సాంగ్ ఉపన్యాసాలకు ప్రభావితుడయ్యాడు.

**సాహిత్య సేవ**

హర్షుడు స్వయంగా కవి. హర్షుడు సంస్కృతంలో నాగానంద అను నాటకం రాసాడు. రత్నావళి, ప్రియదర్శని అను హాస్య రచనలు కూడా చేసాడు. ఈయన పోషణలోని కవులలో మయూరుడు, బాణుడు మరియు మాతంగ అను అంటరానివాడు కూడా ఉండేవాడు. భాన్సీ ఖేరా, మధ్యమిక శాసనాలలోని భాషాశైలి హర్షుని సృష్టేనని భావిస్తారు.

**విద్యాసేవలు**

హర్షుని పోషణలో నలందా విశ్వవిద్యాలయం అంతర్జాతీయ ఖ్యాతి నార్జించింది. నాల్గు అంతస్తుల భవనాలు, చల్లని ఆమ్రవనాల, సరోవరాలతో ఈ విశ్వవిద్యాలయం కూడుకొని ఉండేది. దీనిలో 10000 మంది విద్యార్థులు, 1500 మంది ఉపాధ్యాయులు ఉండేవారు. ఇందులో హీనాయాన, మహాయాన సిద్ధాంతాలు, వేద వాఙ్మయం, యోగ, సాంఖ్య, ఖగోళ, తర్క, వైద్య శాస్త్రాలను భోదించేవారు.

హుయాన్‌త్సాంగ్ ఈ విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసించి బౌద్ధన్యాయ శాస్త్రంలో పట్టాపొందాడు. ఈ విశ్వవిద్యాలయం పోషణార్థం హర్షుడు 200 గ్రామాలు దానం ఇచ్చాడు.

హర్షుని దానశీలత

హర్షుడు ప్రతి 5 సం॥లకు ఒక్కసారి మహామోక్ష పరిషత్‌ను నిర్వహించేవాడు. ఆరవ మహామోక్ష పరిషత్ ప్రయాగలో జరిగింది. ఈ పరిషత్‌కు సామంత రాజులు, ప్రభువర్గం, భిన్నమతస్థులు, పేదలు, అనాథలు కలిసి లక్షమంది హాజరైనారు.

ఈ పరిషత్‌లో హర్షుడు ఖజానాలోని సంపదతోపాటు, తన వంటి మీది విలువైన ఆభరణాలను కూడా దానంచేసాడు. దానశీలతలో హర్షునికి సాటైనవారు భారతదేశ చరిత్రలో కనబడరు.

**2 మార్కుల ప్రశ్నలు**

**1. హర్షచరిత్ర**

హర్షుని ఆస్థానకవి బాణుడు హర్ష చరిత్రను రచించాడు. ప్రభాకరవర్ధనుని "హుణహరిణకేసరి" అని హర్ష చరిత్ర వర్ణించింది. హర్షుని చరిత్ర తెలుసుకొనుటకు ఇది ముఖ్యమైన ఆధార గ్రంధం.

**2. మహామోక్ష పరిషత్**

హర్షుడు ఐదు సంవత్సరములకు ఒక్కసారి ప్రయాగలో మహామోక్ష పరిషత్ నిర్వహించేవాడు. ఈ పరిషత్తులో హర్షుడు బ్రాహ్మణులకు, అనాథలకు, బౌద్ధ భిక్షులకు దాన ధర్మాలు చేసేవాడు. హర్షుడు ఆరు మహామోక్ష పరిషత్‌లు నిర్వహించాడు.

**3. హ్యూయాన్‌త్సాంగ్**

బుద్ధుని జన్మభూమియైన భారతదేశాన్ని చూడటానికి హుయాన్‌త్సాంగ్ క్రీ.శ.630లో భారతదేశానికి వచ్చాడు. ఇతను కాశ్మీరు, పంజాబ్, కపిలవస్తు, వైశాలి, గయ, కాశినగరం, నలంద, ధాన్యకటకం మొదలగు ప్రదేశాలు సందర్శించాడు. తన పర్యటనను భావాలను సి–యూ–కి గ్రంథంలో పొందుపరిచారు.

**4. రాజ్యశ్రీ**

గౌడశశాంకుని చేతిలో భర్త గృహవర్మ హతమయ్యాక దేవగుప్తుడు రాజ్యశ్రీని బంధించాడు. వింధ్య పర్వతాలలో ఆత్మాహుతికి పాల్పడుతున్న సోదరి రాజ్యశ్రీని హర్షుడు రక్షించాడు. రాజ్యశ్రీతో కలసి హర్షుడు కనోజ్ రాజ్యాన్ని పరిపాలించాడు. రాజ్యశ్రీ ప్రభావం వలన హర్షుడు బౌద్ధమతాన్ని స్వీకరించాడు.

**1 మార్కు ప్రశ్నలు**

**1. హర్షుని పాలనకు సంబంధించిన ఆధారాలేవి?**

బాణుని హర్షచరిత్ర, హుయాన్‌త్సాంగ్ సి–యు–కి, హుయాన్‌త్సాంగ్ జీవిత చరిత్ర హ్యూలీ

**2. బాణుడు ఎవరు?**

– హర్షుని ఆస్థానకవి

**3. హర్షుడు సింహాసనం అధిష్టించిన సంవత్సరం ఏది?**

– క్రీ.శ. 606

**4. సింహాసనం అధిష్టించినంతనే హర్షుడు ఏ రాజ్యాన్ని పొందాడు?**

- కనోజ్

**5. హర్షుని సామంతులలో ఒకరి పేరు రాయండి?**

- కామరూప భాస్కర వర్మన్ లేదా వల్లభి ధృవసేనుడు

**6. పాలనా వ్యవస్థలో చివరి అంశం ఏది?**

- గ్రామం

**7. ఏ శాసనాలు హర్షుడు భూదానాలు చేసినట్లు చెబుతున్నాయి?**

- భాన్స్ ఖేరా, మధుబన్ శాసనాలు

**8. రాజుకు చెల్లించే భూమిశిస్తు ఎంత?**

- 1/6 వంతు

**9. హుయాన్‌త్సాంగ్ భారతదేశాన్ని ఎందుకు సందర్శించాడు?**

- నలందా విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసించుట, బౌద్ధ గ్రంథాలను, బౌద్ధ దాతువులను సేకరించుట.

**10. హుయాన్‌త్సాంగ్ బౌద్ధ మతంలో ఏ శాఖకు చెందినవాడు?**

- మహాయానం

**11. ఏ నగరాన్ని హుయాన్‌త్సాంగ్ వర్ణించాడు?**

- కనోజ్

**12. ఈ కాలం నాటి ప్రజల భాష ఏది?**

- సంస్కృతం

**13. కనోజ్ పరిషత్ ముఖ్య ఉద్దేశ్యమేది?**

- మహాయాన్ బౌద్ధమతాన్ని ప్రచారం చేయడం

**14. హర్షుని సామంతులెవరు కనోజ్ పరిషత్‌కు హాజరయ్యారు?**

- భాస్కర వర్మన్, ధృవసేనుడు

**15. ప్రయాగ పరిషత్ సమావేశం ఎన్ని సంవత్సరాల తరువాత జరిగింది?**

- ఐదు

**16. హర్షుడు పరమత సహనాన్ని పాటించాడని ప్రయాగ పరిషత్‌లో ఏ చర్యవల్ల తెలుస్తుంది?**

– మతభేదాలు లేక, దానధర్మాలు చేయుట

**17. నలందాలోని బౌద్ధ భిక్షువులు ఏ శాఖకు చెందినవారు?**

– మహాయానం

**18. నలందా విశ్వవిద్యాలయం పోషణ వనరులేవి?**

– రెండు వందల గ్రామాల ఆదాయవనరులు

**19. జతపరచుము**

| | | |
|---|---|---|
| అ) హర్ష చరిత్ర | – | హర్షుని జీవిత చరిత్ర |
| ఆ) రెండవ పులకేశి | – | చాళుక్యరాజు |
| ఇ) నాగానంద | – | హర్షుడు రాసిన నాటకం |
| ఈ) భుక్తి | – | పరిపాలనా విభాగం |
| ఉ) నలంద | – | విద్యాకేంద్రం |

# 18 కళింగ, బెంగాల్, కామరూపాల్లో సాంస్కృతికాభివృద్ధి

క్రీ.పూ. 3000 సంవత్సరాల నుండి ఉత్తర భారతం రాజకీయ సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక రంగాల్లో సాధించిన ప్రగతిని క్రితం పాఠాల్లో చదువుకొన్నాం. అయితే భారతదేశంలోని తూర్పు ప్రాంతంలో అంటే కళింగ, బెంగాల్, కామరూప (అస్సాం) ఇదే సమయంలో ఎట్టి ప్రగతికి నోచుకొనలేదు. క్రీ.శ. నాల్గవ శతాబ్ది వరకు ఈ ప్రాంతానికి సంబంధించిన ఎట్టి లిఖిత ఆధారాలు లభ్యంకాలేదు. కాని గుప్తశకంలో రాయబడిన అనేక శాసనాలు ఈ ప్రాంతంలో లభ్యమవటం వల్ల తూర్పు, ఉత్తర ప్రాంతలకు మధ్య సాంస్కృతిక సమన్వయం ఏర్పడిందని తెలుస్తుంది.

ఈ పాఠంలో తూర్పు ప్రాంతంలో అంటే కళింగ, బెంగాల్, కామరూపలందు జరిగిన అభివృద్ధిని, మార్పులను మనం చదువుతాం.

# 19 దక్షిణ భారతదేశ సంక్షిప్త చరిత్ర

ఇంత వరకు మనం ఉత్తర భారతదేశ చరిత్రలో జరిగిన ముఖ్య సంఘటనలను గురించి చదివాం. ఈ పాఠంలో ప్రాచీన కాలం నుండి క్రీ.శ. 12వ శతాబ్ది వరకు దక్షిణ భారతదేశ చరిత్రలో జరిగిన ప్రముఖ సంఘటనలను గురించి చదువుదాం.

దక్షిణ భారతదేశంలో దక్కన్ పీఠభూమి నేటి మహరాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సాలోని కొన్ని ప్రాంతాలు, తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లో కలవు. ఈ ప్రాంతమంతా అపార ఖనిజ సంపదకు, బంగారం, విలువైన రాళ్ళకు, సారవంతమైన భూములకు ప్రసిద్ధి. ఈ ప్రాంతంలో గోదావరి, కృష్ణా, కావేరి నదులు ప్రవహించి సస్యశ్యామలం చేశాయి. ఈ ప్రాంతాన్ని చేరులు, పల్లవులు, చాళుక్యులు, రాష్ట్ర కూటులు, చోళులు, పాలించారు. ఈ రాజ్యాలు భారతదేశ చరిత్రకు, సంస్కృతికి ఎనలేని సేవ చేశాయి.

# 20 మౌర్య పాలన ప్రాముఖ్యం

మౌర్యులు తొలిసామ్రాజ్య నిర్మాతలని, యావత్భారతాన్ని సమైక్యంచేసి, సమర్థవంతమైన పరిపాలన ప్రవేశ పెట్టారని మనం తెలుసుకున్నాం. ఈ పాఠంలో మౌర్యుల సామ్రాజ్య సుస్థిరతకు గైకొన్న పాలనాపరమైన, ఆర్థిక పరమైన నియంత్రణలను గురించి చదువుతాం. ముఖ్యంగా మౌర్యచక్రవర్తుల్లో మూడవ వాడైన ఆశోకుని గురించి అతని 'దమ్మ' విధానాన్ని గూర్చి, నేటికినీ ఎలా ఆచరణీయమో తెలుసుకుందాం. దీనివల్ల చరిత్రలో అశోకునికి మహోన్నత స్థానం ఎందుకు ఇవ్వబడిందో తెలుసుకుందాం.

**1. తమ అధికారాన్ని పెంపొందించుకొనటానికి మౌర్యులు గైకొన్న రాజకీయ పాలనా చర్యలు ఏవి?**

జవాబు: మౌర్యుల పరిపాలనా నిర్మాత చంద్రగుప్త మౌర్యుడు. సర్వాధికారైన రాజు, ధర్మసూత్రాలకు అనుగుణంగా రాజ్యపాలన చేసేవాడు. అధికార వ్యవస్థీకరణ కోసం రాజ్యాన్ని భాగాలుగా విభజించి నగర, స్థానిక పాలనను ఏర్పరచారు. ఈ పాలనా వ్యవస్థలో తమ అధికారాన్ని అమలుపరచుటకు పెద్ద సైన్యాన్ని ఏర్పరచారు. ఇందులో పదాతి, గజ, నౌక బలగాలుండేవి. అధికార నిర్వహణకు 18 మంది "తీర్థుల"ను ఉద్యోగుల, శత్రురాజులు, ఉద్యోగుల కదలికలు తెలియచేయడానికి వేగులను మౌర్యరాజులు నియమించారు.

సువిశాల రాజ్యాన్ని నియంత్రించడానికి కావలసిన వార్త, రవాణా సౌకర్యాలను ఏర్పరచారు. దేశ రాజధాన్ని పాటలీపుత్రాన్ని వివిధ ప్రాంతాలతో కలిపే అనేక రహదారులు నిర్మించారు.

**2. మౌర్యులు ప్రవేశపెట్టిన ఆర్థిక (నిబంధనలేవి?) నియంత్రణ లేవి?**

జవాబు: 1) ప్రజాసంక్షేమాన్ని, సువిశాల సైన్యాన్ని, ఉద్యోగ స్వామ్యాన్ని పోషించడానికి విస్తృతమైన ఆర్థిక వనరులు కావాలి. ఆర్థిక కార్యకలాపాల మీద ప్రభుత్వ నియంత్రణ ఏర్పరచుకోవలసిన అవసరాన్ని పాలకులు గుర్తించారు. వ్యాపార కార్యకలాపాలను, వ్యవసాయాన్ని పర్యవేక్షించడానికి శాఖాధిపతులను నియమించారు. వర్తకం మీద సుంకాలు విధించి కుషాణురాజులు అధిక సంపదను సంపాదించగలిగారు. సిల్కు, మిరియాలు, కుంకుమ పువ్వు, ముత్యాలు, వజ్రాలు, విలువైన రాళ్ళు, బంగారం, వెండి నాణేలు భారత్ నుండి రోమ్‌కు దిగుమతి అయ్యేవి. ముడిగాజు, తగరం, రాగి, మధురసం భారతదేశ రాజులు దిగుమతి చేసుకొనేవారు.

2) మధ్యఆసియా ప్రభావం వలన భారతదేశంలో బంగారు నాణేలు ఉపయోగం పెరిగింది. రోమన్ నాణేలను అనుకరిస్తూ కుషాణులు అధిక సంఖ్యలో నాణాలు ముద్రించారు.

3) మధ్య ఆసియా ప్రభావం వలన వ్యాపారానికి అనుబంధమైన వృత్తులు కూడా అభివృద్ధి చెందాయి. గతంలో

ఎన్నడూలేని విధంగా వృత్తుల సంఖ్య 75కు పెరిగింది. అందులో ముఖ్యమైనవి బంగారం, వెండి, రాగి, ఇనుము, బట్టల తయారీ వృత్తులు ముఖ్యమైనవి.

4) మధ్యఆసియా ప్రభావం వలన నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గాజు పరిశ్రమ అభివృద్ధి చెందింది.

5) కనిష్కుని విగ్రహంలో తోలు బూట్లు, ప్యాంట్ ఉండటం వలన నాడు తోలు పరిశ్రమ మంచి ప్రగతి దశలో ఉన్నట్లు చెప్పవచ్చు.

**3. ఏ పద్ధతి ద్వారా విదేశీయులు భారత సమాజంలో విలీనమయ్యారు?**

జవాబు: మధ్యఆసియా దండయాత్రల వలన భారతదేశంలోని గ్రీకులు, శకులు, పార్థియన్‌లు, కుషాణులు మొదలగు విదేశీయులు వచ్చారు. వీరందరు స్థానిక మతాలలో కలిసిపోయి భారతదేశంలో స్థిరపడిపోయారు. కుమ్రాహర్‌లో నిర్మాణాలకు కలపను వాడారు. గుండ్రపు బావుల నిర్మాణం ఈ యుగం యొక్క ప్రత్యేకత. ఏకశిలారథాలపై మెరిసే పాలిష్‌ను వాడటం ఒక ప్రత్యేక విశేషం.

**రహదారులు**

మౌర్యులు వాయవ్య ప్రాంతం నుండి పాటలీపుత్రానికి రాచబాట నిర్మించారు. పాటలీపుత్రం నుండి మధ్యప్రదేశ్ గుండా కళింగ, ఆంధ్ర, కర్ణాటకలకు రహాదార్లను నిర్మింపచేసారు.

**ఇతర భౌతిక సంస్కృతి విశేషాలు**

మౌర్యుల కాలంలో కొత్త భూముల్ని సాగులోకి తెచ్చారు. రైతులకు విత్తనాలు సరఫరా చేసారు. రుణ సౌకర్యం కల్పించారు. నీటి వనరులను కల్పించారు. పన్నులను కూడా తగ్గించారు. భౌతిక సంస్కృతి గంగానది ప్రాంతం నుండి రాజ్యమంతటా క్రమంగా విస్తరించింది.

**భౌతిక సంస్కృతి విలువల సమన్వయం**

భౌతిక సంస్కృతి విలువలు మానవ విలువలను తప్పు దారి పట్టించే ప్రమాదం ఏర్పడకుండా మౌర్యులు జాగ్రత్తులు తీసుకొన్నారు. అశోకుడు నియమించిన ధర్మమహా మాత్రులను, ఉద్యోగులు ధర్మాన్ని దేశమంతా తిరిగి ప్రచారం చేసేవారు. నీతి వంతమైన సమాజాన్ని నిర్మించడానికి కావలసిన బోధనలు చేసేవారు. ఇనుము వాడకం, మెరిసే మృణ్మయ పాత్రల కలయికత ఏర్పడినది మౌర్యుల భౌతిక నిర్మాణసంస్కృతి.

**4. మౌర్యయుగంలో నిర్మాణ, భౌతిక సంస్కృతి వ్యాప్తిచెందిన విధానాన్ని గురించి రాయండి?**

జవాబు: మౌర్యుల భౌతిక నిర్మాణం సంస్కృతి గంగా మైదానం నుండి ఇతర ప్రాంతాలకు విస్తరించింది. కాల్చిన ఇటుక, కలపతో కూడుకొన్న మౌర్యుల తరహా నిర్మాణాలు క్రమంగా బెంగల్, ఒరిస్సా, ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాలకు విస్తరించాయి. ఉత్తర భారతదేశానికి పరిమితమైన విద్దాంక నాణేలు మౌర్యుల కాలంలో దక్షిణభారతదేశంలో కూడా లభ్యమయ్యాయి. పాటలీపుత్రం నుండి రహదారి మార్గాలను దక్షిణ భారతదేశానికి నిర్మించడం జరిగింది.

ఈ విధంగా మౌర్యుల నిర్మాణాత్మక భౌతిక సంస్కృతి గంగామైదానం నుండి రాజ్యమంతటా విస్తరించింది.

**5. చరిత్ర కారులు అశోకునికి చరిత్రలో మహోన్నత స్థానాన్ని ఎందుకు కల్పించారు. ఆయన సిద్ధాంతాలు నేటి కాలానికి ఎలా వర్తిస్తాయి?**

జవాబు: అహింస, పరమత సహనం, విశ్వశాంతి మొదలగు సిద్ధాంతాలను బోధనలలోనూ, ఆచరణలోనూ కనబరచిన మొట్టమొదటి చక్రవర్తి అశోకుడు. అశోకుని సిద్ధాంతాలు నేటికీ అత్యంత ప్రాధాన్యతను కలిగి ఉన్నాయి.

**యుద్ధాలకు స్వస్థి–శాంతి సందేశం**

అశోకుడు కళింగ యుద్ధంలో విజయం పొందాడు కాని యుద్ధంలో జరిగిన అపార రక్తపాతం అతని మనసులో పశ్చాత్తాపాన్ని కలిగించింది. యుద్ధ విజయాలకంటే ధర్మవిజయాలు గొప్పవని భావించాడు. మానసిక పరివర్తనకు లోనైన అశోకుడు అప్పటినుండి యుద్ధాలు మానివేసాడు. ఇక మీదట రాజ్యంలో యుద్ధభేరీల స్థానంలో ధర్మఘోషలు మాత్రమే వినపడాలని ప్రకటించాడు. ప్రపంచ చరిత్రలో యుద్ధ విజేతయై యుద్ధాన్ని త్యజించిన ఘనుడు అశోకుడొక్కడే కనిపిస్తాడు. భావి పాలకులకు శాంతిస్థాపనలో అశోకుడు మార్గదర్శకుడుగా నిలిచాడు.

**అశోకధర్మం–సమకాలీనత**

మానవ సంబంధాలు ఉత్తమ సమాజ నిర్మాణానికి ప్రాతిపదికలు, కుటుంబం, పెద్దలు, బ్రాహ్మణుల పట్ల, అనాథల పట్ల, మూగజీవుల పట్ల ఎలా మెలగాలో అశోకుడు తన బోధనలలో వివరించాడు. సమాజంలోని వివిధ వర్గాల మధ్య సత్సంబంధాలు ఏర్పరచడానికి కలిగివుండవలసిన ప్రవర్తనా నియమావళిని అశోకుడు రూపొందించాడు. మానవత్వం, సహానుభూతి ప్రాతిపదికలుగా ఇతను రూపొందించిన ప్రవర్తనా నియమావళి, మానవ సంబంధాలు, విచ్ఛిన్నమవుతున్న నేటి సమాజానికి ఎంతో అవసరమైనవి.

**మతసహనం–సమకాలీనత**

అశోకుడు బౌద్ధమతస్థుడైనప్పటికీ ఇతర మతాల పట్ల వివక్షత చూపలేదు. బౌద్ధమతస్థులతో పాటు ఇతర మతాల వారికి ఉదారంగా దానాలిచ్చాడు. 12వ రాతి ఫలక శాసనంలో అన్యమతాలను గౌరవించడం ద్వారా తమ మత ఔన్నత్యాన్ని చాటవలెనన్న అశోకుని ప్రబోధం నేటికీ ఆచరణీయమైనదే.

**శాంతిదూతలు – ధర్మమహామాత్రులు**

అశోకుడు శాంతి, ధర్మప్రభోదాల కోసం ధర్మమహామాత్రులను ఉద్యోగులను నియమించాడు. వీరు రాజ్యంలోనూ, సరిహద్దు రాజ్యాలలోనూ పర్యటించి శాంతియుత సహజీవనం గురించి బోధనలు చేసేవారు. అందువల్లనే అశోకుడు ప్రాజ్ఞచక్రవర్తిగా కీర్తించబడ్డాడు.

**అశోకుని రాజధర్మం–సమకాలీనత**

అశోకుడు ఉదాత్తమైన రాజధర్మ స్వభావాన్ని కలిగి వుండేవాడు. ప్రజలందరూ కన్నబిడ్డల లాంటివారని ప్రకటించాడు. అటువంటి ప్రజల సంక్షేమంకోసం నిత్యం కృషి చేసాడు. ప్రజలను విద్యావంతులు చేయడానికి అనేక చర్యలు తీసుకొన్నాడు.

రాజ భేషజానికి తావివ్వకుండా ప్రజల సమస్యల పరిష్కారానికి నిత్యం అందుబాటులో ఉండేవాడు.

పరిపాలనా ప్రయోజనాలు అందించడానికి ప్రజలకు ప్రభుత్వాలు సామీప్యత కలిగి ఉండాలని అశోకుడు ఆచరణలో చూపించాడు. ఇది నేటి పాలకులకు మార్గదర్శకమైన విధానం.

**విదేశాలతో సాంస్కృతిక సంబంధాలు**

గ్రీకు, శ్రీలంక, మధ్యఆసియాలకు అశోకుడు బౌద్ధభిక్షకులను పంపాడు. శాంతి, అహింసా సిద్ధాంతాలను ఆదేశాలలో ప్రచారం గావించి భారతదేశ ప్రాధాన్యతను పెంచాడు. విదేశాలలో భారతదేశ కీర్తి ప్రతిష్ఠలు ఈ చర్యల వలన విస్తరించాయి.

**రాజకీయ సమైక్యత**

ప్రజలందరికీ అర్థమయ్యే ఒకే భాష, ఒకే లిపి, ఒకే సంస్కృతిని అశోకుడు రూపొందించాడు. దీని వలన సాంస్కృతిక సమైక్యత, తద్వారా రాజకీయ సమైక్యతను సాధించాడు. అశోకుడు సాధించిన ఈ విజయాలు మహోన్నతమైనవని, నేటికీ ఆచరణీయమైనవని రెపరెపలాడే జాతీయ జెండా మీద కనిపించే నాలుగు సింహాల ధర్మచక్రం చాటుతుంటుంది.

**2 మార్కుల ప్రశ్నలు**

**1. అర్ధశాస్త్రము**

మౌర్యుల పరిపాలన గురించి తెలియచేసే అర్ధశాస్త్రం గ్రంథాన్ని కౌటిల్యుడు రాసాడు. ఇది ప్రసిద్ధ రాజనీతి గ్రంథం. ఈ గ్రంథంలో రాజ్యపాలనా నిర్వహణ కొరకు కౌటిల్యుడు అనేక పద్ధతులు, సూచనలు పొందుపరిచాడు.

**2. సాంచి స్థూపం**

మధ్యప్రదేశ్‌లోని భోపాల్ వద్ద గల సాంచి స్థూపాన్ని అశోకుడు నిర్మించాడు. ఈ బౌద్ధస్థూపం 36.50 మీటర్ల చుట్టుకొలత 23.25 మీటర్ల ఎత్తు కలిగివున్న నిర్మాణం. ఇది బౌద్ధకట్టడాలలో గొప్పకట్టడం. 3.30 మీటర్ల ఎత్తుగల శిలా నిర్మితమైన చతురస్రాకారపు ప్రాకారము ఇది కలిగివున్నది.

**3. కళింగయుద్ధం**

అశోకుడు క్రీ.శ.261లో కళింగపై దండెత్తాడు. యుద్ధంలో విజయం పొందిన అశోకుడు జరిగిన ప్రాణనష్టం చూసి యుద్ధాల పట్ల విరక్తిపొందాడు. ఈ యుద్ధం అశోకునిలో నూతన పరివర్తన తెచ్చింది. యుద్ధాలుమాని ధర్మప్రచారం చేయాలని అశోకుడు నిర్ణయించుకొన్నాడు.

**4. సారనాథ్**

సారనాథ్‌లోని నాలుగు సింహాలు, ధర్మచక్రం గల కిరీటం మౌర్యులకాలం నాటి అపురూప శిల్పం. సారనాథ్ శిలా స్థంబంపై వున్న నాలుగు సింహాలు, ధర్మచక్రాన్ని మన జాతీయ చిహ్నంగా తీసుకోవడం జరిగింది.

**1 మార్కు ప్రశ్నలు**

1. **మౌర్యయుగంలో రాజ్యానికి గల అధికారాలు?**

– అపరిమితం

2. **వ్యవసాయశాఖ అధ్యక్షుని ఏ పేరుతో పిలిచేవారు?**

– సీతాధ్యక్ష

3. **మౌర్యులు నిరంతరం నూతన ఆదాయ మార్గాలను అన్వేషించుటకు గల ఒక కారణం తెల్పండి?**

– సువిశాలమైన ఉద్యోగ స్వామ్యాన్ని పోషించడానికి

4. **మౌర్యుల యుగంలో ఏ ఆధారం ద్వారా గనుల నుండి ఆదాయం లభించేదని తెలుస్తుంది?**

– కౌటిల్యుని అర్ధశాస్త్రము

5. **లోమాస్ రుషి గుహలు ఏ వాస్తుకళకు చెందినవి?**

– రాతిగుహాలయ వాస్తుకళ

6. **అశోకుని ఏ స్థంభంపైన ఉన్న చిహ్నాలు జాతీయ చిహ్నాలుగా గ్రహించబడినవి?**

– సారనాథ్, నాలుగు సింహాలు, ధర్మచక్రం

7. **ఉత్తర భారత నల్లరంగు పాలిష్ మట్టి పాత్రలు అనగానేమి?**

– మౌర్యయుగం తళతళమెరిసే మట్టిపాత్రలు

8. **మౌర్యయుగంలో జరిగిన రెండు నగరాల నిర్మాణాలు తెలపండి?**

– పాటలీపుత్రం, కీమ్రహార్

9. **మౌర్యులు దక్షిణదేశానికి విస్తరించారని చెప్పడానికి రెండు ఆధారాలు పేర్కొనండి?**

– విద్దాంగ నాణేలు, అశోకుని స్థంభాలు, మస్కి, ఎర్రగుడి శాసనాలు

10. **యుద్ధానికి బదులు అశోకుడు సాగించిన దిగ్విజయమేమి?**

– ధర్మవిజయము

11. **12వ రాతిఫలక శాసనం సారాంశమేమి?**

– మతసామరస్యం

12. **అశోకుడు తన సందేశాన్ని బాహ్యప్రపంచానికి వ్యాప్తిచేసినట్లు ఉదాహరణలు తెల్పండి?**

– విదేశాలకు రాయబారులను పంపుట

13. **ధర్మాన్ని పాటించడానికి అశోకుడు స్వయంగా పాటించిన నియమాలు ఏవి?**

– వేటను మాని ధర్మయాత్రలు చేసాడు.

# 21 మధ్య ఆసియా రాజ్యాలతో సంబంధాలు

ముందు పాఠంలో మౌర్యులపాలనా విశిష్టతను గురించి చదివాం. మౌర్య యుగానంతరం భారతదేశం అనేక విదేశీ దండయాత్రలకు గురైంది. ఈ విదేశీదాడులు సాగించిన వారే ఇండో – గ్రీకులు, పార్థియనులు, కుషాణులు వీరు మధ్య ఆసియా నుండి తూర్పు దిశగా తరలివచ్చి వాయవ్య భారతంలో ప్రవేశించారు.

ఈ పాఠంలో మధ్య ఆసియాకు, భారత్‌తో ఏర్పడిన సంబంధాలు, భిన్నరంగాల్లో అనగా పాలన, వర్తకం, సమాజంలో, వృత్తులు, మతం, శాస్త్రం సారస్వతరంగాల్లో వచ్చిన మార్పులను గురించి చదువుతాం. ఈ మధ్య–ఆసియా వాసులు భారతదేశాన్ని తమ జన్మ భూమిగా భావించి, భారతీయ సంస్కృతిలోని పెక్కు అంశాలను తమ సంస్కృతికి అనుగుణంగా మార్పు చేసికొన్నారు. ఈ ప్రక్రియలో మధ్య ఆసియా సంస్కృతి ప్రభావం భారత్‌పైన, భారత సంస్కృతి ప్రభావం మధ్య ఆసియా పైన ప్రసరించాయి.

**1. మధ్యఆసియాదాడుల వలన భారతదేశ పాలనా విధానంలో వచ్చిన మార్పులేవి?**

జవాబు:– మధ్యఆసియా ప్రభావం వలన భారతప్రభుత్వ వ్యవస్థలో కొత్తమార్పులు చోటుచేసుకున్నాయి. శకులు, కుషాణులు, రాజుదైవాంశ సంభూతుడనే సిద్ధాంతాన్ని అనుసరించారు. ఈ సిద్ధాంతం ప్రకారం రాజు "దేవుని పుత్రుడు" దీని వలన రాజు గౌరవం పెరిగింది. దానితో పాటు రాజుకు వ్యతిరేకంగా తిరుగుబాట్లు లేకుండా చేసుకోగలిగారు.

రాజ్యాన్ని సాత్రపీలు లేదా రాష్ట్రాలుగా విభజించే విధానాన్ని మధ్యఆసియా పాలకుల నుండి గ్రహించారు. దేవపుత్ర, మహారాజాధిరాజ వంటి బిరుదులు కూడా మధ్యఆసియా–ప్రభావం వల్లనే భారతదేశంలో ప్రవేశించాయి.

తలపాగా, ప్యాంటులు, డ్రాయర్లు, టోపీలు, శిరస్త్రాణాలు ధరించడం, గుర్రపు జీనులను ఉపయోగించడం మొదలగునవి మధ్యఆసియా ప్రభావ ఫలితమే.

**2. వర్తక, ఆర్థిక వ్యవస్థపై మధ్యఆసియా దండయాత్రల ప్రభావం తెల్పండి?**

జవాబు: మధ్యఆసియా దండయాత్రల ప్రభావం వలన భారతదేశ వర్తక, ఆర్థిక వ్యవస్థలో నూతన పరిణామాలు ఏర్పడ్డాయి. రోమ్ నుండి చైనాకు గల సిల్కు రహదారి కుషాణు రాజ్యం గుండా పోతుంది.

1) సిల్కు రహదారిలో మార్కెట్ శాఖాధిపతిని ఫణ్యాధ్యక్షుడని పిలచేవారు. తూనికలు, కొలతలు, నీటిపారుదలకు శాఖాధిపతులను నియమించారు. "సీతాధ్యక్షుని" ఆధీనంలోని ప్రభుత్వ భూములలో సాగుమీద లభించే ఆదాయాన్ని

ప్రభుత్వానికి చెల్లించేవారు. ప్రభుత్వ ఆధీనంలోని గనులకు "అకరాధ్యక్షుడు" అధిపతి వీటి మీద పన్నుల వలన ప్రభుత్వానికి ఆదాయం లభించేది. భూమిశిస్తు, నీటిపారుదల పన్ను, కస్టమ్స్ సుంకాలు, పుట్టి పన్ను, దేవాలయాలపై పన్నుల వలన కూడా ఆదాయం లభించేది. కొన్ని పన్నులను నగదురూపంలో, కొన్ని పన్నులను వస్తురూపంలో చెల్లించేవారు. ఆర్థిక కార్యకలాపాల క్రమబద్ధీకరణ వలన ఖజానాకు ఆదాయం పెరిగింది.

**3. మౌర్యుల యుగంలో నెలకొన్న నిర్మాణ సంస్కృతి లక్షణాల గురించి రాయండి?**

జవాబు: భారతదేశంలో మౌర్యులు నిర్మాణాత్మక భౌతిక సంస్కృతిని ఆవిష్కరించారు.

**లోహపు వస్తువులు**

పాలకులు, వర్తకులు, బౌద్ధ భిక్షువుల కృషివలన గంగానదీ ప్రాంతం నుండి భౌతిక సంస్కృతి ఇతర ప్రాంతాలకు విస్తరించింది. ఇనుముతో చేసిన గొడ్డళ్ళు, కొడవళ్ళు, నాగళ్ళు దక్షిణ బీహార్‌లో నాడు విస్తృతంగా వాడేవారు. మృణ్మయ పాత్రలు కూడా వాడుకలో ఉండేవి.

**నిర్మాణాలు**

నాడు కాల్చిన ఇటుక, కలపతో భవనాలను నిర్మించేవారు. పాటలీపుత్ర రాజభవనాన్ని కలపతోనే నిర్మించారు.

1) గ్రీకురాయబారి హలిమోడోరస్ తాను "భాగవత" మతస్థుడునని బెస్‌నాగర్ శాసనంలో చెప్పుకొన్నాడు.

2) కనిష్కుని నాణేలపైన కనిపించే శివుని బొమ్మ ఇతర కుషాను రాజొకరు ధరించిన "వసుదేవ" బిరుదులు స్థానిక మతాల పట్ల వారికిగల విశ్వాసాన్ని తెలుపుతున్నవి.

3) మీనాందర్ బౌద్ధమతాన్ని స్వీకరించాడు. కనిష్కుడు బౌద్ధమతానికి విశేషసేవలు చేసారు. కనిష్కుడు చివరికి మహాయాన బౌద్ధమతాన్ని స్వీకరించాడు.

వీరిలో చాలామంది క్షత్రియులుగా పరిగణించబడ్డారు. ఆ విధంగా వర్ణవ్యవస్థలో భాగమై భారతదేశంలో స్థిరపడిపోయారు.

**4. వాస్తు, శిల్పకళలకు మధ్యఆసియా వాసులు చేసిన సేవ ఎట్టిది?**

జవాబు: మధ్యఆసియా వాసుల ప్రభావంవలన భారతీయ శిల్పకళలో నూతన లక్షణాలు ఏర్పడ్డాయి. భారతదేశ గాంధార శిల్పంలో గ్రీకు–రోమన్ శిల్ప లక్షణాలు కనబడతాయి.

1. కుషాణుల కాలానికి చెందిన బుద్ధ విగ్రహాలలో అపోలోనియన్ ముఖము.
2. గ్రీకురోమన్ శైలి జుట్టు
3. విగ్రహంపైన సన్నని వస్త్రము, రోమన్ టాగా శైలిలలో ఉన్నాయి.
4. స్వదేశీ శిల్పకళరీతులలో మధురశైలి ముఖ్యమైనది కుషాణుల ప్రభావం వలన ఈ శిల్ప రీతిలో నూతన లక్షణాలు కనిపిస్తాయి.
5. ఎర్రమట్టి మరియు ఇసుకరాయి విగ్రహాలు నాడు తయారుచేయడం.

6. మధురలోని తలలేని కనిష్కుని విగ్రహంలో కనబడే లక్షణాలలో కుషాణుల ప్రభావం కనిపిస్తుంది.

7. తొలిసారిగా బుద్ధుని విగ్రహం రాతి ఫలకలపై జాతక కథల శిల్పాలు చెక్కబడినవి. మహావీరుని విగ్రహాలుకూడా మధుర శిల్పరీతిలో కనిపిస్తాయి.

8. మధ్యఆసియా ప్రభావం వలన వాస్తుకళలో కూడా మార్పులు కనిపిస్తాయి.

9. స్థూపాల వద్ద తోరణాలు బుద్ధుని జీవిత విశేషాల శిల్పాలు చెక్కబడ్డాయి. స్థూపాల చుట్టూ ప్రహరీలు కూడా నిర్మించడం జరిగింది. సాంచి, బార్హూత్, నాగార్జున కొండ, అమరావతి, స్థూపాలలో ఈ లక్షణాలు కనిపిస్తాయి.

**2 మార్కుల ప్రశ్నలు**

**1. సత్రాపీలు**

మధ్య ఆసియా పాలకులు..... తమ రాజ్యాన్ని కొన్ని రాష్ట్రాలుగా విభజించారు. రాష్ట్రాలను సత్రాపీలు అని పిలిచేవారు. కొన్ని సత్రాపీలకు మిలటరీ గవర్నర్లు నియమించబడినారు. వీరిని "సత్రప్"లని అంటారు.

**2. సిల్కు రహదారి**

రోమ్ నుండి చైనాకు గల సిల్క్ రహదారి కుషాణు రాజ్యంగుండా నిర్మించబడి ఉండేది. ఈ మార్గంలో జరిగే వ్యాపారం, వర్తకుల మీద సుంకాలు విధించడం వలన కుషాణు రాజులకు అధిక లాభం చేకూరేది.

**3. గాంధార శిల్పం**

భారతీయ గ్రీకు–రోమన్ శిల్పకళారీతుల సమ్మేళనం వలన గాంధార శిల్పరీతి పుట్టుకొచ్చింది. కుషాణుల కాలంలో బుద్ధుని విగ్రహాల్లో అపోలోనియన్ ముఖం, గ్రీస్, రోమన్ శైలిలో జుట్టు, విగ్రహంపై సన్నని వస్త్రం, రోమన్ టోగా శైలిల సమ్మేళనం కనిపిస్తుంది.

**4. చరకుడు**

కనిష్కుని ఆస్థానంలో చరకుడను వైద్యశాస్త్రజ్ఞుడు ఉండేవాడు. ఇతను "చరకసంహిత" గ్రంధాన్ని రాసాడు. ఈ గ్రంథంలో ఔషధాలు, శస్త్రచికిత్స, జబ్బులకు వాడవలసిన మందులను గురించి వివరించారు.

**5. మీనాందర్**

బాక్ట్రియన్ గ్రీకు పాలకులలో గొప్పవాడు మీనాందర్. సాకలా నగరాన్ని రాజధానిగా చేసుకొని ఇతను పరిపాలించాడు. బౌద్ధ పండితుడు నాగసేనుడితో మీనాందర్ చేసిన మత చర్చలను "మిళిందన్హ" గ్రంథంలో పొందుపరచడం జరిగింది.

**6. గొండోఫర్నస్**

ఇండోపార్థియన్ వంశపాలకులలో గొండోఫర్నస్ (క్రీ.శ.1945) గొప్పరాజు. ఇతని కాలంలో క్రైస్తవ మత వ్యాప్తికోసం సెయింట్ థామస్ వచ్చాడు.

**1 మార్కు ప్రశ్నలు**

**1. శకులు, కుషాణు రాజ్య ధర్మ స్వభావము, లక్షణాలు తెల్పండి?**

– రాజు దైవాంశ సంభూతుడను భావన

**2. మౌర్య మధ్యఆసియా దేశాల పాలనా భావనలో ముఖ్య భేదములేమి?**

– మౌర్య పాలన పూర్తిగా కేంద్రీకృత వ్యవస్థకాగా, మధ్యఆసియా రాజ్యాలలో వికేంద్రీకరణకు ప్రాధాన్యతనిచ్చారు.

**3. స్ట్రాట్‌గోస్ అనగా ఎవరు?**

– సత్రాపీలుగా నియమింపబడిన మిలటరీ గవర్నర్లు

**4. కుషాణుల రాజరిక ముఖ్యలక్షణాలు ఏవి?**

– ద్వంద లేదా ఉమ్మడిపాలన

**5. భారత సైన్యంలో మధ్యఆసియా రాజులు తెచ్చిన ముఖ్య మార్పు ఏమి?**

1 అశ్వికదళం

**6. సిల్కు రహదారి ఏ రాజ్యాన్ని కలుపుతుంది?**

– చైనా నుండి రోమ్ వరకు సిల్క్ రహదారి

**7. కుషాణులకు సిల్క్ రహదారి ఎందువలన ముఖ్యమైనది?**

– సిల్క్ రహదారి గుండా పోవు వర్తకులపై విధించిన అధిక సుంకాలు – వారి ముఖ్య ఆదాయం

**8. రోమ్‌కు ఎగుమతయ్యే మూడు వస్తువులను, రోమ్ నుంచి దిగుమతయ్యే మూడు వస్తువుల పేర్లను పేర్కొనండి?**

– ఎగుమతులు :– సిల్కు, ముత్యాలు, మిరియాలు

– దిగుమతులు:– ముడిగాజు, రాగి, వైన్, బంగారు వెండి నాణేలు

**9. కుషాణులకు అనుకూలమైన వ్యాపార సరళి వలన వారి ఆర్థిక వ్యవస్థపై కల్గిన ఒక ముఖ్య ఫలితాన్ని వివరించండి?**

– ద్రవ్య ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందింది

**10. ఈ యుగానికి చెందిన మూడు చేతి వృత్తులను తెల్పండి?**

– నాణేలు, ముద్రలు, సిల్కు, తోలు పరిశ్రమ

**11. ఏ పద్ధతి ద్వారా విదేశీయులు సాంప్రదాయ భారతీయ సమాజంలో చేరిపోయారు?**

– క్షత్రియులస్థాయి

**12. బెస్‌నగర్ స్థంభ శాసనం ప్రాముఖ్యమేమి?**

– విదేశీయులు వైష్ణవ మతాన్ని అనుసరించారనడానికి ఆధారం

**13. వైష్ణవ మతాన్ని స్వీకరించిన కుషాణుడెవరు?**

**బౌద్ధమతం స్వీకరించిన ఇండో–గ్రీకు రాజు ఎవరు?**

– కుషాణురాజు – వసుదేవ

– ఇండో గ్రీకురాజు – మీనాందర్

**14. బౌద్ధమతం ఏ రెండు శాఖలుగా విడిపోయింది?**

– హీనాయానం, మహాయానం

**15. నాల్గవ బౌద్ధ సంగీతి ఎవరి కాలంలో జరిగింది?**

– కనిష్కుడు

**16. గ్రీకు, రోమన్ లక్షణాలు కలిగివున్న శిల్పకళ?**

– గాంధార శిల్పకళ

**17. దేశీయ శిల్పకళల కేంద్రస్థానం?**

– మధుర

**18. మధుర శిల్ప కళల విగ్రహాలు దేనితో తయారు చేస్తారు?**

– ఎర్ర ఇసుకరాయి

**19. విస్తృత బౌద్ధశిల్పకల ఏ స్థూపాలలో కనిపిస్తుంది?**

– సాంచి, బార్హూత్

**20 జునాఘట్ రాతి – పలకశాసన సారస్వత ప్రాముఖ్యమేమి?**

– సంస్కృత భాషలో కావ్య భాషలో రాయబడింది

**21. బుద్ధ చరిత్ర రాసింది ఎవరు?**

– అశ్వఘోషుడు

**22. మహావస్తు ఏ భాషాశైలిలో రాయబడింది?**

– బౌద్ధ – హైబ్రిడ్ సంస్కృతి

**23. చరక సంహిత రచయిత ఎవరు?**

– చరకుడు

# 22 గుప్తుల కాలంలో సాంస్కృతికాభివృద్ధి

క్రితం పాఠంలో గుప్తుల రాజకీయ చరిత్ర, గుప్తుల కాలం నాటి సాంఘిక, ఆర్థిక పరిస్థితులను గూర్చి చదివాం. ఈ పాఠంలో గుప్తుల కాలంలో జరిగిన సాంస్కృతికాభివృద్ధిని గూర్చి చదువుతాం. ఇందులో మొదట బౌద్ధ, బ్రాహ్మణ, మతాల వృద్ధిని, తదుపరి సారస్వత, కళా, శాస్త్ర, సాంకేతిక అంశాలు, గుప్తులు సాధించిన ప్రగతిని గూర్చి చర్చించుదాం.

గుప్తులకు పూర్వం బౌద్ధ మతం ఎక్కువ ప్రజాదరణ పొందిన మతం. కాని గుప్తుల కాలంలో బ్రాహ్మణ మతం పునరుద్ధరింపబడుటయేగాక, అనేక కొత్త అంశాలను ఇమడ్చుకొని జనాదరణ పొందింది.

సాధారణంగా శిల్ప కళలో ప్రతిబింబించేవి మత విశ్వాసాలు. ఈ యుగంలో కూడా బౌద్ధ మతానికి చెందిన శిల్పాలు, చిత్రలేఖనాలు విరివిగా లభ్యమైనా, హిందూ దేవుళ్ళు, దేవతల విగ్రహాలు కూడా రాతితో అసంఖ్యాకంగా చెక్కబడ్డాయి. మత, మతాంతర ( లౌకిక ) సంస్కృతి బాగా వృద్ధి చెందింది. గణిత, శాస్త్రీయ రంగాల్లో నూతన ఆవిష్కరణలు జరిగాయి. ఏమైనా సాంస్కృతిక రంగంలో గుప్తులు ఘనవిజయాలు సాధించారు.

**8 మార్కుల ప్రశ్నలు**

**1. గుప్తుల యుగంలో బ్రాహ్మణ మతంలో వచ్చిన పెను మార్పులేవి?**

జవాబు: బ్రాహ్మణ మతం గుప్తుల కాలంలో తిరిగి శక్తిని పుంజుకొంది. బ్రాహ్మణమతం వైదికమతం కంటే భిన్నమైన లక్షణాలతో నూతన స్వరూపాన్ని సంతరించుకొన్నది.

1. వైదికయుగంలోని ఇంద్ర, వరుణ, అగ్ని దేవతల ప్రాధాన్యతకు భిన్నంగా గుప్తులకాలంలో శివుడు, విష్ణువు ముఖ్య దేవతలగా ఆరాధించబడినారు.
2. కృష్ణుడు దశావతారాలలో ఒకడుగా పూజలందుకొన్నాడు.
3. శక్తి ఆరాధన, పశుపతి ఆరాధన నాడు కనిపిస్తాయి.
4. తాంత్రిక విధానాలు కూడా నాడు ఆచరణలో ఉండేవి.
5. నాడు ఆరాధనా పద్దతులలో కూడా మార్పు వచ్చింది. యజ్ఞ యాగాది క్రతువుల స్థానంలో విగ్రహారాధన చోటు చేసుకొంది.
6. "భక్తి" ప్రాధాన్యత పెరిగింది

7. గుప్తుల కాలంలోనే దేవాలయాల నిర్మాణం ప్రారంభమయింది. బిటార్‌గావ్, ధిగవా, భూమారాలలో హిందూ దేవాలయాలు కనిపిస్తాయి.

8. బ్రాహ్మణ మత సాహిత్య గ్రంధాల సంఖ్య పెరిగింది. పురాణాలకు అనుబంధాలు, మహా భారతం, రామాయణంలో అదనపు వృత్తాంతాలు ఈ కాలంలోనే రాయబడ్డాయి.

9. హిందూ మతస్మృతులు ఈకాలంలోనే రాయబడ్డాయి.

మారిన ఈ లక్షణాలతో బ్రాహ్మణ మతం హిందూమతంగా రూపొందింది.

**2. బౌద్ధమత విజృంభణకు కారణాలేవి?**

జవాబు: క్రీ.పూ. 6 శ॥లో ఆవిర్భవించిన బౌద్ధమతం గుప్త యుగం కాలం వరకు ప్రాధాన్యత కలిగి ఉండేది. బౌద్ధ మతాభివృద్ధికి అశోకుడు, కనిష్కుడు వంటి రాజులు చేసిన కృషి వలన అది ప్రపంచ మతంగా మారింది.

అశోకుడు బౌద్ధ మతాన్ని స్వీకరించి శ్రీలంక, మధ్య ఆసియాలకు ఈ మత సిద్ధాంతాన్ని ప్రచారం చేస్తాడు.

బౌద్ధ మతంలో కఠిన నియమాలు లేనందువలన విదేశీయులైన ఇండో గ్రీకులు, శకులు, కుషాణులు భారతీయ సమాజంలో సులభంగా కలిసిపోయారు.

మీనండర్, కనిష్కుడు బౌద్ధమతాన్ని స్వీకరించడాన్ని దీనికి ఉదాహరణగా పేర్కొనవచ్చు.

విగ్రహారాధన, బోధిసత్వం వంటి దైవిక సాంప్రదాయాల పట్ల ఆకర్షితులైన చైనీయులు మహాయాన బౌద్ధమతాన్ని ఆదరించారు. మహాయాన బౌద్ధమతం చైనానుండి జపాన్‌కు వ్యాపించింది.

గాంధార, మధుర శిల్పకళారీతులలో తయారైన బౌద్ధ విగ్రహాలు చైనావారికి ఆకర్షించాయి. వారు కూడా గాంధార శిల్పరీతిలో విగ్రహాలు రూపొందించుకొన్నారు.

**3. గుప్తులు శిల్ప, చిత్రలేఖనాల ఆదరణ ఫలితాలు తెల్పండి?**

జవాబు: గుప్తుల యుగంలో దైవికమైన అంశాలు శిల్పం, వస్తువు చిత్రలేఖనంలో కనబడతాయి. గుప్తుల సృజనాత్మకతకు ఇవి తార్కాణాలు.

1. గుప్తులు శిల్పకళకు కల్పించిన ఆదరణవలన హిందు దేవుళ్ళకు దేవాలయాలు విగ్రహాలు రూపొందాయి. దేవఘుర్ ఉదయగిరిలలో ఈ ఆలయ శిల్పాలు కనిపిస్తాయి.

   బుద్ధుని విగ్రహాలను రాయి, కంచు రాగి లోహాలతో తయారు చేసారు. సుల్తాన్ గంజ్‌లో రెండు మీటర్ల ఎత్తుగల బుద్ధుని కాంస్య విగ్రహం లభించింది.

2. బుందేల్ ఖండ్, బగేల్ ఖండ్, కాన్పూర్‌లలో గుప్తులకాలం నాటి కట్టడాలున్నాయి.

దేవఘర్‌లో దశావతారాలయం, తిగవాలో వైష్ణవాలయం భూమారాలో శివాలయం సారనాథ్ బౌద్ధ క్షేత్రాలు వారి వాస్తు కళా నైపుణ్యాన్ని తెలుపుతున్నాయి.

3. క్రీ॥ శ॥ 10వ శతాబ్దానికి చెందిన అజంతాలోని 16, 17, 19 గుహలలో గుప్తుల కాలంనాటి వర్ణ చిత్రాలున్నాయి. వీటివలన బుద్ధుని జీవితం, నాటి సామాజిక జీవితం గురించి అనేక విషయాలు తెలుస్తున్నవి.

**4. గుప్తుల కాలంలో జరిగిన సారస్వతాభివృద్ధి ప్రాముఖ్యతను వివరించి మూడు మతగ్రంథాల పేర్లు రాయుము?**

జవాబు: గుప్తులకాలంలో సంస్కృత సాహిత్యం తిరిగి గత వైభవాన్ని సంతరించుకున్నది.

ప్రాకృతం స్థానంలో సంస్కృత భాష కావ్య భాష హోదాను పొందింది.

అలహాబాద్ ప్రశస్తిలో హరిసేనుడు కావ్య శైలిని ప్రవేశపెట్టాడు. “కవిరాజు”గా బిరుదు ధరించిన రాజు సముద్రగుప్తుడు స్వయంగా కవి.

గుప్తుల కాలం నాటి “నవరత్నా”లలో ప్రముఖుడైన కవి కాళిదాసు. కాళిదాసు రాసిన మేఘ సందేశం ఐరోపా భాషలలోకి అనువాదం పొందిన తొలి గ్రంథము.

విష్ణు శర్మ రాసిన “పంచ తంత్ర” అను నీతి కథలు 50 భాషలలోకి అనువదించబడ్డాయి.

యాజ్ఞవల్క్య స్మృతి, నారద, కాత్యాయన, బృహస్పతి స్మృతులు, ఈ కాలంలోనే రూపొందాయి.

మృచ్ఛ కటికం రాసిన శూద్రకుడు, ముద్రా రాక్షసం దేవి చంద్రగుప్తం రాసిన విశాఖదత్తుడు, స్వప్న వాసవదత్త రాసిన సుబందు, అమరకోశం రచించిన అమరసింహుడు భారతదేశ సాహిత్య చరిత్రలో నూతన అధ్యాయాన్ని సృష్టించారు.

గుప్తుల కాలంలో రామాయణం, మహాభారతంలో అదనపు శ్లోకా సాహిత్యం చేర్చడం జరిగింది.

గుప్తుల కాలంలో మత, లౌకిక సాహిత్యం ఉన్నత దశకు చేరుకున్నాయి.

**5. ఆర్యభట్టు ఎవరు? గణిత శాస్త్రానికి ఆయన చేసిన సేవ ఎటువంటిది?**

జవాబు: ఆర్యభట్టు గుప్తులకాలం నాటి ప్రముఖ గణిత శాస్త్రవేత్త. ఇతను సుప్రసిద్ధ గణిత, ఖగోళ శాస్త్రవేత్త.

ఆర్యభట్టు “22 పై” విలువలను 3, 14, 16 గా సిద్ధాంతీకరించాడు.

సౌరమాన సంవత్సరానికి 365 3586805 దినాలుగా నిర్ధారించాడు.

సూర్యుని చుట్టూ భూమి తిరుగుతున్నదన్న విషయాన్ని “సూర్యకేంద్ర సిద్ధాంతం”గా ప్రతిపాదన చేసాడు.

వీరి సిద్ధాంతాలను అరబ్బులు గ్రహించి యూరోపియన్లకు పరిచయం చేసారు.

**2 మార్కుల ప్రశ్నలు**

**1. కాళిదాసు:** "నవరత్నాల"లో కాళిదాసు ప్రముఖుడు రఘువంశం, కుమార సంభవం, మేఘ సందేశం కావ్యాలు అభిజ్ఞాన శాకుంతలం, మాళవికాగ్ని మిత్రం వంటి నాటకాలు రాసాడు. మేఘ సందేశం ఐరోపా భాషలలోకి అనువదించబడింది. కాళిదాసును ఇండియన్ షేక్స్‌పియర్ అని పిలుస్తారు.

**2. వరాహమిహిరుడు:** వరాహమిహిరుడు ప్రముఖ ఖగోళశాస్త్రజ్ఞుడు. తన "పంచ సిద్ధాంతిక" గ్రంథంలో ఖగోళ శాస్త్రానికి చెందిన ఐదు సిద్ధాంతాలను పొందుపరచాడు. ఆయన జ్యోతిష్యంపైన లఘు జాతక, బృహత్ జాతక గ్రంథాలను వరాహమిహిరుడు రాసాడు.

**3. మొహరోలి ఇనుప స్థంభం:** గుప్తుల లోహ శాస్త్ర ప్రతిభకు మొహరోలి ఇనుప స్థంభం తార్కాణంగా నిలచి వున్నది. 7.33 మీటర్ల ఎత్తు 6 $^1/_2$ టన్నుల బరువుగల ఇనుప స్థంభం వాతావరణ పరిస్థితుల ప్రభావానికి ఎన్నో ఏళ్ళుగా లోనయినా తుప్పు పట్టకుండా నిలచి వున్నది.

**4. అజంతా:** అజంతా గుహలలోని 16, 17, 19 సంఖ్యగల గుహలలో గుప్తయుగ చిత్రలేఖనాలు ఉన్నాయి. ఈ చిత్రాలలో బుద్ధుని జీవితానికి, సామాజిక జీవనానికి సంబంధించిన అనేక అంశాలు ఉన్నాయి.

**5. అలహాబాద్ ప్రశస్తి:** సముద్రగుప్తుని విజయాలను గురించి అలహాబాద్ శాసనం వలన తెలియుచున్నవి. దీనిని హరిసేనుడు వేయించాడు.

## 1 మార్కు ప్రశ్నలు

**1. బౌద్ధమత విజృంభణకు గల ముఖ్య కారణమేమి?**

జవాబు: క్లిష్టమైన మితిమీరిన క్రతువులు, బ్రాహ్మణుల ఆధిక్యత

**2. బౌద్ధమతాన్ని ఆదరించిన ఇద్దరు రాజులపేర్లు తెల్పుము?**

జవాబు: అశోకుడు, కనిష్కుడు (హర్షుడు)

**3. బ్రాహ్మణ మతాన్ని ఆదరించిన రెండు రాజవంశాల పేర్లు రాయండి?**

జవాబు: శాతవాహనులు, గుప్తులు

**4. గుప్తయుగంలో ప్రముఖమైన ఇద్దరు బ్రాహ్మణ మత దేవుళ్ళు ఎవరు?**

జవాబు: విష్ణు, శివ

**5. యహాయానం, హీనాయానం ఏ దేశాలకు వ్యాప్తి చెందింది?**

జవాబు: మహాయానం – చైనా, జపాన్

హీనాయానం – శ్రీలంక, బర్మా, ఆగ్నేసియా.

6. గుప్తుల శిల్పకళ సృజనాత్మకత

7. దేవతల విగ్రహాలు భగవంతుని చిహ్నాలు

8. గుప్తుల శిల్పకళకు నిదర్శనమైన దేవాలయం "దశావతార"

9. గుప్తుల వాస్తు కళకు గల పురావస్తు ఆధారాలు కొద్దిగా ఉన్నవి

**10. గుప్తుల చిత్ర లేఖనములు ఎచట కలవు?**

జవాబు: అజంతా, భాగ్ గుహలు

**11. అభిజ్ఞాన శాకుంతలం రాసినదెవరు?**

జవాబు: కాళిదాసు

**12. నాటక రచనల ప్రముఖ ధ్యేయం ప్రజలను ఉల్లాసపరచడం గనుక గుప్తయుగ నాటకాలు ఎక్కువగా**

– హాస్య ప్రధానమైనవి

**13. ఆర్యభట్టీయం రాసినదెవరు?**

జవాబు: ఆర్యభట్ట

**14. ఆధునిక అంచనాలకు దగ్గరగా ఆర్యభట్టు కనుగొన్న రెండు ఆవిష్కరణలేవి?**

జవాబు: (ఎ) విలువ (బి) సూర్యమాన సంవత్సర దినాలు

**15. వరాహ మిహిరుడు రాసిన గ్రంధములేవి?**

జవాబు: పంచ సిద్దాంతం, లఘు, బృహత్ జాతకం

**16. దేని నాధారంగా గుప్తయుగ పనివాండ్రు లోహకార పరిశ్రమలలో ఉద్దండులని చెప్పవచ్చు?**

జవాబు: మొహరోలి ఇనుప స్థంభం.

# 23 విదేశాలలో భారతీయ సంస్కృతి

ప్రాచీన కాలం నుండి భారతదేశం బయట ప్రపంచంతో సంబంధాలు కలిగి ఉండేది. హరప్పా ప్రజలకు మెసపటేమియన్లతో వాణిజ్య సంబంధాలుండేవి. మౌర్యులు పశ్చిమ దేశాలకు రాయబారులను పంపేవారు. కుషాణులకు రోమన్, చైనా రాజ్యాలతో సంబంధాలుండేవి. దక్షిణ భారత రాజ్యాలు ఆగ్నేయాసియా దేశాలతో వ్యాపారం చేసేవి. ఆ విధంగా పొరుగు రాజ్యాలతోను దూర దేశాలతోను సత్సంబంధాలు ఏర్పరచుకోవడం అనేది భారతదేశంలో పాతుకుపోయిన ఒక విధానంగా ఉంది.

ఈ పాఠంలో మనం భారతదేశ సంస్కృతి వ్యాప్తి చెందిన రెండు ప్రాంతాలను తీసుకున్నాం. అవి ఒక వైపున ఆఫ్ఘనిస్తాన్‌తో కూడిన మధ్య ఆసియా, చైనా మరియు టిబెట్ కాగా, మరొకవైపున ఆగ్నేయాసియా ప్రాంతం. భావాల పరస్పర మార్పిడికి, బయట ప్రపంచంలో భారతీయ సంస్కృతి విస్తరణకు మతం, మరియు వాణిజ్యం అతి ముఖ్య సాధానాలని మీకు అర్థమవుతుంది. భారతీయ తత్వం, కళలు, సాహిత్యం, మరియు వాస్తు కళలోని ఎన్నో విషయాలు స్థానిక సంస్కృతులు గ్రహించి ఆయా ప్రాంతాలలో ఒక ప్రత్యేక లక్షణాలు గలిగిన మిశ్రమ సంస్కృతి ఆవిర్భావం జరిగింది.

# 24 ప్రాచీన భారతదేశంలో సామాజిక, ఆర్థిక మార్పులు

కార్యకలాపాలు రెండు రకాలు. ఆర్థిక కార్యకలాపాలు, ఆర్థికేతర కార్యకలాపాలు. ఒక వ్యక్తి స్వయంగా కాని, వేరొకరి సహాయంతోగాని ఉపాధిని పొందవచ్చు. అంటే ఒక వ్యక్తి లాభదాయక వృత్తిలో నిర్వహించే ఆర్థిక కార్యకలాపం. ఇందులో భాగంగా నాణ్యమైన వస్తువు తక్కువ ధరను ఉత్పత్తి చేయడం, అమ్మకం, వస్తుకొనుగోలు అమ్మకం లేదా సేవలు నిర్వర్తించడము.

**1. భారతసంస్కృతి ఎందుకు మిశ్రమ సంస్కృతి అని పిలువబడుతుంది?**

మిశ్రమ సంస్కృతి – అనాదిగా అనేకమంది విదేశీయులు ఆర్యులు, గ్రీకులు, హూణులు, శకులు, కుషాణులు మున్నగువారు భారతదేశానికి రావడం, మనతో సంఘర్షణ పడటం, తదుపరి వారు మనదేశంలో స్థిరపడి, మానవత్వాన్ని, సంస్కృతి అని స్వీకరించి మనలో కలవటం జరిగింది. సహనశీలురైన భారతీయులు వారి పట్ల ఉదారంగా వ్యవహరించటం జరిగింది. ఇట్టి స్వదేశీయ మరియు విదేశీయ సంస్కృతులు సమ్మేళనంగా ఏర్పడినదే మిశ్రమ సంస్కృతి

**ప్రాచీన భారదేశంలో మిశ్రమ సంస్కృతి ఆవిర్భవించిన రీతి –**

1. ఆర్య, ఆర్యేతర సంగమం – విదేశీయులైన ఆర్యులు భారతదేశవిస్తరణలో నాటికిఉన్న స్వదేశీయులతో సంఘర్షణ పడ్డారు. ఈ స్వదేశీయులనే వైదిక గ్రంథాలలో, ధన్యులుగా, పాణులుగా పేర్కొన్నారు. భౌతికంగా ఆజానుబాహువులు తెల్లరంగు గల ఆర్యులు, లావుగాను, పొట్టిగాను నల్లగాను ఉండే ఆర్యేతరులను హీనంగా చూసేవారు. ఆర్య, ఆర్యేతర జీవనవిధానం, మత విశ్వాసాలు భిన్నంగా ఉండేవి. కాలగమనంలో ఇరువురు కలిసిమెలిసి జీవించుట వలన ఈ రెండు సంస్కృతులు మేళవించి నూతన మిశ్రమ సంస్కృతి ఏర్పడింది. రవీంద్రనాధ్ ఠాగూర్ మాటలో చెప్పాలంటే ఆర్య మరియు ద్రావిడ సంగమమే హిందూమతం.

**ఈ మిశ్రమ సంస్కృతి ముఖ్యలక్షణములేమనగా –**

ఎ) ప్రకృతి వికృతి ఆరాధకులైన ఆర్యులు, ఆర్యేతరుల స్వదేశీయుల మత విశ్వాసాలను స్వీకరించారు. ఉదా – నాగారాధన, వృక్షారాధన, శక్తిలేక, అమ్మతల్లి, పశుపతి మున్నగునవి. అలాగే కొన్ని ఆర్యేతర తెగల వారు వేదశ్లోకాలను సంకలనం చేశారు. కాలం గడిచిన కొద్ది ఆర్య, ఆర్యేతరుల మధ్యవివాహ సంబంధాలు ఏర్పడుట వల్ల మిశ్రమ సంస్కృతి బలవత్తరమైంది.

బి) ఆర్య, ఆర్యేతర వివాహాల వలన చాతుర్వర్ణములకే పరిమితమైన వైదిక సమాజంలో అనేక కులాలు, ఉపకులాలు ఉద్భవించాయి.

సి) ఆర్థిక వ్యవస్థలోను మిశ్రమ సంస్కృతి చోటుచేసుకుంది. ఆర్యుల ముఖ్య వృత్తి వ్యవసాయం. కాని వేట, తోళ్ళ పరిశ్రమ వంటి అనేక వృత్తులు ఆర్యేతర ప్రభావం వలన చోటుచేసుకున్నాయి. ఈ వృత్తులననుసరించి ఆర్యేతరులు క్రమంగా ఆర్యుల ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములైనారు.

2. విదేశీయులు – భారత్‌పై దండెత్తిన పారశీకులు, గ్రీకులు, పార్థియన్లు, కుషాణులు, హూణులు ఏమయ్యారో తెలుసా? వీరెవ్వరు తమ స్వదేశాలకు వెళ్ళలేదు. వీరు మన స్త్రీలను వివాహమాడి, మత, సంస్కృతులను స్వీకరించి, ఇచట స్థిరపడి, భారతీయులైనారు. ఉదా – మినాందార్, కనిష్కుడు, బౌద్ధమతాన్ని స్వీకరించారు. గాంధార, మద్దరశిల కళాకారులు రెండింటి సంగమమే

ముగింపు – ఇట్లు స్వదేశీ విదేశీయ సంస్కృతులు సమ్మేళనంగా ఏర్పడినదే ఈ మిశ్రమ సంస్కృతి. ఈ సంస్కృతి ఎవరి ఒక్కరిదోకాదు. దేశం, జాతి కులంవేరైనా అందరిది అదే భారతీయ సంస్కృతి.

**2. ప్రాచీన భారతదేశంలో వ్యవసాయాధారిత ఆర్థిక వ్యవస్థలో గల దశలను పేర్కొనుము?**

ప్రాచీన కాలం నుండి నేటివరకు వ్యవసాయమే మన ఆర్థిక వ్యవస్థకు మూలాధారం. ప్రాచీన భారతదేశంలో సాగిన వ్యవసాయాధార ఆర్థిక వ్యవస్థను మూడు దశలుగా విభజించవచ్చును. అవి ఏమనగా – ఎ) నాగరికత దశ క్రీపూ. 3000–500, బి) మౌర్య యుగం క్రీపూ 322–181. సి) మౌర్యయుగానంతర దశ క్రీపూ 181 – క్రీశ 400.

నాగరికతల దశ క్రీపూ 3000–500 – క్రీపూ 3000 సం॥ల నాడు వెల్లివిరిసిన సింధునాగరికతా కాలంలోనే వ్యవసాయము ముఖ్య వృత్తిగా నున్నట్లు మొహంజోదారోలో బయల్పడిన ధాన్యాగారం, కాళీబంగన్‌లో దున్నిన పొలాలను బట్టి తెలుస్తుంది. తదుపరి మనదేశానికి వచ్చిన ఆర్యులు ఋగ్వేద కాలంలో సంచార జీవులై, పశుపోషణను ముఖ్యవృత్తిగా చేసుకొన్నారు. కాని మలివేదకాలంలో ఇనుప పనిముట్లతో అడవులను నరికి అనేక నూతన భూములను సాగులోకి తెచ్చారు. ఆపై గంగానది పరీవాహక ప్రాంతంలో స్థిరపడి వ్యవసాయాన్ని ముఖ్యవృత్తిగా చేసుకున్నారు. వీరికి వ్యవసాయంలోని అన్ని ప్రక్రియలు అనగా దున్నటం, విత్తటం, నారు పోయటం, కోయడం, నిల్వచేయడం తెలుసు.

బి. మౌర్య యుగం క్రీపూ. 322–181 – మౌర్యులు వ్యవసాయాభివృద్ధికి కృషిచేశారు. అధిక జనాభాను తరలించుట ద్వారానూ తన వ్యవసాయ ఆవాసాలు ఏర్పడ్డాయి. నాడు భూమిలో అత్యధిక శాతం రాజ్యం చేతులలో ఉంది. రాజు భూమిని సీతయని ఈ భూమి అధ్యక్షుని సీతధ్యక్ష అని పిలిచేవారు. ఈ భూమిని వేతన కూలీలతో సాగు చేయించేవారు. వ్యవసాయాభివృద్ధికి మౌర్యులు నీటి పారుదల సౌకర్యాలు కల్పించారు. రాజ్యానికి ముఖ్య ఆదాయం భూమిశిస్తు

సి.) మౌర్య యుగానంతర దశ క్రీపూ 181 నుండి క్రీశ 400 వరకు – ఈ యుగంలో భూములు రాజ్యం ఆధీనం నుండి ప్రైవేట్ వ్యక్తుల చేతిలోకి వెళ్ళింది. మనుధర్మశాస్త్రం భూమిని చదునుచేసి సాగుచేసి, పంటలు పండించేవారినే స్వంతదారులుగా అనగా భూమిహక్కు దారులుగా గుర్తించింది. ఈ యుగంలో భూదానాలు చేయుటలోని ఆంతర్యం నూతన భూములను సాగులోనికి తేవడం. ఈ యుగంలో వ్యవసాయంతోబాటు ఇతర చేతివృత్తులు ప్రోత్సహించబడ్డాయి.

## లఘు వ్యాఖ్యలు – 4 మార్కులు

### 1. ఋగ్వేద మరియు మలివేద ఆర్థిక వ్యవస్థల మధ్యగల తేడాలు ఏవి?

ఋగ్వేదకాలంనాటి ఆర్థిక వ్యవస్థ – ఋగ్వేదకాలంలో ఆర్యులకు వ్యవసాయం తెలిసినా పశుపోషణ ముఖ్యవృత్తిగా చేసికొన్నారు. ఆర్థిక వ్యవస్థలో వడ్రంగి కీలక పాత్ర పోషించారు. బండ్లను, యుద్ధ రథాలను తయారు చేసేవారు. ఇతడు నాటి ఆర్థిక వ్యవస్థలో చర్మకార, లోహకార, కుమ్మరి మున్నగు వృత్తులు సైతం కీలకపాత్ర పోషించాయి. గోమాతను ధనముగా భావించెడివారు. వ్యాపార లావాదేవీలలో బార్టర్ విధానం అమలులో ఉంది. ప్రజలు అప్పులు తీసుకోవటం వానికి వడ్డీలు చెల్లించడం ఉంది.

మలి వేదకాలం నాటి ఆర్థిక వ్యవస్థ – మలివేదకాలంలో ఇనుప పనిముట్లు వాడుకలోనికి రావడంతో వ్యవసాయ విస్తరణ జరిగింది. వాటిపరిమాణం పెద్దదై ఒకసారి ఆరునుండి 24 ఎద్దులను సైతం ఉపయోగించెడివారు. వరి, బార్లీ, నువ్వులు, మున్నగు పంటలు పండించారు. వృత్తుల సంఖ్య పెరిగింది. మంగలులు, కసాయివారు, బట్టలుతుకువారు, అద్దకం వేసేవారు మున్నగు అనేక వృత్తులు ఆవిర్భవించాయి. అనేక లోహాలను వాడారు. విదేశీ వాణిజ్యం సాగింది. బార్టర్ విధానం (వస్తుమార్పిడి) తగ్గి శతమాన, నిష్క, కర్షాపణ మున్నగు బంగారు నాణాలు చెలామణిలోకి వచ్చాయి, తక్షశిల, కౌశాంబి, హస్తినాపురం,మ్నుగు నగరాలు పరిశ్రమల వాణిజ్యానికి కేంద్రాలుగా భాసిల్లినాయి. ఋగ్వేదకాలం నాటి కంటే మలి వేద కాలంలో ఆర్థిక స్థితిగతులు మెరుగుగా యున్నాయి.

### 4. భూస్వామ్యవర్గం అంటే ఏమిటి? అది ఏ విధంగా ఆవిర్భవించింది? ఏ రాజ్యం మొదటిగా భూదానాలు ఇవ్వటం ప్రారంభించింది? ఎందుకు?

భూస్వామ్యవర్గం – అర్థం – రాజ్యానికి సేవచేసిన వారికి పారితోషికం నగదు రూపంలోగాకుండా, భూమి రూపంలో చెల్లించి, ఆ భూములనుండివచ్చు ఆదాయంతో రాజుకు అవసరమైనపుడు, ధన, సైనిక సాయముచేయు వర్గం.

భూస్వామ్య ఆవిర్భావానికి కారణాలు – క్రీశ నాల్గవ శతాబ్ధం నుండి ధనసాయం చేసే వైశ్యులు రాజ్యానికి పన్నులు చెల్లించటం మానివేశారు. తత్ఫలితంగా రాజ్యఖజానాలో లోటు ఏర్పడింది. దానికి తోడు రోమ్‌తో వ్యాపారం సన్నగిల్లింది. ఇటువంటి పరిస్థితులలో ప్రభుత్వ ఉద్యోగాలకు వేతనాలు చెల్లించటం రాజ్యానికి కష్టతరమైంది. దీనిని అధిగమించటానికి భూదానమిచ్చే సంప్రదాయం ప్రారంభమైంది. ఈ భూదానాలు ఇవ్వటం తొలుత ప్రారంభించినవారు, ఆంధ్ర శాతవాహనులు. తొలుత ఈ భూదానాలు బ్రాహ్మణులకు, భౌద్ధ భిక్షువులకు ఇచ్చారు. ఆ తదుపరి అన్ని వర్గాల వారికి అనగా భూదాన గ్రహీతలు స్వతంత్రంగా వ్యవసాయము చేయలేక, కౌలుకిచ్చి, వారి వద్ద నుండి కౌలు వసూలు చేసేవారు. ఇట్లు వ్యవసాయదారునికి రాజుకు మధ్య భూస్వామ్య వర్గం అనే దళారి వ్యవస్థ ఏర్పడింది. ఈ భూస్వామ్యం క్రమంగా బలపడిపాలన, సైనికి (రక్షణ) బాధ్యతలను కూడా నిర్వహించింది. ఈ భూస్వాములు ఠాకూర్, నాయక్, అను బిరుదులు కూడ ధరించి శక్తివంతులైనారు. కాకపోతే భూదానాల వలన వ్యవసాయోత్పత్తులు పెరిగాయి. చక్రవర్తులు భూస్వాములపై ఆధారపడే పరిస్థితి నెలకొంది.

**రెండు వాక్యాల సమాధానం – 2 మార్కులు**

**వ్యాపారాభివృద్ధి వర్ణవ్యవస్థను ఎలా ప్రభావితం చేసింది?**

వ్యాపారాభివృద్ధి చేతివృత్తులలో నైపుణ్య పెంపొందించటానికి దోహదం చేసింది. తదుపరి ఒక్కొక్క వృత్తివారు ఒక్కొక్క కులముగా రూపాంతరం చెందటంతో కులాల సంఖ్య గణనీయంగా పెరిగింది.

**ఒక్క మార్కు ప్రశ్నలు**

**1. భారతదేశంలో మొదట స్థిరనివాసమేర్పరచుకున్న వారికి వైదిక గ్రంథాలు ఇచ్చిన పేరేమి?** (దాసులు మరియు పణులు)

**2. భారతదేశాన్ని తన జన్మభూమిగా చేసుకున్న మధ్య ఆసియా వాసులకు ఒక ఉదాహరణ?** (బాక్ట్రియన్ గ్రీకులు, శకులు)

**3. విదేశలక్షణాల ప్రభావమున్న గ్రంథాలకు ఒక ఉదాహరణ తెల్పండి?** (సంస్కృత భాషావికాసం, శకపాలకుడైన రుద్రదామునిగిర్నార్ శాసనం.)

**4. సీత అనేది ఏ రకపు భూమి?** (ప్రభుత్వ భూమి)

**5. క్రీపూ. 200 క్రీశ300 సం।। మధ్య కాలంనాటి ఆర్థిక వ్యవస్థ ముఖ్యలక్షణం ఏది?** (ఇండో రోమన్ వ్యాపారం క్షీణత, చేతివృత్తుల పెరుగుదల

**6. కలియుగ సంక్షోభం గురించి తెలిపే గ్రంథాలేవి?** (పురాణాలు)

**7. వర్ణసంకరం అంటే ఏమిటి?** (కులాలు వివాహాల ద్వారా ఒక దానితోనొకటి కలిసిపోవుట)

# 25 మన సాంస్కృతిక వారసత్వం

కార్యకలాపాలు రెండు రకాలు. ఆర్థిక కార్యకలాపాలు, ఆర్థికేతర కార్యకలాపాలు. ఒక వ్యక్తి స్వయంగా కాని, వేరొకరి సహాయంతోగాని ఉపాధిని పొందవచ్చు. అంటే ఒక వ్యక్తి లాభదాయక వృత్తిలో నిర్వహించే ఆర్థిక కార్యకలాపం. ఇందులో భాగంగా నాణ్యమైన వస్తువు తక్కువ ధరలను ఉత్పత్తి చేయడం, అమ్మకం, వస్తుకొనుగోలు అమ్మకం లేదా సేవలు నిర్వర్తించడము.

**వ్యాసరూప ప్రశ్నలు – 8 మార్కులు**

**1. జైన, బౌద్ధ మతాలు రెండు ప్రాచీన భారదేశ చరిత్రలో రెండు ముఖ్య మతాలు వీనికి హిందు మతంతో గల సంబంధమేమి?**

హిందూ, జైన, బౌద్ధ మతాలలో హిందుమతం కదు ప్రాచీనమైనది. ఇది పెక్కు వైదిక, సూత్రాల సమన్వయం క్రీపూ. 8వ శతాబ్దంలో జన్మించిన జైన, బౌద్ధ మతాలు, మత సంస్కరణోద్యమాలు, జైన, బౌద్ధమతాలు వైదిక లేక హిందూ మతంపై తిరుగుబాటు చేసినా అందులోని కొన్ని సిద్ధాంతాలకు అంగీకరిస్తున్నాయి. కనుకనే జైనమతం మాతృకమైన హిందూ మతంపై తిరుగుబాటు చేసిన కుమార్తె యని బౌద్ధమతం హిందూ మతం నుండి పుట్టిన మొలకయని అభివర్ణించారు.

మూడు మతాలకు గల సంబంధం –

1. కర్మ, పునర్జన్మ, మోక్షం అనే సూత్రాలను మూడు మతాలు అంగీకరిస్తాయి.

2. వేద వాజ్మయంలో మోక్షమార్గానికి చెప్పబడిన ధ్యాన, జ్ఞానమార్గాలను ఒకరూపంలో జైన, బౌద్ధ మతాలు ఆమోదిస్తున్నాయి.

3. ప్రాచీన భారతదేశ చక్రవర్తులు మతాన్ని స్వీకరించినా, వ్యక్తం చేసిన మిగిలిన మతాల పట్ల సహనం ప్రదర్శించుటేగాక ఆదరించారు. ఉదా. అశోకుడు, కనిష్కుడు కనుకనే హిందూ,జైన,బౌద్ధ మత కట్టడాలు ఒకేచోట ఉన్నాయి. ఉదా – అజంతా, ఎల్లోరా గుహలు.

4. మూడు మతాలు అహింసా సిద్ధాంతాన్ని అంగీకరిస్తాయి. కాకపోతే పాటించుటలో జైన మతం కఠోర అహింసావాదాన్ని నొక్కి చెబుతుంది.

5. మూడు మతాలు పరస్పరం ప్రభావితమైనాయి. బుద్ధుడు విష్ణువు దశావతారాలలో నొకడుగా పూజింపబడ్డాడు. హిందూ మతంలోని తార ఆరాధనకు ప్రభావితం చేసింది.

6. మూడు మతాలు మధ్య జరిగిన తాత్కాలిక చర్చలు భారతీయతను తత్వశాస్త్రాల అభివృద్ధికి దోహదం చేశాయి.

**2. గణిత, శాస్త్రీయ రంగాలలో ప్రాచీన భారతీయ శాస్త్రవేత్తలు నిరుపమానమైన సేవలందించారని. ఏలా చెప్పగలవు?**

**లేక**

**ప్రాచీన భారతగణితమేధావులు మరియు శాస్త్రజ్ఞులు సాధించిన ప్రగతి వెలకట్టలేనిది ఎందువల్ల?**

ప్రాచీన భారతీయ శాస్త్రవేత్తలు ఖగోళ, గణిత, వైద్య శాస్త్రీయ రంగాలకు విశిష్టమైన సేవచేశారు.

గణిత శాస్త్రం – గణితశాస్త్రంలో దశాంశపద్ధతి, సున్నా, పై, వర్తులం, మున్నగువానిని విదేశీయులకంటే మఉందుగానే భారతీయులు కనుగొన్నారు. ఆర్యభట్టు తన గ్రంధమగు ఆర్యభట్టీయం రేఖా గణితం, బీజగణితం, త్రికోణమతి మున్నగువానిలో అనేక ప్రశ్నలకు సమాధానాలు వ్రాశాడు.

ఖగోళ, జ్యోతిష్య శాస్త్రాలు – ఆర్యభట్టు సుప్రసిద్ధ ఖగోళశాస్త్రజ్ఞుడు భూమి తన చుట్టూ తాను తిరుగుతూ సూర్యుని చుట్టూ కూడ తిరుగుతుందనే సూర్య సిద్ధాంతాన్ని కోపర్నికస్ కంటే ముందే చెప్పాడు. పై విలువ 3.146 యని, సౌరయాన సంవత్సరం యొక్క దినాలు 365.3586805 యని కునుగొన్నాడు వరాహమిహిరుడు గొప్ప జ్యోతిష్యశాస్త్రజ్ఞుడు. ఇతడు బృహత్ సంహిత అనే గ్రంధం వ్రాశాడు. బ్రహ్మగుప్తుడు భూమికి ఆకర్షణశక్తి గలదని న్యూటన్ కంటే ముందుగా చెప్పాడు.

వైద్యరంగం – వైద్యశాస్త్రంలో వాగ్భటుని అష్టాంగ సంగ్రహం చరకుని చరక సంహిత, ధన్వంతరి, శుశ్రూతుని శుశ్రూతసంహిత (శస్త్రచికిత్స) పేరుమోసిన గ్రంథాలు.

లోహకార, రసాయన శాస్త్రాలో సైతం ప్రగతిసాధింపబడింది.

**3. ప్రాచీన భారతదేశంలో జరిగిన సారస్వతాభివృద్ధిని వివరింపుము?**

ప్రాచీన భారతదేశంలో ప్రాకృతం, సంస్కృత భాషలతోబాటు స్థానిక భాషయైన తమిళంలో కూడ గణనీయమైన సారస్వతాభివృద్ధి జరిగింది.

ఎ. పాళీభాష – ఇది తేలికగా నేర్చుకొనే బాష. పాళీభాషలో ముఖ్యరచనలు బుద్ధుని జాతక పాళీ పద్యరచనలు పేరెన్నిక గన్న చేద్ధ గ్రంధాలు ధెరాగతా, తిరాగత, మాహవంశం.

బి. మాతృభాష – ప్రాకృత బాషలో ఎక్కువగా జైనవాఙ్మయం వ్రాయబడినది. సేలుకంఠ, గౌడవధ, సూప్రతవుతంత మున్నగునవి ఇతర ప్రముఖరచనలు

సి) సంస్కృత బాష – ప్రాచీన భారతదేశ చరిత్రో సంస్కృత బాషకు స్వర్ణయుగం. ఈ భాషలో వచ్చిన రచనలు పరభాషలకు రాలేదు వేద వాఙ్మయం (సంహితలు, బ్రాహ్మణాలు, ఆరణ్యకాలు, ఉపనిషత్తులు) ఇతిహాసాలు, పురాణాలు, ధర్మశాస్త్రాలు, సంస్కృత బాషలోనే వ్రాయబడ్డాయి. పాణిని వ్రాసిన అష్టాధ్యాయి. సంస్కృత వ్యాకరణ గ్రంధం, ఈ యుగరచనలలో ఆణిముత్యాలు, ఆశ్వఘోషుని, బుద్ధచరిత్ర, కాళిదాసుని మేఘసందేశం, కుమారసంభవం, పద్యరచనలు 2. కాళిదాసుని అభిజ్ఞానశాకుంతలం. శూద్రకుని మృచ్ఛకటికం, విశాఖదత్తుని ముద్రారాక్షసం చంద్రహస్తం, భవభూతి

ఉత్తరరామ చరిత్ర, మాలతీమాధవం నాటి ప్రముఖ నాటకాలు

సంస్కృత గద్యరచనలలో విశిష్టమైనవి. బాణుని హర్ష చరిత్ర, కాదంబరి, దండి దశకుమార చరిత్ర, రుద్రదాముని జునాగడ్ శాసనం మున్నగువి విష్ణు శర్మ వ్రాసిన పంచతంత్రం అనేక కథల సంకలం ఈ యుగమునాటిదే

2. తమిళం– సంగంయుగంలో తమిళభాషలో అసంఖ్యాక రచనలు చేయబడ్డాయి. వీనిలో ప్రముఖమైనవి శిలప్పదిశారం, మణిమేఖల, పల్లవుల కంబన్, రామాయణం ఇతర తమిళగ్రంధాలు.

**4. ప్రాచీన భారదేశ తత్వశాస్త్రంలో ఆవిర్భవించిన భిన్న సిద్దాంతాలను లేక షడ్దర్శనములను గురించి వ్రాయండి?**

ప్రాచీన భారతదేశంలో వేదవాఙ్మయం, ఇతిహాసాలు, తదితర మత గ్రంథాలలో చెప్పబడిన తాత్త్విక అంశాలే ఆరు తత్వ సిద్ధాంతాలుగా రూపు దాల్చాయి. దీనినే షడ్దర్శనములందురు. అవి ఏమనగా న్యాయ, వైశేషిక, సాంఖ్యయోగ, మీమాంస, వేదాంత, ఇవన్ని కర్మ, పునర్జన్మ సిద్దాంతాలను అంగీకరిస్తాయి. వర్ణాశ్రమ ధర్మాలను పాటించాలని చెబుతాయి. కాని మోక్షమార్గాన్ని సూచించటంలో విభేదిస్తాయి. వీనికి పరస్పర సంబంధము ఉంది. కూలంకషంగా చర్చించి, మోక్షాన్ని ఎలా పొందవచ్చును హేతువాదబద్ధంగా సూచిస్తుంది. నమ్మకంపైగాక,

1. న్యాయ – ఈ సిద్ధాంతం హేతువాద సిద్దాంతంపై ఆధారపడింది.

2. వైశేషిక – భౌతికశాస్త్రంపై ఆధారపడింది. మనకు కనిపించే భౌతిక ప్రపంచం వేరు, ఆత్మవేరు. ఈ రెండింటికి ఎట్టి సంబంధం లేదు.

3. సాంఖ్య – ఇందు 25 తత్వాలు చెప్పబడ్డాయి దీనిలో మొదటిది ప్రకృతి ప్రకృతియనగా ఈ సృష్టి యావత్తు ప్రకృతిలోని సహజసిద్ధపరిణామ సూత్ర ప్రభావంగా జీవించినదేగాని, ఏ భగవంతుని సృష్టికాదు.

4. యోగ – మోక్షాన్ని పొందటానికి చెప్పబడిన మానసిక లేక ధ్యానమార్గం.

5. మీమాంస – మీమాంస అనగా పరిశోధించుట అని అర్థం. ఈ సిద్దాంతం వేదాలలో చెప్పబడిన కర్మమార్గాన్ని చెబుతుంది. దీనిని పూర్వమీమాంస అంటారు.

6. వేదాంత – దీనిని ఉత్తర మీమాంసంటారు. ఇందు ఉపనిషత్తులందు చెప్పబడిన జ్ఞానమార్గం ఉంటుంది.

**6. ప్రాచీన భారతదేశ చరిత్రలో వాస్తు, శిల్ప కళ, చిత్ర లేఖనాలలో జరిగిన అభివృద్ధిని గురించి వ్రాయుము?**

ప్రాచీన భారతదేశ చరిత్రలో వాస్తు, శిల్పకళా రంగాలు హిందూ, జైన, బౌద్ధమతాలచే ప్రభావితమైనాయి. ఈ మూడు మతాల మధ్య జరిగిన భావమార్పిడి వాస్తు, శిల్ప, కళలకు జోడించారు. తత్ఫలితంగా ప్రాచీన భారదేశ వాస్తు, శిల్ప కళారంగాలలో అనూహ్యమైన ప్రగతి సాధింపబడింది.

ఎ. వాస్తుకళ – తొలివాస్తునిర్మాణాలు హరప్పాలో యున్నాయి. కాని భారదేశ వాస్తుకళ బౌద్ధమతంతో ప్రారంభమైంది. అశోకుడు, కనిష్కుడు మున్నగువారు అనేక బౌద్ధస్థూపాలు (సాంచి, బార్హత్) విహారాలను, రాజభవనాలను (మౌర్య రాజభవనం) కట్టించారు. కొండలలో గుహాలయములు తొలపించుటలో వాస్తునిర్మాణం ప్రారంభమైంది. ఇవియే నాసర్, కార్లే, కన్యేది గుహలయాలు.

గుప్తులకాలంలో దేవాలయ నిర్మాణాలు ప్రారంభమైనాయి. గుప్తులు దీని ఘడ్‌లో దశావతార దేవాలయం, భూమాతా శివాలయాన్ని కట్టించారు. దక్షిణ దేశంలో బాదామి, చాళుక్యులు పట్టడకల్, ఐహోల్, నందు, పల్లవులు మహబలిపురం, కంచినందు చోళులు తంజావూరు నందు ఆలయాలు నిర్మంచారు. ఇవియేకాల గమనంలో నగర, ద్రవిడశైలులుగా రూపాంతరం చెందారు.

2. శిల్పకళ – హరప్పా నాగరికతలో లభ్యమైన మృణ్మయ బొమ్మలు, ఆదిశక్తి, పశుపతి ప్రాచీన భారతీయ తొలి శిల్పకళకు ప్రతీకలు తదుపరి మౌర్య యుగం వరకు శిల్ప కళ ఆనవాళ్ళు కానరావు. మౌర్య శిల్పకళలో పారశీక, గ్రీకు శిల్పకళా ప్రభావం కనపడుతుంది. అశోకుని శిలాస్థంభాలపై నున్న కిరీటాలు అందలి జంతు శిల్పాలు, బర్హూత్, సాంబ స్థూపాలలో రకాలు, ప్రహారీలు, వీనిపై చెక్కబడిన జాతక కథలు, బుద్ధుని జీవిత విశేషాలు మౌర్యయుగానికి చెందినవి. శాతవాహనులు అమరావతి నాగార్జున కొండ స్థూపాలపై బౌద్ధ శిల్పాలు చెక్కగా, గుప్తులు, సారానాథ్ బుద్ధునితోబాటు, అనేక హిందూ దేవతలకు అపురూప శిల్పాలు చెక్కారు. అలాగే బాదామి చాళుక్యులు, పల్లవులు, చోళులు నిర్మంచిన ఆలయాలపై అసంఖ్యాక శిల్పాలు చెక్కబడ్డాయి. ఈ శిల్పకళారీతులు దేనికవి భిన్నమైనవి.

మౌర్య యుగానంతరం శిల్పకళ అనేకమార్పులు చెంది గాంధార, మధుర శిల్పకళలుగా పరిఢవిల్లాయి. గ్రీకు భారతీయ శిల్పకళాసమ్మేళనమే గాంధార శిల్పకళ గాంధార శిల్పకళలో బుద్ధుడు గొప్ప యోధుడుగా కనపడతాడు. మధుర శిల్పకళ స్వదేశీయమైంది. మధుర శిల్పకళలో దైవత్వం. శోభ ప్రతిబింబిస్తాయి.

సి) చిత్రలేఖనం – రాతి యుగంనాడే చిత్రాలను గీయటం భారతీయులకు తెలుసు, ప్రాచీన భారత్‌లో అజంతా, ఎల్లోరాలలోని కుడ్య చిత్రాలు, బాగ్‌గులపై బృహదీశ్వరాలయంపై నున్న చిత్తరువులు ముఖ్యమైనవి.

**లఘు ప్రశ్నలు – 4 మార్కుల ప్రశ్నలు**

**1. గండోఫర్నీస్ కాలంలో సెయింట్ థామస్ భారతపర్యటన., భారత సామాజిక పరిణామం ఎలా ప్రముఖమైనది?**

పార్థియ్నన్ రాజైన గండోఫర్నీస్ కాలంలో సెయింట్ థామస్ సిరియానుండివచ్చి గండో ఫర్నీస్‌ను, అతని ఆస్థానంలో చాలామందిని క్రైస్తవ మతంలోనికి మార్చాడని క్రైస్తవ అనుశ్రుతి అయితే నాటికే భారత్‌కు పశ్చిమదేశాలకు గల వర్తక, వ్యాపార సంబంధాలను ఈ మార్గము ద్వారా జోసెఫ్ శిష్యులలో నొకడైన సెయింట్‌థామస్ భారత్‌కు వచ్చిన క్రైస్తవ మతాన్ని ప్రచారం చేశాడు. ఆయన మద్రాసులోని మైలాపూర్ వద్ద చంపబడ్డాడు. నేడు కేరళలో అసంఖ్యాక సిరియస్ క్రైస్తవులున్నారు.

**2. మత, మతేతర లేక లౌకిక వాఙ్మయాలకు తేడా ఏమి?**

వాఙ్మయాలను రెండు రకాలుగా విభజించవచ్చును. అవి ఏమనగా, 1. మత గ్రంథాలు, 2. మతేతర గ్రంథాలు,

1. మత గ్రంథాలు – మత గ్రంథాలంటే మతానికి సంబంధించిన గ్రంథాలు. వేదవాఙ్మయం, అష్టాదశపురాణాలు, ఇతిహాసాలు హిందూ మత గ్రంథాలు, జైనమతానికి, ద్వాదశాంశములు, బౌద్ధానికి పేటికలు మత గ్రంథాలు.

2. మతేతర గ్రంధాలు – మత ప్రసక్తిలేని రాజకీయ, సాంస్కృతిక గ్రంధాలు ఈ కోవలోకి వస్తాయి. కౌటిల్యుని అర్థశాస్త్రం, కళ్హణుని రాజతరంగిణి, బాణుని హర్ష చరిత్ర, రాజకీయ గ్రంధాలు, కాళిదాసు దండిక, భాసుదు మున్నగు వారి రచనలు సాంస్కృతిక గ్రంధాలు

**రెండు మార్కుల ప్రశ్నలు**

**1. బౌద్ధ మత శాఖలేమి?**

బౌద్ధమతం హీనయాన, మహాయానం అను రెండు శాఖలు గావించారు.. హీనయానులు బుద్ధుని గురువుగా భావిస్తారు. మహాయానులు బుద్ధుని దేవునిగా భావించి ఆరాధించారు.

**ఒక్కమార్కు ప్రశ్నలు**

**1. క్రైస్తవమతం ఎప్పుడు భారత్‌లో ప్రవేశించింది?**

జ:– క్రీ.శ. ఒకటవ శతాబ్ది

**2. బైబిల్‌లోని రెండు భాగాలేవి?**

జ:– ఓల్డ్ టెస్ట్‌మెంట్, న్యూటెస్ట్‌మెంట్

**3. ఏ రంగాలకు క్రైస్తవులు సేవ చేశారు?**

జ:– విద్య, వైద్య

**4. డిసెంబర్, 25న క్రిష్టమస్ పండుగ ఎందుకు జరుపుకుంటారు?**

జ:– ఏసుక్రీస్తు పుట్టినరోజు

**5. కొపర్నికస్ కంటే ముందే గ్రహాలు సూర్యుని చుట్టూ తిరుగుతాయని చెప్పిన భారతీయ ఖగోళ శాస్త్రజ్ఞుడెవరు?**

జ:– ఆర్యభట్టు

**6. సంస్కృత వ్యాకరణ గ్రంధమేది?**

జ:– పాణి 'అష్టాధ్యాయి'

**7. భారతీయ తత్వశాస్త్ర గ్రంధాలేవి?**

జ:– ఉపనిషత్తులు

**8. అరుక్కురల్ నందున్న ముఖ్యాంశాలేవి?**

జ:– సామెతలు నీతి భోదనలు

**9. సృష్టి ప్రకృతి సహజ పరిణామం వలన ఏర్పడిందని చెప్పిన ధర్మమేది?**

జ:– సాంఖ్య

**10. లోకాయత వేదాంతస్వభావమేది?**

జ:– ప్రాపంచిక సుఖాలను అనుభవించుట జీవిత పరమార్థం

**11. అశోకుని శిలాస్థంభాలపై నున్న శిల్పశైలిపై ఏ పరదేశీ ప్రభావం కనపడుతుంది?**

జ:– పారశీక

**12. స్థూపం ఏ మతానికి చెందినది?**

జ:– బౌద్ధమతం

**13. సాంచి బహిరంగ ప్రదేశంలోనున్న దేవాలయం ఏరాజ వంశానికి చెందినది?**

జ:– గుప్త

**14. భిభేట్కాలోని చిత్రకళ ఏ కాలానికి చెందినది?**

జ:– రాతియుగం

**15. హీనయాన, మహాయాన శాఖల శిల్పకళల మధ్య వ్యత్యాసము లేమి?**

జ:– హీనయాన శాఖలో బుద్ధుని చిహ్నములు (ధర్మచక్రం, బోధివృక్షం) యుంటాయి. మహాయాన శాఖలో బుద్ధుడు విగ్రహరూపంలో చెక్కబడ్డాడు.

**16. మధుర శిల్పకళలో వాడిన వస్తువేది?**

జ:– ఎర్ర ఇసుకరాయి

# 26 భారత్‌లో తురుష్క రాజ్య స్థాపన మరియు మామ్లుక్ సుల్తానులు

అనాదిగా భారతదేశానికి పశ్చిమ దేశాలకు, ఆగ్నేయాసియాకు చైనాకు వర్తక, సాంస్కృతిక సంబంధాలు కలవని మనం చదివాం. సింధు ప్రజలు సైతం సమకాలీన మెసపటోమియా (ఇరాక్) నాగరికతతో వర్తక సంబంధాలు కలవు. హర్షవర్ధనుని మరణానంతరం భారతదేశం రాజకీయ సమైక్యతను కోల్పోయి అనేక స్వతంత్ర రాజ్యాలు(పెద్దవి, చిన్నవి)గా విభక్తమైంది. ఈ కాలంలో అరబ్ వర్తకులు పశ్చిమతీరంలో స్థిరపడి వర్తక, వాణిజ్యాలు కొనసాగించారు. ఇస్లాం విజృంభణ తరువాత క్రీ.శ.7వ శతాబ్దంలో అరబ్బులు క్రియాశీలక పాత్ర వహించారు.

ఈ పాఠంలో అరేబియాలో ఇస్లాం విజృంభణ, భారత్‌లో ఇస్లాం ప్రవేశం, క్రీ.శ. 712లో అరబ్బుల సింధు విజయం, భారత్‌పై దాని ప్రభావం, ఘజనీ మహమ్మద్ దండయాత్రలు, మహమ్మద్ ఘోరీ ఉత్తర భారతంపై సాగించిన టర్కిష్ దండయాత్ర మరియు మామ్లుక్ సుల్తానులు ఢిల్లీ సుల్తానత్ రాజ్యస్థాపన – మున్నగు అంశాలను చదువుతాం.

# 27 తురుష్క రాజ్యస్థాపన మామ్లుడ్ సుల్తానులు

క్రితం పాఠంలో మనం తురుష్కులు భారత్‌పై దండయాత్ర, మామ్లుక్ సుల్తానులు ఢిల్లీ సుల్తానత్ స్థాపనను గురించి చదివాం.

ఈ పాఠంలో ఈ కాలానికి చెందిన కొన్ని ప్రత్యేక విషయాలను గూర్చి తెలిసికొందాం. ముఖ్యంగా ఘజినీ మహమ్మద్, ఘోర్ మహమ్మద్‌ల దండయాత్రల లక్ష్యాలు భిన్నమైనవని, ఒకరు భారత సిరి సంపదలను కొల్లగొట్టాలనుకుంటే, మరొకరు భారత్‌లో రాజ్యస్థాపన చెయ్యాలని భావించాడు. ఒకరి దండయాత్ర వలన భారతదేశ సిరిసంపదలు తరలిపోగా మరొకరి దండయాత్ర వలన భారత్‌లో తురుష్క రాజ్య స్థాపన జరిగింది. ఈ పాఠంలో భారతదేశ రాజకీయ పరిస్థితులు, సామాజిక వ్యవస్థ ఎట్లా క్షీణించాయో, తురుష్కుల దాడులను ఎందువలన అరికట్టలేకపోయారో ఈ పాఠంలో చదువుదాం.

ఇంకా ఈ పాఠంలో ఢిల్లీ సుల్తానత్ పాలించిన వారిలో సుప్రసిద్ధమైన ఇల్‌టుట్‌మిష్, బాల్బన్‌ల గురించి చదువుతాం. ఇల్‌టుట్‌మిష్ సుల్తానత్‌కు నిజమైన స్థాపకుడైతే, బాల్బను సుల్తాన్ గౌరవ ప్రతిపత్తులను ఇనుమడింప చేసిన పాలనాదక్షుడు.

### వ్యాసరూప ప్రశ్నలు - 8 మార్కులు

**1. ఇల్‌తుట్‌మిష్ ఎదుర్కొన్న సమస్యలేమి? వానినెలా అధిగమించాడు? లేక ఇల్‌వటుట్‌మిష్ డిల్లీసుల్తాన్‌లలో నిజమైన స్థాపకుడని ఎలా చెప్పగలవు?**

కుతుబ్‌ఉద్దీన్ ఐబక్ మరణానంతరం అతని కుమారుడైన ఆరాంషాను పదవీభ్రష్టుని చేసి ఇల్‌టుట్‌మిష్ ఢిల్లీ సుల్తాన్ అయ్యాడు. ఇల్‌టుట్‌మిష్ సుల్తానైనప్పుడు, సుల్తాన్‌కు నిర్దిష్ట రాజు సరిహద్దులు గాని, రాజ్యాంగవ్యవస్థ గాని లేవు, పైగా ఇతడు అనేక సమస్యలను ఎదుర్కొనవలసివచ్చింది.

అతడు ఎదుర్కొన్న సమస్యలు -

1. ఢిల్లీ అమీరులలోని ఒక వర్గం ఆరాంషాను సుల్తాన్ చెయ్యాలని యత్నిస్తున్నారు
2. చందోల్ నందు అలీమద్దాన్‌ఖాన్ స్వతంత్రుడైనాడు
3. ఘజినీపాలకుడైన యల్‌ఫజ్‌ఘోర్‌వారసునిగా ఢిల్లీ రాజ్యాన్ని హస్తగతంచేసుకోవాలని యత్నిస్తున్నాడు.
4. సింధుపాలకుడైన కచాచా - ముల్తాన్, ఉచ్‌లనాక్రమించి ఢిల్లీ వైపు పురోగమిస్తున్నాడు.
5. వాయవ్య ప్రాంతమున మంగోలులు బెడద ప్రారంభమైనది.

సమస్యలను అధిగమించిన వైనం లేక సాధించిన విజయాలు -

1. తొలుత ఆరాం షా అనుయాయులను అణచి ఢిల్లీ ఆయోధ్య, బుదేన్ మున్నగు ప్రాంతాలను తన ఆధీనములోనికి తెచ్చుకున్నాడు.

2. మధ్య ఆసియా రాజులలో పరాజితుడైన యల్‌డబ్ నోడించి లాహోర్‌ను ఆక్రమించాడు.

3. మంగచార్నీ చేతిలో పరాజితుడైన సింధీ పాలకుడైన కుచాచును విడిచిన ముల్తాన్, ఉచల్‌ను ఆక్రమించాడు.

4. ఆలీముద్దాన్‌ఖాన్ అనంతరం బెంగాల్ పాలకుడైన ఖిల్జీలను అణచి బెంగాల్‌ను వశపరుచుకున్నాడు.

5. రాజపుత్ర రాజ్యాలైన బయానా, తంబోర్, దృణయర్‌లను తిరిగి వశపరుచుకున్నాడు.

6. మంగోలుల చేతిలో పరాజితుడైన జలాలుద్దీన్ మంగబార్నీకి విజ్ఞతతో ఆశ్రమం ఈయకుండా కుండాలు బెడదను నివారించాడు.

**2. ఢిల్లీ సుల్తాన్‌లలో కేంద్రీ కృతపాలనా వ్యవస్థను నెలకొల్పటానికి బాల్బన్ గైకొన్న చర్యలేమి?**

**లేక**

**బాల్బన్ సాధించిన విజయాలను గుర్తు చేయుము (క్రీ శ 1266–86)**

మామ్లుడ్ (బానిస) సుల్తాన్‌లలో అగ్రగణ్యుడు బాల్బన్ 18 సం॥లు ప్రధానంగా 22 సం॥లు సుల్తాన్‌గా ఢిల్లీ సుల్తాన్‌లకు విశిష్ట సేవలందించిన ఘనుడు – బాల్బన్

బాల్బన్ సుల్తానైనపుడు రాజ్య పరిస్థితులు – బాల్బన్ సింహాసనము అదిష్టించినపుడు రాజ్య పరిస్థితి దీనావస్థలో ఉంది.

1. చిహల్ గనీ సర్దారులందరిలో ద్రోహచింత, అధికారవ్యామోహంపెరిగి సుల్తాన్‌ను ధిక్కరిస్తున్నారు.

2. ఢిల్లీ పరిసరప్రాంతాలు మెరాటస్ అను దారి దోపిడీదాడులకు గురియగుతున్నాయి.

3. సుల్తాన్‌లో బలహీనతను ఆసరాగా గైకొని రాష్ట్ర పాలకులు స్వతంత్రులు కాదలచి తిరుగుబాట్లు చేయసాగారు.

4. వాయవ్య ప్రాంతంలో మంగోలు దాడులు తీవ్రతరమైనాయి. ఇట్టి స్థితిలో బాల్బన్‌ని నిరంకుశంగా వ్యవహరించి, విజ్ఞతను ప్రదర్శించి ఢిల్లీ సుల్తాన్‌ను కాపాడి, సుస్థిరపరచాడు. రాజ్య విస్తరణ కంటే రాజ్య సుస్థిరత, భద్రత యే అతని లక్ష్యం.

1. రాజద్రోహాన్ని నిర్మూలనకు గైకొన్న చర్యలు –

1. బిహల్‌గనీ సర్దారులపై నిఘావహించి, కఠినంగా శిక్షించి, అణచివేశాడు

2. మెవాటిస్ దారిదోపిడీ దొంగలను పారద్రోలి, ఢిల్లీ పరిసర ప్రాంతాలలలో శాంతిభద్రతలు నెలకొల్పాడు.

3. రాజద్రోహాన్ని నిర్మూలించటానికి సైన్యాన్ని, గూడఛారి దళాన్ని పటిష్టం చేశాడు.

4. అయోధ్య, గంగ, యమున అంతర్వేది తదితర చోట్ల జరిగిన తిరుగుబాటులను అణచాడు.

2. రాజగౌరవమును పునరుద్ధరించుట –

1. రాజు దైవాంశసంభూతుడను సిద్ధాంతాన్ని ప్రవచించి జిల్లి–అల్లాహ అను బిరుదు ధరించాడు. తాను తురుష్కపురాణ

గాథలలోని అఫ్రా సియడ్ సంతతి రాజని చాటాడు.

2. పెక్కు పారశీక సాంప్రదాయాలను సాష్టాంగ దండ ప్రమాణం, సుల్తాన్ పాదమును గాని, సింహాసనాన్ని గాని ముద్దు పెట్టుకొనుట నీరోజు పండుగ మున్నగు వానిని ప్రవేశపెట్టాడు.

3. కేంద్రపు పాలనా వ్యవస్థ – తానే సర్వాధికారియై కేంద్రీకృతపాలనా వ్యవస్థను ప్రవేశపెట్టు ప్రభువర్గంపై, రాష్ట్రపాలకుల కార్యకలాపాలపై నిఘావహించాడు. తిరుగుబాటులను దారుణంగా అణచాడు.

4. మంగోలు దాడులనెదుర్కొనుట – మంగోలు దాడుల నుండి ఢిల్లీ సుల్తాన్‌ను కాపాడటానికి అనేక చర్యలు గైకొన్నపుడు. వాయవ్య సరిహద్దు ప్రాంతముననున్న పాత దుర్గాలను బాగు చేయించాడు. కొత్త దుర్గాలను నిర్మించి సైనిక పటాలాన్ని పెంచాడు. ఈ ప్రాంత పాలనా నిర్వహణను తన పెద్ద కుమారునికి అప్పగించాడు. ఈ దాడులలో తన కుమారుడు మరణించినా, భీతి చెందక మంగోలు దాడులను విజయవంతంగా ఎదుర్కొన్నాడు.

ఘనత – ఇట్లు ఉక్కుపాద సిద్ధాంతంతో ఢిల్లీ సుల్తాన్‌లకు సుస్థిరతను, రక్షణను ప్రసాదించాడు.

## లఘు ప్రశ్నలు

**1. తురుష్కుల చేతిలో రాజపుత్రుల పరాజయానికి గల రాజకీయ, సాంఘిక, సైనిక కారణాలను వివరింపుము?**

రాజకీయ కారణాలు – రాజపుత్రులు అనేక చిన్నచిన్న స్వతంత్ర రాజ్యాలుగా విభక్తమగుట, పరస్పర కలహాలలో నిమగ్నమై యుండుట, రాజపుత్ర రాజ్యాలలో నెలకొన్న భూస్వామ్యవ్యవస్థ

2. సైనికకారణాలు – రాజపుత్రులు ఎక్కువ యుద్ధ సామాగ్రిని వేగంగా కదలని గజబలంపై ఆధారపడుట, తరుష్కులు తేలికపాటి యుద్ధ సామాగ్రిని వాడుట, శక్తివంతమైన అశ్వదళాన్ని సమకూర్చుకొనుట, రాజపుత్రసైన్యాల భూస్వామ్య స్వభావం, వాయవ్య ప్రాంత రక్షణను రాజపుత్రులు నిర్లక్ష్యం చేయట.

3. సాంఘిక కారణాలు – భారతీయ సమాజంలోని కులభేధాలు, వైషమ్యాలు, రక్షణ బాధ్యత క్షత్రియులదే అనే భావం. విదేశాలలో జరిగే శాస్త్రీయ, యుద్ధ, సాంకేతిక రంగాలలో సాధించిన ప్రగతిని తీసుకొనకపోవుట, భారతీయుల జాతి, అహంకార స్వభావం.

**2. ఏ అంశాలలో ఘజనీ మహమ్మద్ దాడులు ఘోరీ మహమ్మదు దాడులకు భిన్నమైనవి?**

1. ఘజనీమహ్మద్ దాడుల లక్ష్యం – భారతదేశ సిరిసంపదలను కొల్లగొట్టుట, ఘోరీ మహ్మద్ సామ్రాజ్యవాది. ఇతని లక్ష్యం భారత్‌లో రాజ్యస్థాపన

2. ఘజనీ మహమ్మద్ తనదాడులలో బలహీనమైన రాజ్యలను ఎదుర్కొని విజేతగా నిలిచాడు. కాని ఘోరీ మహ్మద్ బలవంతులైన చౌహన్, పరమార మున్నగు పాలకుల నెదుర్కొని మొదట యుద్ధంలో పరాజితుడైనాడు.

3. ఘజనీ మహ్మద్ దాడుల వలన రాజపుత్రుల ఆర్థిక వ్యవస్థ సైనిక వ్యవస్థ దెబ్బతింది. దాని వలన ఘోరీమహ్మద్ రాజ్యస్థాపనకు మార్గం సుగమమైంది.

4. రాజకీయంగా, చారిత్రకంగా ఘజనీ మహ్మద్ కంటే ఘోరీ మహ్మద్ ఘనవిజయాన్ని సాధించాడు. ఘజినీ మహ్మద్ దాడులు ఎట్టి శాశ్వత ఫలితాన్ని ఈయలేదు. కాని ఘోరీ మహ్మద్ తన విజయాలతో భారత్‌లో ముస్లిం రాజ్యస్థాపన చేశాడు.

ఒక్క మార్కు ప్రశ్నలు

**1.** భారతదేశతురుష్క దాడులలో ఎవరు సాధించిన విజయాలు గొప్పవి? ఘోరీమహ్మద్

**2.** సుప్రసిద్ధ సోమనాథ దేవాలయన్నీ ధ్వంసం చేసినవాడెవరు? ఘజనీమహ్మద్

**3.** ఘోరీ మహ్మద్ దాడుల లక్ష్యం? సామ్రాజ్య స్థాపన

**4.** ఘజనీ మహ్మద్, ఘోరీ మహ్మద్‌లు తమ దండయాత్రలలో జీహాద్ అనే నాదం ఎందుకిచ్చాడు?

తన సైన్యాన్ని సమైక్యపరచి, నూతనోత్సాహాన్ని కల్గించడం కోసం అనేది వారి భాష్యం

**5.** తురుష్కుల చేతిలో రాజపుత్రుల ఓటమికి గల ముఖ్య రాజకీయ కారణమేది? (అనేక స్వతంత్ర రాజ్యాలుగా విభక్తమగుట, పరస్పరకలహాలు

**6.** బాహ్య ప్రపంచంలో జరిగే అభివృద్ధిని విద్యావంతులైన భారతీయులు అకళింపుచేసికొనక ఏకాంత విధానాన్ని ఎందుకు అనుసరించారు? తమ దేశం వంటి దేశంలేదని, తమ మతసంస్కృతులను మించిన కుల సంస్కృతులు లేవనే భారతీయుల గర్వకారణం

**7.** తురుష్కులనెదుర్కొనుటకు రాజపుత్రులు ఒక సంఘటిత శక్తిగా ఎందుకు ఎదగలేదు? రాజకీయ అనైక్యత, సామాజిక వ్యవస్థలోని లోపం

**8.** ఇల్‌టుట్‌మిష్ సింహాసనమధిష్టించినపుడు ఎదుర్కొన్న సమస్యలు రెండింటిని పేర్కొనుము? కుంటుపడిన పాలనా వ్యవస్థ, రాష్ట్రపాలకుల తిరుగుబాట్లు

**9.** సుల్తాన్‌లోను శాశ్వతముగా తీర్చిదిద్దుటకు ఇల్‌టుట్‌మిష్ గైకొన్న చర్యలేమి? తిరుగుబాటునణచటం పటిష్టమైన కేంద్రీకృత పాలనా వ్యవస్థ

**10** తుర్కన్ యి చిహల్‌గనీ సర్దారుల కూటమి నేర్పరుచుటలో ఇల్‌టుట్ లక్ష్యమేమి?

సుల్తాన్‌కు అండగా ఉంటారని

**11** దోఅబ్ ప్రాంతంలో ఇల్‌టుట్‌మిష్ ఎక్కువ ఇక్తావులు ఇవ్వటానికి గల కారణమేమి? దో అబ్‌లో పాలనా, ఆర్థిక నియంత్రణ

**12.** తన రాజ్యంలో ముస్లిం న్యాయసూత్రాలను ఇల్‌యిట్‌మిష్ ఎందువలన ప్రవేశపెట్టలేదు? ముస్లిమేతర జనాభాను వెలివేయకుండా యుండుట

**13.** సుల్తాన్ యొక్క రాజ్యంగ దర్పాన్ని గౌరవాన్ని పెంచిన ఢిల్లీ సుల్తాన్ ఎవరు? బాల్బన్

**14.** సింహాసన మదిష్టించిననాడు బాల్బన్ ఎదురొన్న రెండు సమస్యలను పేర్కొనుము? అధికార కాంక్షపరులైన ప్రభువర్గం, మంగోలుల బెడద

**15.** ప్రభువర్గం సుల్తాన్ కంటె తక్కువ స్థాయి కలవారని సూచిస్తూ బాల్బన్ గైకొన్న చర్యలేమి? రాజదైవాంశ సంభూతుడను భావం. ఆస్థానంలో పారశీక సంప్రదాయాలను ప్రవేశపెట్టుట.

**16.** ఆయోధ్య ఇక్తాదారైన హైబుల్‌ఖాన్‌కు బాల్బన్ కఠినశిక్ష ఎందుకు విధించాదు? బానిసల పట్ల క్రూరంగా వ్యవహరించినందుకు

# 28 ఖిల్జీలు మరియు తుగ్లక్‌లు

క్రీ.శ. 1290లో మామ్లక్ సుల్తానుల పాలన అంతమై, ఖిల్జీ రాజ్యస్థాపన జరిగిందని మనం క్రితం పాఠంలో చదివాం. ఖిల్జీ రాజ్య స్థాపకుడు జలాలుద్దీన్ ఫిరోజ్ ఖిల్జీ. ఖిల్జీ వంశీయులు క్రీ.శ. 1290 నుండి 1320 వరకు పాలించారు. ఖిల్జీ వంశీయులలో గొప్పవాడు. అల్లాఉద్దీన్ ఖిల్జీ. ఇతడు గొప్ప విజేత, పాలనాదక్షుడు. ఇతని పాలనలో ఢిల్లీ సుల్తానత్ అతి శక్తివంతమైన రాజ్యంగా బాసిల్లింది. ఇతని పాలనా సంస్కరణలను గూర్చి తరువాత పాఠంలో చదువుతాం.

క్రీ.శ. 1320లో ఖిల్జీలనంతం చేసి తుగ్లక్‌లు ఢిల్లీ సింహాసనమధిష్టించారు. తుగ్లక్ వంశ స్థాపకుడు ఘియాజుద్దీన్ తుగ్లక్. తుగ్లక్ వంశీయులు క్రీ.శ. 1320 నుండి – 1414 వరకు పాలించారు. తుగ్లక్ వంశీయులలో పేరుమోసిన సుల్తానులు –ఘియాజుద్దీన్ తుగ్లక్, మహమ్మద్‌బిన్ తుగ్లక్, ఫిరోజ్ తుగ్లక్, వీరి పాలనలో సుల్తానత్ అత్యున్నత స్థాయికి చేరుకుంది. కాని తుగ్లక్ పాలనా చివరి రాజులలో రాజ్య విచ్ఛిన్నం ప్రారంభమై, ఫిరోజ్ తుగ్లక్ మరణానంతరం చిన్న రాజ్యాలుగా విభక్తమైంది.

ఈ పాఠంలో ఈ రెండు రాజవంశాలు సాధించిన విజయాలు, మంగోలు దండయాత్రులు, అల్లా ఉద్దీన్ ఖిల్జీ సరిహద్దు విధానం గురించి కూడ చదువుతాం.

# 29 ఖిల్జీలు - తుగ్లక్‌లు

వ్యాపారాన్ని ప్రారంభించాలి అనుకున్నపుడు కొన్నిరకాలయిన ఏజెన్సీ సేవలు అవసరమౌతాయి. ఉదాయహరణకు వ్యాపారస్థల, భవనము విషయంలో ప్రతేయక సమాచరముగల వ్యక్తులు, రిస్కను సంబందించి భీమా ఏజెంట్లు, ఆర్ధిక వ్యవహరాలాకు సంబంధించిన ఆర్ధిణ నిపుణుల సేవలు అవసరమౌతాయి.

**వ్యాసరూప ప్రశ్నలు - 8 మార్కులు**

**1. అల్లాఉద్దీన్ ఖిల్జీ ప్రవేశపెట్టిన ముఖ్యసైనిక సంస్కరణలేమి?**

ఢిల్లీ సుల్తాన్‌లలో రాజ్యవిస్తరణకు, మంగోలు దాడులను ఎదుర్కొనటానికి సురిశాల, పటిష్టమైన సైన్యాన్ని నిర్మంచుకోవలసిన ఆవశ్యకత ఆల్లాఉద్దీన్ ఖల్జీకి ఏర్పడింది. అందుకు అల్లా ఉద్దీన్ ముక్తి విధానికి స్వస్తి చెప్పి నిర్మాణాత్మక సైనిక సంస్కరణలు ప్రవేశపెట్టాడు.

1. సైన్యం ఎంపికలో శ్రద్ధ వహించి, తురుష్కుల మాదిరిగా దశాంగ పద్ధతిలో సైనిక విభాగాలను ఏర్పాటుచేశాడు.

2. సైనికుడను జాగీరులిచ్చు పద్ధతిని మాని నగదు రూపమున జీతము ఇచ్చు పద్ధతిని ప్రవేశపెట్టాడు.

3. సైనిక కవాతు సమయంలో దొంగ హాజరును నివారించుటక సైనికులను ఆనవాళ్ళు వ్రాయించెను. దీనికి హుణయా అంటారు.

4. మస్తర్ సమయములందు గుర్రముల ఆశ్రమ మార్పిడిని మంచి గుర్రం స్థానంలో పనికిరాని గుర్రంను ఉంచటం) ప్రభుత్వ గుర్రములకు రాజముద్రలు వేయించెను. దీనినే డగ్ రఅందురు.

5. మంగోలు దాడుల నెదుర్కొనుటకు వాయవ్య ప్రాంత దుర్గాలకు మరమత్తులు చేయించాడు. సైనిక స్థావరాలు ఏర్పాటుచేశాడు. ప్రతి దుర్గంలో ఆహారం, పశుగ్రాసం, యుద్ధ సామాగ్రి దండి ఉంచాడు.

రాళ్ళను విసిరే పిరంగి వంటి యంత్రాన్ని ప్రవేశపెట్టాడు. గూడచార వ్యవస్థను పటిష్టం చేసి, తదనుగుణంగా ఆపాలన పద్ధతి, రవాణా సౌకర్యాలు మెరుగుపరచాడు.

**2. రైతులలో ప్రత్యక్ష సంబంధాలను నెలకొల్పుకోవటానికి అల్లాఉద్దీన్ ఖిల్జీ గైకొన్న చర్యలేమి?**

అల్లాఉద్దీన్ ఖిల్జీ సింహాసన మదిష్టించినాడు భూమి శిస్తు విధానం అస్తవ్యస్తంగా ఉంది. ఉలేమాలు ప్రభుత్వానికి ఎట్టి పన్నులు చెల్లించుటలేదు. గ్రామ భూస్వాములు చిన్నకమతాల భూస్వాములు సైతం పన్నులు సరిగా చెల్లించుటలేదు. పన్నుల భారమంతా రైతులపైబడింది. ఇట్టి స్థితిలో దళారవ్యవస్థను తొలగించి రైతులతో ప్రత్యక్ష సంబంధాలు నెలకొల్పటానికి అనేక చర్యలు గైకొన్నాడు అవి ఏమనగా.

1. గ్రామాలలో రెవిన్యూ వసూలు చేసే  దళారులను అనగా మక్‌దన్, కుత్‌ల అధికాలను తగ్గించాడు. రెవిన్యూ వసూలు చేసే బాధ్యతను ప్రభుత్వ ఉద్యోగులైన అమీర్‌లకు అప్పగించాడు.

2. ప్రభువ్గం, ఉలేమాలు అనుభవించే ఈనాం, వక్ఫ్ భూములను హస్తగంతం చేసుకొని ప్రభుత్వ భూములుగా మార్చాడు.

3. భూమిని స్వా అనేసాధనంతో సర్వేచేయించి, భూమి శిస్తు నిర్ణయించాడు. బూమి శిస్తును ఏభైశాతానికి పెంచాడు. భూమి శిస్తును వస్తు రూపంలో గాని లేక నగదు రూపంలోగాని చెల్లించే సదుపాయం కల్పించాడు.

4. రెవిన్యూ ఉద్యోగులలో అవినీతిని, లంచగొండితనాన్ని నివారించటానికి చర్యలు గైకొన్నాడు. ముఖ్యంగా వారు సమర్పించే గణాంకలు రైతులు చెల్లించే శిస్తుతో సరిపోల్చి అవినీతిని ద్రోహచింతను పాల్పడిన వీరిని కఠినంగా శిక్షించాడు.

**2. ఆర్థిక సుస్థిరత సాధించటానికి అల్లాఉద్దీన్ గైకొన్న చర్యలేమి? అవి ఎంతవరకు విజయమంతమైనాయి?**

ఏ రాజ్యమునుగడైనా ఆరోగ్య ఆర్థిక స్థితి గతులపై ఆధారపడి ఉంటుంది. సువిశాలసైన్యాన్ని పోషించటానికి. ప్రజలకు నిత్యావసర వస్తువులు అందుబాటులో యుండటానికి, పాలనా దక్షతను ఆర్థిక వనరులే కీలకమని అల్లాఉద్దీన్ ఖల్జీ గుర్తించి అనేక చర్యలు గైకొన్నాడు.

ఆర్థిక వ్యయవస్థ సుస్థిరతకు గైకొన్న చర్యలు –

1. ప్రభువర్గం, ఉన్నతోద్యోగులు, ఉలేమాలు అనుబవినిచే వివిధ రకాల భూములను జప్తుచేసి ప్రభుత్వ భూములుగా మార్చాడు.

2. భూమి సిత్సు వసూలలో దళార వ్యయవస్థను నిర్మూలించి, రైతులతో ప్రత్యక్ష సంబంధాలను నెలకొల్పకొని భూమిపైన వచ్చే ఆదాయాన్ని పెంచాడు.

3. వస్తువుల కొనుగోలు ధరలను, అమేధరను ప్రభుత్వమే నిర్ణయించేది. వస్తువుల కొనుగోలుకు మూడు మార్కెట్‌లను అనగా ఆహారం, వస్త్ర, పశువుల మార్కెటులను ఏర్పాటుచేసి ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేశాడు మార్కెట్ లావాదేవీలలలో దళారులను లేకుండా చేశాడు.

4. అన్ని వస్తువులధరలు నిర్ణయించి, ఆధరలకే వస్తువులను అమ్మాలని వర్తకులను ఆదేశించాడు. అల్లంఘించినవారిని కఠినంగా శిక్షించాడు.

5. దొంగవ్యారం, ధాన్యాన్ని అక్రమంగా నిల్వచేయటాన్ని నిషేదించాడు.

6. వర్తకులపై నిఘావింహించటానికి షహనా ఇమండి అనే ఉద్యోగిని నియమించాడు.

ముగింపు – ఇట్టి చర్యలవలన సామాన్య మానవుడు సైతం తన జీవితాన్ని సాఫీగా గడిపాడు మార్కెట్ ధరను అదుపులో యుంచటం అల్లాఉద్దీన్ సాధించిన అద్భుతవిజయం.

**2. మహ్మద్ బిన్ తుగ్లక్ ప్రవేశపెట్టిన రాజధాని మార్పిడి, నూతననాణాలు ముద్రల పూర్వపరాలను తెలుపుము?**

మహమ్మద్ బీన్ తుగ్లక్ విజ్ఞానఘనుడు, విశిష్టమైన వ్యక్తిత్వం గలవాడు. రాజ్యసంక్షేమాన్ని కాంక్షించే అనేక బృహత్తర ఫథకాలు చేపట్టారు. దానిలో వివాదస్పదమైవి. ఎ. రాజధాని మార్పిడి, బి. నూతన నాణేల ముద్రణ

ఎ. రాజధాని మార్పిడి – మహమ్మద్ ప్రవేశపెట్టిన పథకాలలో అవు విమర్శకు గురియైనది. రాజధానిని ఢిల్లీ నుండి దేవగిరికి మార్చుట ఈ మార్పిడికి అనేక కారణాలు చెబుతున్నారు. ఉదా సువిశాల సామ్రాజ్యానికి కేంద్ర బిందువుగా చేయాలని, తరచు తిరుగుబాట్లకు పాల్పడే తక్కన రాజ్యాలపై పట్టుసాంధించటనాకి, మంగోలు బెడదకు దూరంగా యుండటానికి వగైరా కారణమేదైనా రాజధాని మార్పిడిలో ఎవ్వరికీ అసౌకర్యం కల్గకుండా విస్కృత ఏర్పాట్లు చేశాడు. ఈ లోపల వాయవ్య ప్రాంతంలో మంగోలు దాడులు విస్కృతమైనాయి. దానితో దక్కన్ నుండి ఉత్తర భారతాన్ని నియంత్రించటం, వాయవ్యప్రాంతాన్ని పరిరక్షించడం కష్టమని రాజధాని మరల దేవణం నుండి ఢీల్లీకి మార్చారు. ఈ చర్యలవలన ప్రభుత్వ ఖజానాకు తీవ్ర నష్టం కల్గటమే కాక, ప్రజలు నానా కష్టాలు పడ్డారు.

2. నూతన నాణేల ముద్రణ – రాజ్యఖజానా ఖాళీ అవటం, బంగారు, వెండి, లోహాలకొరతను అధిగమించటానికి, కొత్త ప్రయాణాలు చేయాలనే కాంక్షలో మహమ్మదే రాగి నాణేలను ప్రవేశపెట్టాడు. ఈ చర్యను వర్తకులు, ప్రజలు ఆమోదింపలేదు. దీనికి తోడు నకిలీ నాణెలముద్రణ అరికట్టుటలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. దొంగనాణేలు అసంఖ్యాకంగా చలామణిలోనికి వచ్చాయి. తత్ఫలితంగా డబ్బు విలువ తగ్గి ధరలు పెరిగాయి. ప్రజలకు ప్రభుత్వ నాణేలేనియో, నకిలీనాణేలేవియో అయోమయ తిరస్క్రించారు. ఆర్థిక కార్యకలాపాలు స్తంభించాయి. ఇట్టి స్థితిలో మహమ్మద్ తనపొరపాటును గ్రహించి రాగి నాణెములన్నింటిని ఉపసంహరించి వానికి బదులు బంగారు వెండి నాణాలు ఇచ్చాడు. దీనితో రాజ్య ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో పడింది.

**5. మహ్మద్‌బీన్ తుగ్లక్ ప్రవేశపెట్టిన బృహత్‌పథకాలు సుల్తానల్ విచ్ఛిన్నతకు దోహదం చేశాయని నీవు భావింతురా?**

మహమ్మద్ బీన్ తుగ్లక్ ప్రవేశపెట్టిన బృహత్ పథకాలు సదుద్ధేసముతో కూడుకొనినవే యైనా, వాటి అమలు పరచుటలో సాధ్యాసాధ్యాలను ప్రజల మనోగత భారాలను ఆయన పరిగణలోనికి తీసుకోలేదు. దీనికి తోడు ఈ పథకాలన్ని విఫలమగుటలతో ప్రజలలో తీవ్ర అసంతృప్తి నెలకొనుటయే మహమ్మద్ ప్రజలకు దూరమయ్యాడు. ఏమైనా ఈ పథకాల వైఫల్యం పరోక్షంగా సుల్తానత్ విచ్చితికి దోహదం చేశాయి అదెట్లనగా –

1. ఖోరసాన్ దండయాత్రకు 3,70,000 మంది సైనికులను సమకూర్చి, ఒక సం'త్సర జీతాన్ని ముందుగానే చెల్లించి, తదుపరి ఆ పథకం అమలులో ఇబ్బందుల గ్రహించి దానిని రద్దుచేశాడు. దీనివలన ఆర్థిక నష్టమేకాక, సుల్తాన్ అధికారం దెబ్బలందు ఈ పథకంలే చేరిన సైన్యని నిరుద్యోగులైనిరాశ, నిస్పృహలకు గురియైనారు.

2. అలాగే రాజధాని మార్పిడి, నూతన నాణేముద్రణ, నూతన భూములను సాగులోనికి తేవాలనే పథకం, మున్నగునవన్ని విఫలమైనాయి.

ఈ వైఫల్యాల కారణంగా రాజ్యఖజానా వట్టిపోయింది. సైనికబలం క్షీణించింది. మహమ్మద్ ప్రజల అదరాభిమానాలకు దూరమయ్యాడు దీనిని అవకాశంగా గైకొని దేశవ్యాప్తంగా తిరుగుబాట్లు చెలరేగి స్వాతంత్ర్యం ప్రకటించుకున్నారు. ఇట్లు దక్కన్ బహమనీలు, తుంగబద్రానీదీ తీరంలో విజయనగర రాజ్యం స్వతంత్ర రాజ్యంగా ఆవిర్భవించాయి. ఈ బాటలోనే గుజరాత్‌లో ధశీసుల్తాన్, బెంగాల్‌నందు ఫక్రుద్దీన్, ఆయోధ్యలో ఇన్‌దల్‌ముల్క్ స్వతంత్రులైనారు. సింధు, మాల్యా సైతం స్వతంత్రమైనాయి. ఇట్లు స్వతంత్రమైన రాజ్యాలను వశపరచుకొనుట మహమ్మదే విఫలమగుటలో మహమ్మద్ పరోక్షంగా సుల్తానత్ విచ్చినతకు కారకుడైనాడు

### లఘు ప్రశ్నలు – 4 మార్కులు

**1. అల్లా ఉద్దీన్ ఖిల్జీ సైనిక సంస్కరణలు ప్రవేశపెట్టుటకు గల కారణములేవి?**

ప్రపంచాన్నింతటినీ జయించాలనే సామ్రాజ్య కాంక్ష, నిరంతరం వాయవ్య ప్రాంతం మంజుల దాడులకు గిరికావడం, అను రెండు ముఖ్యకారణాలు అల్లాఉద్దీన్ సైనిక సంస్కరణలు ప్రవేశపెట్టడానికి దోహదం చేశాయి. ఇందుకు అనుగుణంగా తనస్వీయ పర్యవేక్షణతో సైన్యాన్ని సమకూర్చుకోవటం. శిక్షణను ఇవ్వటం, సైనికులకు నగదు రూపంలో జీతాలు చెల్లించడం సైనికులకు ఆనవాళ్ళు వ్రాయటం, గుర్రాలకు రాజముద్రలు వేయటం వంటి సంస్కరణలు ప్రవేశపెట్టాడు.

**2. హుణయా దగ్?**

సైనికనిర్వహణలో అవినీతిని నిర్మూలించటానికి అల్లాఉద్దీన్ హులియా, దగ్ అను రెండు చర్యలు గైకొన్నాడు. కవాతు సమయంలో దొంగ జవానులను వినారించుటకు సైనకిలకు ఆనవాళ్ళ వ్రాయించెను. దీనినే హుణయా అందురు. గుర్రముల అక్రమమార్పిడిని నిరోధించటానికి ప్రభుత్వ గుర్రాలకు రాజముద్రలు వేయించాడు. దీనినే దుగ్ అంటారు.

**3. ఇబన్ బటూట ?**

ఇతడు మొరాకో దేశస్థుడు, మహమ్మదే బిన్ తుగ్లక్ కాలంలే భారత్‌ను సందర్శించాడు. మహమ్మద్ ఆయనను సాదరంగా ఆహ్వానించి, ఖ్వాజీగా నియమించాడు. బటాట సుల్తాన్ రాయబారిగా చైనా వెళ్ళాడు. చైనా నుండి తిరిగివచ్చిన తరువాత భాత దేరుకొని కాలికట్ నుండి ఓడ ప్రయాణంలో స్వదేశం చేరుకున్నాడు. మహమ్మద్ వ్యక్తిత్వాన్ని గూర్చి ఆయన చేపట్టిన పథకాలను గుర్చి, రెహ్లా అనే గ్రంథంలో పొందుపరచాడు. అయితే ఈ గ్రంథంలోని అంశాలు పూర్తి గిలశసనీయంకావు  కాకపోతే ప్రజల జీవనవిధానం, ఆస్థానంలో నెలకొన్న తగాదాలు మున్నగు అంశాలు చరిత్రకు ఆధారం

**4. మహమ్మదే బిన్ తుగ్లక్ ఖరసాన్ దండయాత్ర**

మధ్య ఆసియాలో నెలకొన్న రాజకీయ అనిశ్చితి మధ్య ఆసియాలోని వలనవచ్చినవారు, సైనికులు, మహమ్మద్‌ను మధ్య ఆసియాదాడికి పురికొల్పాయి. ఇందుకు అనుగుణంగా ఖురసాన్ దాడిలో సువిశాలసైన్యాన్ని (3,70,000ఋూ సమకూర్చిన ఒక సవంతవ్సరం జీతం ముందుగానే చెల్లించాడు. ఈ ఖర్చులన్నీ ఖురసాన్ ముట్టడిలో తిరిగి పొందవచ్చునని భావించాడు. కాని హిమాలయములను తాటటలో గల కష్ట, నిష్టురాలను, ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో నునిచుకొని ఖరీస్వాదండయాత్రను విరమించుకొని సైన్యాన్ని రద్దు చేశాడు. దీనితో సుల్తాన్ అధికారం దెబ్బతిని దానికి సమాయాత్తమైన సైన్యం నిరుద్యోగులై నిరాశ, నిస్పృహలకు లోనైంది

### ఒక్క మార్కు ప్రశ్నలు

1. **అల్లా ఉద్దీన్ సైన్యం ఏ పద్ధతిలో రూపుదిద్దుబడింది?** తురుష్క

**2. యల్ అస్వ దొ అప్ప గల తేదా ఏమిటి?**

యల్ అస్పఅణగా సాలుకు జీతం 234టంకాలు తీసుకొని ఒక అశ్వాన్ని పోషించేవారు. దొ అప్ప అవాసాలుకు 312 టంకాలు జీతం తీసుకొని రెండు అశ్వాలను పోషించేవారు.

**3. అల్లాఉద్దీన్ సైనిక సంస్కరణలలో దుర్గముల నిర్మాణానికి ప్రాముఖ్యమేమి?**

దుర్గములు సైనిక గస్తీ కపేనిరదాలుగా ఉపకరించి, మంగోలు దాడులనుండి రాజ్యాన్ని కాపాడినాయి

**4. క్రింది వానిని జతపరుచుము**

| | |
|---|---|
| **1. కుత్** | **ఎ. భూమికొలుచుసాధనం** |
| **2. అమీల్** | **బి. మత సంస్థలకు చెందిన భూమి** |
| **3. బిస్వా** | **సి. స్థానిక దళారీ** |
| **4. ఖల్సా** | **డి. ప్రభుత్వ రెవిన్యూ ఉద్యోగి** |
| **5. వక్ఫ్** | **ఇ. సుల్తాన్ భూమి** |

జవాబులు 1.సి, 2.డి, 3.ఎ, 4.ఇ, 5బి.

**5. ప్రభువర్గానికి వ్యతిరేకంగా అల్లాఉద్దీన్ ప్రవేశపెట్టిన రెవిన్యూ సంస్కరణలేమి?**

ప్రభువర్గానికి ఉలేమాలకు ఈయబడిన బహుమానాలు భరణాలు పారితోషికాలు రద్దుచేసి, వారికినరోదు రూపంలే చెల్లించాడు.

**6. అమీల్ ఉద్యోయగుల జీతాలు పెంచటంవలన అవినీతిని ఎలా నిరోధింగల్గుతారు?**

(అమీల్ ఉద్యోగులు లంచం తీసుకోవాలనే ప్రేరణ లేకుండా యుంటారని భావన

**7. ఈ క్రింది ఈయబడిన వానిలో కొన్ని కారణాలు ఈయబడ్డాయి వానిఫలితాలేమిటి వివరింపుము.**

ఎ. డిల్లీ పెద్దకర్తక కేంద్ర దాని ఫలితాఏమనగా, ద్రవ్యచలామణి విపరీతంగా పెరిగి ద్రవ్యోల్బణం ఏర్పడింది.

**బి. అబ్నుండి భూమి శిస్తు వస్తురూపంలో వసూలుచేయబడి ఢిల్లీకి రవాణా అయ్యేది ఎదవలన?** ఢిల్లీ ధాన్యాగారాలకు నిరంతరం ఆహారపదార్ధాలు సరఫరాచేయటకు

**సి. షహనా ఇ నుండి వర్తకులపై ని వహించాడు? ఎందువలన?**

ద్రంగవ్యాపారాన్ని, అవినీతిని అంరికట్టుటకు

**వర్తకులు తమ వస్తువులను మార్కెట్లో ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అమ్మాలని ఆదేశించి. తత్ఫలితమేమి?**

**8. అల్లా ఉద్దీన్ స్థాపించిన మూడు మార్కెట్లు ఏమి?**

ఆహార మార్కెట్, వస్త్ర మార్కెట్, పశువుల మార్కెట్)

**9. వస్త్ర మార్కెట్కుని నిరంతరం వస్త్రాల సరఫరా అయ్యేటట&ళ్లీ అలాఉద్దీన్ ఎలాచేయగల్గాడు?**

వస్త్రాల మార్కెట్ను మీల్లానీ వర్తకులకు అప్పగించి, వారికి అప్పుఇచ్చి రాజ్యంలోని అన్ని ప్రాంతాల నుండి వస్త్రాలనుకొని వస్త్రమార్కెట్కు తరలించి, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే వానిని అమ్మేటట్లు చేశాడు.

**10. మహమ్మద్ బీన్ తుగ్లక్ ఏ ప్రాదిపదికన ఉన్నలో ధాగాలను ఇచ్చాడు?** ప్రతిభ

**11. మహమ్మద్ బీన్ తుగ్లక్ రాజధానిని ఢిల్లీ నుండి ఎచటకు మార్చాడు?** దేవగిరి

**12. దో ఆచ్‌లో మహమ్మద్ బీన్ తుగ్లక్ పెంచిన భూమి శిపీత్నవీ ప్రజలు చెల్లించలేకపోవుటకు గల కారణమేమి?** కరువు

**13. రాజధాని మార్పిడిలో మహమ్మద్ రాజకీయలక్ష్యాలు ఏమిటి?** రాజ్యానికి కేంద్ర బిందువుగా ఉండుట, దక్కన్‌పై ఆధిపత్యం కొనసాగింటచటం కోసం

**14. ఉత్తర, దక్షిణ భారత సంబంధాలలో రాజధాని మార్పిడి ఎట్టి ప్రభావాన్ని కల్గించింది?**

ఉత్తరభారత సామాజిక, సాంస్కృతిక, మత ఆచారాలు దక్షిణ భారతానికి విస్తరించుట

**15. వ్యయవసాయ విస్తరణ మహమ్మద్ గైకొన్న చర్యలేమి?**

రైతులకు ఋణవిచ్చుట, దివాన్-ఇ-కోహి అనే వ్యయవసాయ శాఖ ఏర్పాటు

**16. నూతన నాణాలు ముద్రణలో మహమ్మద్ లక్ష్యమేమి?**

బంగారం, వెండిలోహాల కొరత, సంస్కరణాభిలాష

**17. నూతననాణేలను ద్రణా ఎందుకు విఫలమైంది?**

కనిలీ నాణేల ముర్దను అరికట్టుటలో వైఫల్యం

**18. ఖజానా ఖాళీయగుట వలననే మహమ్మద్ నూతన నాణేలు ముద్రించాడని బరానీ పేర్కొనుట సత్యదూరం ఎందువలన?**

నూతన నాణేలను బదులు బంగారు వెనిడి నాణేలు మహమ్మద్ చెల్లించినట్లు బరానీ పేర్కొనుట వలన ఖజానా ఖాళీ కాలేదని స్పష్టమగుచున్నది.

**19. అసాన్ దండయాత్రయే ముఖ్య లక్ష్యమేమి?**

మధ్య ఆసియాను జయించాలని

**20. బటూట ఎవరు? అతని యాత్ర విషేశాలను తెలిపే సమాచారన్ని ఏమని పిలుస్తారు?**

ఇచన్ బటూట మెరాకో దేశస్థుడు మహమ్మద్ బీన్ తుగ్లక్ ఆస్థానంలో ఖ్వాజీరా పనిచేశాడు. అతని యాత్ర విశేషాలు రెహ్లా (సఫర్‌నామా) అనే గ్రంథంలో పొందుపరచాడు.

# 30 ఢిల్లీ సుల్తాన్ సామ్రాజ్య విచ్ఛిన్నం మరియు ప్రాంతీయ రాజ్యాల ఆవిర్భావం (1)

మహమ్మద్ ఘోరీ మరణానంతరం కుతుబుద్దీన్ ఐబక్ క్రీ.శ 1206లో ఢిల్లీ సుల్తాన్ సామ్రాజ్య స్థాపన చేశాడు అని మీరు ఇంతకు ముందే చదివారు. ఇల్‌టుట్‌మిష్, బాల్బన్‌లు సుల్తాన్ సామ్రాజ్యాన్ని సుస్థిరం చేశారు. తన విజయ యాత్రల ద్వారా అల్లావుద్దీన్ ఖిల్జీ ఢిల్లీ సామ్రాజ్య సరిహద్దులను విస్తరింపచేశాడు. అంతేగాక అతడు చాలామంది దక్షిణ భారతదేశ పరిపాలకులను తన సార్వభౌమత్వం అంగీకరించేటట్లు ఒత్తిడి చేశాడు. ఘియాజుద్దీన్ తుగ్లక్ దక్షిణ రాజ్యాలను తన సామ్రాజ్యంలో కలుపుకున్నాడు. కాని మహమ్మద్ బిన్ తుగ్లక్ పరిపాలనా కాలంలో దక్షిణ రాజ్యాలు ఢిల్లీ సామ్రాజ్యానికి తమ అవిధేయతను ప్రకటించాయి. దక్షిణాన విజయనగరం, బహ్మనీ స్వతంత్ర రాజ్యాలుగా ఆవిర్భవించాయి. బెంగాల్, సింధులు కూడా సుల్తాన్ సామ్రాజ్యం నుండి వేరయ్యాయి. ఫిరోజ్ తుగ్లక్ కోల్పోయిన రాజ్య భాగాల మీద ఆధిపత్యం పునఃప్రతిష్టించాలని కృషి చేశాడు కాని విఫలుడైనాడు. బలహీనులు, అసమర్థులు అయిన ఫిరోజ్ తుగ్లక్ వారసుల పరిపాలనా కాలంలో విచ్ఛిన్న ప్రక్రియ వేగం పుంజుకొంది. నసీరుద్దీన్ తుగ్లక్ పరిపాలనా కాలంలో క్రీ.శ 1398లో తైమూర్ భారతదేశంపై దండెత్తాడు. ఇది పతనావస్థలో ఉన్న సుల్తాన్ సామ్రాజ్యాన్ని చావు దెబ్బతీసింది. పర్యవసానంగా ఎన్నో ప్రాంతీయ రాజ్యాలు తమ స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకున్నాయి. ఢిల్లీ సామ్రాజ్యం ఒక చిన్న సంస్థాన రాజ్యం స్థాయికి క్షీణించింది. మీరు ఢిల్లీ సామ్రాజ్యం, చిన్నాభిన్నమగుటకు ఏమి జరిగింది అని మీరు తప్పక ప్రశ్నించవచ్చు. ఈ పాఠంలో మీరు సుల్తాన్ సామ్రాజ్య విచ్ఛిన్నతకు కారాణాలను, ప్రాంతీయ రాజ్యాల ఆవిర్భావం మరియు వాటి ఘన కార్యాలను గురించి చదువుతారు.

# 31 ఢిల్లీ సామ్రాజ్య విచ్ఛిన్నం ప్రాంతీయ రాజ్యాల ఆవిర్భావం

వ్యాపారాన్ని ప్రారంభించాలి అనుకున్నపుడు కొన్నిరకాలయిన ఏజెన్సీ సేవలు అవసరమౌతాయి. ఉదాయహరణకు వ్యాపారస్థల, భవనము విషయంలో ప్రతేయక సమాచరముగల వ్యక్తులు, రిస్కను సంబందించి భీమా ఏజెంట్లు, ఆర్థిక వ్యవహరాలాకు సంబంధించిన ఆర్థిణ నిపుణుల సేవలు అవసరమౌతాయి.

**వ్యాసరూప ప్రశ్నలు - 8 మార్కులు**

**1. సుల్తాన్ ఫిరోజ్‌షా తుగ్లక్ ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలను అంచనావేయుము?**

మహమ్మద్ బీన్ తుగ్లక్ కాలంలో చిన్నాబిన్నమైన ఆర్థిక వ్యవస్థను చక్కబరుచుటకు ఫిరోజ్‌షా తుగ్లక్ అనేక ఆర్థిక, ప్రజాహిత సంస్కరణలు ప్రవేశపెట్టాడు

ఉపశయన చర్యలు - మహమ్మద్ బీన్ తుగ్లక్ చర్యలవలన నష్టపోయినవారికి నష్టపరిహారం చెల్లించాడు. దోఆబ్‌లో పెంచిన శిస్తును రద్దు చేశాడు.

ఆర్థిక సంస్కరణలు - ప్రజల వద్ద నుండి అన్యాక్రాంతముగా వసూలు చేయబడే 24 పన్నులను రద్దుచేసి షరియత్ అనుమతించిన నాల్గు పన్నులనే వసూలు చేశాడు. అవి ఏమనగా 1. ఖరోజో భూమిశిస్తు పంటలో పదవవంతు, 2 జకల్ ఆస్తి పన్ను రెండు శాతం 3.జిజియా ముస్లిమేతరులపై పన్ను 4.మీమ్మ్ యుద్దంలో కొల్లగొట్టిన ధనం ఐదవవంతు ఇవి గాక నీటిపారుదల పన్నును వసూలు చేశాడు.

వ్యయవసాయాభివృద్ధికి గైకొన్న చర్యలు - వ్యయవసాయాభివృద్ధికి కాలువలు తవ్వించాడు. బావులు త్రవ్వించాడు. బంజరు భూములను సాగులోనికి తెచ్చాడు. ఆఫరాణాలు ధరింపని స్త్రీలుగాని, దివాన్లు, పశువులు లేని గృహాలు గాని లేవని అసిఫ్ రచనలు చెబుతున్నాయి.

**2. ఫిరోజ్‌షా తుగ్లక్ బుజ్జగింపు విధానం ఢిల్లీ సుల్తాన్ సామ్రాజ్యమును సుస్థిరపరిచింది. అతడు తన ఆశయాలను నెరవేర్చుకొనగలిగాడా? మీ సమాధానానికి కారణాలు వివరించండి?**

సింహాసనమదిషట&ంచుటలో తనకు అంశగా నిలిచిన ప్రభువర్గం, ఉలేమాలు, సైనికులు స్నేహసహకారాలను పొందుటకు వారి పట్ల బుజ్జగింపు విధాన్ని అనుసరించాడు.

బుజ్జిగింపు చర్యలు - 1. ప్రభూవర్గానికి ఈనాం భూమినిచ్చి, వారికి వంశపారంపర్యపు హక్కును హర్పించాడు.

2. అల్లాఉద్దీన్ ఖిల్జీ సైనిక సంస్కరణలకు తిలోదకాలు ఇచ్చి సైనికులకు జాగీరుఇచ్చి సైనిక వరసత్వాన్ని ప్రవేశపెట్టాడు.

3. భానిసోర్ధరణకు ప్రత్యేక శాకను ఏర్పాటుచేసి వారికి ఉన్నత పదవులిచ్చి వారి ఆభ్యున్నతికి కృషిచేసి, వారి విధేయతను పొందుటకు యత్నించారు.

4. ఉలేమాలకు వక్ఫ్ భూములకు కట్టబెట్టి, వారిసలహా మేరకే రాజ్యపాలన చేసి ముస్లింల మద్ధత్తు సంపాదించాడు. ఈ చర్యలన్ని తాత్కాలింగా తన అధికారాన్ని సుస్థిరపరచుకోవటానికి ఉపకరించినా, కాలగమనంలో ఢిల్లీ సుల్తానత్ విఛ్చిన్నతకు కారణమైనాయి. అదెట్లన

1. ప్రభువర్గం భూస్వాములై సంపన్నులై చివరకు సుల్తాన్ అధికారాన్నే దిక్కరించే స్థాయికి ఎదిగారు. ఫిరోజ్‌మరణానంతరం వారు శక్తివంతులై రాజ్యనిర్మాతలుగా మారారు.

2. సైన్యంలో ప్రవేశ పెట్టిన వారసత్వ విదానం సైనిక బలహీన తను దాబిహదంచిన్‌తీది కనుకనే తైవాన్ దండయాత్రను కనీసం గట్టిగా ప్రతిఘటించలేకపోయారు.

3. బానిస్థారణరకు గైకొన్న చర్యలు సుల్తాన్‌కు ఆశనిపాతంగా మారింది. బానిసలు సుల్తాన్ దమకు చేసిన సాయమును మరచి విశ్వాసఘాతుకులై ఆయన అధికారాన్నే సవాల్ చేయసాగారు.

4. ఉలేమాల ప్రభావంతో పరిమిత ద్వేష విధానాన్ని అనుసరించి, హిందూవులపై జిజియా పన్ను విధించి, అధిక సంఖ్యకులైన హిందూవుల ఆదరణను కోల్పోయాడు.

**2. ఢిల్లీ సుల్తావత్ సామ్రాజ్యంపై తైమూర్ దండయాత్ర చావుదెబ్బ తీసిందని నీవెట్లు చెప్పగలవు?**

తైమూర్ చాగతాయితురుష్క జాయుడు. క్రీశ. 1369లో సామర్‌ఖండ్ అధినేతయైన మధ్య ఆసియాను జయించి భారతేదశ సిరిసంపదలను కొల్లగొట్టటానికి 1398లో భారత్‌పై దండెత్తాడు. నాడు ఢిల్లీ సుల్తానైన నసీరుద్దీన్ మహమ్మద్ ఈ దాడిని ఎదుర్కొనలేక సింహాసనం వదలి పారిపోయాడు. రక్షణలేని ఢిల్లీనగరంపై బడి తైమూర్ అమాయక ప్రజలను వధించి, నగరాన్ని దోచుకుని భస్తీపటలం గావించాడు. స్వదేశానికి వెళ్ళుతూ మార్గ మధ్యంలో హరిద్వార్ కాంగ్రా, జమ్ము ప్రాంతాలను సైతం కొల్లగొట్టాడు.

దండ యాత్ర ఫలితాలు –

1. సిరిసంపదలతో తులతూగు అనేక నగరాలు ముఖ్యంగా ఢిల్లీ సర్వనాశనమైనాయి.

2. ఢిల్లీలో తుగ్లక్ వంశం అంతరించి, తైమూర్ ప్రతినిధియైన ఖజీర్‌ఖాన్ సయ్యద్ ఢిల్లీలో సయ్యద్ వంశాన్ని స్థాపించాడు.

3. తైమూర్ దాడితో సూల్తాన్ అధికారిక దెబ్బ అనుటతో రాష్ట్రపాలకులు స్వతంత్రలైరి. ఉదా – గురజరాత్‌లో జాఫర్‌ఖాన్, మాల్యలి ద్వల్వార్ ఖాన్, జాన్‌పూర్‌లో మాలిక్ సర్కార్.

4. తైమూర్ వారసుడనే మిషత్ బాబిర్ భారతపై దండెత్తి 1526లో మొగల్ సామ్రాజ్య స్థాపనకు వీలుకల్గింది.

5. తైమూర్ దండయాత్రలో చావుదెబ్బ అన్న సుల్తానత్ తిరిగి కోలుకోలేదు. దానిమనుగడ దినదిన గండం గామారింది.

**4. కాశ్మీర్ రాజ్య ఆర్థిక, సామాజికాభివృద్ధికి జైమాల్ అబిదిక్ ఎటువంటి చర్యలు చెపట్టాడు?**

కాశ్మీర్ పాలకులతే ఉదారవాది, ప్రజాహిత తత్పరుడు జైనుల్ అబిదిన్ కాశ్మీర్ రాజ్య ఆర్థికాభ్యుదయానికి అనేక

చర్యలు గైకొన్నారు. అవి ఏమనగా –

1. భూమిని సర్వే చేయించి, రివార్డులను భద్రపరచాడు.

2. వ్యయవసాయభివృద్ధికి ఆనకట్టలు నిర్మించి, కాలువలు, బావులు త్రవ్వించాడు.

3. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు రైతులను అన్ని విధాల ఆదుకొవటానికి ధాన్యం, పశువుల మేతను సమకూర్చేవాడు.

4. ద్రవ్య సంస్కరణలు ప్రవేశపెట్టి వెనిడి, రాగి నాణేలను జారీచేశాడు.

5. మార్కెట్ ధరలకే అదుపలో ఉంచాడు.

6. చేతివృత్తులు అభివృద్ధి కృషిచేశాడు. ఇందుకొరకు శిక్షణ పొందటానికి పనివారిని సమర్ఖండే పంపాడు.

7. తివాచీలు, శాలువల తాయారీని ప్రవేశపెట్టాడు.

8. జైంగీర్, జైనకిట్, జైనపూర్ అనుచర పట్టణాలను నిర్మంచాడు

9. అహింసా వాదిగా జంతు వధను నిషేదించాడు.

10. పరమత సహనాన్ని పాటించాడు. ప్రజల అభిమానాన్ని చూరగొని బాద్షా అని కీర్తిని గడించాడు.

**5. సుల్తాన్హోదాను పున ప్రతిష్టించడానికి సికిందర్ గైకొన్న చర్యలేమి?**

లోడీ వంశీయులలో గొప్పవాడు సికిందర్లోదు సుల్తాన్ హోదాను పునప్రతిష్టతీంచటానికి అనేక చర్యలు గైకొన్నాడు.

1. ప్రభువర్గం, రాష్ట్ర గవర్నర్లు సుల్తాన్ అధికారాన్ని తూచ పాటించేటట్లు చేశాడు.

2. గూఢచారీ వ్యయవస్థను పటిష్టంచేసి రాజద్రోహాన్ని నిర్మూలించాడు. అవినీతి పరులైన ఉద&బియగులను శిక్షించాడు.

3. కేంద్రీకృత పాలనావ్యవస్థను ప్రవేశపెట్టి, సుల్తాన్ వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డకట్టువేశాడు.

4. ఆహారవస్తువులపై వర్తక వ్యాపారాలపై నున్న అనేక చిల్లర పనులను రద్దుచేశాడు. మార్కెట్ ధరలను అదుపులో ఉంచాడు.

5. ఆహార వస్తువులపై, వర్తకవ్యాపారాలపై నున్న అనేక చిల్లరపన్నులను రద్దు చేశాడు. మార్కెట్ ధరలను అదుపులో యుంచాడు.

6. వ్యవసాయాభివృద్ధికి కృషిచేశాడు. రైతుల శ్రేయస్సుకు పాటుపడ్డాడు. కరువు సంభవించినపుడు శిస్తును రద్దుచేశాడు.

7. న్యాయనిర్వహణలో పిరమితను పాటించాడు. అధికారుల క్రూరత్వానికి అమాయకులు బలిగాకునిడా కాపాడే విధానాన్ని ప్రవేశపెట్టాడు.

## లఘు ప్రశ్నలు – 4 మార్కులు

**1. ఆధునిక భారతమత సహన విధానమును జైనులు అబిదిన్ విధానముతో పొల్చుము. తేదాలు వివరించుము?**

జైనులు అచిదిని కాశ్మీర్రాజు తనపూర్వీకులు అనుసరించిన పరమత ద్వేష విధానాన్ని స్వస్తిజెప్పి లౌకికవాదిగా రాజ్యపాలన చేశాడు.

1. అంతకు పూర్వం సికిందర్‌షా కాలంలో కాశ్మీర్ నుండి బహిష్కరింపబడిన హిందూవులను తిరిగి రావలసిందిగా ఆహ్వానించాడు.

2. బ్రాహ్మణుల ఇస్లాం మతాంతకరణు రద్దు చేశాడు. జిజియా పన్ను రద్దుచేశాడు. గోవధను నిషేదించాడు. హిందువులను మత స్వేచ్ఛ ప్రసాదించాడు.

3. దేవాలయ నిర్మాణాలపై నున్న అంక్షలను తొలగించి, అంతకు పూర్వం ధ్వంసమైన ఆలయాలను బాగుచేయించాడు.

4. హిందువులను ఉన్నత పదవులలో నియమించుటే గాక, వారితో వివాగసంబంధాలు ఏర్పరుచుకున్నాడు.

ముగింపు – జైనులు ఆచిదిన్ మతవిధానానికి తేడాలేదు. మత స్వేచ్ఛ లౌకిక తత్వం రెండి ముఖ్య లక్షణాలు జైనులు అబిదిన్ అనుసరించిన విధానములనే అన్సర్ అనుసరించాడు. కనుకనే జైనులే అచిదన్‌కు కాశ్మీర్ అక్బర్ అని కీర్తించారు.

**2. ఢిల్లీ సుల్తాన్ సామ్రాజ్యపతనానికి సికిందర్‌లోజీ భాధ్యుడవతాడా? కారణాలు రాయండి?**

సూందర్ లోగీకి పూర్వమే ఢిల్లీ సుల్తాన్ సామ్రాజ్య పతనం ప్రారంభమైంది. మహ్మద్‌బీన్ తుగ్లక్ ప్రయోగాత్మక సంస్కరణల వలన ప్రబలిన అసంతృప్తి ఫిరోజాషాతుఫ్లూన్ ప్రవేశపెట్టిన లోపభూయిష్ట సంస్కరణలు తైమూర్ దండయాత్ర, సయ్యద్‌తోడల బలహీనత మ్నుగునవి ఢిల్లీ పరిసరప్రాంతాలకే పరిమితమైంది. సికిందర్‌షాలోని తన అధికారాన్ని పదిలపరచుకోవటానికి ఎక్కువకాలం వెచ్చించాడు. సుల్తానకి నుండి విడిపోయి స్వతంత్రమైన రాజ్యలను తిరిగి జయించి గల సైనిక శక్తిలిని, సామర్థ్యం గాని సికిందర్‌కు లేవు. కాకపోతే హిందూవుల పట్ల అనుసరించిన పరమతద్వేషవిధానం హిందూవుల దానంతటఅదే పతనమయ్యే సుల్తానత్ పతనానికి సికందర్‌లోడి బాధ్యుడని చెప్పలేము.

ఒక్క మార్కు ప్రశ్నలు

**1. ఏ న్యాయశాస్త్ర గ్రంథం ప్రకారం ఫిరోజ్‌షా తుగ్లక్ పన్నులు విధించాడు?** షరియత్ లేక ఇస్లాం

**2. అల్లా ఉద్దీన్ ఖిల్జీ సైనిక విధానంకన్నా ఫిరోజ్‌షా దుఘ్యడ్ సైనిక విధానం ఏ విధంగా భిన్నమైంది?**

అల్లా ఉద్దీన్ సైనికులకు నగదు రూపంలో జీతాలు చెల్లించాడు. ఫిరోజ్‌షా తుగ్గక్ జాగీరు విచ్చు పద్ధతి అని వారసత్వ విధానాన్ని ప్రవేశపెట్టాడు.

**3. ఫిరోజ్ బానిసవిధానం, సుల్తాన్‌కి పతనానికి ఏవిధంగా దోహదం చేసింది?**

సంపన్నులై భోగలాలుసులై, సుల్తాన్ అధికారాన్ని దిక్కరించటం వలన

**4. తైమూర్ దండయాత్ర ముఖ్యోద్ధేశమేంటి?**

భారతీయ శిల్ప, చిత్రకళ

**5. భారత్‌లో తైమూర్ ను మెప్పించనవేమి?**

తుగ్లక్ వంశపతనం, ఢిల్లీ సుల్తానత్ విచ్ఛిన్నం.

**6. భారత్‌లో తైమూర్‌ను మెప్పించినవేమి?**

భారతీయ శిల్ప, చిత్రకళ

**7. సికిందర్‌లూడే ఏ విధంగా పాలించాడు?** నిరంకుశం

**8. సికిందర్ లూడే ఫీభాషా గ్రంధాలను పర్షియన్ భాషలోనికి అనువదింపబచేశారు?** సంస్కృతి

**9. సికిందర్‌లోడే ప్రభుత్వంలో ఏ ద్వంద్వపాలనను ఎందుకు ప్రవేశపెట్టాడు?** గజ్ –ఇ–సికిందర్

**10. సికిందర్‌లోడే భూమిని కొలుచుటకు ప్రవేశపెట్టక సాధనమేమి?** గజ్ –ఇ–సికిందర్

**11. వ్యాపార, వాణిజ్యాభివృద్ధికి సికిందర్‌లేని గైకొన్న చర్యలేమి?**

రహదారులు మరమ్మత్తులు, దోపిడీ దొంగలకు నుండి రక్షణ

**12. జైనులో అభిదిన్ పరమత సహనాన్ని ఎందుకు ఆవలంబించాడు?** అసంఖ్యాకులైన (హిందువుల) ముస్లిమేతరుల ఆదరాభిమానాలను పొందటానికి

**13. మత సహన విధానానికి జైనుల్ అబిదన్ గైకొన్న చర్యలేమి?**

జిజియా పన్ను రద్దు, గోవధనినిషేదం, కాశ్మీర్ వరకు వెళ్ళిన హిందూవులను తిరగి తప్పించుట

**14. జైనుల్ అచిదిన్ ప్రవేశపెట్టిన రెండు చేతివృత్తులేవి?**

శాలువాలు, తివాచీలు తయారుచేయుట

**15. జైనుల్ అబిదిన్ సారస్వతాభిమాని అని ఏంచెప్పగలవు?**

మహాభారతం, రాజతరంగిణి గ్రంధాలను పర్షియా బాషలోనికి అనువదించుటం

# 32 విజయనగర, బహమనీ రాజ్యాలు(1)

మనం తుగ్లక్ సామ్రాజ్యం పతనమైందని, ఈ ప్రక్రియ దక్షిణ భారతదేశంలోని చాలా ప్రాంతాలు స్వతంత్రమైనవని చదివాం. ఇట్లు దక్షిణ భారత్‌లో బహమనీ, విజయనగర అనే రెండు రాజ్యాలు వెలిశాయి. వీనిని గూర్చి ఈ పాఠంలో చదువుతాం.

# 33 విజయనగర బహమనీ రాజ్యాలు

వ్యాపారాన్ని ప్రారంభించాలి అనుకున్నపుడు కొన్నిరకాలయిన ఏజెన్సీ సేవలు అవసరమౌతాయి. ఉదాయహరణకు వ్యాపారస్థల, భవనము విషయంలో ప్రతేయక సమాచరముగల వ్యక్తులు, రిస్కను సంబందించి భీమా ఏజెంట్లు, ఆర్థిక వ్యవహరాలాకు సంబంధించిన ఆర్థిణ నిపుణుల సేవలు అవసరమౌతాయి.

**వ్యాసరూప ప్రశ్నలు - 8 మార్కులు**

**1. విజయనగర ప్రభువులలో శ్రీకృష్ణదేవరాయలుండటం గొప్పరాజే?**

విజయనగర చక్రవర్తులలో శ్రీకృష్ణదేవరాయులు గొప్పరాదు ఇతడు బహుముఖప్రజ్ఞాశాలి ఇతడు గొప్పవిజేత, పాలనాధ్యక్షుడు పంజరుడీ, సారస్వతాభిమాని

గొప్ప విజేత - 1. తొలత జీజాపూర్ బాదర్ సుల్తానులను దివాని, కవిలకొండ యుద్ధాలలో ఓడించి సస్యశ్యామలమైన రాయచూరు అంతర్వేదిని ఆక్రమించాడు.

2. దక్షిణ దిశదిగ్విజయాత్రలో ఉమ్మత్తురు, శివసముద్రం, శ్రీరంగపట్టణాలను జయించాడు. తన సేనానులైన వీరరాఘవ, వెంకటప్పలకు పంపిన కన్యాకుమారి వరకు జయించి, దక్షిణ సముద్రాధన్యుద అని బిరుదు వహించాడు.

3. తూర్పు దిగ్విజయయాత్రలో కొండరాజు, కొండపల్లె సింహాచలం మ్నుగువానిని ఆక్రమిస్తూ కళింగ గజపతిని ఓడించి రాజ్యాన్ని విస్తరించాడు.

సాంఖ్యాఖ వ్యాప్తి - ఈ దిగ్విజయాలలో శ్రీకృష్ణదేవరాయులు సామ్రాజ్యం తూర్పున కటక్ నుండి పశ్చిమమున సాల్‌శెట్టి వరకు ఉత్తరమున గుల్బర్గా నుండి దక్షిణాన కన్యాకుమారి వరకు విస్తరించింది.

పాలనాదక్షత - సైన్యాన్ని పటిష్టం చేశాడు. పోర్చుగీసువారి సాంకేతిక సాయంతో అనేక చెరువులు కాలువలు త్రవ్వించి నీటిపారుదల సౌకర్యాలు కల్పించాడు. విదేశీవాణిజ్యాన్ని ప్రోత్సహించాడు. ఆయనపాలనలో రాజ్యం ఆర్థికాభ్యుదయాన్ని పొందింది.

సాహితీవేత్త - ఆయన స్వయముగా కవి, పండితుడు సంస్కృత బాషలో జాంబవతి పరిణయం, మదలాసచరిత్ర, తెలుగులో ఆముక్తమాల్యద వ్రాశాడు. ఆయన ఆ స్థానములో అష్టదిగ్గజములనెడి కవులున్నారని ప్రతీతి, వారిలో ముఖ్యులు మనుచరిత్రవ్యాసం అల్లసానిపెద్దన, పారిజాతపహరణం వ్రాసిన ముక్కు అమ్మిన్ పింగళి సూరన, మున్నగువారు.

భవన నిర్మాత – విజయనగరంలో కృష్ణస్వామి ఆలయం హజారా రామాలయంను కట్టించాడు. ఏకశిలా విగ్రహములైన ఉగ్రనరసింహుడు, గణేశుడు ఆయన చలువే

సహనశీల – పరమత సహనాన్ని పాటించే విదేశీయులు మన్ననలను పొందాడు. పేస్, న్యూనిజ్ వంటి విదేశీ యాత్రీకులు విజయనగరాన్ని సందర్శించి కృష్ణదేవరాయల పాలనను ప్రశంసించారు.

**2. విజయనగర పాలనా విధానమును వర్ణింపుము?**

రాజరికం వశంపారంపర్యం రాజుసర్వాధికారి నిరంకుశుడు కాదు. ధర్మబద్దుడు రావీకు సలహానిచ్చి సాయపడుటకు మంత్రి మండలి కలదు.

పాలనావిభాగాలు – పాలనా సౌలభ్యం కొరకు రాజ్యాన్ని రాష్ట్రములుగా, సీమలుగా, స్థలములుగా, గ్రామాల గావిభజించబడ్డాయి. అయిగాంండ్రు గ్రామపాలన నిర్వహించేవారు.

సాయంకర వవిధానం – విజయనగరసైనిక విధానంలే ప్రవేశపెట్టిన వినూత్న ప్రయోగం నాయంకర విధానం ఈ విధానంలో రాజు కొంత భూమిని నాయ్కలకు అప్పగించి, తద్వారా వచ్చే ఆదాయంతో నిర్ణీతసైన్యాన్ని పోషించాలి. అత్యవసర సమయాలలో వీరు రాజుకు సైనిక సహాయం చేస్తారు. దీనిని అమరనాయక్ విధానమని కూడ అంటారు. ఇది ఐరోపాలో మధ్యయుగ భూస్వామ్య వ్యవస్థను పోలి ఉన్నది.

రక్షణ వ్యవస్థ – రాజ్య రక్షణలో గూఢచారి వ్యవస్థ, రుర్గములు కీలక పాత్ర వహించాయి. యుద్ధంలో తుపాకులు లేదా శానితిభద్రతల పరిరక్షణకు గ్రామాలలో తలో కావలిగార్లు, సరిహద్దుప్రాంతాలలలో పాలెగార్లు అను ప్రత్యేక అధికారులు నియమింపబడ్డారు.

న్యాయపాలన – న్యాం నిష్పక్షపాతం అయితే శిక్షలు కఠినం. ఋణములు తీర్చలేని వారికి పోగడ దండలు వేసేవారు దివ్యపరీక్షలు అమలులో యుండేవి.

ఆదాయవనరులు – విజయనగర జీవులు వ్యయవసాయాభివృద్ధికి అనేక ఆటంకములు, బావులు, త్రవ్వించి నీటిపారుదల సౌకర్యాలు కల్పించారు. సాధారణంగా పంటలో మూడవవంతు భూమిశస్తు వసూలు చేయబడేది. భూమి శిస్తు గాక ఆస్తిపన్ను, వృత్తిపన్ను, వైశ్యలపై పన్ను, గనులపై సులకోట, దేశీయ, విదేశీ వాణిజ్యంపై పన్నులు మున్నగునవి ఇతర ఆదాయమార్గాలు అయితే రాజ్యఆదాయంలో ఎక్కువ బాగం సైనిక నిర్వహణకా ఖర్చు అయ్యేది. దీనికి ముఖ్యకారణం నిరంతరం చిహమినీ సుల్తానులతో సంఘర్షణ పడుటలేదు.

**3. విజయనగర రాజ్యపతనానికి గల కారణాలేవి?**

విజయనగర రాజ్యపతనానికి గల ముఖ్యకారణములేమనగా 1. బహమనీసుల్తానులతో యుద్ధాలు 2. కృష్ణదేవరాయలు మరణానంతరం వారసత్వయుద్ధాలు 3. తళ్ళికోట యుద్ధం 4.రాష్ట్రపాలకులు స్వంత్రం ప్రకటించటం

1. బహమనీ సుల్తానులతో యుద్ధాలు – రాయచూర్ అంతర్వేది కొరకు విజయనగర ప్రభువువీ బహమనీ సుల్తానులతో

దీర్ఘకాలిక యుద్దాలు చేశారు. ఈ యుద్దాలు విజయనగర ఆర్ధిక వ్యవస్థపై తీవ్ర ప్రభావాన్ని చూపాయి. విజయనకర ప్రభువులు తమ ఆదాయంలో ఎక్కువ భాగం సైన్యపోషణకే వినియోగింపవలసి వచ్చింది.

2. కృష్ణదేవరాయులు మరణానంతరం వారసత్వ యుద్ధాలు – శ్రీకృష్ణదేవరాయలు మరణానంతరం అతని తమ్ముడైన అచ్యుతరాయులు కొంతకాలం విజయనగరాన్ని పాలించాడు. అచ్యుతరాయులు మరణంతో విజయనగర సింగాసనానికి వారసత్వ యుద్ధం ప్రారంభమైంది. అచ్యుతరాయులు కుమారుడైన వెంకటపతిని అతని ఇదిసహింపని రాయరాయలులు కృష్ణదేవరాయలు అల్లుడు తిరుమలయ్యెను వధించి, రంగరాయులు కృష్ణదేవరాయలు తమ్ముడు కుమారుడైన సదాశివరాయులను విజయనగర ప్రభువుగా చేశాడు. సదాశివరాయలు బలహీనుడుటచే రామరాయతే సర్వాధికారాలను హస్తగతం చేసికొని పాలింపసాగాడు.

3. ఆళ్ళకోట యుద్ధం 1565 – రామరాయలు బగమనీ సుల్తాలను ఆంతరింగిక వ్యయవహారాలలో జోక్యం చేసుకొని విభజించుపాలించు విధానం ద్వారా వారిని నాశనం చేయాలని భావించాడు. కాని రామరాయల దీత్సనీయలేని కుట్రను పసిగట్టి బహమనీ రాజ్యాలు సమైక్యమై ఆళ్ళకోట యుద్ధంలో (1565) రామరాయలనేగాక, లక్షమంది విజయనగర సైనికులను వధించారు. ఈ వార్త విన్నంతనే సదాశివరాయలు పెనుగొండకు పారిపోయాడు. రక్షణలేని విజయనగరాన్ని ముస్లింసేనలు దోచుకొని దగ్ధం చేశాయి. దీనితో విజీజయనగరం సర్వనాశనమై కోలుకోని స్థితికి చేరుకుంది. ఆళ్ళతోట యుద్ధమే వియనకర రజ్య పతనానికి ముఖ్యకారణం

4. రాష్ట్రపాలకులు స్వతంద్రుగుట – విజయనగర విధ్వంసాన్ని ఆసరాగైకొని అమరనాయకులైన నాయంకరులు (నాయక స్వతంత్రులైరి.

లఘు ప్రశ్నలు – 4 మార్కులు

**1. బహమనీ రాజ్యాన్ని మహ్మద్ గపవాన్ ఏం సుస్థిరపరచాడు?**

బహమనీ రాజ్య ప్రశస్తికి ముఖ్యకారకుడు మహమ్మద్ గవాన్ ఇతడు సుల్తాన్‌కాడు. ఇతడు ఇరాన్ దేశస్థుడు. వ్యాపారిగా బహమనీ రాజ్యానికి వచ్చి, హహమవీ కొలువులో చేరి తన ప్రతిభ మూడవ మహమ్మదేషా కాలంలో వజీర్ (ప్రధానమంత్రి) అయ్యాడు. వజీర్‌గా సర్వాధికారాలను హస్తగతం చేసుకొని బహమనీ రాజ్యానికి నిస్వార్ధ సేవలందించాడు.

సుస్థిరతకు గైకొన్న చర్యలు

1. తొలత బహమనీ కొలువులో యున్న స్వదేశీ, విదేశీ వర్గాల మధ్య నున్నవిభేధాలను పరిష్కరించాడు.

2. రాజ్యవిస్తరణకై అనేక దండయాత్రలు చేశాడు మాళవపైదం జెత్త బీరార్‌ను బహమనీ రాజ్యాన్ని పునర్ధరించాడు. బెర్లా ప్రాంతాన్ని ఆక్రమించాడు. సంగమంవంశపతనావస్థను గ్రహతీంచి గోవా, బెల్గాంలను హస్తగతం చేసుకున్నాడోకళింగ గజపతునోడించి కొండవీడు, కొండపల్లె, తెలంగాణా ప్రాంతాలను కైవసం చేసుకున్నాడు. 1411లో సుల్తాన్ చినిబటి

కంచి వరకు నడిచటి మార్గమధ్యంలో అనేక దేవాలయాలను నాశనం చేశాడు. అయితే సాళిత నరసింహుడు తిరుగు ప్రయాణంలో గవాన్ సైన్యానికి అపారనష్టం కల్గించాడు.

సామ్రాజ్యవిస్తీర్ణం – ఈ దండయాత్రల వలన బహమనీలి రాజ్యం ఉభయ సముద్రాల మధ్య ఉత్తరమున తపతినది నుండి దక్షిణాన తుంగభద్ర వరుకు విస్తరింప చేశాడు.

**2. మహమ్మద్ గవాన్ ప్రవేశపెట్టిన పాలనా సంసక్రణలేమి?**

మహమ్మద్ గవాన్ గొప్ప యోధుడేగాక, చక్కని పాలనాదక్షుడు పాలనలో అవినీతిని నిర్మూలించి ప్రభుత్వ యంత్రాంగాన్ని పటిష్టం చేశాడు.

కేంద్రప్రభుత్వం – యావత్ బహమనీ రాజ్యానికి సుల్తాన్ సర్వాధికారి కాని గహన్ సుల్తాన్ అధికారాలను నామమాత్రంచేసి తానే నిజమైన పాలకుడుగా వ్యవహరించాడు.

రాష్ట్రపాలన– పాలనా సౌలభ్యం కొరు రాజ్యాన్ని ఎనిమిది రాష్ట్రాలుగా విభజించాడు. వీనినే తరఫ్‌లందురు. అరఫ్‌దార రఫ్ అదిపతి ఇతడు సేన్యపోషించుటగాక తనకుకేటాయించిన భూములు లీజుకొనచ్చే ఆదాయంతో కొంతబాగాన్ని సుల్తాన్ రాజప్రసాద్‌ఖర్చులకు జమచేయ్యాలి.

రెవిన్యూ సంస్కరణలు – సక్రమ పద్ధతిలో భూమిని సర్వేచేయించి, న్యాయమైన భూమిశిస్తువిధానాన్ని ప్రవేశపెట్టి, ఆర్ధిక వ్యయవస్థ చక్కబరచాడు.

ఘనం – ఇతడు విద్యావేత్త ముస్లిం విద్యావ్యాప్తికి బాదర్ నందు ఒక మదర్సాను స్థాపించాడు తాను స్వయంగా పండితుడై పారశీక్ బాషలె దివాన్–ఇ–అషర్, రీజల్–ఉల్–ఇన్షా గ్రంధాలను వ్రాశాడు.

**3. విదేశీ రచనల ఆధారంగా రెండవదేవరాయలు పాలనా కాలమును వర్ణింపుము.**

తొలి విజయనగర ప్రభువులలో, సంగమవంశీయులలో గొప్పవాడు రెండవదేవరాయులు. ఇతడు పాలనాదక్షుడు, పండితుడు

విజేత – బహమనీ దాడుల నుండి విజయనగరాన్ని కాపాడాడు సింహళం వరకు దిగ్విజయాత్రలు కొనసాగించాడు. గజపతుల నోడించి కొండవీడును ఆక్రమించాడు. రాజమండ్రి రెడ్డి రాజులు అతని సార్వభౌమత్వాన్ని గుర్తించారు. పోర్చుగీసు యాత్రకు గైనన్యూనిజ్ రచనల ప్రకారం శలంక, పెరూ, పులికాట్, కృలన్ రాజ్యాధినేతలు ఆయనకు కానుకలు సమర్పించినట్లు తెలుస్తుంది. సువిశాల సైన్యాన్ని పోషించి ఆశ్వకదసానికి, విలవకాండ్రకు ముస్లింలచే శిక్షణ ఇప్పించాడు.

పండితుడు – తాను స్వయంగా పండితుడై సంస్కృత భాషలు వృత్తి మహనాటక సుధానిది అనే గ్రందాలు రాశ్రాడు. రెడ్డి రాజ్య ఆస్థానపరుడైన శ్రీనాధునికి కనకాభిషేకం చేసి కవిసార్వభౌమ బిరుదుతో సత్కరించాడు.

పరమతసహనం – తాను శైవజైనును పరమతసహనాన్ని పాంటించాడు ముస్లింలకు మసీదులు నిర్మంచాడు.

విజయనర వైభవం – రెండవ దేవరాయలు కాలం నాటికే విజయనగరం మహోన్నతంగా యుందని అబ్దల్ రజాక్, న్యూనిజ్‌రచనలలో తెలుస్తుంది. విజయనగరం వంటి పట్టణాన్ని ప్రపంచంల బియున్నట్లు తానువిమనలేదని చూడలేదని ప్రశంసించాడు. ఇతనూ విజయనగర వీధులలో రత్నాలు, వజ్ర, వైఢూర్యాలు రాసులుపోసి బాహాటంగా అమ్మేవారని వ్రాశాడు.

**4. విజయనగరచరిత్రలో అళ్ళికోట యుద్ధం ఏమలుపురాయి?**

1. తళ్ళికోట యుద్ధం విజయనగరాన్ని సల్వవిధాలుగా నాశనం చేసింది. ఈ యుద్ధంతో తుళువ వంశం అంతిరించింది. సదాశివరాయలు పెనుకొండకు వెళ్ళినా ఆయన వారసులు అచటనుండి పాలించినా అది బలహీన రాజ్యమే. ఇట్లు తుళ్ళుకోట యుద్ధం విజయనగర పతనానికి దారితీసింది.

2. పోర్చుగీసు వారిని ఆదరించే విజయనగరరాజ్యం తుళ్ళుకోట యుద్దంతో పతనమగుతో పోర్చుగీసు వాణిజ్యం సైతం దెబ్బతింది. తత్ఫలితంగా మనదేశంలో పోర్చుగీసు వారి పతనానికి కూడ తళ్ళకోట యుద్ధం పరోక్షంగా దోహదం చేసింది.

3. ఈయుద్ధం దక్కన్‌లో ఇస్లాం సార్వోభౌమాదికారాన్ని నెలకొల్పింది. కాని ముస్లిం రాజ్యాలు దీనిని సద్వినియోగపరచుకొనలేదు. యుద్ధం ముగిసిన వెంటనే ముస్లిం కూటమి వచ్చిన్నమై, పరస్పర కలహాలతో నిమగ్నమై తుదకు మొగల్ చక్రవర్తుల పాదారర్కలింతులైరి.

4. ఈయుద్ధంలో విజయనగరం పతనమైనా దక్షిణ దేశంలో హిందూమతాన్ని సంస్కృతిని రక్షించిన ఘనత, విజయనగర రాజ్యానిదే.

**ఒక్క మార్కు ప్రశ్నలు**

**1. రెండవదేవరాయులు కాలానికి చెందిన సారస్వత అధారమేమి?** విదేసీ యాత్రికులైన న్యూనిజ్, అబ్దుల్ రజాక్ రచనలు

**2. శ్రీకృష్ణదేవరాయులు వ్రాసిన గ్రంధాలేవి?**

ఆముక్తమాల్యద, జాంబవతి పరిణయం, రసమంజరి మున్నగునవి

**3. నాయక్ అనగా ఎవరు?**

విజయనగర రాజ్యంలో సైన్యాన్ని పోషించే భూస్వామ్య వర్గం

**4. మహమ్మద్ గవాన్ సారస్వతాభిమానియని ఎట్లు చెప్పగలరు?**

బీదర్‌లో మదరసాను స్ధాపించాడు

**5. విదేశీయాత్రికుడు మహమ్మద్ గడాన్ గురించి వివరించాడు?**

రాష్యా యాత్రికుడైన నికొటిన్

**6. దక్కన్ రాజ్యాల మధ్య సంఘర్షణకు మూలకారణాలేవి?**

ఆర్థిక, రాజకీయ కాంక్షలు

**7. బహమనీ కొలువులోని ప్రభువర్గం ఏ వర్గాలు గావించినిది.?** ఆఫ్కాస్, దక్కన్

**8. గవాన్ ఉరితాత బహమనీ రాజ్యవిఛ్చిన్నానికి ఎలాదోహదం చేసింది?** రాష్ట్ర గవర్నర్లను అదుపులో నుంచుగల బలమైన కేంద్ర ప్రభుత్వం లేకపోవుట

**9. విజయనగర, బహమనీ రాజ్యాల విఛ్చిన్నతకు దోహదం చేసిన ఉమ్మడి కారణాలేవి?**

రాజకీయ ఆర్థిక, ఆధిపత్యం కోసం నిరంతరం యుద్ధాలో నిమగ్నమగుట

**10. రామరాయలు సిద్ధాంతాలు విజయనగర రాజ్యంపై కల్గించిన ఫలితాలేమి?**

బహమనీ రాజ్యలు ఏమైవ్యమై, విజయనకర రాజ్యాన్ని నాశనం చేయాలనే లక్ష్యంతో తళ్ళకోట యుద్ధంచేయటం, విజనగర పతనం

# 34 మొగల్ సామ్రాజ్య స్థాపన -I

ఇంతకుముందు మాడ్యూల్‌లో మీరు ఢిల్లీ సుల్తానుల చరిత్ర గురించి చదువుకున్నారు. ఈ పాఠంలో మీరు క్రీ.శ. 16వ శతాబ్దం ప్రథమార్థంలో భారతదేశానికి వచ్చి కొన్ని శతాబ్దాలపాటు పాలించిన మొగల్ చక్రవర్తులను గురించి తెలుసుకుంటారు. భారత రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక చరిత్రలో మొగల్ పాలన ఒక ప్రత్యేక స్థానాన్ని పొందింది. మొగలులు దేశంలోని అనేక పెద్ద పెద్ద (విశాల) ప్రాంతాలలో శాంతి భద్రతలను నెలకొల్పి ఏకీకరణ సాధించడంలో సఫలీకృతులైనారు. సాంస్కృతికంగా మొగలుల కాలం వాస్తు, శిల్ప, సంగీత మరియు సారస్వత కళల్లో అంతకుముందెన్నడూ లేని విజయాలను సాధించింది. ఈ పాఠంలో మొగల్ సామ్రాజ్య స్థాపనకు భారతదేశంలో అనుకూలించిన పరిస్థితులను సంఘటనలను గురించి తెలుసుకుందాం.

భారతదేశంపై తొలి మొగల్ దండయాత్ర చరిత్రను మూడు దశలుగా విభజించవచ్చు. 1. మొదటి దశ (క్రీ.శ. 1526–1530 బాబర్) ఆఫ్ఘన్‌లు మరియు రాణా సంగ్రామ సింహ నాయకత్వంలోని రాజపుత్రులను లొంగదీసుకొనడాన్ని తెలియజేస్తుంది. ఇది భారతదేశంలో మొగల్ సామ్రాజ్య స్థాపనకు దారితీసింది. 2. రెండవదశ (1530–40)లో బాబర్ కుమారుడు హుమాయూన్ పాలన ఆరంభమైంది. హుమాయూన్ మళ్వా, గుజరాత్, తూర్పు భారతదేశ ప్రాంతాలను జయించుటకు విఫలయత్నం చేశాడు. ఆఫ్ఘన్ సర్దార్ షేర్‌షాసూర్ హుమాయూన్‌ను భారతదేశం నుండి బహిష్కరించగలిగాడు. 3. మూడవదశ (1545–1556)లో సూర్ వంశ అంతం మరియు మొగల్ సామ్రాజ్యమును హుమాయూన్ అతని కుమారుడు అక్బర్ పునఃస్థాపన చేయటాన్ని తెలుపుతుంది.

# 35 మొగల్ సామ్రాజ్య స్థాపన

వ్యాపారాన్ని ప్రారంభించాలి అనుకున్నపుడు కొన్నిరకాలయిన ఏజెన్సీ సేవలు అవసరమౌతాయి. ఉదాయహరణకు వ్యాపారస్థల, భవనము విషయంలో ప్రత్యేక సమాచరముగల వ్యక్తులు, రిస్కును సంబంధించి భీమా ఏజెంట్లు, ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన ఆర్థిక నిపుణుల సేవలు అవసరమౌతాయి.

**వ్యాసరూప ప్రశ్నలు - 8 మార్కులు**

**1. షేర్షా భూమిశిస్తు విధానాన్ని వర్ణించి, ఈ విధానంలో షేర్షా, అక్బర్‌కు ఎంతవరకు మార్గదర్శకుడయ్యాడో తెల్పుము?**

షేర్షా ప్రవేశపెట్టిన పాలనా సంస్కరణాలలో అతనికి కీర్తి ప్రతిష్టలను తెచ్చినది. అతని భూమిశిస్తువిధానం రైతుల శ్రేయస్సే లక్ష్యంగా చేసుకొని షీర్షా రెవిన్యూ సంస్కరణలు చేశాడు. షీర్షా భూమిశిస్తు విధానంలో మూడు ప్రక్రియలను అనుసరించాడు. అవియే 1. భూమి సర్వే, 2. సారాన్ని బట్టి భూముల విభజన 3. భూమిశిస్తు నిర్ణయం

1. భూమి సర్వే - తౌలత నారతాడు (మోకు)తో భూమిని కలచి, పత్తి రైతులకు ఎంతు భూమికలదో నిర్ధారించాడు

2. భూసారాన్ని బట్టి భూముల విభజన - భూసారాన్ని బట్టి భూములను ఉత్తమ, మధ్యమ, అధమ అనుమూడు తరగతులుగా విభజించారు.

3. భూమిశిస్తు నిర్ణయం - ప్రతి రకములోని భూమి యొక్క పదిసంవత్సరాల దిగుబడిని తీసుకొని సరాసరి నిర్ణయించి, అందులో మూడవ వంతు శిస్తుగా నిర్ణయించాడు. ఈ శిస్తు ధనరూపంలో గాని లేక వస్తు రూపంలో గాని చెల్లింపవచ్చును. ధనరూపంలో చెల్లించటానికి పంటను బట్టి ప్రాంతాన్ని బట్టి ధరల పట్టికను తయారుచేశారు.

4. రైత్వారీ విధానం - భూమి శిస్తును రైతులు మధ్య వర్తులకు గాకుండా నేరుగా ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించే ఏర్పాటు చేశాడు దీనినే రైత్వారీ పద్ధతి అందురు.

5. రైతు సంక్షేమ చర్యలు - ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు ఆదుకోవటానకి భంకు 2 1/2 సార్లు వసూలుచేసి రిజర్వుఫండ్‌ను ఏర్పాటు చేశాడు దీనినే దుర్భిక్ష సమయంలో రైతులకు గల భూమి హక్కును గుర్తించి వారికి పట్టాలిచ్చెను. అలాగే రైతులకు ప్రభుత్వం పట్ల గల బాధ్యతలను తెలియజేయుటకు వారివద్ద నుండి కబూలియల్ (బడంబడిక పత్రాలకు) తీసుకొన్నాడు. యుద్ధసమయాలలో పంటలు నాశనం చేయరాదని సైనికులను ఆదేశించారు.

అక్బరుకు మార్గదర్శకుడు - షేర్షా రెవిన్యూ విధానాన్ని అనుసరిస్తూ అందులోని లోపాలను తొలగించి సర్వే, వర్గీకరణ

మున్నగు అంశాలలో శాస్త్రీయంగా, హేతుబద్ధంగా వ్యవహరించాడు. 1. భూమిని కొలుచుటలో షేర్షా ఉపయోగించిన నారతాడు స్థానంలో అక్బర్ వెదురు కర్రలకు ఇనుపరింగులు జతపరచిన ఆనాబ్ ఓరబ్ అనే సాధనాన్ని ప్రవేశపెట్టాడు. 1. షేర్షా భూముల విభజన నేలసారంపై ఆధారపడదు, అక్బర్ వర్గీరణలో సాగుచేసిన కాలాన్ని పరిగణలోనికి తీసుకొని పోలజ్, పరేటి, చలార్, బంజర్ అను నాల్గు రకాలుగా విభజించాడు. దీనితో అన్ని రకాల భూములకు భూమిశిస్తు సమంగా నిర్ణయింపబడేది.

**2. రాజు అధికారాలను ప్రత్యేకంగా వివరిస్తూ, షేర్షా పరిపాలనలోని కేంద్ర యంత్రాగమును వర్ణింపుము. ఈ విధానం షేర్షా వారసులకాలంలో ఎందుక విఫలమైంది?**

షేర్షా గొప్ప పాలనాదక్షుడు. రాజు సర్వాధికారి, నియంతకాని షేర్షా ప్రజాభీష్టముననే ప్రాతిపదికగా చేసికొని ఉంచిన తొలి భారతీయ ముస్లిం చక్రవర్తి, షేర్షా రేయింబవళ్ళు శ్రమించేవాడని, ప్రజల బాధలను తెలుసుకోవటానికి రాజ్యంలో తిరిగేవాడని, ప్రతిశాఖను నిశితంగా పరిశీలించేవాడని ముస్తాఖీ రాతలను బట్టి తెలస్తుంది.

కేంద్ర ప్రభుత్వం – పాలనానిర్వహణలో సుల్తాన్‌కు సలహాలిచ్చి సాయపడుటకు మంత్రి మండలి కలదు. పాలనాసౌలభ్యం కొరకు పరిపాలన అనేది శాఖలుగా, విభక్తమై ఒక్కొక్క అధిపతియుండేవారు. నాటి ముఖ్య శాఖలేమనగా –

1. దివాన్ – ఇ వజిరత్ – దీనిని ఆర్థికశాఖ కార్యాదర్శిగా వ్యవహరించే వజీర్ అధిపతి. ఇతడు రెవిన్యూ అధికారాలు మున్నగు వ్యవహారాలు చూసేవారు.

2. దివాన్ ఇ అర్జ్ – దీనికి అరిజ్ ఇ ముమాలిన్ అధిపతి ఇతడు సైనిక వ్యయవహారాలు చూస్తాడు.

3. దివాన్ ఇ ఇన్షా – ప్రభువు పత్రాలు, ప్రభుత్వ ఉత్తర ప్రత్యుత్తరాలు రాజశాససనాలు మున్నగునవి చూస్తాడు.

4. దివాన్ ఇ రిసాలల్ – మత విషయాలు పంతీతులు మున్నగునవి చూస్తాడు.

5. బరీద్ ఇ ముమాలిక్ – గూడచారి విభాగ కార్యదర్శి

సర్కార్ పాలన – పాలనా సౌలభ్యం కొరకు షేర్షా రాజ్యాన్ని 47 సర్కారులుగా (షిల్‌లుగా) విభజించాడు. షిక్దార్ ఇ షిక్రదన్, మున్సిఫ్ మున్సిఫాన్ అను ఇద్దరు అధికారులు సర్కార్ పాలనను నిర్వహినిచేవారు షికార్ద్ ఇ షిక్రదన్ సాధారణ పాలన శాంతిబద్రతలు నిర్వహిస్తే మున్సిఫి, మున్సిఫాన్ భూమిశిస్తు రెవిన్యూ విషయాలు చూసుకొనేవాడు.

పరిగణాపాలనా – సర్కారులు పరిగణాలుగా విభజింపబజ్డాయి. పరిగణ పాలనను షిక్దార్, మున్సిఫ్, పోతేదార్ అను మువ్వకు ప్రధాన ఉద్యోగాలు నిర్వహిస్తారు. షికార్ద్ సైనికోద్యోగి, శాంతిబద్రతలను కాపాడటం, రెవిన్యూ విషయాలలో మున్సిఫ్‌కు సాయపడుట. ఇతని ముఖ్య విధులు, మున్సిఫ్ భూమిశిస్తు వసూలు న్యాయనిర్వహణ విధలు నిర్వహిస్తారు. షోతేదార్ కోశాదికారి వీరుగాక కార్కూన్స్ అనే గుమాస్తాలు కూడకలదు.

గ్రామ పాలన – పరిగణాలు గ్రామాలుగా విభజింపబడ్డాయి గ్రామ పాలనను ముఖద్దరు, పట్వారీ నిర్వహించేవారు ముఖోద్దమ్ గ్రామపెద్ద పట్వారీ గ్రామప్రతాలను భద్రపరిచే ఉద్యోగి.

## లఘు ప్రశ్నలు - 4 మార్కులు

**1. బాబర్ యుద్ధ పద్ధతులలో ప్రవేశపెట్టిన నూతన పద్ధతులు ఏవి?**

బాబర్ యుద్దంలో అనేక నూతన పద్ధతులను ప్రవేశపెట్టాడు. తూల్ఘమా యుద్ధతంత్రం, శతఘ్నదళకృషి, ఫిరంగుల వాడకం అనే మూడింటి మేలుకలయికతో యుద్ధాన్ని నిర్వహించాడు. ఇంకనూ బండ్లతో (100) ఒకదానికొకటి జతచేసి దానిని రక్షణగోడ (బురుజు) నిర్మించారు. అదనపు భద్రతకు దానిముందు కందకం త్రవ్వించాడు. ప్రతి రెండు బండ్లకు మధ్య సైనికులను నింపి కాల్చే విధంగా దిమ్మలు నిర్మించాడు. తన సైన్యాన్ని మూడు విభాగాలుగా చేసి శత్రసైన్యాన్ని వెనుకనుండి ప్రక్కనుండి ఎదురుగాదాడి చేసేవాడు. ఈ పద్మవ్యూహంలో శత్రుసేనలు వ్యూహరచనే బాబర్ విజయాలకు ముఖ్యకారణం.

**2. మతంపై బాబర్ అభిప్రాయాలు ఏమి? రాణా సంగ్రాముపై అతడు చేసిన యుద్ధాన్ని జీహాద్‌గా ఎందుకు పేర్కొన్నాడు?**

బాబర్ సున్ని మతస్థుడు రాణా సంగ్రాం సింగ్ పై తాను చేసిన యుద్ధాన్ని జీహాద్‌గా ప్రకిటించుటలోని ఆంతర్యం రాజకీయ ప్రబంజనమే అంటే నిరుత్సాహంతో యున్న సైనుకులలో మతోత్సాహాన్ని నింపడం కోసమేనని కొందరు చరిత్ర కారుల అభిప్రాయం తాను నిజమైన ముస్లింనని నమ్మించటానికి మధుపానీయం యున్న పాత్రలన్నీ ధ్వంసం చేయించాడు. అయితే దేవాలయాల ద్వంసం ఎందుకు చేశాడు? హిందూవుల పట్ల క్రూరంగా ఎందుకు వ్యహరించాడు? వీనికి సమాధానాలు చెప్పటం కష్టం.

**3. వర్తక వాణిజ్యాలను ప్రాత్సహించుటకు షేర్షా చేపట్టిన చర్యలేని?**

వర్తక, వ్యాణిజ్యాలను ప్రోత్సహించేందుకు షీర్షా ద్రవ్య సంఘ సస్కరణలు ప్రవేశపెట్టాడు తన సామ్రాజ్యంలో కేవలం చినిడు ఆదేశాలలోనే అనగా ఒకటి సిక్రిగా, రెండవది పడమర సింధునది వద్ద మాత్రమే సుంకాలు వసూలు చేశాడు. రహదారుల వెంట బలకట్టుల వద్ద మరెక్కడా ఎట్టి సుంకాలు విధించలేదు. నాడు అమలులో నున్న నాణేల విలువలో ఎట్టి నిష్పత్తి లేకపోవుట వలన, మిశ్రమలోహాలలో ముద్రింపబడుటచేత షీర్షా వీటన్నింటిని రద్దు చేసి నూతన నాణాలు ముద్రినిచాడు. వీనిని బంగారం, వెండి, రాగి లోహాలకు విలును బట్టి ముద్రించాడు. ఈ నాణేలపై నున్న చిత్రలేశనాలు అంబికతో పాటు దేవనాదంతో యుండటవిశేషం షీర్షా ప్రవేశపెట్టిన వెండి రూపాయే బ్రిటీషు యుగంలో 1855వరకు చలామణిలో యున్నాది.

వర్తక, వ్యాపారాలను మెరుగు పరచటానికి నాల్గు ప్రధాన రహదారులను నిర్మించాడు. అవియే ఆగ్రా నుంచి జోధ్‌పూర్, లాహోర్ నుండి ముల్తాన్ మున్నగునవి.

**4. షీర్షా చేసిన సైనిక సంస్కరణలేమి?**

సైనికపాలనలో షీర్షా, అల్లాఉద్దీన్ ఖిల్జీ అడుగుజాడలలో నడిచాడు. జాగీర్దారులు సరఫరా చేయు సైన్యం గాక, తానే స్వయంగా రాజధానితో స్థిరమైన సైన్యాన్ని పోషించాడు. సైన్యంలో శతఘ్నదళానికి, అశ్విక దళానికి ఎక్కువ ప్రాధాన్యత నిచ్చాడు.

1. సైనికుల ఎంటర్, శిక్షణ, జీత, భత్యాలు, నిర్ణయం మ్ముగువన్ని తానే స్వయంగా నిర్ణయినిచేవాడు.

2. సైనుకులకు జాగీరు ఎచ్చు పద్ధతిని మాని, నగదు రూపంలో జీతాలు చెల్లించాడు.

3. గుర్రములకు రాజముద్రలు (ధడా) వేయించాడు.

4. సైనికులకు ఆనవాళ్ళు (చెహ్రూ) వ్రాయించాడు.

5. హిందూవులను సైతం సైన్స్ ముందు కూర్కుకొని మిగిలిన వారితో సమానంగా చూశాడు.

5. బాబర్ భారదేశ ఆగమన రాజకీయ ప్రభావమెట్టిది?

భారత్‌లో ఢిల్లీ సుల్తావల్‌ను అంతంచేసి బాబర్ మొగల్ సామ్రాజ్య స్థాపన చేశాడు. దీనితో అతని వారసులు యావత్ భారతాన్ని జయించి రాజకీయ సమైక్యతను సాధించుటకు వీలు కల్గింది. సయ్యద్ తాడీల కాలంలో ప్రాధాన్యం కోల్పోయిన చక్రవర్తి హోదాను, గౌరవప్రపత్తులను బాబర్ పున ప్రతిష్టించాడు.

కాబూల్, కాందహార్‌లు బాబర్ సామాజ్ర్యంలో అంతర్భామనుట భారకు యనలేని ప్రయోజనాలు కల్గాయి. ఈ ప్రాంతం నుండి సదా భారత్‌పై దాడులు జరుగుతూనే యున్నాయి. ఇప్పుడే ప్రాంతం బాబర్ వశమగుటతో విదేశీ దాడుల ముప్పు తప్పింది. దీనివలన దాదాపు రెండు వందల సంతవ్సరాల పాటు విదేశీ దాడుల నుండి భారత రక్షణ సమకూరింది విదేశీ వాణిజ్యంలో ముఖ్యమైన వాటి దక్కించుకుంది.

**6. బాబర్ భారతదేశ దండయాత్ర భారదేశ చరిత్రలో నూతన దశకు శ్రీకారం చుట్టిందనే విషయాన్ని ఉదాహణలలో వివరింపుము?**

బాబర్ దండయాత్ర భారత్‌లో అనేక ఆవిష్కరణకు శ్రీకారం చుట్టింది.

1. ఢిల్లీ సుల్తావత్ పాలన అంతమై మొగల్ సామ్రాజ్య స్థాపన జిరిగ్‌ది. ఆఫ్ఘనుల రాజపుత్రుల దర్పముగాని అఖిల భారతసామ్రాజ్యస్థాపనకు తన మనుమడైన అక్బర్‌కు మార్గం సుగమం చేశాడు.

2. యుద్ధ తంత్రంలో నూతన పద్ధతులను ప్రవేశపెట్టాడు.

3. బాద్‌షా బిరుదును ధరించి చక్రవర్తిహోదా, గౌరవప్రపద్తులను పునరుద్ధరించాడజవీ.

4. పాలనలో ఖలీషాల, ఉలేమాల జోక్యాన్ని నివారించి స్వతంత్రంగా వ్యవహరినిచాడు.

5. సారస్వత కళారంగాలను ప్రోత్సహించాడు. తాను స్వయంగా పండితుడై తుర్క బాషలో తనస్వీయ చరిత్ర తుజ్ కే.బాబర్ రాశాడు.

6. కాబూల్, కాందహార్‌లను తన సామ్రాజ్యంలో అంతర్భాగంగా చేయుటవలన భారత్‌కు రెండు వందల సంవత్సరాల పాటు విదేశాదాడుల నుండి రక్షణ కల్పింపబడినిది. ఆర్ధికంగా బాహ్య ఆసియా వాణిజ్యంలో భారత్‌కు ప్రముఖవాటా దక్కేటట్లు చేశాడు.

## ఒక్క మార్కు ప్రశ్నలు

**1. అఖిలభారత సామ్రాజ్య నిర్మాణదిశగా బాబర్ వేసినతొలి అడుగు ఏది?** మొగల్ సామ్రాజ్య స్థాపనలో గల రాజపుత్రల

**2. రాజరిక సిద్ధాంతంలో బాబర్ ఏమార్పులు చేశాడు?**

చక్రవర్తి హోదా, గౌరవాలను పునరుద్ధరించాడు. ఖలీషా, ఉలేమాలపై ఆధారపడక స్వాతంత్ర్య సార్వభౌమాధికారాన్ని చాటాడు.

**3. బాబర్ మత దృక్పదమెట్టిది?**

సిద్ధాంతపర మౌఢ్యంలేకపోవుట

**4. కాబూల్, కాంధహార్‌లపై మొగల్ నియంత్రణ సాధించటం వలన పొందిన ప్రయోజనాలు ఏవి?**

ఆర్థికంగా బాహ్య ఆసియా వాణిజ్యంలో ముఖ్య వాటా పొందుట

**5. యుద్ధ తంత్రములందు బాబర్ కృషి ఏమి?**

తుల్ఘామా యుద్ధ తంత్రం, తుపాకీమందు, శతఘ్ని పిరంగి దళాల వినియోగం

# 36 మొగల్ సామ్రాజ్య సుస్థిరత

ఇంతకు ముందు పాఠంలో క్రీ.శ 1526లో బాబరు భారతదేశంలో మొగలు సామ్రాజ్య స్థాపన చేశాడు అని మీరు చదువుకున్నారు. కాని ఇతడు సామ్రాజ్యాన్ని సుస్థిరం చేయక ముందే మరణించాడు. ఇతని వారసుడైన హుమాయూన్ తన సామ్రాజ్యాన్ని బలవంతుడైన శత్రువు షేర్షాసూర్ చేతిలో పోగొట్టుకున్నాడు. సూర్ సామ్రాజ్యం విచ్ఛిన్నమైన తర్వాత హుమాయూన్ ఢిల్లీని తిరిగి స్వాధీనం చేసుకోగలిగాడు. ఇతడు సామ్రాజ్యాన్ని సుస్థిరం చేయకముందే మృత్యువు ఇతనిని కబళించింది. పిన్నవయస్కుడైన అతని కుమారుడు అక్బరు హుమాయూన్ వారసుడైనాడు. ఈ విధంగా అక్బరు ఒక నిర్దిష్టమైన ప్రాంతాలు లేని సామ్రాజ్యానికి వారసుడైనాడు. ఈ పాఠం మొదటి విభాగంలో అక్బరు తన శత్రువులతో ఎంత తెలివితేటలతో వ్యవహరించి మొగలు సామ్రాజ్యాన్ని విస్తరింపజేశాడో చదువుతారు. రెండో విభాగంలో మొగలు సామ్రాజ్య విస్తరణలో జహంగీరు, షాజహాన్‌ల పాత్రను గురించి చదువుతారు. చివరి విభాగంలో అక్బరు, జహంగీర్, షాజహాన్‌ల వాయువ్య సరిహద్దుల విధానం మధ్య ఆసియా విధానాలను గురించి చదువుతారు.

# 37 అక్బర్, జహంగీర్, షాజహాన్ సాధించిన విజయాలు

వ్యాపారాన్ని ప్రారంభించాలి అనుకున్నపుడు కొన్నిరకాలయిన ఏజెన్సీ సేవలు అవసరమౌతాయి. ఉదాయహరణకు వ్యాపారస్థల, భవనము విషయంలో ప్రతేయక సమాచరముగల వ్యక్తులు, రిస్కను సంబందించి భీమా ఏజెంట్లు, ఆర్ధిక వ్యవహరాలాకు సంబంధించిన ఆర్ధిణ నిపుణుల సేవలు అవసరమౌతాయి.

**వ్యాసరూప ప్రశ్నలు – 8 మార్కులు**

**1. దీన్ ఇ ఇల్లాహి అంటే ఏమిటి? దాని ప్రధాన లాక్ష్యాలు ఏవి?**

అక్బర్ సున్నీ మతస్థుడైనను సత్యాన్వేషి సుఫీ, భక్తి ఉద్యమాల ప్రభావం వలన, ఆబుల్‌ఫజల్, అబ్దుల్ లతీఫ్ బోధనలవలన ఉదారవాదిగా మారాడు. అబుల్‌ఫజల్ సలహా మేరకు ఫతేపూర్ సిక్రిలో ఇబదంత్ ఖానా అనే ప్రార్ధనా మందిరాన్ని నిర్మించాడు. ఇచట తోలు ఆ ఇస్లాంమత చర్యలకే పరిమితం చేయబడింది. కాని ఇస్లాంలోని వివిధ శాఖల మధ్య ఈ ప్రార్ధనా మందిరం ఆవులకు అలవాలమైంది. ఈ తగువులతో విసిగి, వేసారి అక్బర్ ఇతర మతస్థులైన హిందూ, జైన, పారీఖ్, క్రైస్తవ మతాధికారులను సైతం ఆహ్వానించి మత చర్చలు జరిపాడు. ఈ చర్చల వలన అక్బర్ ప్రభావితుడై అన్ని మతాలతో సత్‌సంబంధం గ్రహించాడు. దీనికి తోడు వివిధ మతాల మధ్య నున్న ద్వేషబాషాలను తొలగించి సమత్వం, సోదర భావం పెంపొందించే రీతిలో మతం యుండాలని దిన్ ఇ ఇల్లాహి అనే నూతన మతాన్ని స్ధాపించాడు.

సర్వమత సారాంశమే దీన్ ఇ ఇల్లాహి ఈ మత సూత్రములేమనగా 1. భగవంతుడొక్కడే 2.మాంసాహార నిషేదం 3.పరమత సహనం 4.నీతివర్తకం 5.రాజ్యం కొరకు ఆస్తిని మతాన్ని తుదకు ప్రాణాన్ని త్యాగం చేయటం మున్నగునవి. ఈ మతాన్ని స్వీకరించమని అక్బర్ ఎవ్వరినీ బలవంత చేయలేదు. వ్యాప్తి చేయలేదు. అందువలన కేవలం మంది మాత్రమే ఇందుచేశారు. అక్బర్ అవివేకానికి నిరదర్శనమని స్మిత పండితుడు విమర్శించాడు. ఈ మతస్థాపనలో అక్బర్ మతవిధాన లక్ష్యమని ఆచార్య శివాత్సవ పండితుని అభిప్రాయం

**2. ఎందువల్ల అక్బర్ కాలాన్ని సాంస్కృతిక పునరుజ్జీవనం అంటారు?**

అక్బర్ నిరక్షరాస్యుడైనా అనేకమంది కవులను, పండితులను చరిత్ర కారులను పోషించి, సారస్వతాభివృద్ధి చేశాడు. ఆయన ఆదరణలో పారశీక, హిందూసారసత్వాలు భాగా వృద్ధి చెందాయి. కనుకనే ఆయన పాలనా కాలాన్ని మధ్య యుగ సాంస్కృతిక పునరుజ్జీవనంగా అభివర్ణించారు.

పారసీక సారస్వతాభివృద్ధి – అక్బర్ ఆస్థానములో 59 మంది పారశీక కవులున్నారని ప్రతీతి వీరిలో ముఖ్యులు అబుల్‌ఫజల్,

నిజాముద్దీన్, అహ్మద్, బదేని ఫైజీ మ్మగువారు. అబుల్‌ఫజల్ అక్బర్ ఆస్థాన పండితుడు ఇతడు అనేక గ్రంథాలు వ్రాసి కవిరావీ  అను బిరుదు వహించాడు. ఇతని రచనలలో ముఖ్యమైనవి అక్బర్ నామా ఇన్ ఇ అక్బర్ ఇంకనూ నాటి ముఖ్య చారిత్రిక రచనలేమనగా నిజాముద్దీన్ అహమ్మద్ వ్రాసిన అబికత్ ఇ అక్బర్, బదేశి వ్రాసిన ముంతకాబ్ ఉల్ అవారిక్ హుమాయున్ సోదరి వ్రాసిన హూమాయూన్ నామా.

2. హిందీసారస్వతాభివృద్ధి – హిందీ సారస్వత చరిత్రలో అక్బర్ కాలం స్వర్ణయుగం మీర్జ అబ్దుల్ రహీమ్, భగవాన్‌దాస్, బీర్బల్, మాన్‌సింగ్, సూరదాసు మున్నగు సుప్రసిద్ధ హిందీ కవులుఅక్బర్ ఆస్థానంలో యున్నారు. బీర్బల్ తన కలితా వైదూహ్యంచే కవిరాయ అను బిరుదు పొందాడు ఆగ్రా అంధగాయకుడైన సూరదాస్ విరచితమైన సూర్‌సాగర్ రాధాకృష్ణుల ప్రేమను పుతిన్ హిందీ భాషలో ఆణిముత్యమైన 'రామ చరితమానస్' వ్రాసిన తులసీదాస్ ఈ యుగంవాడే.

3. ముస్లిం, ముస్లిమేతరులకు మధ్యనున్న ఆంతర్యాన్ని తగ్గించటానికి అనేక హిందూ గ్రంధాలను పారశీక భాషలోనికి అనువదింపచేశాడు. రామాయణ, మహాభారతాలు, రాజతరంగిణి, పంచతంత్రం, లీలావతి అంక గణితం మున్నగు సంస్కృతి రచనలు పారశీక భాషలోనికి అనువదింపబడ్డాయి. పారశీక సాంస్కృతి నిఘంటువుయైన పారశీక ప్రణాళిక ఈ యుగంలో తయారైంది.

## లఘు ప్రశ్నలు – 4 మార్కులు

**1. రాజ్యం సుస్థిరపరచేందుకు అక్బర్ గైకొన్న చర్యలేమి?**

రాజ్యసుస్థిరతకు అక్బర్ గైకొన్న చర్యలేమనగా

1. సమర్థవంతమైన పాలనను ప్రవేశపెట్టాడు. శాంతిభద్రలను పరిరక్షించేందుకు యంత్రాగాన్ని సైనిక వ్యవస్థను పటిష్టం చేశాడు. నిఘా పెంచాడు.

2. నిష్పక్ష న్యాయపాలన అందించాడు

3. శాస్త్రీయమైన భూమి శిస్తు విధానాన్ని (బందోబస్తు) ప్రవేశపెట్టాడు

4. తన తండ్రికాలంలో పోగొట్టుకొనిన కాబూల్, కాందహార్‌లను జయించి, వాయవ్య త్రిపంత రక్షణను సాధినిచుటేగాక మధ్య ఆసియా దేశాలతో వ్యాపార సంబంధాలను మెరుగుపరిచాడు.

**2. మహమ్మదీయులు, మహమ్మదీయేతరుల మధ్య సమానత్వం సాధించేందుకు అక్బర్ ఎలాంటి చర్యలు గైకొన్నాడు?**

ముస్లింలు, మస్లిమేతరుల మధ్య సమత్వం సాధించటానికి అక్బర్ గైకొన్న చర్యలు

1. పరమత సహనాన్ని పాటించి, ప్రజలందరిని సమానంగా చూశాడు.

2. ముస్లిమేతరులపై విధింపబడిన జిజియా, యాత్రికుల పన్నును రద్దుచేశాడు. యుద్ధ ఖైదీలను బలవంతంగా ఇస్లానిలోకి మార్చే విధానాన్ని స్వస్తి జెప్పాడు.

3. దీపావళి, హోలీ మున్నగు పండుగలను బహిరంగా జరుపుకోవటానికి అనుమతినిచ్చుటేగాక, తాను స్వయంగా పాల్గొన్నాడు.

4. ముస్లిమేతరులకు సైతం ప్రభుత్వంలో ఉన్నత ఉద్యోగాల ఇచ్చారు. ఉదా. రాజమాన్ సింగ్, బీర్బల్ మున్నగువారు

5. శిక్కుగురువగు రామదాసుకు పంజాబ్‌లో భూమిని దానం చేశాడు. ఇచటే అమృత్‌సర్ దేవాలయం నిర్మంపబడింది.

6. ఇస్లాంలోని కొన్ని ఆచారాలను రద్దు చేశాడు ఉదా. గోమాంస నిషేదం, ముక్కాయాత్రలు, గుడ్డములు పెనిచుట, రంజాన్ ఉపవాసాల నిషేదం ము॥నవి

7. దీన్ ఇ ఇల్లాహిస్థాపన

**3. అన్వర్ ఉదారతకు మతసహనం కలిగేందుకు ఏ కారణాలు దోహదం చేశాయి?**

ఉదార స్వభావం, మత సహనం అక్బర్‌కు జన్మత లభించాయి.

1. అక్బర్ సత్యాన్వేషి ఆధ్యాత్మిక చింతగలరాదు.

2. తనగురువగు అబ్దుల్ లతీఫ్ బోధనల వలన ప్రభావితుడై అన్య యుద్ధ ఖైదీలను బానిసలుగా మార్చటం మానివేశాడు. ఇతరులను బలవంతంగా ఇస్లాంలోనికి మార్చటాన్ని నిలుపుదల చేశాడు.

3. సుఫీలైను అబుల్‌ఫజల్, ఫైజ్‌లలో ఏర్పడిన సాన్నిహిత్యం

4. తన ఆస్థనములో ఉ్న రాజపుత్రలు, రాజపుత్ర బార్యలు అతనిపై హిందూ మతాభిమాన్ని కల్గించారు.

5. భక్తి ఉద్యమ బోధనలు సైతం, అనగా భగవంతునొక్కడే, విశ్వమానవ సౌభ్రాతృత్వం పరిమిత సహనం ఆయనపై ప్రగాఢ ప్రభావాన్ని కల్గించాయి.

**4. చిత్రలేఖనానికి జహంగీర్ చేసిన సేవను వివరించండి?**

ఖురాన్ చిత్రలేఖనాన్ని నిషేదినిచినా ఔరంగజేబు తప్ప మిగిలిన మొగల్ చక్రవర్తులు చిత్రలేఖనం పట్ల ఆసక్తి కనబరచారు. అక్బర్ కాల్‌లో వందమంది చిత్రకారులు కలదు. జహంగీర్ కాలంలో చిత్రలేఖనం మహోన్నత స్థాయికి చేరుతుంది. జహంగీర్ కాలంలో చిత్రలేఖనం పారశీక ప్రభావం నుండి విముక్తి చెంది, పూర్తిగా స్వదేశీయ అనగా హిందూస్వభావాన్ని సంతరించుకుంది. జహంగీర్ కాలంలోనున్న ప్రముఖ చిత్రకారులెవరనగా, 1. ముస్లిం చిత్రకారులు అగ్రా రాజా, అతని కుమారుడైన అబ్దుల్ హాసన్, మహమ్మద్ నాదిర్ మున్నగువారు.

2. హిందూ చిత్రకారులు – బిషన్‌దాస్, మనోహర్, గోవర్ధన్ మున్నగువారు ఈ చిత్రాలలో భవనాలు, పుష్పాలు, ఆకులు, పక్షులు, జంతువులు, ప్రకృతి దృశ్యాలు, ప్రతి బింబిస్తాయి.

**5. షాజహాన్ గొప్ప భవన నిర్మాత అని ఎందుకంటారు?**

భవన నిర్మాతలలో మేటి షాజహాన్ వాస్తు, కళానైపుణ్యం షాజహాన్ కాలంలో మహోజ్వల దశకు చేరుతుంది. రోమ్ చక్రవర్తియగు అగస్టన్ వలె షాజహాన్ పాలరాతిలో ఢిల్లీ, ఆగ్రా, లాహోర్, మున్నగుచోట్ల అనేగ భవనాలు, మసీదులు, కోటలు నిర్మంచాడు. వానిలో ముఖ్యమైనవి –

1. ఢిల్లీ నందు ఎర్రకోట, అందరి దివాన్‌ఖాన్, దివానీ ఆమ్

2. ఆద్రా వాటలోని దివాన్‌ఖాస్, దివానీఆమ్, సి) ఆగ్రాలోని మో మసీదు తాజమహల్, 4. ఢిల్లీలోని బొమ్మమసీదు.

వీనిలో తాజ్‌మహల్ ప్రపంచ అద్భుతాలలో నొకటిగా గణనకెక్కింది, ఇంకనూ మయూరసింహాసనం వాహినులు వజ్రం మొగల్ ఆస్థనశోభను ద్విగుణీకృతం చేశాయి.

**ఒక్క మార్కు ప్రశ్నలు**

**1. మత సహన విదాన అవసరాన్ని అక్బర్ ఏ విధంగా గ్రహించాడు?**

రాజ్య పటిష్ట తమ ముస్లిమేతరుల సహకారం అవసరమని గుర్తించుట

**2. జిజియా పన్నును ముస్లిమేతరులు ఎందుకు వ్యతిరేకించారు?**

అవమానం, న్యూనతాభావం

**3. అక్బర్ మతసహనవిధానానికి రెండు ఉదాహణలిమ్ము?**

జిజియా, యాత్రికుల పున్ను రద్దు చేయుట, బలవంతంగా ఎవ్వరినీ ఇస్లాంలోనికి మార్చకుండుట

**4. ఇచ్ దువాఖానా ఎచట కలదు?**

ఫతేపూర్ చిక్రి

**5. గ్రౌహిత్ ఇ ఇల్లాహి మతంలోని ప్రధాన లక్షణాలు ఏవి?**

చర్యలు ద్వారా సత్యాన్వేణ అన్ని మతాలలోని గొప్ప విషయాలను గ్రహించటం

**6. అక్బర్ కాలంలోని ఇదప్రీ కవుల పేర్లు తెలపండి?**

అబుల్ ఫజల్, ఫైజీ

**7. అబుల్ ఫజల్ సుప్రసిద్ధ రచనలేమి?** అక్బర్ నామా, ఇన్ ఇ అక్బర్

**8. తుజక్ ఇ జహంగీర్ రచయిత ఎవరు?** జహంగీర్

**9. ఎవరి కాలంలో జుబ్ద్ ఉల్ తారీఖ్ వ్రాయబడింది?** జహంగీర్

**10. పాదుషానామా రచయిత ఎవరు?** అబ్దుల్ హమీద్

**11. దారాషులే రచించిన రెండు తార్కిక రచనలను వివరించండి?** షకినాత్ ఉల్ ఆలియా, మజామ్ ఉల్ బహ్రైన్

| **12** | **కట్టడాలు** | **నిర్మాతలు** |
|---|---|---|
| | ఐత్‌మాద్ ఉద్దేలాసమాధి | నూర్జహాన్ |
| | ఎర్రకోట | షాజహాన్ |
| | జహంగీర్ సమాధి | షాజహాన్ |
| | సికింద్రాలోని అక్బర్ సమాధి | జహంగీర్ |

**13. లిఝహాన్ భవన నిర్మాణాలలోని ప్రత్యేక లక్షణాలు ఏమిటి?** అందం మరియు సున్నితత్వం

# 38 ఔరంగజేబు పాలనలో మొఘల్ సామ్రాజ్యం

షాజహాన్ పాలనాకాలం వరకు మొఘల్ రాజ్యంలో జరిగిన అభివృద్ధిని గత అధ్యాయంలో తెలుసుకున్నారు. ఈ అధ్యాయంలో ఔరంగజేబు పాలనలో జరిగిన రాజకీయ సంఘటనలు, మొఘల్‌రాజ్య విస్తరణ, ప్రముఖంగా జరిగిన తిరుగుబాట్లను గురించి చదువుతారు.

మొఘల్ రాజ్యంలో చక్రవర్తికి వ్యతిరేకంగా కుటుంబీకులే తిరుగుబాట్లు చేయడం సాంప్రదాయంగా మారిన విషయం మీకు గుర్తుండి వుంటుంది. అక్బర్‌కు వ్యతిరేకంగా అతని కుమారుడైన జహంగీర్, జహంగీర్‌కు వ్యతిరేకంగా ఆయన కుమారులు ఖుస్రూ, ఖుర్రంలు చేసిన తిరుగుబాట్లు అందుకు ఉదాహరణలు. అదే విధంగా షాజహాన్‌కు కూడా ఇలాంటి పరిస్థితే ఎదురైంది. షాజహాన్ అనారోగ్య విషయం తెలియగానే, ఆయన నలుగురి కుమారులు ఎవరికి వారు సింహాసనం ఆక్రమించుకునేందుకు ప్రయత్నాలు చేశారు. చివరకు ఔరంగజేబు సింహాసనాన్ని వశం చేసుకున్నాడు.

ఔరంగజేబు పాలనలో రాజ్యం బాగా విస్తరించింది. దాదాపు ప్రస్తుత భారతదేశమంతా ఔరంగజేబు రాజ్యం విస్తరించింది. ఔరంగజేబు సైనికాధికారి అయిన మీర్ జుమ్లా కుచ్‌బీహార్, ఆహోమ్ రాజ్యాలపై విజయాలను సాధించగా మరో అధికారి షాయిస్థాఖాన్ పోర్చుగీసు, అరకనీస్ దోపిడి దొంగల స్థావరాలను స్వాధీనం చేసుకున్నాడు. ఈ విజయాలు విదేశీ వాణిజ్యాభివృద్ధికి దోహదం చేయడంతోపాటు తూర్పు బెంగాల్‌లో వ్యవసాయ విస్తరణకు దోహదం చేశాయి.

ఏమైనప్పటికీ, ఔరంగజేబు కాలంలో స్థానిక పాలనాధికారం కోసం స్వేచ్ఛకోసం తిరుగబాట్లు, ఉద్యమాలు జరిగాయి. జాట్‌లు, సతనమీలు, ఆఫ్ఘన్‌లు, శిక్కులు, మరాఠీలు ఔరంగజేబు విధానాలను, సైన్యాన్ని వ్యతిరేకించారు. ఈ తిరుగుబాట్లలో వివిధ వాటికి కారణాలు వున్నా, మొత్తం మీద మొఘల్‌రాజ్యంలో అశాంతికి కారణమయ్యాయి.

# 39 ఔరంగజేబుపాలనలో మొగల్ సామ్రాజ్యం

వ్యాపారాన్ని ప్రారంభించాలి అనుకున్నపుడు కొన్నిరకాలయిన ఏజెన్సీ సేవలు అవసరమౌతాయి. ఉదాయహరణకు వ్యాపారస్థల, భవనము విషయంలో ప్రతేయక సమాచరముగల వ్యక్తులు, రిస్కను సంబందించి భీమా ఏజెంట్లు, ఆర్థిక వ్యవహరాలాకు సంబంధించిన ఆర్ధిణ నిపుణుల సేవలు అవసరమౌతాయి.

**వ్యాసరూప ప్రశ్నలు - 8 మార్కులు**

**1. వారసత్వ యుద్ధంలో ఔరంగబేజు విజయం సాధించటానికి కారణాలేవి?**

ఔరంగజేబు వారసత్వ యుద్ధంలో విజయం సాదించటానికి మిగిలిన సోదరుల కంటే ధార ఫంజూ, మురార్ అన్ని విషయాలలో మున్నగుట అదెట్లనగా

1. ధారాసుఫీవ్ కద్గుణావంతుడైనా అతనిలో యుద్ధనైపుణ్యం, రాజకీయ చతురత లేవు, తండ్రి ప్రేమాభిమానాలు అతనిని గర్విష్టంగా మార్చయి. షాయూజా, మురాద్‌లు విషయంలో దీనికి భిన్నంగా జౌరంగబేబు గొప్ప యోధుడు రాజనీతిజ్ఞుడు.

2. జౌరంగజేబు మత విధానం వలన సంప్రదాయకారులైన ముస్లిం అమీర్లు ఉలేమాలు, ఉన్నతోద్యోగులు, ముస్లిం ప్రజలు అతనికి మద్దతునిచ్చారు. ఔరంగజేబు తన ఆదిమధ్యాన్ని రాజకీయ ప్రయోజనానికి వాడుకునాన్నరు. కాని దారా ఉదారవాది యగుటవలన సాంప్రదాయ ముస్లింవర్గాలు ఆయనకు మద్దతు నీయలేదు.

3. ఔరంగజేబు వివిధ ప్రాంతాలలో గవర్నుగా పనిచేయుటం వలన యుద్ధ వ్యూహాన్ని పన్నడంలో, సైన్యాన్ని నడపడంలో అపార అనుభవముంది. కాని దారాకు ఇవేమియు లేవు.

4. ఔరంగబేజు మిగిలిన సోదరుల మద్ధతుపొందాడా దారా ఎట్టి యత్నం చేయలేదు. కారులు పాల్గొని దారాకు విజయం చేకూర్చేవారని, అట్లు చేయకపోవుటమననే దారా పంజుతుడైనాడని కొందరి చరిత్ర కారుల అభిప్రాయం ఔరంగజేబు కపటి, మోసకారి, ధృడసంల్పుడు ఈ గుణాలు మిగిలిన సోదులులలో లేవు

## లఘు ప్రశ్నలు – 4 మార్కులు

**1. దారా సుఖల్ తీసుకున్న తెలివి తక్కువనిర్ణయాలే అతని ఓటమికి కారణమని నీవు అంగీకరిస్తావా? కొన్ని ఉదాహరణలు తెల్పండి?**

దారా తీసుకన్న తెలివితక్కువ నిర్ణయాలే వారసత్వయుద్ధంలో అతనిని ఓటమికి కారణం అనుటలో సందేహం లేదు. అదెట్లనగా

1. సమూర్ ఘర్ యుద్ధానికి వెళ్ళేటపుడు దారా తన కుమారుడైన సులేమాన్ షుకోల్‌ను రాజజైసింగ్‌లను తన వెంట తీసుకొని వెళ్ళడు ఆతనొక్కడే యుద్ధానికి వెళ్ళాడు.

2. యుద్ధ సమయంలో దారా ఏనుగులపై కనిపించకపోవుటతో సైనికులు తమ నాయకుడు మరణించాడేమో లేక పారిపోయాడేమో జిరిగి ఉంటుందని భావించి యుద్ధరంగం నుండి నిష్క్రమించారు.

3. ఔరంగబేజు రాజనీతిజ్ఞత దారాకు లేదు. ఔరంగజేబు ధనాన్ని పంపకంచేసి, అనేక మంది అమీర్లకు, సైనికాధికారులనులో బరుచుకున్నాడు. ఈ చర్యలవలన శత్రవులు మిత్రులైనారు. దారా వారిని సమన్వయపరచటానికి ఎట్టి చర్యలు గైకొనలేదు.

4. వ్యక్తిగతంగా ఔరంగజేబుకున్న ధైర్యసాహసాలు, రాజనీతి చతురత, ధృడసంకల్పం దారాకు లేవు.

**2. జూట్‌ల బుందాలుల తిరుగుబాట్లువలన కల్గిన రాజకీయ ప్రభావం ఎట్టిది?**

1. ఔరంగజేబు అనుసరించిన భూమిశిస్తు విధానం జూట్‌లకు ఆశనిపాతంగా మారింది అందులన వీరు గోకుల్, రాజారామ్, చురామన్ నేతృత్వంలో తిరుగుబాటు చేశాడు వీరిని అణచివేయటానికి విఫలయత్నాలు చేశారు. దీనివలన మొగల్ సైనిక శక్తి దెబ్బ అనగా ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. చివరకు జాట్‌లు మొగల్ రాజ్యంలోని కొంత భాగాన్ని ఆక్రమించి స్వతంత్రులైనారు.

2. అమాయకులైన సత్నమీలల తిరుగుబాటును అణచిన మొగలులకు తీవ్ర నష్టం కల్గింది.

3. బుందేలులు అక్బర్ కాలం నుండి మొగలులకు శత్రువులు తొలి అడుగు మొగలులకు తీవ్ర నష్టం కల్గింది.

4. బుందేలులు అక్బర్ కాలం నుండి మొగలులకు శత్రువు తొలి తిరుగుబాట్లను మొగలులు అణచి వేశారు కాని చత్ర సాత స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించారని ఔరంగబేబు పోరాటం చేశాడు. ఔరంగజేబు మరణించిన తరువాత చత్రసాల్ బుందేల్ ఖండ్ నుండి మొగలులను తరమివేచి స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించాడు.

రాజకీయ ప్రభావం – ఈ అరుదు బాట్లు వలన మొగల్ సైన్యం ఆర్థికంగా సైనికంగా దెబ్బతింది. అందువలన ఔరంగబేజు వారసులకు మొగల్ సామ్రాజ్యాన్ని రక్షించడం కష్టతరమైంది.

## ఒక్క మార్కు ప్రశ్నలు

**1. దారా సుఖల్‌లో రాజకీయ, పరిపాలనానుభవం లోపించటానికి ప్రధాన కారణమేది?**

జః– ఎక్కువగా రాజధానిలో యుండటం, ఎక్కువగా యుద్ధాల్లో పాల్గొనక పోవటం

**2. దారాకు ఉలేమాలు ఎందుకు వ్యతిరేకులయ్యారు?**

జః– దారా ఉదారవాది యగుటవలన

**3. వారసత్వ యుద్ధంలో ఔరంగజేబు విజయం సాధించటానికి గల కారణాలు ఏమిటి?**

జః– ఔరంగజేబులోని యుద్ధనైపుణ్యం, వ్యూహం, ధైర్యసాహసాలు, రాజకీయ చతురత

**4. జాట్‌ల తిరుగుబాటుకు కారణాలేవి?**

జః– భూమి శిస్తు ఆర్థిక విపత్తు

**5. మొగల్ సైన్యాంలో ఛత్రసాల్ ందుకు సంతృప్తి చెందలేదు?**

జః– స్వతంత్ర రాజ్యస్థాపన చేయాలనే ఆకాంక్ష

**6. తిరుగుబాటు వలన మొగల్ రాజ్యం ఎట్టి ప్రభావం కల్గింది?**

జః– మొగల్ సైన్యం బలహీనంచెందటం, ఆర్థిక వ్యయవస్థ దెబ్బతినటం

# 40 రాజపుత్రులు, శిక్కులతో మొఘలుల సంబంధాలు (1)

రాజపుత్రులను, వారికి తురుష్కులతో వున్న శత్రుత్వాన్ని గురించి ఇదివరకే మీరు చదివారు. ధైర్యసాహసాలు గల రాజపుత్రులు రాజపుత్ర స్థానంలో స్వతంత్ర్య రాజ్యాలు ఏర్పాటు చేసుకున్న విషయం మీకు గుర్తుంది కదా ! మేవార్, మార్వార్, రణతంబోర్ మొదలైనవి ప్రధాన రాజపుత్ర రాజ్యాలు. వీరితో మొఘలుల సంబంధాలు మనదేశ చరిత్రలో ప్రధాన పాత్ర పోషించాయి.

మొఘలుల పరిపాలనా కాలంలో మనదేశంలో ఆవిర్భవించిన మరొక వర్గం శిక్కులు. వీరు గురునానక్ అనుచరులు. శిక్కుల ఉద్యమం వారి గురు పరంపరలపై ఆధారపడి వుంది.

ఈ రెండు అధ్యాయాల్లో మొఘలులు – రాజపుత్రులు మరియు మొఘలులు, శిక్కుల మధ్య గల సంబంధాలలోని వివిధ కోణాలను చదువుతారు.

# 41 రాజపుత్రులు మరియు శిక్కులతో మొగల్ సంబంధాలు

వ్యాపారాన్ని ప్రారంభించాలి అనుకున్నపుడు కొన్నిరకాలయిన ఏజెన్సీ సేవలు అవసరమౌతాయి. ఉదాయహరణకు వ్యాపారస్థల, భవనము విషయంలో ప్రతేయక సమాచరముగల వ్యక్తులు, రిస్కను సంబందించి భీమా ఏజెంట్లు, ఆర్థిక వ్యవహరాలాకు సంబంధించిన ఆర్థిణ నిపుణుల సేవలు అవసరమౌతాయి.

**వ్యాసరూప ప్రశ్నలు - 8 మార్కులు**

**1. అక్బర్ రాజపుత్ర విధానాన్ని ప్రభావితం చేసిన కారణాలు ఏమి?**

అక్బర్ రాజపుత్ర విధానం పూర్తిగా రాజకీయ, వ్యక్తిగత, ఆర్థిక కారణాల వలన ప్రభావితమైంది అదెట్లనగా

1. తోలత తన ఆస్థానమందున్న స్వదేశీయ ముస్లింలు అఫ్ఘనులు అతనికి బద్దవిరోధులు, అందువలన వారిపై ఆధారపడుట శ్రేయస్కారం లేదనే భావం.

2. తనభందువర్గం, తన అనుచరులు, మిత్రులు సైతం స్వార్థపరులై అధికార కాంక్ష పరులై తనమగనుగడకే ప్రమాదంగా పరిణమించటం ఉదా– తన సంరక్షకుడైన బైరాంఖాన్, అక్బర్ పినతండ్రి కుమారుడైన అబ్దుల్ ఖాసింను ఢిల్లీ పాలకునిగా చేయాలని చత్నిస్తున్నాడు. తనకు విశ్వాసపాత్రులైన ఆదమ్‌ఖాన్, ఖాన్‌జహన్ మున్నగు సేనానులు అక్బర్‌పై తిరుగుబాటు చేశారు. ఇట్టి స్థితిలో విశ్వాసపాత్రతకు, ధైర్యసాహసములకు మారుపేరుగా గణినకెక్కిన రాజపుత్రుల సాయమర్థింపక తప్పలేదు.

3. సామ్రాజ్య సుస్థిరతను, రక్షణకు రాజపుత్రుల సేవలు అత్యంత ఆవశ్యకము.

4. యారల్ భారతదేశాన్ని జయించాలనే అక్బర్ లక్ష్యం నెరవేరావీంటే రాజపుత్రుల అండదండలు ఎంతైనా అవసరం

5. ఆర్థిక కారణాల దృష్ట్యా రాజపుత్ర స్థానం యొక్క ఉనికి కీలకమైనది. గంగా, యమున అతర్వేది ప్రాంతనుండి గుజరాత్‌కు వెళ్ళే వ్యాపారమార్గం రాజస్థాన్ గుండా యుంది.

6. రాజపుత్రులందరూ సమైక్యంగా లేరని, వారిలో కొందరు తనతో సహకరించుటకు సిద్ధంగహో యున్నారని అక్బర్ గ్రహించాడు.

ముగింపు – కనుక ప్రత్యక్ష యుద్ధం కంటే శాంతియుత దౌత్యమే రాజపుత్రులను లోబరుచుకొనుటకు ఉత్తమమార్గంఅని భావించాడు ఇట్లు మేరాడ్ తప్ప శ్రీనివాడ రాజపుత్రులను వివాహ సబంధముల ద్వారా, మొగల్ కొలువులో ఉన్నత పదవులనిచ్చుట ద్వారా వారిని గౌరవించుట ద్వారా లోబరచుకున్నాడు.

**2. అక్బర్ రాజపుత్ర విధానంలోని ప్రధాన లక్షణాలు ఏవి? అవి ఎంత వరకు విజయంసాధించాయి?**

అక్బర్ రాజపుత్రల పట్ల సమన్వయం లేక మైత్రి మరియు యుద్ధం అను రెండు పద్ధతులను అనుసరించాడు. సమన్యయం (లేక) వివాహ సంబంధాలు – తొలత అంబర్ ప్రభువగు రాజా బహర్‌మల్ లొంగుబాటును స్వీకరించి, అతని కుమార్తైయగు మెరియాజమానాను వివాహమాడెను. దీనికి ప్రతిఫలంగా బహరీమల్ కుమారుడైన భగరాన్‌దాస్‌ను అతనిమనుమడైన మాన్‌సింగ్‌ను ఉన్నత పదవులలో నియమించెను. తదుపరి బికనీర్, గీసాల్మీర్ రాకుమార్తైలను వివాహమాడెను. ఈ విహముల ద్వారా రాజపుత్రుల అండదండలు సంపాదించెను. రాజపుత్ర స్త్రీలకు మతస్వాతంత్ర్యం ఇచ్చాడు

2. రాజపుత్రులను ఉన్నతోద్యోగాలలో నియమించుట – అక్బర్ అనేకమంది రాజపుత్రులను కీలకమైన, భాధ్యతయుత పదవులందు నియమించెను. ఉదా రాజామాన్‌సింగ్, భగవాన్‌దాస్ తోడర్‌మల్ బీర్బల్ మున్నగువారు.

3. పరమతసహనం – పరమత సహనాన్ని పాటించి అసంఖ్యాక ప్రజలు ప్రేమాభిమానాలను చూరగొన్నాడు హినిదూవులపై విధంపిబడిన జిజియా, యాత్రికుల పన్నులను రద్దు చేశాడు. స్వయంగా హిందూ పండగలైన దీపావళి, హోలీ పండులలో పాల్గొన్నారు

4. వ్యక్తిగత సంబంధాలు – అక్బర్ తనకుమారుడైన డేనియల్‌ను పెంపకానికి అంబర్ రాజ్యం పంపాడు. బికనీర్ పాలకుడైన రాజారాయ్‌సింగ్ అల్లుడు మరణించినపుడు అక్బర్ స్వయముగా వెళ్ళి పరామర్శించి, అతని కూతురు సహగమనం చేసుకోకుండా రక్షించాడు.

5. రాజపుత్ర విధాన లాభములు – అక్బర్ రాజపుత్ర విధానం తాను అశించిన లక్ష్యాలను నెరవేర్చినిది. రాజపుత్రుల ద్వారా హిందూవులు ప్రేమాభిమానాలను పొందగల్గాడు. విశావస ఘాతకులైన తన ఆస్థాన, బంధువర్గాలకు అణచివేయగల్గావీ. మొగల్ సామ్రాజ్యానికి విస్తరణ సుస్థిరత, భద్రత సమకూర్చాదు. రాజపుత్రుల సేవలను ఉపయోగించీకొని చక్కని పరిపాలనావ వ్యవస్థను, ఆర్థికాభ్యుదయాన్ని స్థాపించాడు. తెలివిగా రాజపుత్రల స్వాతంత్ర్యాన్ని అపహరించాడు. అయితే రాజపుత్రుల శక్తియుక్తులు వృధాకాకుండా వారి సేవలు దేశ ప్రగతికి దోహదం చేశాయి.

**లఘు ప్రశ్నలు – 4 మార్కులు**

**1. రాణాప్రతాప్ ధైర్యశాలి, యోధుడైనా ఓటమి తప్పదని ఎందుకు పోరాటం సాగించారు?**

అక్బర్‌కు దాసోహం గాకపోవుటే అక్బర్ మోరాడ్‌పై దిడికి కారణం అక్బరుతో యుద్దానికి సంసిద్ధమైనపుడు రాణా ప్రతాప్‌కు తోటి రాజపుత్రుల నుండి ఎట్టి సహకారం అందులేదు. రాజపుత్రులు అక్బర్ కొలువులో చేరి ఢిల్లీలో హిందూ రాజ్యస్థాపనచాయాలనే లక్ష్యాన్ని విస్మరించారు. ఇట్టి స్థితిలో రాణాప్రతాప్ ఒక్కడే తన స్వాతంత్రం కోసం పోరాటం సాగించాడు. హల్జీ ఘాట్ యుద్ధంలో ఓడినా రాణాప్రతాప్ అక్బరుకు లొంగలేదు. తాను ఓటమి పొందినా జీవితాంతం, అక్బర్‌తోపోరాడి తన మేరాడ్ రాజ్యాన్ని కాపాడుకున్నాడు. హల్దీఘాట్‌యుద్ధంలో మొగల్‌సైన్యాన్ని నడిపింది రాజపుత్రుడైన మాన్‌సింగ్ రాణాప్రతాప్‌రాజపుత్రుల దైర్యసాహసాలకు స్వేచ్ఛాస్వాతంత్రాలకు ప్రతీక.

**2. ఔరంగజేబు రాజపుత్ర విధానం అక్బర్ విధానంకంటె ఎందుకు విరుద్ధమైంది? అది మొగల్ రాజ్యానికి ఏవిధంగా హాని కలిగించిందో వివరించండి?**

అక్బర్‌కు గల రాజనీతిజ్ఞత ఉదారస్వభావం ఔరంగజేబుకులేవు ఔరంజేబు రాజపుత్రులను జస్వంత్ సింగ్, జైసింగ్, మున్నవారు. ఉన్నత ఉద్యోగాలలో నియమించినా, అతని పరిమత ద్వేష విధానం రాజపుత్రులకు గిట్టలేదు. మార్వార్, మేదాడ్ రాజ్యాలు అందరంగిక వ్యవహారాల్లో జోక్యం చేసుకొని వారితో దీర్ఘకాలిక యుద్ధాలుచేసి, వానిని శిపర్తిగా వశపరచుకొనక వారితో సంధి చేసుకున్నాడు. తత్ఫలితంగా మొగలుల కీర్తి ప్రతిష్టలు దెబ్బతిన్నాయి. ఔరంగజేబు వ్యవహారసైలి రాజపుత్రులలో అపనమ్మకాన్ని, అభద్రతాభావాన్ని కల్గించాయి. క్రమంగా రాజపుత్రుల సహకారాన్ని మొగలులు కోల్పోయారు. ఈ పరిణామం జాట్‌లు, శిక్కులు, పోరాటానికి స్పూర్తినిచ్చారు.

**3. ఔరగజేబు పూర్వం సిక్కు ఉద్యమాన్ని వివరించండి?**

ఒక్క జహంగీర్ కాల్‌లో తప్ప ఔరంగజేబుకు పూర్వం శిక్కులు, మొగలులతో స్నేహసంబంధాలు కల్గియున్నారు. శక్కు మతస్థాపకుడైన గురునానక్‌ను బాబర్ బంధించి, తదుపరి విడుదలచేసి ఆయనదిలేనట్లు పొందాడని శిక్కుల కధనం హోమయూన్ సైతం రెండువ శిక్కులైన అంగదుని దర్శించి ఆయన దీవెనలు పొందాడు. మూడవగుటలైన అమరదాస్, నాల్గవగురువైన రామదాస్ అక్బర 500 ఖాగాల స్థలాన్ని సరోవర నిర్మాణానికి దానం ఇచ్చాడు. ఇచటనే శిక్కుల పవిత్ర క్షేత్రమగు స్వర్ణదేవాలయం నిర్మంపబడింది. ఇట్లుతొలి శిక్కు గురువులు మత బోధకులు గానే తమ కార్యకలాపాలను కొనసాగించారేగాని మొగల్ రాజకీయాలలో జోక్యం చేసికోలేదు. కాని ఐదవగురువైన అర్జున్‌సింగ్ జరిమానా విధించటం, అది చెల్లంచనందుకు అర్జున్ సింగ్ వధినిచటంతో మొగల్ శిక్కు సంబంధాలు దెబ్బతిన్నాయి. అంతట అర్జున్‌సింగ్ కుమారుడైన హరగోవినిద్ శిక్కులను శూరులుగా మార్చి జహంగీర్‌ను ప్రతిఘటించాడు. అయితే వీరిరవురి మధ్య సంఘర్షణదీర్ఘకాలం జరగలేదు. హరగోవింద్ అనంతరం శిక్కుగురవైన హరరాయ్ షాజహాన్‌తో సత్సబంధాలు కల్గియున్నాడు. కాని వారసత్వ యుద్ధంలో దారాఫకో తదుపరి శిక్కుగురవైన హరికృష్ణ, ఔరంగజేబు ఆహ్వానాన్ని మన్నించి ఢిల్లీరాగా, అచట మచూచి వ్యాధిసోకి మరణించాడు.

4. తేజబహదూర్ ఉరితయబిడ్డ తర్వాత శిక్కు ఉద్యమంలో వచ్చిన మార్పులేమి?

తొలత తేనిబహుదూర్, ఔరంగబేబుల మధ్య స్నేహసంబంధాలే యున్నాయి. కాని తేజోబహదూర్ తన సైన్యంతో రాజాగా జీవనం సాగించడం, కాశ్మీర్‌లో హిందూవులను బలవంతంగా ఇస్లాంలోనికి మార్చటాన్ని వ్యతిరేకించడం కొందరు ముస్లింలు శిక్కు గురువు అనుచరులుగా మారటం, విరంగజేబుకు కోపకారణమైంది. దీనికి తోడు సమాజంలో అణగారిన వర్గాల వారు, భూమి లేనివారు తేజోబహదూర్ శిష్యులై భూస్వాములను, అధికారులను ధిక్కరింప సాగారు. ఈ చర్యలలో ఆగ్రహించిన ఔరంగజేబు, చేజ్‌బహదూర్‌ను బంధించి, ఉరితీశాడు.

తేజ్‌బహదూర్ ఉపితాదులో మొగల్ శక్కు సబంధలావీ పూర్తిగా చెడిపోయాయి. ఊ ఉరితాడుతో శిక్కు ఉద్యమం సైనిక

రూపందాల్చింది. తేజబహదూర్ అనంతరం శిక్కుగురవైన గోవింద్‌సింగ్ ఖల్సాను ప్రవేశపెట్టి శిక్కులను శక్తివంతమైన సైనికజాతిగా తీర్చిదిద్దాడు. గురుగోవింద సింగ్ పంజాబులోని కొండజాతివారిని ఓడించి, చిన్న స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించి ఔరంగజేబుతో సంఘర్షణ పడ్డాడు. ఈ సంఘర్షణ గోవింద్‌సింగ్ తనీ నల్గురు కుమారులకు పోగొట్టుకొనినా చలించలేదు. దల్వార్ నాయకత్వమునమన్న మొగల్ సైన్యాన్ని ముక్తేశ్వరం వద్ద ఓడించి, ఆనందపుర్‌ను సంధి చేసికొనుటకు దక్కన్ రావలసిందిగా ఆహ్వానించెను. కాని గురుగోవింద్‌సింగ్ రాతపూర్వమే ఔరంగజెబు మరణించాడు. ఏదిఏమైనా తేజబహదూర్ ఉరితీత మతపరమైన శిక్కు సంస్థను రాజకీయ సంస్థగా మార్చింది.

ఒక్క మార్కు ప్రశ్నలు

**1. హల్దీఘాట్ యుద్ధం రెండు మతాల మధ్య జరిగి యుద్ధంకాదు అనేదానికి ఒక కారణం తెల్పండి?**

ఈ యుద్ధంలో అక్బర్ సైన్యానికి రాజామాన్‌సింగ్ నాయకత్వం వహిస్తే, రాణాప్రతాప్ సైన్యాలకు ఆఫ్ఘన్ హకీంఖాన్ సూర్ నాయకత్వం వహించాడు.

**2. అక్బరు ఏర్పరచుకున్న వివాహసంబంధాలు గతంలో జరిగిన వివాహ సంబంధాలుకంటే ఏ విధంగా భిన్నమైనవి?**

అక్బర్ రాజపుత్ర భార్యలకు మతస్వేచ్ఛనిచ్చాడు. వారి బంధువులకు ఉన్నతోద్యోగాలు ఇచ్చాడు. రాజపుత్రులతో వ్యక్తిగత సంబంధాలు పెట్టుకున్నాడు.

**3. ఔరంగజేబుకాలంలో మార్వార్, మేవాడ్‌లతో మొగలు సంబంధాలకు ఆటంకం కలిగేందుకు ప్రధాన కారణం ఏమిటి?**

రాజ్య జస్వంత్ సింగ్ మరణానంతరం మార్వడ్ వారసత్వ యుద్ధంలో ఔరంగజేబు జోక్యం చేసుకవోవటం.

**4. జహంగీర్ ఏ చర్య శిక్కులకు కోసం లౌకంమైంది?**

గురుఅర్జున్‌ను ఉరితీయటం

**5. ఖల్సాను ఏర్పాటు చేసిన శిక్కుగురువు ఎవరు?**

గురుగోవింద్ సింగ్

**6. మొగల్ శిక్కుల మధ్య పోరాటం మతపరమైనదికాదు. ఆర్థికపరమైనదనదాతీకి సాక్ష్యాలు ఏమిటి?**

గురుగోవింద సింగ్ సైన్యంలో ఆఫ్ఘనులు ఉండటం.

# 42 మొఘలుల దక్కన్ విధానం

భారతదేశంలోని దక్కన్ ప్రాంతం ఉత్తర దేశపాలకులను ఎప్పుడూ ఆకర్షిస్తూ వుండేది. ఢిల్లీ సుల్తానుల కాలంలో అల్లావుద్దీన్ ఖిల్జీ దక్కన్ సంపదను పొందడంతో పాటూ నామమాత్రపు సార్వభౌమాధికారాన్ని సంపాదించాడు. మహ్మదీన్ తుగ్లక్ పాలనకాలంలో దక్కన్‌లో చాలా ప్రాంతాలు ఢిల్లీ సుల్తానుల రాజ్యంలో విలీనం అయ్యాయి.

క్రీ.శ. 16వ శతాబ్దం ప్రారంభంలో ఖాందేష్, బీరార్, అహ్మద్‌నగర్, బీజాపూర్, గోల్కొండ, బీదర్, విజయనగరం అనే ఏడు రాజ్యాలు వుండేవి. 1664లో విజయనగర రాజ్యం పతనమైంది. బీరార్‌ను బీజాపూర్, బీదర్‌ను అహ్మద్‌నగర్ సుల్తాను స్వాధీనం చేసుకోవడంతో బీరార్, బీరద్ రాజ్యాలు కూడా అంతమయ్యాయి. అక్బర్ పరిపాలన చేపట్టేనాటికి దక్కన్‌లో నిజాంషాహీల స్వాధీనంలో అహ్మద్‌నగర్, అదిల్‌షాహీ స్వాధీనంలోని బీజాపూర్, కుతుబ్‌షాహీల స్వాధీనంలోని గోల్కొండ రాజ్యాలు వుండేవి. ఈ మూడు రాజ్యాలు కూడా దక్కన్‌లో ఆధిపత్యం సంపాదించడానికి తమలో తాము కలహించుకుంటూ వుండేవారు. ఈ ముగ్గురికి తోడు మహరాష్ట్రులు కూడా దక్కన్‌లో అవతరించారు. దక్కన్ రాజ్యంలో ఇది విభిన్నమైనది, మొఘలులకు వ్యతిరేకమైనది. కాబట్టి మొఘల్ రాజ్యాలు వీరితో పొత్తు కోసం ప్రయత్నించేవారు.

దక్కన్‌లోని సంఘటనలకు కారణాలను ఈ పాఠ్యాంశంలో అధ్యయనం చేస్తారు. దక్కన్ పాలకులు మొఘల్ సార్వభౌమాధికారాన్ని అంగీకరించడం వల్ల అక్బర్, జహంగీర్‌లు సంతృప్తి చెందడం మీరు తెలుసుకుంటారు. అయితే షాజహాన్, ఔరంగజేబులు మరింత తీవ్రమైన దక్కన్ విధానాన్ని అనుసరించారు.

# 43 మొగల్ దక్కన్ విధానంపై అంచనా

వ్యాపారాన్ని ప్రారంభించాలి అనుకున్నపుడు కొన్నిరకాలయిన ఏజెన్సీ సేవలు అవసరమౌతాయి. ఉదాయహరణకు వ్యాపారస్థల, భవనము విషయంలో ప్రతేయక సమాచరముగల వ్యక్తులు, రిస్కను సంబందించి భీమా ఏజెంట్లు, ఆర్థిక వ్యవహరాలాకు సంబంధించిన ఆర్థిణ నిపుణుల సేవలు అవసరమౌతాయి.

**వ్యాసరూప ప్రశ్నలు - 8 మార్కులు**

**1. దక్కన్ విషయాలలో అక్బర్ చేసుకునేందుకు దారితీసిన కారణాలు ఏవి?**

దక్కన్ విషయంలో అక్బర్ జోక్యం చేసుకోవటానికి గల కారణాలు

1. ఉత్తర భారదాన్ని జయించిన పిమ్మట, దక్కన్ కూడ జయించాలనే సామ్రాజ్యకాంక్ష

2. గుజరాత్ నౌకా కేంద్రాలకు వెళ్ళే మార్గాన్ని రక్షించడంతో బాటు, గుజరాత్, మార్వాఖందెల కూడిన అదర్గత భూభాగంపై ఆధిపత్యం వహించటానికి.

3. సూరత్‌లోని పోర్చుగీసువారి కార్యకలాపాలు పరిమితి మీరుతున్నారు. పోర్చుగీసువారు హజ్ యాత్రికులకు ఇబ్బందులు గురిచేస్తున్నారు. ఎర్ర సముద్రాధిపత్యం వహించి అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు.

4. దక్కన్ రాజ్యాలలోని అంత కలహాలు మొగల్ రాజ్యానికి ముప్పుగా మరిణమించవచ్చుననే భీతి

**2. అక్బర్ మరియు ఔరంగజేబుల దక్కన్ విధానాలను పోల్చండి?**

అక్బర్ దక్కన్ విధానం వివేకవంతమైనది. తొలత ఆ దౌత్యం ద్వారా దక్కన్ రాజ్యాలను వశపరచుకోవాలనుకున్నాడు. దౌత్యం విఫలమైనపుడే యుద్ధానికి దిగాడు. దీనికి తోడు నాడు దక్కన్ రాజకీయాలు అక్బర్‌కు అనుకూలంగా యున్నాయి. అహ్మద్‌నగర్‌లో వారసత్వయుద్ధాలు, అహ్మద్‌నసీర్ సర్దారులకు చాండ్‌బీబీకి మధ్య విభేదాలు, బీజాపూర్, గోల్కొండ రాజ్యాలస్వార్ధం అక్బర్ దక్కిన విధానాన్ని విజయవంతం చేశాయి. ఎన్ని ఇబ్బందులెదుర్కొన్నా క్రీశ 1601 నాటికి ఖందేష్, బీరార్, చాలా ఘటా ప్రఅత్‌లాను ఆక్రమించి అహ్మదేదనదరపై ఆధిపత్యాన్ని నెలకొల్పాడు.

ఔరంగజేబు సింహాసన మదిష్టించే నాటికి దక్కన్ రాజకీయాల స్వభావం పూర్తిగా మారిపోయింది. అహ్మద్‌నగర్

మొగల్ సామ్రాజ్యంలో విలీనంకాదా జీజాపూర్ గోల్కొండ సామంత రాజ్యాలుగా యున్నాయి. మహారాష్ట్రుల ప్రాబల్యం శివాజీ నేతృత్వంలో దినదినాభివృద్ధి చెందువీంది. దీనికి తోడు బీజాపూర్, ముఖ్యనిగా గోల్కొండ సుల్తానులు శివాజీకి సహకరిస్తున్నారు. ఇట్టి స్థితిలో మహారాష్ట్రులా జీబూపూర్, గోల్కొండ రజ్యాల మధ్య విభేధాలు సృష్టించినట్లయితే బాదుండేది. కాని ఔరంగజేబు బీజాపూర్, గోల్కొండ రాజ్యాలను ఆక్రమించాడు. వీని ఆక్రమణలతో ఔరంగజేబుకు శివాజీ ని మధ్య ప్రత్యక్షయుద్ధం ఆపులేదు. శివాజీని అణచటానికి ఔరంగజేబు చేసిన యత్నాలు పూర్తి విజయాన్ని సాధించిపెట్టలేదు. శివాజీ మరణానంతరం సైతం అతనివారసులపై సైతం యుద్ధాన్ని కొనసాగించాడు. తుదకు వారిని పూర్తిగా అణచలేక, ఈ యుద్ధాలలో అపారసైనిక శక్తిని, ధనాన్ని కోల్పోయి ఔరంగజేబు నిర్వీర్యులడైనాడు. దీనినవకాశాములు ఉత్తర భారతంలో ఓట్లు, శిక్కులు, బుందేలులు తిరుగులిట్లు చేశారు. ఆచార్య జి.యస్. సరార్ర్‌ను కలిగినట్లు దక్కన్ రాచపుండు ఔరంగజేబును నాశనం చేసింది.

లఘు ప్రశ్నలు – 4 మార్కులు

**1. జహంగీర్ దక్కన్ విధానం, అక్బర్ దక్కన్ విధానంతో ఏవిధంగా పోలివుంది?**

అక్బర్ అనుసరించిన దక్కన్ విధానాన్నే జహంగీర్ కొనసాగించాడు. జహంగీర్ సాధ్యమైనంత వరకు దక్కన్‌లో సంఘర్షణకు బదులు శాంతియుతమార్గాన్నే అనుసరించాడు. దక్కన్ లో సంఘర్షణకు బదులు శాంతియుతమార్గాన్నే అనుసరించాడు. దక్కన్ విస్తరణకు పూనుకుంటే బీజూపూర్, గోల్కొండ రాజ్యాలతో నిరంతరం యుద్ధాలకు దారితీస్తుందనే భావన. అదిల్‌పాషాను దరలించి దక్కన్‌లో తన ఆధిపత్యాన్ని కొనసాగించాలనుకున్నాడు. కాని దురదృష్టవశాత్తు మొగల్ ఆస్దానంలోని మురాతగారాలు, జహంగీర్, అనారోగ్యం, ఖుర్రామ్ తిరుగుబాట్లు అహ్మద్‌నగర్‌లో మాంచ్ అంబర్ విజృంభణ వలన జహంగీర్ దక్కన్‌లో చాలా ఘాట్ ప్రాంతాన్ని పోగొట్టుకున్నాడు.

**2. 1636 సంధుల ప్రాముఖ్యతను వివరించండి.య వీనిని మొగలులు ఎందుకు రద్దు చేశాడు?**

షాజహాన్ అహ్మద్ నగర్‌ను ఆక్రమించిన పిమ్మట (1633), రాజ్యవిస్తరణ కంటె దక్కన్ మొగల్ సార్వభౌమాధికారాన్ని నెలకొల్పటానికే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాడు. ఇందుకు అనుగుణంగా బీజాపూర్, గోల్కొండలతో 1636లో షాజహాన్ గర్తించి  సాలుకు కపం చెల్లించటానికి అంగీకరించాయి.

కాని ఈ సంధులకు షాజహాన్ 1657లో రుద్దు చేశాడు. ఇందుకు దోహదం చేసిన కారణాలు ఏమనగా, బీజాపూర్, గోల్కొండలు ఆర్ధికంగా, సైనికంగా, బతుడటం, వీరు మొగల్ రాజ్యంలోని కొన్ని భాగాలను ఆక్రమించుకోవాలని భావించటం, పైగా దక్కన్ రాజ్యాలు విదేశీ వాణిజ్యానికి పట్టుగొమ్మయైన కోరమండల్ ప్రాంతాన్ని హస్తగతం చేసుకోవాలని అనుకోవడం. దీనికి తోడు మధ్య ఆసియాలో షాజహాన్ వైఫల్యం కూడా ఈ సంధి రద్దుకు దోహదం చేసింది.

**3. బీజాపూర్, గోల్కొండ రాజ్యాలను ఆక్రమించాలని ఔరంజజేబు నిర్ణయించుకోవాటనికి దీరితీసిన పరిస్థితులేమి?**

ఔరగంజేబు సింహాసన మదిష్టించే నాటికే 1636 సంధి షరతులు ఉల్లంఘన జరిగింది. దక్కన్‌లో మహారాష్ట్రులు, బీజాపూర్, గోల్కొండ సుల్తానసులు బలవంతులైనారు మహారాష్ట్రుల ప్రాబలాన్ని దెబ్బ తీయాలంటే బీజాపూర్, గోల్కొండ

రాజ్యాల సహకారం అవసరం కాని, ఈ రెండు రాజ్యాలు మహారాష్ట్రులతో సహకరించి మొగలులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాయి. గొల్కొండ మంత్రులైన అక్కన్న, మాదన్న శివజీతో ఒప్పందాలు కుదర్చుకొన్నారు. ఔరంగజేబు కుమారుడైన అక్బర్ తిరుగుబాటు చేసినపుడు శంభూజీ అతనికి ఆశ్రమం కల్పించాడు. ఈ నేపథ్యంలో బీజాపూర్, గోల్కొండలను ఆక్రమించుకోకుండా మహారాష్ట్రులను అణచివేయడం సాధ్యం కాదని ఔరంగబేజు భావించాడు.

**4. 1684లో బీజాపూర్, గోల్కొండలను ఆక్రమించదానికి ఔరంగజేబు నిర్ణయ.తీంచిన సమయ్‌లో ఎదురైన సమస్యలు ఏవి?**

1684 నాటికి బీజూపూర్, గోల్కొండ సుల్తానులు ఆర్థికంగా బలపడి, సైనిక శక్తిని పెనిచుకొని మొగలుల ప్రతిఘటించుటలో మహారాష్ట్రులతో చేతులు కలుపుట, ఔరంగజేబు ఎదుర్కొన్న పెద్ద సమస్య. తొలత జీజాపూర్ నాక్రమించటానికి పంపినీ తొలి దాడులు విఫలమగుటతో, ఔరంగజేబు స్వయ్‌గా పాల్గొని 18 నెలల ముట్టిడి అనంతరం బీజాపూర్‌ను స్వాదీనం చేసుకున్నాడు. గోల్కొండ దాడిలో సైతం ఔరంగజేబు నానా కష్టాలు పడ్డాడు. తొలిదాడులు విజయ వంతం కాకపోవటంతో ఔరంగజేబు స్వయ్‌గా గోల్కొండపై దాడి చేశాడు. గోల్కొండ సైన్యం వీరోచితంగా ప్రతిఘటించింది. ప్రత్యక్ష యుద్ధమున గోల్కొండను వశపరచుకొనుట కష్టమని తలచి అబ్దుల్లా ఫణి అను ఆప్ట్ నేతకు లంచమిచ్చి తెల్లవారుజామున గోల్కొండ తూర్పుద్వారం తెరువగా, ఔరంగజేబు కొంత ప్రవేశించి స్వాదీన పరుచున్నాడు. ఇట్లు ఈ రెండు రాజ్యాల ఆక్రమణ ఔరంగజేబు తీవ్రప్రతిఘనను ఎదుర్కొన్నాడు.

**ఒక్క మార్కు ప్రశ్నలు**

**1. దక్కన్ విషయాల్లో జోక్యం చేసుకోవడంలోని అ్బర్ ఉద్దేశం ఏమిటి?**

యావద్భారతాన్ని జయించాలనే సామ్రాజ్య కాంక్ష

**2. అక్బర్ తీసుకున్న ఏ చర్య ద్వారా దక్కన్ విషయాల్లో బీజాపూర్ ప్రధానమైనదనే విషయం తెలుస్తుంది?**

అక్బర్ తన కుమారుడగు దనియాల్‌కు ఇబ్రహీం ఆదిల్‌షా కుమారై నిచ్చి వివాహం జరుపుట

**3. 1600 సంవత్సరంలో మొగలులు అహ్మదే నగర్ విజయ ఫలితాలు ఏమిటి?**

బీరార్ మిరయు బాలా ఘాట్ ప్రాంతాలను హస్తగతం చేసుకోవటం

**4. జహంగీర్ కాలంలో దక్కన్‌లో మొగలులు ప్రధాన శత్రవు ఎవరు?**

అగ్మద్ నగర్ ప్రదానియైన మాల్ అంబర్

**5. అగ్మర్‌నగర్‌ను విలీనం చాయలని షాజహాన్ నిర్ణయించదానికి కారణాలు ఏమిటి?**

బీరార్, చాలా ఘాట్‌పై మొగల్ అధికారాన్ని అగ్మర్‌నగర్ సుల్తాన్ అంగీకరింపకపోవుట

**6. ఔరంగజేబు పాలనలో మొగలులకు దక్కన్ రాజ్యాల మధ్య సుహృద్భావ సంబంధాలు ఏర్పడే పరిస్థితి లేకపోవడానికి కారణమేమి?**

మొగలులు 1636 సంధి షరతులను ఉల్లంఘించుట

**7. బలమైన యువరాజును దక్కన్ పంపించేందుకు ఔరంగజేబు ఎందుకు శ్రద్ధ వహింపలేదు?**

దక్కన్‌లోని బలమైన మొగల్ సైన్యం నాయకుడిగా పరాకుమారుని అంగీకరింపకపోవుట

**8. ఔరంజబేజు దక్కన్ విధానం మొగల్ పరిపాలన మీద చూపిన రెండు భావాలను వివరించండి?**

జాగర&ధరీ వ్యవస్థ సంక్షోభం ఆర్థిక దుస్దితి వలన మొగల్ పాలన పతనావస్థకు చేరుకొనుట

# 44 మహారాష్ట్రుల విజృంభణ - మొఘల్, మహారాష్ట్రుల సంబంధాలు

క్రీ.శ 17 మరియు 18వ శతాబ్ధంలోని రాజకీయాలలో మహారాష్ట్రుల ప్రాబల్యం పెరగడం ఒక ప్రధానమైన అంశం. మహారాష్ట్ర ఐక్యతలో శివాజీ ప్రధానమైన పాత్రధారి. రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక పరిస్థితులు శివాజీ విజయానికి కావల్సిన పరిస్థితులను కల్పించాయి. ఈ పరిస్థితులను స్వతంత్ర్య మహారాష్ట్ర నిర్మాణానికి అనుగుణంగా శివాజీ మలుచుకున్నాడు. మీరు ఈ అధ్యయంలో మహారాష్ట్రుల విజృంభణను ధైర్యశాలి అయిన సైనికుడుగా నైపుణ్యం కలిగిన దౌత్యవేత్తగా, రాజకీయ చతురుడు అయిన శివాజీని గురించి మీరు చదువుతారు.

దక్కన్‌లో మహారాష్ట్రుల విజృంభణ మొఘలులకు కష్టాలను తెచ్చిపెట్టింది. అందువల్లనే శివాజీ, శంభాజీ, రాజారామ్‌లను ఔరంగజేబు అణచివేయాలని భావించాడు. అయితే మహారాష్ట్రులు ధైర్యసాహసాలతో ఔరంగజేబును ధిక్కరించి ఆయన ప్రయత్నాలను వమ్ము చేశారు. ఈ పాఠంలో మొఘలులు, మహారాష్ట్రుల మధ్య సంబంధాలను చదువుతారు.

# 45 శివాజీ పరిపాలన, మొగల్ సామ్రాజ్యపతనం

వ్యాపారాన్ని ప్రారంభించాలి అనుకున్నపుడు కొన్నిరకాలయిన ఏజెన్సీ సేవలు అవసరమౌతాయి. ఉదాయహరణకు వ్యాపారస్థల, భవనము విషయంలో ప్రతేయక సమాచరముగల వ్యక్తులు, రిస్కను సంబందించి భీమా ఏజెంట్లు, ఆర్ధిక వ్యవహారాలాకు సంబంధించిన ఆర్ధిణ నిపుణుల సేవలు అవసరమౌతాయి.

**వ్యాసరూప ప్రశ్నలు - 8 మార్కులు**

**1. శివాజీ పరిపాలనా విధానాన్ని వివరించండి? బలమైన మహారాష్ట్ర రాజ్య నిర్మాణంలో దాని పాత్రను చర్చించండి?**

శివాజీ గొప్ప యోధుడేగాక అంతుకు మించిన పాలనాదక్షుడు శివాజీ తన పాలనలో న్యాయం, సమర్ధత, ప్రజా సంక్షేమం మున్నగునవి లక్ష్యంచేసుకొని పాలించాడు.

కేంద్రప్రభుత్వం– శివాజీ ప్రభుత్వం రాజరికం ఛత్రపతియైన శివాజీ సర్వాధికారి ఆయన సర్వసైన్యాధ్యక్షుడు ఉన్నత న్యాయధీశుడు పరిపాలనోల ఆయనకు సాయపడుటకు ఎనిమిది మంత్రులు గల అష్ట ప్రధానులను మంత్రి మండలికలదు. వీరెవరనగా 1. పీష్వా (ప్రధానమంత్రి) 2. అమాత్యుడు (ఆర్ధికమంత్రి) 3. మంత్రి (ఆస్దానంలో జరిగేకార్యకలాపాలను లిఖితపూర్వకంగా భద్రపరుచుట 4. సచిత (ఉత్తర, ప్రత్యుత్తరాలు జరపడం) 5. సుమంత్ (విదేశీవ్యవహారాల మంత్రి) 6. సేనాపతి (సైనికి వ్యయవరాల మంత్రి) 7. పండితరావ్ (దేవాలయ శాఖామాత్యుడు 8. న్యాయనధీశుడు (న్యాయశాఖమంత్రి)

పాలనా విభాగాలు – పాలనాసౌలభ్యం కొరకు రాజ్యాన్ని రాష్ట్రాలుగా (రాష్ట్రదిపతి), ప్రాంతాలుగా (ముఖ్యదేశాధికారి), పరిగణాలుగా (హవల్దార్), గ్రామాలుగా (పటేల్, తులవర్ణి) విభజించబడెను.

సైనిక పాలన – శివాజీ క్రమశిక్షణతో కూడిన స్దిరమైన సైన్యాన్ని ఏర్పాటుచేశాడు. ఇందు ఆశ్వికదళం, ఫిరంగిదళం, కాల్బలం ముక్యమైన భాగాలు ఆశ్వికదలంలో హవల్దార్, జుమ్లేరార్, హజార, పాంచహజారి, అను భాగాలు కలవు. కాల్బంలో సైతణ నాయక్, హవల్దార్, జుమ్లేదాక, హజారీ అనే భాణాలు కలవు. సైనికులకు నగదు రూపంలో జీతాలు చెల్లింపబడేవి. శివాజీ కాలొచా వద్ద నౌకదళాన్ని నిర్మంచాడు. గెరిల్లా యుద్ధ పద్దతుల కనుగుణంగా సైన్యాన్ని తీర్చిదిద్దాడు. దుర్గముల నిర్వహణకు సైతం ప్రత్యక అధికారాలను నియమించాడు.

భూమి శిస్తు విధానం – భూమిని కధి అనే సాధనంత సర్వేచేయించి, భూమి శిస్తులో ముప్పది శాతాన్ని పనుగానిర్ణయించాడు. తదుపరి మిగిలిన పన్నులను రద్దుచేసి భూమిసిస్తును నలభైశాతానికి పెంచాడు. శిస్తును ధనరూపమునగాని, ధాన్యరూపమున

గాని చెల్లించవచ్చును. భూమిశిస్తును ప్రభుత్వానికే నేరుగా చెల్లించే రైత్వారీ విధానాన్ని ప్రవేశపెట్టాడు దుర్భిక్షసమయాలలో రైతులను ఆదుకోవడానికి అనేక చర్యలు గైకొన్నాడు.

చేత, పద్దేశముఖి – సరిహద్దు ప్రాంతాలనుండి చేత్, సర్దేశ్ముఖి, అను రెనిడు పన్నులను వసూలు చేశాడు చేత పంటలో నాల్గవ వంతు దీనిని సైనిక కార్యకలాపాలకోసం వసూలు చేశాడు. ప్రాంతాలనాయకులైన సర్దేశ్ముఖి నుండి పదిశాతం అదనంగా వసూలు చేసేపన్ను సర్దేశముఖి ఘనత పరమత సహనాన్ని పాటించి లౌకిక వాదాతీగా శివాజీ చరితార్థుడైనాడు.

**2. రాజుగా పాలకునిగా, సైనికునిగా శివాజీ అంచానావేయండి?**

యోధునిగా, రాజనీతజ్ఞఇడుగా పాలనాదక్షుడిగా, జాతినిర్మాతగా చరిత్రలో విశిష్ఠ స్థానాన్ని అలంకరించిన మహామనిషి శివాజీ.

శివాజీ ఘనతకు కారణాలు – 1. కేవలం తన సక్తి యుక్తలతో ఒక చిన్న జాగీర్దావీరని కుమారుని స్థాయి నుండి ఛత్రపతి స్థాయికి ఎదిగాడు. కొద్దిపాటి వనరులతో శక్తివంతమైన మొగల్ రాజ్యాన్ని డీకోవడం గొప్ప సాహసోపేతమైన చర్య.

2. దక్కన్లో చిన్నాభిన్నమైన మహరాష్ట్రులను కూడగట్టిట వారిని సమైక్యపరచి ఒక జాతిగా తీర్చిదిద్దినవాడు శివాజి.

3.సమర్థత, న్యాయం, ప్రజాసంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకొని సుభిక్షపాలనను ప్రవేశపెట్టిన గొప్ప పాలనాధ్యక్షుడు.

4. విద్యాహీనుడైనా శుత్రపాండిత్యంగలవాడు.

5. వక్తిగత జీవితంలో దురలవాట్లకులోనుగాక, అత్యుత్తమమైన అనే విలువలు పాటించిన ఉదాత్తుడు.

6. దేవాలయాలతో బాటు, మసీదులకు కూడా నిర్మించి, పరిమిత సహనాన్ని ప్రదర్శించాడు. శివాజీని నిశితంగా విమర్శించినా ముస్లిం చరిత్రకారుడైన ఖాఫీఖాన్ సైతం శివాజీ మతసహనాన్ని శ్లాఘించాడు.

7. శివాజీదిసైనిక రాజ్యమని, చేత్, సర్దేశముఖి పన్నులను వసూలుచేసిన దారిదోపిడీరుని విమర్శించారు. మహారాష్ట్రపేదదేశం. శకితవంతులన మొగలుల ప్రతిఘటించటానికి పొరుగు రాజ్యాలను కాపాడటానికి ఈ పన్నులు వసూలు చేయక తప్పలేదు. ఏ దారిదోపిడీ దొంగలు ఒక సామ్రాజ్యాన్ని నిర్మంచలేదు. పాలించలేదు.

3. ఔరంగజేబు అనుసరించిన మహరాష్ట్ర విధానం మొగల్ సామ్రాజ్యపతనానికి కారణం? అనడం ఎంతవరకు సమంజసం?

కేవలం ఔరంగజేబు అనుసరించిన మహరాష్ట్ర విధానమే మొగల్ సామ్రాజ్య పతనానికి ముఖ్యకారణంలేదు. దీనికి అనేక ఇతర కారణాలు కూడ యున్నాయి. అవియే రాజపుత్ర విధానం, పరమతద్వేషవిధానం,

1. మహారాష్ట్ర విధానం – మహారాష్ట్ర విజృంభణను అంకట్టడానికి షియారాజ్యాలైన బీజాపూర్, గోల్కొండ ఆక్రమణలతో మహారాష్ట్రులను పూర్తిగా అణచివేయవచ్చిని భావించాడు. కాని దీనికి భిన్నంగా జరిగింది. ఈ రెండు రాజ్యాల ఆక్రమణతో దక్కన్లో మహారాష్ట్రులకు శత్రువులు లేకుండా చేసినట్లుయింది. దీనితో మహారాష్ట్రులు పూర్తిగా మొగలులపై తమదృష్టిని కేంద్రీకరించారు. ఔరంగజేబు పురంధరస్థి షరతులను తనకు అనుకాలంగా మలచుకొనక శివాజీని అవమానించట్,

శివాజీని వధించటం, మున్నగుకారణాల వలన మహారాష్ట్రులు స్వాతంత్ర్య పోరాటాన్ని సాగించాడు. ఈ పోరాటంలో మహారాష్ట్రులనుపీర్తిగా అణచలేకపోయాడు. దక్కన్‌లో 25 సంవత్సరాలు గడిపి ఆపార ధన, ప్రాణ నష్టాలకు కారకుడైనాడు. స్మిత్ పండితుడు మిగిలినట్లు, దక్కన్ అతని దేహమునకే గాక, అతని సామ్రాజ్యానికి సైతం సమాధి అయ్యెను.

2. రాజపుత్ర విధానం – మార్వర్, మెరాజ్ రాజపుత్ర రాజ్యాలలో అనవసరంగా జోక్యం చేసుకొని వారితో యుద్ధాన్ని కొనితెచ్చుకొని, రాజపుత్రుల ఆగ్రహావేసాలకు గురియై, వారికి దూరమయ్యాడు. వీరి విశ్వసనీయతను కోల్పోయాడు.

3.పరమత ద్వేషావిధానం – తన రాజ్యాన్ని ఇస్లామిక్ రాజ్యంగా మార్చాలని హిందూవులపై జిజియా యాత్రికుల పన్నులను విధించాడు. దేవాలయాలను ధ్వంసం చేశాడు. ఇట్లు అసంఖ్యాక ప్రజల ఆధరాబిమానాలు కోల్పోయాడు. ఏ రాజ్యమనుగడయైనా ప్రజాబలంపై యుంటుందని గ్రహింపలేక పోయాడు.

ఇతర కారణాలు – పై కారణముల గాక అనేక ఇతర కారణాలు కూడ మొగల్ రాజ్య పతనానికి దోహదం చేశాయి. అవి ఏమనగా ఔరంగజేబు మరణానంతరం బలహీనులైన చక్రవర్తులు సింగాసనమదిష్టించటం, సర్దారుల నైతిక పతనం, నాదిక్‌షా, అభాలీ దండయాత్రలు, ఆంగ్లేయుల విజృంభణ మున్నగునవి

4.మొగల్ సామ్రాజ్యం అనైక్యంకావడానికి, మన్సబ్ దారీ విధానాలు ఎంతవరకు దోహదం చేశాయి.

మొగల్‌పాలనా ముఖ్యంగా ఆర్ధిక, సైనిక వ్యవస్థలు జాగీర్దారీ మరియు మన్సీబ్ దారీ విధానలపై ఆధారపడియున్నాయి. ఈ వ్యవస్థలు సమర్ధులైన మొగల్ చక్రవర్తుల కాలంలో సజావుగా ఉన్నా, తదుపరి బలహీనుల కాలంలో అనేకలోపాలు ఏర్పడి మెగల్ సామ్రాజ్యం అనైక్యం కావడానికి దోహదం చేశాయి.

అదెట్లనగా–

1. సైన్య పోషణకు మన్సబ్ దారులకు జాగీరులీయబడినాయి. జాగీరుల నుండి వచ్చే ఆదాయంతో సైన్యాన్ని పోషించాలి. కాని మన్సబ్‌దారులలో అవినీతి, లంచగొందితనం ప్రబలిజాగీరుల నుండి వచ్చే ఆదాయాన్ని సైనిక అవసరాలకు గాకుండా, వ్యక్తిగత విలాసాలకు ఉపయోగించారు. ఉదా – ఏడవేల అశ్వికుల మన్యబాదారైన లత్‌పుల్లా ఖాన్ అశ్వకుల మాట అట్లుంచి కనీసం ఏడు గాడిదలను కూడ పోషించలేదని ఇర్విన్ వ్రాతల వలన తెలుస్తుంది.

2. భిన్నజాతుల స్మేళితమైన మన్సబ్ దారీ సైన్యంలో సమైక్యత, సంఘీభావం, చక్రవర్తి పట్ల విశ్వాసం కొరవడినాయి.

3. నిరంతర యుద్ధాల వలన ఆర్ధిక వ్యవస్థ దెబ్బతినటం వలన రైతులపై అధిక పన్నులు విధించాడు. వీనిని భరినిచలేక జూట్‌లు, సత్నాములు తిరుగుబాటు చేశారు.

4. జాగీర్దారీవ్యవస్థలో ఏర్పడిన సంక్షోభం ప్రభుత్వంపై తీవ్ర ప్రభావాన్ని కల్పినిచినిది. బీజాపూర్, గోల్కొండ ఆక్రమణలతో అచట శిష్ట వర్గాన్ని సంతృప్తి పరచటానికి జాహీరు ఇవ్వటం ప్రారంభించాడు. నాడు యుద్దాల వలన దక్కన్ లో వ్యయవసాయానికి తీవ్రనష్టం కల్గింది. అందులన వారు ఉత్తర భారతంలోని జాగీరులను ఆశించారు. దీనితో ఉభయ ప్రాంతాల మధ్య స్పర్ధలు పెరిగాయి. జాగీరుల సంఖ్య పెరిగి ఆదాయం తగ్గింది. శిష్ట వర్గాల ఖర్చులు పెరిగి, దేశ ఆర్ధిక వ్యవస్థ దెబ్బతింది. క్షిణిస్తున్న ఆర్ధిఖ వ్యవస్థను చక్కబరచటానికి తగిన చర్యలు మొగల్ చక్రవర్తులు గైకొనలేదు.

## లఘు ప్రశ్నలు - 4 మార్కులు

**1. చేత్, సర్దేశ ముఖి గురించి సంక్షిప్తంగా వ్రాయుము?**

స్వరాజ్యం పేదదేశమగుటచే దాని ఆదాయం దాని నిర్వహణకే సరిపోయిందికాదు. అందుకు పొరుగు రాజ్యలకు నునిడి చేత్, సర్దేశ్ముఖి అను రెండు పన్నులను వసూలు చేశాడు. చేత్పంటలో నాల్గవ వంతు సర్దేశ్ ముఖి పదవవంతుగా వసూలు చేయబాడ్డాయి. చేత్ స్వభారాన్ని గూర్చి చరిత్ర కారులలో ఏకాఖ్రవ్రాయంలేదు. జస్టీస్ కెనడీ, సర్దేసాయి వంటి చరిత్రకారులు ఇది వెల్లసీ సైన్య సహాయక సంధివలె నున్నదని భావింప, జె.యన్. సరార్ సమీపరాజ్యాలు తమ్ముతాము మహారాష్ట్రుల దాడుల నుండి రక్షించుకొనుటకు చెల్లించు సుంకమది. అభిప్రాయం వ్యక్తంచేశాడు. ఏమైనా చేత సైనిక సహాయ్గా చెల్లించే చందా, వంశపారంపర్యంగా సర్దేశ్ముఖ్ పదవి లభించినందుకు చెల్లించే పన్ను సర్దేశ్ముఖ్ ఈ పన్నులను వసూలు చేయటంలో సమీప రాజ్యాలపై మహారాష్ట్రుల ప్రాబల్యం నెలకొని, తదుపరి వీనిన సులభంగా ఆక్రమించుకొనేందుకు అవకాశం కల్పించింది.

## ఒక్క మార్కు ప్రశ్నలు

**1. తన సైన్యంలో శివాజీ ఎక్కువగా దేనికి ప్రాధాన్యత ఇచ్చాడు. ?**

జ:- కోటలు

**2. చేత, సర్దేశ్ముఖి పన్నులను నిర్వచించడి?**

జ:- చేత్ - సైన్యసహాయం పొందినందుకు పొరుగు రాజ్యాలు చెల్లించే పన్ను సర్దేశ్ముఖీ - వంశపారంపర్యంగా సర్దేశ్ముఖీ పదవి లబించినందుకు చెల్లించే పన్ను

**3. మొగల్ రాజ్య సుస్థిరత ఏ రెండు విధానాలపై ఆధారపడియుంది?**

జ:- మన్సబ్దారీ మరియు జాగీర్దారీ విధానాలు

**4. ఔరంగజేబు దక్కన్ దండయాత్ర ప్రభావం దక్కన్పై ఎలా ఉంది?**

జ:- అపారధన, ప్రాణనష్టం జరిగింది. వ్యయవసాయం, వాణిజ్యం దెబ్బతిన్నాయి.

**5. మొగల్ సామ్రాజ్యంపై శిష్టవర్గం యొక& విభేదాల ప్రబావాన్ని వివరించండి?**

జ:- మొగల్ చక్రవర్తులు బలహీనత వలన శిష్ట వర్గం పెత్తనం చలాయించి, తుదకు స్వతంత్ర రాజ్యాల ఏర్పాటుకు దోహదం చేసింది.

# 46 ఢిల్లీ సుల్తానులు, మొఘలాయిల యుగంలో పరిపాలన, సైనిక విధానం, సైనిక ఏర్పాట్లు

12వ శతాబ్దం చివరి నాటికి తురుష్కుల రాకతో ఉత్తరభారతదేశం ఒక శక్తివంతమైన, కేంద్రీకృతమైన రాజ్యంగా అభివృద్ధి చెందినది. 1526లో మొఘలాయిలు ఓడించేవరకు ఢిల్లీ సుల్తానుల యుగం కొనసాగింది. ఢిల్లీ సుల్తానుల యుగం కొత్త పరిపాలనా విధానాన్ని, సరొక్రొత్త ప్రజల జీవన విధానాన్ని ప్రవేశపెట్టింది. తుగ్లక్‌ల పరిపాలన తరువాత ఢిల్లీ సుల్తానుల విచ్ఛిన్నం ప్రారంభమైనప్పటికీ వారి పరిపాలనా విధానం మాత్రం తరువాత పాలకుల వరకూ కొనసాగింది. మొఘలాయిలు ఢిల్లీ సుల్తానుల పరిపాలనా విధానం అనుసరించారు.

తదుపరి పాఠాలలో ఢిల్లీ సుల్తానులకు ఖలీఫాలకు మధ్యగల సంబంధాలు, ఢిల్లీ సుల్తానుల పరిపాలన అమరికలను అనగా కేంద్ర ప్రభుత్వం, ప్రాంతీయ ప్రభుత్వాలు, సైనిక ఏర్పాట్లును గూర్చి అధ్యయనం చేస్తారు. తరువాత మొఘలుల కాలంలోని వివిధ ంకాల పరిపాలనాంశాలు, వాటిలో మున్సబ్‌దారీ విధానంను కూడా అధ్యయనం చేస్తారు. ఈ విధంగా ఢిల్లీ సుల్తానుల, మొఘలాయిల సామ్రాజ్యముల మధ్య తారతమ్యం సులభంగా తెలుసుకోవచ్చును.

# 47 ఢిల్లీ సుల్తానులు, మొగలుల కాలంనాటి సామాజిక, ఆర్థిక జీవనం

ఢిల్లీ సుల్తాన్‌ల, మొగలుల కాలంనాటి పాలన, సైనిక వ్యవస్థలను గురించి గత పాఠంలో అధ్యయనం చేయుట జరిగినది. ప్రస్తుత పాఠంలో మధ్యయుగ భారతదేశ సామాజిక, ఆర్థిక వ్యవస్థలను గురించి తులనాత్మక అధ్యయనం చేద్దాము.

ముందుగా సామాజిక జీవనంను చూచిన ఢిల్లీ సుల్తాన్‌లు, వారి అధికార గణం అత్యంత సుఖఃవంతమైన జీవనమును గడిపిరి. ఇక మొగలుల కాలంలో పాలకవర్గ జీవనం అత్యంత విలాసవంతముగా సాగినది. సమాజంలో ఉన్నత వర్గంతో పోల్చినచో సామాన్య ప్రజల జీవనం నిరాడంబరంగా ఉండెను. ఈ రెండు వర్గాల జీవనశైలిలో వ్యత్యాసం అధికంగా ఉండెను. ఈ అధ్యాయంలో నాటి సామాజిక సాంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను గురించి కూడా తెలుసుకొనవలెను.

ఈ పాఠం రెండవ భాగంలో ఢిల్లీ సుల్తాన్, మొగలుల కాలంనాటి ఆర్థిక జీవనంను తెలుసుకొనవలెను. కాని నాటి ఆర్థిక జీవనంను సమగ్రంగా తెలుసుకొనుటకు కావలసిన సమాచారం పూర్తిగా లభించకపోవుట దురదృష్టకరం. అయినను నాటి ధరలు, జీతాలు, వర్తక, వ్యాపారాలను గురించి లభించిన సమాచారంను తెలుసుకొనెదము. 17వ శతాబ్ది ప్రధమ భాగంలో వర్తకములో గణనీయమైన ప్రగతి సాధ్యపడెను. మొగులుల కాలంనాటి కొన్ని వ్యాపార వర్గాలు ప్రపంచములోనే అత్యంత సంపన్నమైనవని చెప్పవచ్చును. ఈ పాఠంలో ఢిల్లీ సుల్తాన్‌ల, మొగలుల కాలంనాటి భూమిశిస్తు విధానాలను గురించిన సమాచారమును కూడా చేర్చుట జరిగెను.

### వ్యాసరూప సమాధాన ప్రశ్నలు (8 మార్కులు)

**1. ఢిల్లీ సుల్తానుల కాలం నాటి సామాజిక జీవనాన్ని వివరించండి?**

జ. ఢిల్లీ సుల్తానుల కాలంలో సుల్తానేదే సర్వాధికారము, అత్యున్నతస్థానము. అతడు అత్యంత విలాస జీవితం గడిపేవాడు. వీరికి అనేకమంది బానిసలు సేవలు చేసేవారు. సుల్తాన్ బర్బార్‌లోని ఇతర ఉన్నతధికారులు, సమాజముని స్వాధికార వర్గము కూడా సకలసౌకర్యాలతో విలాస జీవితం గడిపేవారు. స్వాధికార వర్గం ప్రభుల కుటుంబీకులు, ఉన్నత వర్గ కుటుంబాలు, రాగాలు, ధాకూర్‌లు మొదలైనవారు ఉండేవారు. వీరేకాక ఉలేమాలు, షేక్‌లు, సూఫీలు, పండితులు, యోగులు కూడా సమాజంలో సముచిత గౌరవం పొందేవారు. కానీ సమాజంలోని అట్టడుగు వర్గల ప్రజలు మాత్రం దుర్భర జీవనం గడిపేవారు. నాటి సమాజంలో బిక్షగాళ్ళ సంఖ్య కూడా

అధికంగానే ఉండేది. రైతుల పరిస్థితి దయనీయంగా ఉండేది. వీరు భూమి శిస్తు, ఇంటి పన్ను, నీటివనరులపై పన్ను, అమ్మకపు పన్నులను చెల్లించాల్సివచ్చేది. అంతేకాకుండా స్థానిక అధికారులకు ధనం, ధాన్యాలను లంచంగా ఇవ్వాల్సి వచ్చేది. ఢిల్లీ సుల్తానుల కాలంలో బానిస వ్యవస్థ కొనసాగింది. అరబ్బులు, తురుష్కులు సైతం బానిస విధానాన్ని అవలంభించారు. బానిసల పట్ల అత్యంత అమానుషంగా ప్రవర్తించేవారు. నాటి సమాజంలో చాతుర్వర్ణ (బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద, వర్గాలు) కుల వ్యవస్థ కొనసాగింది. బ్రాహ్మణులు ఉన్నత హోదాను కల్గిఉన్నారు. శూదులకు విద్యాను అభ్యసించుటకు, వేదాధ్యుననానికి అవకాశం లేదు. వర్తక, వాణిజ్య కార్యకలాపాలను వైశ్యులు నిర్వర్తించేవారు. సమాజంలో బాల్యవివాహాలు, సతీసహగమనం మొదలగు దురాచారలు సర్వసాధారణం ఉన్నత కుటుంబాల స్త్రీలు ముఖాలపై పరదాలను ధరించేవారు. పలువురు రాజులు, ఉన్నతాధికారులు కళలను, సాహిత్యాన్ని ప్రోత్సహించారు.

**2. ఢిల్లీ సుల్తానుల కాలంనాటి ఆర్థిక పరిస్థితులను గురించి తెలపండి?**

జ. ఢిల్లీ సుల్తానుల కాలంనాటి ఆర్థిక పరిస్థితులను సంపూర్ణంగా వివరించగల సమాచారం లభించలేదు. అయిన నాటి విదేశీ పర్యాటకులందించిన వివరాలు, ఇతర ఆధారాల సహాయంలో సుల్తానుల కాలంనాటి ఆర్థిక జీవనాన్ని అంచన వేశారు. నాటి ఆహారధాన్యాల వివరాలు తొలిసారిగా అల్లావుద్దీన్ ఖల్జీ కాలం నుంచి లభ్యమవుతున్నవి. మార్కెట్ వ్యవస్థను క్రమబద్దం చేయడానికి ప్రయత్నించిన తొలి సుల్తాన్ అల్లావుద్దీన్ ఖల్జీ. బరానీ రచనల ప్రకారం ఢిల్లీలో ఒక మణుగు గోధుమలు 7 1య2 జీటాలు, బార్లీ 4 జిటాలు, వరి 5 జిటాలుగా ఉండెను. ఈ ధరలు స్థిరంగా ఉండేవని బరానీ తెలిపాడు. సుల్తానుల కాలంలో ఆహార, వస్త్రాల స్వల్ప ధరలు నాటి స్వల్పవేతనాలకు సూచికలని భావింపవచ్చు. ఖల్జీ కాలం నాటికి ధరలు నాలుగు రెట్లు పెరిగాయి. అయితే ఫెరోజ్‌షా తుగ్లక్ కాలం నాటికి ఆహారధాన్యాల ఉత్పత్తి పెరిగి, ధరలు తగ్గాయని ఆఫీఫ్ అనే రచయిత వివరించాడు. అధికారుల వేతనాలను సైతం ఫిరోజ్‌షా నియంత్రించాడు. ఢిల్లీ సుల్తానులకాలంలో వర్ధక, వాణిజ్యాల, గూఫీయవృద్ధి సాధించాయి. విదేశి వాణిజ్యం కూడా వృద్ధిచెందింది. రాజ్యంలో పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం ప్రోత్సాహం అందించేది. వివిధ ప్రాంతాల మధ్య రహదారుల నిర్మాణంతో వర్ధక, వాణిజ్యాల బాగా వృద్దిచెందాయి.

**3. ఢిల్లీ సుల్తానుల కాలంనాటి బానిస వ్యవస్థను వివరించండి?**

జ. ఢిల్లీ సుల్తానుల కాలంలో బానిస వ్యవస్థ మరింత విస్తృతం అయింది. సమాజంలోని హిందూ, ముస్లిం వర్గాలతో పాటు అరబ్బుల, తురుష్కులు కూడా బానిస విధానాన్ని స్వీకరించారు. సాధారణంగా యుద్ద ఖైదీలను బానిసలుగా మార్చేవారు. పశ్చిమాసియాలో, ఇండియాలో బానిస మార్కెట్లు అధికంగా ఉండేది. అల్లావుద్దీన్ ఖల్జీ బానిసల ధరలను స్థిరీకరించాడు. సుల్తాన్‌లు, ఉన్నతధికారుల ఎక్కువ సంఖ్యలో బానిసలను కలిగిఉండేవారు. ఫిరోజ్‌షా తుగ్లక్ వద్ద 1,80,000 మంది బానిసలు ఉండేవారు. వారికి విద్యాసదుపాయంతో పాటు పలు రంగాలలో శిక్షణ ఇప్పించాడు. బానిసల్లో సుశిక్షతులైన వారిని సుల్తానులు తమ అంగరక్షకులుగా కూడా నియమించుకునేవారు. చాలా అరుదుగా బానిసలు వివహం చేసుకుని స్వంత ఆస్తులను కలిగి ఉండేవారు. అయితే సాధారణంగా బానిసలపట్ల యజమానులు అమానుషంగానే ప్రవర్తించేవారు.

**4. ఢిల్లీ సుల్తానుల మొగలుల కాలంలో జరిగిన వర్తక, వాణిజ్యాభివృద్ధిని వివరించండి?**

జ. ఢిల్లీ సుల్తాన్‌ను కాలంలో దేశీయ, విదేశీ వాణిజ్యం గణనీయ ప్రగతి సాధించింది. వస్త్ర పరిశ్రమ, లోహ పరిశ్రమ, రాతీత, చెరకు, వీటి యందు పరిశ్రమలుఆ కాలంలో ప్రధానమైనవి.భారతీయ లోహ ఉత్పత్తులకు ప్రపంచ వ్యాప్తంగా మంది గిరాకీ ఉండేది. ఇండియాలో తయారైన డమాస్కస్ కత్తులు ప్రపంచ ప్రసిద్ధిగాంచినవి. మహమ్మద్ బిన్ తుగ్లక్ తన అవసరాలకోసం నెలకొల్పిన ఖార్ఖానాల్లో 4 వేల మంది నిపుణులైన పనివారు ఉండేవారు. వారు టోపీలు, పాదరక్షలు, పరదాలు, కవచాలు, ఆయుధాలు తదితర వస్తువులను ఉత్పత్తి చేసేవారు. ఢిల్లీ సుల్తానుల కాలంలో పశ్చిమాసియా, తూర్పుఆసియా, ఆగ్నేయ ఆసియా దేశాలతో వర్తక, వాణిజ్య కార్యకలపాలు కొనసాగాయి. దేశంలో అంతర్గత వ్యాపారాలను అనేక స్థానిక వాణిజ్య కుటుంబాలు నిర్వహించేవి.

అనంతరం మొగలుల కాలంలో దేశీయస విదేశీ వాణిజ్యం మరింత విస్తరించింది. మొగలుల అందించిన రాజకీయ సుస్థిరత కారుణంగా వ్యాపారాభివృద్ధి గణనీయంగా జరిగింది. మొగలులు నిర్మించిన రహదారులు, వాటి వెంబడి సరాయిల నిర్మాణం కూడా వ్యాపార విస్తృతికి తోడ్పడింది. వాణిజ్యాభివృద్ధి ఫలితంగా అనేక పెద్ద పెద్ద నగరాలు వెలుగులోకి వచ్చాయి. మొగలుల కాలంలోనే ఐరోపా దేశాల కంపెనీలు భారతీయ మార్కెట్‌లోకి ప్రవేశించాయి.

**5. మొగలుల కాలం నాటి సామాజిక జీవనాన్ని వివరించండి?**

జ. మొగలుల కాలం నాటి సామాజిక వ్యవస్థలో చక్రవర్తి, రాజు కుటుంబీకులు, ఉమ్రా అను ఉన్నత వర్గం అత్యున్నత స్థానాల్లో ఉండేవారు. వీరి తరువాత మధ్యతరగతి వర్గం ఉండేది. శూద్రులు, వృత్తిపనివారు, బానిసలు, తదితరులు అట్టడుగు స్థానాల్లో ఉండేవారు. రాజ్యంలో చక్రవర్తి సర్వాధికారి ఇతినిది అత్యంత ఆడంబర జీవనశైలి. రాజ కుటుంబీకులు, ఉన్నతధికారులు కూడా అత్యంత విలాస జీవితం గడిపేవారు. చక్రవర్తి, రాజకుటుంబీకుల తరువాత...... చక్రవర్తి అమోదంతో ఏర్పడిన బలమైన ఉన్నత పాలక వర్గం అధికారం చెలాయించేది. ఈ పాలక వర్గంలో బాబర్, హుమాయిన్‌ల కాలంలో మధ్య ఆసియాకు చెంధిజీన తురానియన్లు, పర్షియాకు చెందిన ఇరానియన్లు, ఆఫ్ఘన్లు, భారతీయ ముస్లింలు ఉండేవారు. అనంతరం మొగలుల అధికారం దక్కను భాగానికి విస్తరించిన పిమ్మట ఆ పాలకవర్గంలోకి మరాఠాలు. హైదరబాదీలు, బీజాపూరీలు కూడా చేరారు. మొగలుల కాలం నాటి సమజాంలో జమీందార్ల పాత్ర కూడా గణనీయమైనది. వీరిని దేశ్‌ముఖ్‌లు, నాయక్‌లు అని వివిధ పేర్లతో వ్యవహరించేవారు. మొగలుల కాలంలో వ్యాపారులు, వైద్యులు, ఉన్నతస్థాయి వృత్తి పనివారు. ముల్లాలు మొదలైన వారిని మధ్యతరగతిగా భావించవత్తు. నాటి సమాజంలో వర్గం వారికి కూడా సముచిత గౌరవం లభించేది. సమాజంలో అట్టడుగు వర్గం వారి స్థితిగతులు మాత్రం దయనీయంగానే ఉండేది. వారికి కనీస సౌకర్యాలు కూడా లభించేవి కావు. దాంతోపాటు తరబుగ సంభవించే కరువుకాటకాలు వారిని మరింత దుర్భర పరిస్థితుల్లోకి నెట్టేసేవి. మొగలుల కాలంలో గ్రామాల్లో పటిష్టమైన సామాజిక వ్యవస్థ కనిపిస్తుంది. గ్రామ భూస్వామి,

లేదా జమీందారు ఆ వ్యవస్థలో ఉన్నతస్థానం అనుభవించేవాడు. నాడు కుల వ్యవస్థకు అత్యంత ప్రాధాన్యత ఉండేది. కులాలకు అనేక ఉపకులాలు ఏర్పడ్డాయి. ప్రతీ కులానికి ప్రత్యేక ఆచార, వ్యవహారాలు వాడుకలోకి వచ్చాయి. కోడిపందాలు, ఎడ్లపందాలు గ్రామాల్లో అత్యంత ప్రజాదరణ పొందన క్రీడలు. అన్ని పండుగలను ప్రజలు భక్తి, శ్రద్ధలతో జరుపుకునేవారు. కేవలం ఉన్నత కుటుంబీకులకే విద్య అందుబాటులో ఉండేది. విద్యావ్యాప్తి కొరకు ప్రత్యేక ప్రభుత్వ శాఖ లేదు. ముస్లిం విద్యకోసం మదర్సాలు, మక్తాజేలు, హిందూవిద్యకసం విద్యాపీఠాలు, పాఠశాలలు ఉండేవి. మొగలుల కాలం నాటి సమజంలో స్త్రీ పరిస్థితి దయనీయంగానే ఉండేది. సతీసహగమనం, బాల్యవివాహాలు, బహుభార్యత్వం మొదలైన దురాచాలకు స్త్రీలు బలయ్యేవారు.

**6. ఢిల్లీ సూల్తానులు, మొగలుల కాలం నాటి భూమి శిస్తు విధానలను వివరింపుము?**

జ. వ్యవసాయధారిత ఆర్థిక వ్యవస్థకు భూమిశిస్తు ప్రధాన ఆధాయ వనరుగా ఉండటం సహజం. ఢిల్లీ సుల్తానుల కాలంలోనూ రాజ్య. అధాయంలో భూమి శిస్తుదే సింహభాగం. అయితే అల్లావుద్దీన్ ఖల్జీ కాలం వరకు శిస్తు మదింపు చెయడానికి ఒక శాస్త్రీయ విధానం లేదు. పండిన పంటలో 1య3 లేదా1య4 వంతు పన్నుగా వసూలు చేసేవారు. ఖల్జీ కాలంలో భూమి ఉత్పాదక శక్తి ఆధారంగా శిస్తును నిర్ణయించారు. శిస్తు వసూల అధికారులను, జమీందారులను ఖల్జీ అదుపులో పెట్టేవాడు. మధ్యవర్తుల జోక్యన్ని, వారి ప్రాబల్యాన్ని అదుపుచేశాడు. శిస్తును ధనరూపంలో కాకుండా ధాన్యారూపంలోనే వసూలు చేసేవాడు. అయితే ఖల్జి కాలంలో రైతులు తమ పంటలో 30 శాతం వరుకు పన్నుగా చెల్లించాల్సి వచ్చేది. ఖల్జీ అనంతరం గియాజుద్దీన్ తుగ్లక్ వ్యవసాయ విధానంలో మరికొన్ని మార్పులు తెచ్చాడు. పండిన వాస్తవ పంట ఆధారంగా శిస్తును వసూలు చేయాలని నిర్ణయించాడు. రాజ్యమునంది ఏ ఇక్తాలోనూ భూమి శిస్తూ 1య4 లేదా 1య10 వంతుకు మించి ఉండరాదని శాసించాడు. కాగా మహమ్మద్ తుగ్లక్ రాజ్యమంతా ఒకే భూమిశిస్తు విధానం ఉండాలని భావించాడు.

రెవెన్యూ వ్యవహారాలపై దృష్టిసారించిన తొలి మొగల్ చక్రవర్తి అక్బర్. తన దర్బార్‌లోని రెవెన్యూ మంత్రి లోడర్‌మల్ సహాకారంతో విజయవంతమైన భూమిశిస్తు విధానాన్ని అక్బర్ రూపొందించాడు. ఈ విధానం బందోబస్త్ అనే పేరుతో ప్రసిద్ధి గావించింది. ఈ విధానంలో భూమిని కచ్చితంగా కొలిచి, దాని భూసారాన్ని బట్టి తరగతి నిర్ణియింతి, ఆ భూమికి శిస్తును నిర్ణయిస్తారు. ఇది రైత్వారీ విధానంగా పేరుపొందింది కరవుకాలంలో భూమిశిస్తును తగ్గించేవారు. అలాంటి సమయాల్లో రైతులకు విత్తనాలు, పశువులకు కొనుక్కోవడానికి తక్కువ రుణాలు ఇచ్చేవారు. భూమి శిస్తు వసూలుకు అక్బర్ కరోరి అనే అధికారిని నియమించాడు. పంటలో 1య3 వంతును ధనరూపంలో వసూలుచేసేవారు. 10 సంవత్సరాల కాలానికి పండిన పంటను సగటుగా తీసుకొని శిస్తు నిర్ణయం జరిపేవారు. దీనినే దస్‌సాల విధానం అనేవారు. అక్బర్ తదనంతర మొగల్ రాజులు కూడా దాదాపు ఈ శిస్తు విధానాన్నే కొనసాగించారు.

**(బి) లఘువ్యాస సమాధాన ప్రశ్నలు (4 మార్కులు)**

**1. ఢిల్లీ సుల్తానుల కాలంలో వ్యవసాయ భూమిని ఎన్ని రకాలుగా వర్గీకరించారు?**

జ. ఢిల్లీ సుల్తానుల కాలంలో వ్యవసాయ భూమిని 4 రకాలుగా వర్గీకరించారు. అవి

1) ఖాల్సా భూమి లేదా సుల్తాన్ భూమి – ఇది సుల్తాన్ రెవెన్యూ పరిపాలన ఆధీనంలో ఉండేది. దీనిని కొన్ని షిక్‌లుగా విభజించి, ఆ ప్రాంతాల్లో శిస్తు వసూళ్ళకు అమిల్ అనే అధికారులను నియమించారు. వీరికే పన్నుల వసూళ్ళలో గ్రామాల్లో చౌదరీలు, ముకద్దములు, పట్వారీలు సహకరించేవారు.

2) ఇక్తా భూమి – సైనికాధిపతులకు ఇచ్చిన భూములు, వీటి అధిపతులను ఇక్తాదార్‌లు, ముక్తీలు, వాలీలు అనేవారు. వీరి ఆధీనంలోని సైనికుల పోషణ నిమిత్తం వీరికి భూములు కేటాయించారు.

3) భూస్వాముల అధీనంలోని భూమి – ఈ భూములకు సంబంధింతి భూస్వాములు ప్రతీ సంవత్సరం సుల్తాన్‌కు శిస్తు చెల్లించేవారు.

4) వక్ఫ్ లేదా ఇనాం భూములు – మహమ్మదీయ మథాధికారులకు మసీదులకు ఇచ్చిన భూమి ఈ భూములకు పన్ను మినహాయింపు ఉండేది.

**2. ఢిల్లీ సుల్తానుల జీవన విధానాన్ని వివరించండి?**

జ. ఢిల్లీ సుల్తానులు అత్యంత విలాస జీవనం గడిపేవారు. రాజ్యానికి వారే సర్వాధికారి. సర్వోన్నత న్యాయాధికారి, సుల్తాన్‌లు ఖరీదైన దుస్తులు ధరించి,మధ్యపానం సేవిస్తూ కాలం గడిపేవారు. దాదాపు ప్రతీ సుల్తాన్ తన వైభావాన్ని ప్రదర్శించేందుకు ప్రయత్నించేవారు. రాజు అంతపుర స్త్రీలు కుడా విలాస జీవనం గడిపేవారు. సుల్తాన్‌కు, ఇతర కుటుంబ సభ్యలకు సేవలు చేసేందుకు వందలాదిగా బానిసలు ఉండేవారు. తమ వైభోగానికి తగినట్లుగా సూల్తానులు స్వంత భవనాలను నిర్మంచుకునేవారు.

**3. ఢిల్లీ సుల్తానుల కాలం నాటి రైతుల పరిస్థితిని వివరించండి.**

జ. ఢిల్లీ సుల్తానుల కాలం నాటి రాజ్య జనాభాలో అధిక శాతం రైతాంగమే వారి కృషి ఫలితమైన వ్యయసాయ పంటల్లో అధిక శాతం భూమిశిస్తుగా ప్రభుత్వానికి చెల్లించాల్సి వచ్చేది. రాజ్య ప్రధాన ఆదాయవనరు కూడా భూమి శిస్తే. అయిన రైతాంగజీవన స్థితిగతులు దుర్భరంగా ఉండేవి. వారికి కనీస సౌకర్యాలు కూడా ఉండేవి కావు. భూమిశిస్తే కాకుండా ముకద్దం మొదలకు అధికారులకు కూడా పంటలో వాటాలు ఇవ్వాల్సి వచ్చేది. రైతులపై భూమి శిస్తుతో పాటు ఇంటిపన్ను, నీటి వనరులపై పన్ను అమ్మకపు పన్ను మొదలైనవి పెనుభారం మోపేవి. ముఖ్యంగా సామాన్యరైతాంగం ఈ పన్నులు అధికారుల ధాటికి తట్టుకోలేకపోయేది. ఢిల్లీ సుల్తాన్‌లలో సమర్థుడైన అల్లావుద్దీన్ ఖల్జీ మాత్రమే అధికారులు రైతులను దోచుకోకుండా నియంత్రించాడు.

**4. మొగలుల కాలం నాటి వ్యవసాయ భూమి వర్గీకరణను వివరింపుము?**

జ. మొగలుల కాలం నాటి సాగుభూమిని 4 రకాలుగా వర్గీకరించారు. అవి

1) పోలజ్– ప్రతి సంవత్సరం పంటపండు భూమి

2) పరౌటి – ఒకటి లేదా రెండు సంవత్సరాలు సాగు చేయబడని భూమి ఈ రెండు రకాల భూములకు 1య3 వంతు పంటను శిస్తుగా వసూలు చేసేవారు.

3) భాఛర్ – మూడు లేదా నాలుగు సంవత్సరాలు సాగు చేయబడిన భూమి

4) బంజర్ – 5 సంవత్సరాలకు మించి సాగుబడి కాని భూమి ఈ రెండు రకాల భవనములకు సాగుబడి జరిగి పూర్తి అయిన పిమ్మట పన్ను వసూలు చేసేవారు.

**5. మొగలుల కాలం నాటి జమీందారీ వ్యవస్థ గురించి తెలపండి?**

జ. మొగల్ సామాజిక వ్యవస్థలో ఉన్నత అధికార గణం తరువాత స్థానం జమీందారులదే. వీరిని దేశ్‌ముఖ్‌లు, నాయకులు అనికూడా వ్యవహరించేవారు. వీరు నిరుపయోగంగా ఉన్న భూములను సాగులోనికి తెచ్చి వాటికి యజమానులయ్యేవారు. గ్రామాల్లో భూమి శిస్తూ వసుళ్ళలో వీరిదే ప్రధానపాత్ర. కానీ జమీందారీ వ్యవస్థలో భూమి అంతటికీ జమీందార్‌యజమాని కాదు. భూమిశుస్తు సక్రమంగా చెల్లిస్తున్న రైతులను ఇతడు తొలగించలేడు. తమ, తమ ప్రాంతాల్లో ఈ జమీందారులు సర్వాధికారం అనుచరించేవారు. అయితే చక్రవర్తికి విధేయులుగా ఉండేవారు. పలువురు జమీందారులు కోటలు కూడా నిర్మించుకున్నారు.

**6. మొగలుల పాలనలో మధ్యతరగతి వర్గం స్థితిగతులను వివరించండి?**

జ. వ్యాపారులు, వృత్తిపనివారు, వైద్యులు, ముల్లాలు, పండితులు, న్యాయవాదులు మొదలైనవారిని మొగల్ సామాజిక వ్యవస్థలో మధ్యతరగతి వర్గంగా అభివర్ణించవచ్చు. ముఖ్యంగా వ్యాపారులు ఈ వర్గంలో ప్రధానపాత్ర పోషించారు. నాటి యాత్రికుల రచనల ప్రకారం మొగలుల కాలంలో వ్యాపార, ఆర్థిక వ్యవస్థలు అత్యంత పరిపుష్టి స్థితిలో ఉన్నాయి. వ్యాపార సరళిని అనుసరించి వ్యాపార వర్గాలను షరాఫ్, గోవస్థ, దలాల్ లుగా విభజించారు. బంజార్ లన్ వర్గం వస్తువులను వివిధ ప్రాంతాలకు రవాణాచేసేవారు. మధ్యతరగతి వర్గంలో చేతివృత్తి కళాకారులు కూడా ప్రముఖులే.

**7. మొగలుల కాలంలో హిందూ, ముస్లిం సఖ్యతను వివరింపుము?**

జ. మొగలుల కాలంలో ప్రధానంగా చెప్పుకోదగినది హిందూ, ముస్లిం సఖ్యత అక్బర్ చక్రవర్తి అనుసరించిన పరమత సహనం విధానం, భక్తి ఉద్యమకారుల బోధనలు, సూఫీ బోధకుల కృషి ఫలితంగా ఇరు మతాలు దగ్గరయ్యాయి. ముస్లిం పండుగల వేడుకల్లో హిందువులు పాల్గొనేవారు. హిందు పండుగలైన దసరా, దీపావళి, దుర్గపుజా ఉత్సవాల్లో చక్రవర్తి సహ ఉన్నతాధికారులు పాల్గొనేవారు. హిందు–ముస్లిం సఖ్యలో ఫలితంగా సమాజంలో శాంతి భద్రతలు వెల్లివిరిసి అభివృద్ధి సాధ్యమయింది.

**8. ఢిల్లీ సుల్తానుల వ్యాపారాభివృద్ధికి తోడ్పడిన రేవు పట్టణాలు రహదారి మార్గాలేవి?**

జ. ఢిల్లీ సుల్తానుల కాలంలో సింధునందలి దేబాల్, గుజరాత్‌లోని బ్రోచ్, కాంబే, మహారాష్ట్రలోని థాంబే, విజయనగం రాజ్యంలోని మంగళూరు, బహమనీ రాజ్యంలోని చౌల్, ధబోల్, మలబార్ తీరంలోని కాలికట్,. క్విలన్, కేప్‌కొమరిన్...... తదితర రేవు పట్టణాలు వర్తక, వాణిజ్య అభివృద్ధికి విశేషంగా తోడ్పడ్డాయి. వాటితో పాటు ఇండియా–కొరాజాన్ రహదారి, కాబూల్–కాందహర్ మార్గాలు కూడా వ్యాపారాభివృద్ధికి తోడ్పడ్డాయి. బెంగాల్‌లో తీవ్ర వరదలను సైతం నిరోధించి, నిలువగల రహదారులను ఘియాజుద్దీన్ తుగ్లక్ నిర్మించాడు.

**9. మొగలుల కాలంలో వ్యాపారాభివృద్ధికి కారణాలేంటి?**

జ. మొగలుల కాలంలో వ్యాపారాభివృద్ధికి పలు కారణాలు ఉన్నాయి. అవి

1) రాజ్యంలో నెలకొన్న రాజకీయ సుస్థిరత

2) మొగలులు ప్రత్యేక దృష్టి సారించిన శాంతి, భద్రతల పరిరక్షణ

3) రహదారులు, వాటి వెంబడి సరాయిల నిర్మాణం ముఖ్యంగా ఆగ్రా–పాట్న రహదారి, బెంగాల్–బీహార్‌లను కలిపే రహదారి, మధ్యఆసియా, ఆగ్రాలను కలుపుతూ కాందహార్, ఢిల్లీల మీదుగా నిర్మించిన రహదారులు.

4) తీరప్రాంతల ద్వారా జరిగిన సముద్రాంతర వ్యాపారం

5) స్థానిక మార్కెట్‌ల అభివృద్ధి

6) నగర జీవనంపై ప్రజలకు మోజు పెరగడం

7) రాజ్యంలో వాణిజ్య పంటల విస్తృతి

**10. మొగలుల కాలంలో వ్యాపారంలో ఐరోపా కంపెనీల పాత్రను వివరింపుము?**

జ. మొగలుల కాలంలోనే ఐరోపా కంపెనీలు భారతీయ మార్కెట్లోకి ప్రవేశించాయి. ముఖ్యంగా భారత వస్త్ర వ్యాపారాన్ని, సుగంధ ద్రవ్యముల వ్యాపారాన్ని లక్ష్యంగా చేసుకున్న ఐరాపో కంపెనీలు అనంతర కాలంలో భారతపై తమ పట్టుబిగించాయి. మొదట్లో పోర్చుగీసువారు, అనంతరం డచ్, ఇంగ్లీషు కంపెనీలు భారత మార్కెట్లు వేళ్లునుకున్నాయి. క్రి.శ.1606 నాటికి డచ్‌వారు మచిలీపట్టణంలో వర్తక స్థావారాన్ని ఏర్పాటు చేసుకున్నారు. దాంతో పాటు జావ, సుమర్తల్లో కూడా స్థావరాలు ఏర్పాటు చేసుకున్నారు. అనంతరం వీరికి పశ్చిమాన ఉన్న కాలికాట్ ప్రధాన కేంద్రమయింది. అయితే త్వరిత కాలంలోనే బ్రిటిష్ వర్తక కంపెనీ భారత వ్యాపార కార్యకలాపాల్లో ప్రధాన భాగమయ్యేను. క్రి.శ. 1612లో వీరు సూరత్‌లో తమ ఫ్యాక్టరీని నెలకొల్పారు. ఆంగ్లేయులకు క్రి.శ. 1618లో మొగల చక్రవర్తి ఫర్మానా ను జీరీచేసి వ్యాపార హక్కును మంజూరుచేసేను. అనంతరం కాలంలో ఆంగ్లేయులు వర్తక, వాణిజ్యాలపై గుత్తధిపత్యంతో పాటు రాజ్యాధికారాన్ని కూడా హస్తగతం చేసుకున్నారు.

## రెండు వ్యాక్యాల సమాధాన ప్రశ్నలు

**1. హుండీలు అనగా నేమి?**

జ. పెద్ద మొత్తంలో ధనాన్ని తీసుకుని వెళ్ళడానికి బదులుగా నిర్ణీత కాలానికి చెల్లుబడి అయ్యే విధంగా జారీచేసిన పత్రాలను హుండీలు అంటారు.

**2. మొగలుల కాలంలో ముఖ్యమైన పండుగలు ఏవి?**

జ. మొగలుల కాలంలో మోహమ్మదీయులకు నౌరోజ్, ఈద్‌లు ముఖ్యమైన పండుగలు కాగా, దీపావళి, హోళి, దసరా, బసంత్ దుర్గాపూజ మొదలైనవి హిందువుల ప్రధాన పర్వధినాలు.

**3. మొగలుల కాలంనాటి ప్రముఖ విద్యాకేంద్రాలు ఏవి?**

జ. మొగలుల కాలంలో బెనారస్, నాడియా (బెంగాల్), మిథిల, ప్రయాగ, అయోధ్య, శ్రీనగర్, ఆరిహట్, తట్టాస్,

ముల్తాన్, కామరూప, సర్‌హిందు మొదలైనవి ప్రధాన విద్యాకేంద్రాలుగా వర్ధిల్లాయి.

**4. మొగలుల కాలంలో తమ ప్రజ్ఞను ప్రదర్శించిన మహిళలు ఎవరు?**

జ. మొగలుల కాలంలో పలువులు మహిళలు తమ ప్రజ్ఞను ప్రదర్శించారు. వారిలో హుమాయిన, నామను రచించిన గుల్‌బదన్ బేగం, రాణి కర్ణావతి, రాణి దుర్గావతి, రాణి రూపమతి, చాంద్‌బీబీ, నూర్జహన్, ముంతాజ్‌బేగం, జహనారా, రోషనారా, జిజియాబాయి (శివాజీ మాతృమూర్తి), తారాబాయి (రాజారాం సతీమణి) ....తదితరులు ముఖ్యలు.

**5. ఢిల్లీ సుల్తానుల కాలంలో ప్రధాన ఎగుమతి, దిగుమతులను వివరింపుము?**

జ. ఢిల్లీ సుల్తానుల కాలంలో ప్రధానంగా ఆభరణాలు, ముత్యాలు, దంతాలు, గంధము, లవంగాలు, మిరియాలు, కొబ్బరి, కర్పూరం, పత్తి, పట్టు, జనుము, మొదలైన వాటిని ఎగుమతి చేసేవారు. అలాగే టర్కీ, అరెబియాల నుంచి గుర్రాలు, బంగరం, వెండి, ముఖ్‌మల్ వస్త్రాలు, చైనా నుంచి పట్టు దిగుమతి చేసుకునేవారు.

**6. మొగలుల కాలం నాటి ఎగుమతులు, దిగుమతులను వివరించండి?**

జ. మొగలుల కాలంలో ప్రధానంగా వస్త్రాలు, కాగితం, నీలిమందు, నల్లమందు, ఔషధాలను ఎగుమతి చేసేవారు. అలాగే వెండి, ముడిపట్టు, లోహాలు, విలువైన రాళ్ళు, సుగంధ ద్రవ్యాలు, మధ్యం, చైనా నుంచి గాజు, ఆఫ్రికా నుంచి బానిసలను దిగుమతి చేసేకునేవారు.

**7. మొగలుల కాలం నాటి సంపన్న నగరాలు ఏవి?**

జ. మొగలుల కాలంలో ఆగ్రా, ఫతేపూర్ సికి, లాహోర్ వంటివి సంపన్న నగరాలుగా పేరుగాంచాయి. రాల్ఫ్‌ఫబ్ అనే ఆంగ్లేయ యాత్రికుడు ఆగ్రా, ఫతేపూర్ సిక్రీలు లండన్ నగరం కన్నా పెద్దవని, జన సమృద్ధి కలవని వర్ణించాడు. అలాగే పారిస్ కన్నా ఢిల్లీ నగరం పెద్దదని బెర్నియర్ అనే విదేశీ యాత్రికుడు పేర్కొన్నాడు.

## ఏకవాక్య సమాధాన ప్రశ్నలు

**1. ప్రసిద్ధ కవి అమిర్ ఖుస్రూను పోషించిన యువరాజు ఎవరు?**

జ. బాల్బన్ కుమారుడైన మొహమ్మద్

**2. క్రి.శ. 1470లో బహుమనీ రాజ్యాన్ని సందర్శించిన రష్యా వ్యాపారి ఎవరు?**

జ. నికిటీన్

**3. ఢిల్లీ సుల్తానుల్లో సమర్థుడైన రాజు**

జ. అల్లావుద్దీన్ ఖల్జీ

**4. తుగ్లక్ కాలంనాడు పజీర్ ఆదాయం ఏ రాజ్యపాలకుడు ఆదాయం కన్నా ఎక్కువ?**

జ. ఇరాక్

**5. ఫిరోజ్‌షా తుగ్లక్ వద్ద ఎంతమంది బానిసలు ఉండేవారు?**

జ. 1,80,000 మంది బానిసలు

**6. బానిసగా జీవనం సాగించి, అనంతరం రాజైన తొలి ఢిల్లీ సుల్తాన్ ఎవరు?**

జ. కుతుబుద్దీన్ ఐబక్

**7. ఐని-అక్బర్ ను రచించినది ఎవరు?**

జ. అబుల్‌ఫజల్

**8. మొగలుల కాలంలో అత్యంత ధనవంతుడైన వ్యాపారిగా పేరుగాంచినది ఎవరు?**

జ. సూరత్ నగరానికి చెందిన విర్జివోరా

**9. దివాన్-ఇ-కోహి అనగా ఏమిటి?**

జ. మొహమ్మద్ తుగ్లక్ నూతనంగా ఏర్పాటు చేసిన వ్యవసాయ శాఖ

**10. రైతులకు ప్రభుత్వానికి నేరుగా సంబంధాలు నెలకొల్పిన రాజు?**

జ. అల్లావుద్దీన్ ఖిల్జీ

# 48 సూఫీ, భక్తి ఉద్యమాలు

మధ్యయుగ భారతదేశంలో రెండు పెద్ద మత ఉద్యమాలు ఉద్భవించాయి. అందులో మొదటిది సూఫీ ఉద్యమైతే, రెండవది భక్తి ఉద్యమం. హిందూ, ముస్లింలలో ఈ రెండు మత ఉద్యమాలు కొత్త భావాలను పెంపొందించాయి. ఇస్లాంలో సూఫీలు ఉదారవాదానికి తెరదీశారు. వారు సార్వజనీన ప్రేమతో కూడిన సమసమాజాన్ని కాంక్షించారు. ఇక పరోక్ష సాధనకు పవిత్రమైన భక్తిని సాధనంగా చేసుకొని హిందుమతాన్ని పరివర్తింప చేయవచ్చని భక్తి ఉద్యమకారులు భావించారు. వారి దృష్టిలో కులానికి ఎలాంటి ప్రాధాన్యత లేదు. మానవులంతా సమానమేనని వారు నమ్మారు. హిందూ, ముస్లిం ఐక్యతకు ఈ సూఫీ, భక్తి ఉద్యమ సంస్కర్తలు కృషి చేశారు. వీరు తమ బోధనలను వివరించడానికి స్థానిక భాషలను ఉపయోగించడం వల్ల వీటిని ప్రజలు తేలికగా అర్థం చేసుకోగలిగారు.

# 49 మాడ్యూల్ - 6
# మొగల్ చక్రవర్తుల మతవిధానం

భారతదేశంలో మొఘల్ సామ్రాజ్యాన్ని క్రీ.శ.1526లో బాబర్ స్థాపించాడు. భౌగోళికంగా, పరిపాలనాపరంగా విశాల భారతావనిగా మొఘల్ చక్రవర్తి ఔరంగజేబ్ కాలంలో మొఘల్ సామ్రాజ్యం రూపుదిద్దుకుంది. ఈ భాగంలో మొఘల్ సామ్రాజ్యం ప్రారంభం నుండి ఔరంగజేబు కాలంవరకు వారి మతవిధానం గురించి తెల్సుకుంటాం.

మొఘల్ చక్రవర్తులు రాజకీయ అవసరాలకు తగ్గ మతవిధానాలను అవలంభించారు. జాతీయ సమైక్యతను పెంపొందించే విధంగా రాజ్య వ్యవహారాలలో, మతవిధానాలలో మార్పులు తీసుకొచ్చిన మొదటి మొఘల్ చక్రవర్తి అక్బర్. ఈ కాలంలో రాజ్యంలో లౌకిక భావాలు ఉదార విధానాలు పరిఢమిల్లాయి. సమైక్య హిందుస్థాన్ ప్రతీకగా మొఘల్ చక్రవర్తి ఉండేవారు. అక్బర్ ఉదార మతవిధానాలు జహంగీర్, షాజహాన్‌ల వరకు కొనసాగాయి. ముస్లీమేతరులు కూడా సైన్యంలో, పరిపాలనలో అత్యున్నత పదవులు నిర్వహించారు. అయితే ఈ లౌకిక రాజ్య భావనకు ఔరంగజేబు కాలంలో పెనుసవాలు ఎదురైంది. ఈ పాఠంలో మొఘలుల మతవిధానానికి కారణమైన రాజకీయ, ఆర్థిక కారణాల గురించి చదువుకుందాం.

**వ్యాసరూప సమాధాన ప్రశ్నలు (8 మార్కులు)**

**1. బాబరు నుంచి ఔరంగజేబు వరకు మొగల్ పాలికుల మతవిధానంలో చోటుచేసుకున్న మార్పులను స్థూలంగా వివరించండి.**

జ. మొగల్ సామ్రాజ్య స్థాపకుడైన బాబరు నుంచి ఔరంగజేబు వరకు కూడా మొగలు పాలకుల మత విధానం సమకాలీన రాజకీయ పరిస్థితులను అనుగుణంగా మారుతూ వచ్చింది. మత భాందసత్వం లేని ఉదారవాద మతవిశ్వాసిగా బాబర్‌ను పేర్కొనవచ్చు. హుమాయన్ కూడా దాదాపు బాబర్ విధానలను అనుసరించాడు. అయితే ఆక్బర్ జన్మించేనాటికి (1542) సమాజంలో పరమత సహనంతో కూడుకున్న వాతవరణం నెలకొంది. దాంతోపాటు ఆక్బర్ తల్లి గురువుల ఉదార భావాల అక్బర్‌పై ప్రభావం చూపాయి. అలాగే సూఫీ బోధనలు, భక్తి ఉద్యమకారుల ప్రేమభావనలు తధనంతర కాలంలో అక్బర్ ఉదారవాత మత విధాన రూపకల్పనకు దోహదపడ్డాయి. అంతే కాకుండా సామ్రాజ్య విస్తరణ కారణంగా అన్ని మథాల మద్దతు లేకుండా రాజ్యసుస్థింత సాధ్యంకాదని అక్బర్ గ్రహించాడు. ముస్లింలకు, ముస్లిమ్‌తరులకు తన రాజ్యంలో సమానస్థాయి కల్పించాడు. ముస్లిమ్‌తర మతాల పండితులను గౌరవించాడు. వారి ఉత్సవాల్లో పాల్గొనాడు. ముస్లిమ్‌తరులు తమ ప్రాంతాల్లో దేవాలయాలు నిర్మించుకోవడానికి అనుమతించాడు. అన్ని మతాల సారుతో భగవంతుడొక్కడే అనే అర్థం స్పురించే తాహిద్ ఇ-ఇలాహి అనే నూతన ఆధ్యాత్మక మార్గాన్ని అవిష్కరించాడు. తన విధానాలతో అన్యమతాల సహకారం పొందినప్పటికీ, ముస్లిం చాంధసవాదుల అసంతృప్తిని, ఆగ్రహాన్ని అక్బర్ చవిచూడాల్సి వచ్చింది. అక్బరును

శాసించే స్థాయిలకి వారు చేరలేకపోయారు. దాదాపు అక్బర్ మతవిధానలన్ జహంగీర్ అనుసరించాడు. కాని షాజహాన్ మాత్రం ఛాందసవాద సనాతన ముస్లిం. అయితే కొంతకాలం తర్వాత కుమారుడైన దారాషికో ఉదారభావల ప్రభావంతో కొద్దిగా మారిన షాజహాన్, ఉధారవాద విధానాలను అవలంభించాడు. షాజహాన్ తర్వాత సింహసనాన్ని అధిరోహించిన ఔరంగజేబుకాలం నాటికి సామ్రాజ్యంలో పలుకీలక మార్పులు చోటుచేసుకున్నాయి. సామ్రాజ్యం సువిశాలమైంది. జాట్, ఖటక్స్, అఫ్రిద్, సత్నామీల తిరుగుబాట్లు జరిగాయి. పలుచోట్ల స్థానిక సామంతులు బలోపేతమయ్యారు. వారసత్వపోరు కాలంగా స్వపక్షంలోను వ్యతిరేకత ఉంది. ఈ పరిస్థితుల్లో ముస్లిం మద్దతు తప్పనిసరైన కారణంగా ఔరంగజేబు మతవిధానంలోమొదట ముస్లిం పక్షపాతం, అనంతరం కాలంలో ముస్లిం ఛాందసవాదం కల్పిస్తాయి. ఆర్థికంగా,రాజకీయంగా బలపేతం కావడంకోసం ఔరంగజేబు తరచుగా మతాన్ని ఉపయోగించుకున్నాడు. ప్రజలు ఆలోచనలను ప్రభావితం చేయగల మతపెద్దలు తనవైపు ఉండాలను కోరుకున్నాడు. జిజియాపన్ను మొదలైన పలు వివక్షాపూరిత నిర్ణయాలు తీసుకున్నాడు. దాంతో హిందువులు సహా ముస్లిమతరులు ఔరంగజేబుకు దూరమయ్యారు.

**2. అక్బర్‌లో ఉదారవాదం, పరమత సహనం పెంపొందడానికి దారితీసిన పరిస్థితులేమిటి? అక్బర్ చేపట్టిన ఉదారవాద చర్యలేమిటి?**

జ. రాణాకోట అయిన అమీర్‌కోటలో అక్బర్ 1542లో జన్మించాడు. బాల్యంలో అక్బర్ పెరిగిన వాతావరణం అతనికి పరమత సహనం అవలడేలా చేసింది. అక్బర్ తల్లి హమీదాబాను బేగం ఒక పర్షియన్ విద్యాంసుని కూతురు. అమే ఉదారభావాలు కల్గిన స్త్రీ. బాల్యంలో గురువు అబ్దుల్ లతీఫి అక్బర్‌కు సాలహెకుల్ (విశ్వశాంతి) అనే గొప్ప సిద్ధాంతాన్ని ఉపదేశించాడు. అక్బర్ సంరక్షకుడు బైరాంఖాన్ కూడా ఉదారభావాలు కల్గిన షిమా ముస్లిం. వీరందరి ఉపదేశాలతో అక్బర్‌లో చిన్నప్పుడే పరమత సహనం, ఉదారవాత బీజాలు పడ్డాయి. అంతేకాకుండా సూఫీ సాధువు నిజాముద్దీన్ ఔలియా, భక్తి ఉద్యమాకారులైన కబీర్, గురునానక్, చైతన్యుడు ఆ కాలంలో సమాజంలో ప్రేమభావాల వ్యాప్తికొరకు కృషిచేశారు. వారి ప్రభావంతో అక్బర్ జన్నించేనాటికి నాటి సమాజంలో చేపట్టిన తరువాత నాటి రాజకీయ పరిస్థితుల కూడా అక్బర్ పరమత సహాన, ఉదారవాద మత విధానం అవలంభించేందుకు దోహదపడ్డాయి. రాజ్యాన్ని బలోపేతంచేసి, సుస్థిర పాలన అందించాడనికి కేవలం ముస్లింల మద్దతు సిరిపోదని, అన్ని మర్గాలు, మతాల అభిమానం పొందడం అవసరమని అక్బర్ గ్రహించాడు. సామ్రాజ్యంలో శాంతి, సౌభ్రాతత్వాలను నెలకొల్పడమే అక్బర్ మతవిధాన లక్ష్యంగా చెప్పటవచ్చు. అక్బర్ చేపట్టిన ఉదారవాద చర్యలు–

1. జిజియా పన్నును, తీర్ధయాత్రల పన్నును రద్దుచేశాడు.
2. యుద్దఖైఖీలను బలవంతంగా ఇస్లాంలోకి మార్చడాన్ని వ్యతిరేకించాడు.
3. ముస్లిమ్‌తరులు తమ ప్రాంతాల్లో దేవాలయాలు నిర్మించుకోవడానికి అనుమతించాడు.
4. ముస్లిమ్‌తరులు తమ పండుగలను ఘనంగా జరుపుకోవడానికి అనుమతించాడు. అంతేకాకుండా ఆయా ఉత్సవాల్లో తాను స్వయంగా పాల్గొనేవాడు.
5. రాజపుత్రలతో స్నేహ సంబంధాలను పటిష్టపర్చుకున్నాడు. వారితో వైవాహిక సంబంధాలు ఏర్పరుచుకున్నాడు.

6. ముస్లింలకు, ముస్మిమేతరులకు తన రాజ్యంలో సమానస్థాయి కల్పించాడు.

7. ముస్లిమేతరులకూ తన ఆస్థానంలో ఉన్నత పదవులిచ్చాడు.

**3. తాహిద్–ఇ–ఇలాహి గురించి వివరించండి?**

జ. మొదటి నుంచి అక్బర్‌కు మతం, తాత్వికతలపై ఆసక్తి ఎక్కువ. ప్రారంభంలో కొద్దిగా ఛాందసవాద భావాలున్నప్పటికీకాలక్రమేణా వాటి నుంచి దూరంగా జరిగారు. రాజు పవిత్రంగా ఉండాలను, ఆధ్యాత్మక జ్ఞానాన్ని కలిగిఉండాలను అక్బర్ భావించేవాడు. వివిధ మతాల సారాన్ని అర్థం చేసుకోవాలనే ఉద్దేశంతోక్రీ.శ. 1575లో ఆగ్రా సమీపంలోని నూతన రాజధాని ఫతేపూర్ సిక్రీలో "ఇదాదత ఖానా" ప్రార్థనామందిరంను నిర్మించారు. ఇందులో ప్రతీ గురువారం వివిధ మత విషయాలపై చర్చలు జరిగేవి. మొదట్లో కేవలం ముస్లిం మతపెద్దలు మాత్రమే ఈ చర్చల్లో పాల్గొనేవారు. కానీ అనంతర కాలంలో ఇతర మతాలైన హిందూ, జైన, పార్శీ, క్రిస్టియన్ పండితులను కూడా అక్బర్ చర్చలకు ఆహ్వానించాడు. చర్చల సందర్భంగా అన్ని మతాల భావాల్లోనూ నిజముందని అక్బర్ గ్రహించాడు. వివిధ మతల్లోని మంచి విషయాలను, సారాన్ని క్రోడీకరించి ఒక నూతన ఆధ్యాత్మిక మార్గాన్ని ఆవిష్కరించాడు. అదే తాహిద్–ఇ–ఇలాహి. భగవంతుడొక్కడే అని దీనర్థం. తాహిద్–ఇ–ఇలాహి లో చేరడానికి అక్బర్ అనుమతి తప్పనిసరి ఇందులో చేరదల్చుకున్నవారు తమ శరస్సును అక్బర్ చక్రవర్తి పాదాల ముందు ఉంచాలి. వారిని అక్బర్ తన పాదాల వద్ద నుంచి తట్టిలేపి "షస్ట్" అని పిలిచి, మతంలో చేర్చుకునేవారు. ప్రార్థనాసమయంలో అల్లాహో అక్బర్ అని ఉచ్చరించేవారు. దేవడు చాలా గొప్పవాడు అని దీనర్థం. అక్బరే దేవుడన్ మరో అర్థం కూడాఉంది. ఈ మతంలో చేరినవారు మంచి ప్రవర్తన కల్గిఉండాలి. మాంసాహారానికి దూరంగా ఉండాలి. ఈ మతసభ్యులు అగ్నిని, సూర్యున్ని పూజిస్తారు. ఎలాంటి కఠిన మతాచారాలు లేకపోయినప్పటికీ అక్బర్ మరణానంతరం ఈ మతం అంతర్థానమైంది.

**4. ఔరంగజేబు మతవిధానాన్ని విశ్లేషించండి?**

జ. సామ్రాజ్యం సువిశాలమైన కారణంగా సుస్థిరత కొరకు తన పూర్వ చక్రవర్తుల మతవిధానంలో పలు కీలక మార్పులకు ఔరంగజేబు శ్రీకారం చుట్టాడు. పరమత సహనం, ఉదారవాత భావాల స్థానంలో మత చాంధస భావాలకు పెద్దపీటవేశాడు. ముస్లిమ్‌తరుల పట్ల వివక్షాపూరిత నిర్ణాయాలు తీసుకున్నాడు. తన సార్వభౌమత్వానికి ముస్లిం పెద్దల మద్దతు అత్సంతావస్యమని భావించి, వారి ఆలోచనలకు అనుగుణంగా మత విధాన నిర్ణయాలు తీసుకున్నాడు. తద్వారా హిందువులు సహా ముస్లిమేతరుల విశ్వాసం కోల్పోయాడు. మొగల్ సామ్రాజ్య పతనానికి ఇదీ ఒక కారణంగా చరిత్రకారులు భావిస్తారు. అక్బర్, జహంగీర్‌ల ఉదార విధానల వల్ల హిందువులు ధనవంతులుగా, పలుకుబడి గలవారిగా తయారయ్యారని, చక్రవర్తిని దిక్కరించే స్థాయికి చేరారని భావించిన ఔరంగజేబు, వారిపై కక్షసాధింపు చర్యలు ప్రారంభించాడు. అంతే కాకుండ తన తండ్రిని జైలులో బంధించి, సోదరులను చంపించి, సింహాసనాన్ని అధిష్టించిన విషయం నుంచి ప్రజలు ముఖ్యంగా ముస్లింల దృష్టి మళ్ళించేదుకు మతపెద్దలు తనవైపు ఉండాలని కోరుకున్నాడు. రాజకీయంగా బలోపేతం కావడం కోసం మతాన్ని తరచుగా వాడుకున్నాడు. సదారన ముస్లింల అభిమానం చూరగొనడం కోసం పలు చర్యలు చేపట్టాడు. మక్కాలోని మతపెద్దలపై బంగారు కాసుల కురిపించాడు. నాణాలను ఎవరైన తొక్కి అపవిత్రం చేస్తారేమోనన్న ఉద్దేశంతో వాటిపై కల్మాను నిలిపివేశాడు. జొరాష్ట్రియన్ల సాంప్రదాయ ఉత్సవం నౌరోజ్‌ను నిషేధించాడు.

అక్బర్ కాలంలో కిందిస్థాయి ఉద్యోగులైన మహసిబ్స్‌ను ఎక్కువ జీతాలతో మన్సబ్‌లుగా పదోన్నతి కల్పించాడు. షరియా ప్రకారం ప్రజలుజీవనం సాగించేలా వీరు చూస్తారు. ఏవరైన అతిక్రమిస్తే ఇస్లాం ద్రోహులుగా పరిగణించేట్లు వీరు చర్యలు తీసుకుంటారు. ఇస్లాంకు వ్యతిరేకమని టీకా సాంప్రదాయాన్ని నిషేధించాడు. శిథిలమైన మసీదులను మరమ్మత్తులు చేయించి, వాటిలో తగిన సంఖ్యలో ఉద్యోగులను నియమించాడు. పంచాంగ, తయారుచేసే జ్యోతుష్యులను నిషేధించాడు. పురాథన దేవాలయాలు కూల్చివేయకూడదు కాని నూతన దేవాలయాలను మాత్రం నిర్మించకూడదని ఫర్మానా జారీచేశాడు. అనంతరం 1669లో దేవాలయాలు, పాఠశాలలను నాశనం చేయమాని ఆదేశాలు జారీ చేశాడు. వాటి ద్వారా తిరుగుబాట్లు ప్రబలుతున్నాయని భావించి ఆ నిర్ణయం తీసుకున్నాడు. ఇవే కాకుండా జిజియపన్నును పునరద్దరించాడు. స్థూలంగా ముస్లింల అభిమానం చురగొనడం కోసం ఔరంగజేబు ముస్లమీతర మతాల పట్ల వివక్షపూరితంగా వ్యవహరించాడు.

**(బి) లఘువ్యాస సమాధాన ప్రశ్నలు (4 మార్కులు)**

**1. అక్బర్ ఉదారవాద మతవిధాన ఫలితాలేమిటి?**

జ. అక్బర్ అవలంభించిన ఉధార వాద మతవిధానం ఆయన దూరదృష్టికి, విశాల దృక్పధానికి నిదర్శనం. అక్బర్ ఉదారవాద విధానాలు సనాతన ముస్లిం ఛాందస వాదులకు ఆగ్రహం తప్పించాయి. కానీ సమాజంలో పరమత సహన వాతావరణం నెలకొని, సామ్రాజ్య విస్తరణకు తోడ్పడ్డాయి. ముస్లిమేతరులు అక్బర్‌కు మౌనస్ఫూర్తిగా మద్దతు తెలిపారు. రాజపుత్రులతో ఏర్పరుకున్న వైవాహిక సంబంధాలు మొగల్ సామ్రాజ్య విస్తరణను సులభతరం చేశాయి. అక్బర్ మత విధాన ఫలితంగా నాట సమాజంలో పరమత సహన వాతావరణం, శాంతి, సౌభ్రతత్వం పరిస్థితులు నెలకొన్నాయి.

**2. మహజిరానామా అంటే ఏమిటి? వివరించండి?**

జ. రాజ్యంలో తన స్థానాన్ని పటిష్ట పర్చుకోవడానికి ఖ్యాజీలు, ముల్లాలతే వ్యవహారాలు నడిపించల్సి ఉంటుందని అక్బర్ గ్రహించాడు. దీన్ని సాధించడానికి మహజర్‌నామా ప్రకటన పొందాడు. ఖురాన్‌ను వ్యాఖ్యానించేటప్పుడు ఏ మత పెద్దల మధ్యనైనా విభేదాలు వచ్చినపుడు రాజ్య సమగ్రత దృష్ట్యా, అత్యధిక ప్రజల ప్రయోజనాల రీత్యా నిర్ణయం తీసుకునే అధికారాన్ని అక్బర్‌కు ఈ ప్రకటన కల్పించింది. దీంతో మతవ్యవహారాలలో అక్బర్ నిర్ణయమే అత్యున్నతమైనదిగా మారింది. ఈ ప్రకటనను అబుల్‌ఫజిత తండ్రి షేక్‌ముబారక్‌షా, ఫైజా రూపొందించారు.

**3. జహంగీరు, షాజహాన్‌ల మత విధానాలను వివరించండి?**

జ. అక్బర్ మత విధానాన్నే జహంగీర్ అనుసరించాడు. ఇతను కూడా రాజపుత్రులతో వివహా సంబంధాలు ఏర్పర్చుకున్నాడు. ముస్సిమేతరుల మత విషయాల్లో జోక్యం చేసుకోలేదు. రోజంత పురాల్లో ఉత్సవాలు, పండుగలు జరుపుకోనడాన్ని కొనసాగించాడు. కాని షాజాహాన్ మాత్రం చాంధసవాద సనాతన ముస్లిం. ఇతను ఇతర మతస్తులతో వివహ సంబంధాలు నెలకొల్పుకోలేదు. కొత్తగా హిందూ దేవాలయాలు నిరి&ంచరాదని శాసించాడు. షాజహాన్ కాలంలో బనారస్ జిల్లాలో 76 దేవాలయాలు నాశనం చేయబడ్డాయి. అయితే జిజియాపన్నును, తీర్థయాత్రల పన్నును షాజహాన్ పునరుద్ధరించలేదు. తన కుమారుడు దారాషికో ఉదారవాద భావాల ప్రభావంతో తరువాతి కాలంలో షాజహాన్ కూడా పరమత సహనం అలవర్చుకున్నాడు. షాజహాన్ కాలంలో కూడా ముస్లిమేతరులు పాలనలో, సైన్యంలో ఉన్నత పదవుల్లో పనిచేశారు.

**4. జిజియాపన్ను పునరుద్దరకణకు కారణాలేమిటి?**

జ. హిందువుల్లో అసంతృప్తిక కారణమైన ప్రధాన నిర్ణయంగా జిజియ పన్ను పునరుద్దరణను చేప్పుకోవచ్చు. అక్బర్ రద్దుచేసిన ఈ పన్నును ఔరంగజేబు పునరుద్దరించాడు. సనాతన,ఛాందస ముస్లింల మద్దతు కోసమే ఔరంగజేబు ఈ నిర్ణయం తీసుకున్నాడని భావిస్తారు. సామ్రాజ్యంలో తిరుగుబాట్లు ప్రజ్వరిల్లుతున్న పరిస్థితుల్లో సామ్రాజ్యాన్ని కాపాడుకోవనడానకి, ముస్లింలలో బలమైన పునాదిని వేసుకోవాడనికి జిజియాపన్నును రాజకీయ, తాత్విక ఆయుధంగా ఔరంగజేబు వినియోగించుకున్నాడు. నిజానికి ఈ పన్ను వల్ల ఆర్ధికంగా వచ్చే లాభం చాలా స్వల్పం. పైగా పిల్లలను, స్త్రీలను దీని నుంచి మినహియించారు. ఈ పన్ను కారణంగా మత మార్పిడులు జరిగిన దాఖలాలు కూడా ఏమీలేవు. ఈ పన్ను ద్వార లభించిన ఆదాయాన్ని దైవభక్తి గల ఉత్తమ ముస్లింలకు, ఉలేమాలకు చెల్లించేవారు. దాంతో వర్గం వారు ఔరంగజేబుకు విధేయులుగా ఉండేవారు.

## (సి) 2 మార్కుల ప్రశ్నలు

**1. ఔరంజేబు వ్యక్తిగల జీవితాన్ని వివరించండి?**

జ. ఔరంజేబు వ్యక్తిగతంగా నిరాడంబరుడు. పోనుఫను పాటించేవాడు. ఇతను కఠోరశ్రమ చేసే చాంధసవాది. దైవభక్తి అధికంగా కల సున్నీ ముస్లిం. ఇతన్ని అందరూ సాధువుగా పిలిచేవారు. అయితే అధికార దాహంతో సొంత సొదరులను చంపించాడు. తండ్రి  షాజహాన్‌ను ఖైదు చేశాడు.

**2. హుమాయున్ ప్రత్కే మత విధానాన్ని రూపొందించుకోలేక పోవడానికి కారణమేమిటి?**

జ. మొగల్ సామ్రాజ్య స్థాపకుడైన బాబర్ అనంతరం రాజ్యధికారం హూమాయున్ చేపట్టాడు. బాబర్ మత విధానాన్ని హుమాయిన్ కొనసాగించాడు. తన రాజ్యాన్ని రాజకీయంగా సుస్థిరపర్చుకోవడంలోనే కాలమంతా గడపడం వలన హుమాయిన్‌కు ప్రత్యేక మత విధానాన్ని రుపొంధించుకునే సమయం లభించలేదు.

## (డి) 1 మార్కు ప్రశ్నలు

**1. అక్బర్‌ను కాఫిర్ అని విమర్శించిన చరిత్రకారుడు ఎవరు?**

జ. అక్బర్ ప్రారంభించిన తాహిద్-ఇ-ఇలాహీ ని విమర్శిస్తూ సమకాలీన చరిత్రకారుడు బుదేని అక్బర్‌ను కాఫిర్ అని విమర్శించాడు.

**2. తాహిద్-ఇ-ఇలాహీని ఎంతమంది అనుసరించారు?**

జ. అక్బర్ కాలంలో 18 మంది ముఖ్యులు సహా దాదాపు 18వేల మంది తాహిద్-ఇ-ఇలాహిని అనుసరించారు.

**3. అమృతసర్ నగరానికి పునాదులు వేసించి ఎవరు?**

జ. గురు రామ్‌దాస్

**4. ఔరంగజేబు కాలంలో నాశనమైన ప్రముఖ దేవాలయాలు ఏవి?**

జ. బలరస్‌లోని విశ్వనాథ దేవాలయం, మధురలోని కేశవరాయ దేవాలయం

**5. సిక్కులు మొగలులకు ఎందుకు దూరమయ్యారు?**

జ. 1675లో గురు తేజ్‌బహదూర్‌ను చంపించినందువల్ల సిక్కులు మొగులులకు వ్యతిరేకంగా మారారు.

**6. ఔరంగజేబు తీసుకున్న ఏ రెండు ముఖ్యమైన నిర్ణయాల వల్ల హిందువులు దూరమయ్యారు?**

1) దేవాలయాల కూల్చివేత  2) జిజియాపన్ను పునరుద్దరణ

# 50 మధ్యయుగ భారతదేశ సాంస్కృతికాభివృద్ధి

మధ్యయుగ భారతదేశ చరిత్ర అంతా వివిధ సంస్కృతుల మిశ్రమం. టర్కుల సాంప్రదాయాలు భారతదేశ సంస్కృతిలో కలిసిపోవడం వెంటనే ప్రారంభమైంది. మధ్య, పశ్చిమాసియా నుండి వచ్చిన టర్కులకు జీవించడానికి దేవతారాధనకు ప్రదేశాలు అవసరమయ్యాయి. దీనికోసం అంతకుముందు ఉన్న దేవాలయాలను, ఇతర కట్టడాలను మసీదులుగా, గృహాలుగా మార్చుకున్నారు. తర్వాత కాలంలో జరిగిన నూతన నిర్మాణాలను సాంప్రదాయ స్వదేశీ పనివారే చేశారు. అందువల్ల సల్తానత్ కాలంలో జరిగిన నిర్మాణాలలో భారతీయ, టర్కీ శైలులు కలిసిపోయి కన్పిస్తాయి.

సల్తానత్ కాలంలో ప్రారంభమైన ఈ సాంప్రదాయాలు మొగల్ కాలంలో కూడా కొనసాగాయి. టర్కో-ఇరానియన్ సంస్కృతిలోని నూతన అంశాలు భారతీయ శైలిలో కలిసిపోయాయి. అక్బర్ నిర్మాణాలలో హిందూ. జైన, బౌద్ధ దేవాలయాలు, విహారాల శైలులు కన్పిస్తాయి. జహంగీర్ కాలంలోని చిత్రాలలో మతపరమైన వాటితోపాటు లౌకికమైనవి కూడా కన్పిస్తాయి. మధ్యయుగంలో పర్షియన్, అరబిక్, ఉర్దూ, సంస్కృత భాషలతోపాటు ప్రాంతీయ భాషలలో కూడా సాహిత్య సృష్టి జరిగింది. ఉర్దూ వంటి కొత్త భాష ఆవిర్భావం కానీ, రాహబ్, సారంగి వంటి సంగీత పరికరాలను ఉపయోగించడం కానీ ఆ కాలంలో జరిగిన సంస్కృతుల మేళవింపుకు నిదర్శనంగా ఉన్నాయి. టర్కులు మొగలాయిలు భారతదేశాన్ని తమ మాతృభూమిగా చేసుకోవడంతోపాటు భారతీయ సంస్కృతిని సుసంపన్నం చేయడానికి ఏ విధంగా కృషి చేశారో మీరు ఈ పాఠంలో నేర్చుకుంటారు.

**ఒకమార్కు ప్రశ్నలు**

**1. టర్కులు భవన నిర్మాణాలలో .................................. ఉపయోగించారు.**

జ. గుమ్మటాలు

**2. టర్కుల భవన నిర్మాణాలలో అలంకరణకు ........................ వినియోగించేవారు.**

జ. కాలిగ్రఫి

**3. 'సిరి' నిర్మించినవారు .....................**

జ. అల్లాఉద్దీన్ ఖిల్జీ

**4. రెండు గుమ్మటాల నిర్మాణంను మొదట .................... సమాధిలో చూస్తాము**

జ. సికిందర్ లోడి

**5. ససరాంలోని షేర్షాసూరి సమాధి ఎవరి వాస్తుశైలికి కొనసాగింపుగా ఉంది?**

జ. లోడీలు

**6. పిట్రాడురా పద్ధతి గురించి వ్రాయండి**

జ. పిట్రాడురా పద్ధతిలో పాలరాతిలో విలువైన రాళ్లు, పూల చిత్రాలను కూర్చేవారు.

**7. అక్బర్ బులంద్ దర్వాజా నిర్మించడానికి గల కారణాన్ని పేర్కొనండి?**

జ. మొగలులు గుజరాత్‌పై సాధించిన విజయాలకు గుర్తుగా జరిగిన నిర్మాణం.

**రెండు మార్కుల ప్రశ్నలు**

**1. అక్బర్ నిర్మాణాలు తన వ్యక్తిత్వాన్ని, విధానాలను ఏ విధంగా తెలియపరుస్తాయో తెల్పండి?**

జ. (ఎ) అక్బర్ సుల్తా–ఐ–కుల్ లో హిందూ, ముస్లిం వాస్తు లక్షణాలు ఉండేవి. డబ్బాలు, చజ్జాలు, చిన్న తోరణాలలో చెక్కడాలు, పక్షుల అలంకరణలు ఇతర హిందూ మత అంశాలు ఉండేవి. (బి) అక్బర్‌కు విశాల భారత సామ్రాజ్యాన్ని ఏర్పరిచి సుస్థిర పర్చాలనే కోరిక ఉండేది. దీన్ని పొందడానికి ఆయన ఎన్నుకున్న పద్ధతి ఈ నిర్మాణాల్లో కన్పిస్తుంది. వీటి ద్వారా అక్బర్ లౌకికతత్వం ఉదారవాదం, సహనం తెలుస్తోంది.

**2. మొగలు వాస్తు శైలికి పతాక స్థాయి నిదర్శనంగా తాజ్‌మహల్ ఎందుకు కన్పిస్తోంది?**

జ. షాజహాన్ నిర్మాణాలలో అద్భుతమైన దానిగా తాజ్‌మహల్‌ను పేర్కొనవచ్చు. మొగలులు అభివృద్ధి పరిచిన అన్ని వాస్తుశైలులు ఈ నిర్మాణంలో ఉన్నాయి. పెద్ద పాలరాతి గుమ్మటం దీని ప్రధాన ఆకర్షణ. ఇంకా ఇది పర్షియన్ శైలిలో ఉన్న రెండు గుమ్మటాలు కలిగి ఉంది. నాల్గు వైపులా సన్నని ఎత్తైన గోపురాలున్నాయి. సున్నితమైన పాలరాతి తెరలతో, అందమైన చేతి రాతతో ఉన్న ఖురాన్ పంక్తులతో మొత్తానికి పరిమితమైన అలంకరణలోనే తాజ్‌మహల్ ఉంది.

**3. అక్బర్ కేలా నిర్మాణాలు షాజహాన్ నిర్మాణాలు ఏవిధంగా భిన్నమైనవి?**

జ. అక్బర్ నిర్మాణంలో ఎర్ర ఇసుకరాయి రంగుల ఇటుకలు వినియోగించేవారు. సాధారణంగా ఇవి పెద్ద నిర్మాణాలుగా కనిపించేవి. షాజహాన్ నిర్మాణాలు పాలరాతితో చేశారు. పిట్రదురా అలంకరణను సాంకేతికతను వినియోగించారు.

**4. హుమాయూన్ పర్షియాలో నిర్వాసితుడుగా ఉంటం మొగల్ చిత్రకళపై ఏవిధమైన ప్రభావం చూపింది?**

జ. హుమాయున్ ఇద్దరు చిత్రకారులను పర్షియా నుండి భారత దేశానికి తీసుకువచ్చారు. మొగల్ చిత్రకళపై పర్షియన్ చిత్రకళ ప్రభావం అధికంగా ఉంది.

**5. ప్రాంతీయ భాషలపై భక్తి ఉద్యమ ప్రభావమేంటి?**

జ. భక్తి ఉద్యమకారులు తమ కవిత్వాన్ని ప్రాంతీయ, స్థానిక భాషలలో రాయడం వల్ల ఆ భాషలు కూడా ప్రజాభిమానాన్ని పొందాయి.

# 51 భారతదేశంలో బ్రిటీష్ రాజ్య స్థాపన

భారతదేశ చరిత్రను గమనిస్తే, భారత సమాజం మొదటి నుంచి అంతర్జాతీయ వ్యాపారం ముఖ్యంగా ప్రాశ్చ్యంతో నెరిపింది. పురాతన భారతీయ చరిత్ర అయిన హరప్పా కాలం నుండి భారతీయ వస్తువులపట్ల ప్రాశ్చ్యంలో మక్కువ ఉండేది. ఇంత ప్రాముఖ్యత కలిగిన వ్యాపారం మధ్యయుగంలో కూడా భారత్ – యూరప్‌ల మధ్య కొనసాగడంలో ఆశ్చర్యం ఏమీ లేదు. కాలగమనంలో భారత్‌లో పోర్చుగీస్, డచ్, ఫ్రెంచి మరియు ఇంగ్లీషువారు వ్యాపార కేంద్రాలు ఏర్పాటుచేసుకున్నారు. ఈ అధ్యాయంలో భారతదేశంలో అడుగిడిన ఆంగ్లేయులు వ్యాపార సంస్థ స్థాయి నుండి తిరుగులేని అధికారం చెలాయించే వరకు ఎదిగిన వైనం చూద్దాం.

# 52 బ్రిటీష్ పాలన – ఆర్థిక వ్యవస్థ ప్రభావం

భారతదేశంలో బ్రిటీష్ పాలన చరిత్రలో పెద్ద ఆర్థిక దోపిడీగా చెప్పబడుతుంది. ఈస్ట్ ఇండియా కంపెనీ యుద్ధవ్యయాలు, లాభాలు అన్ని కూడా భారతీయ రైతును దోపిడీ చేయడం ద్వారా సంపాదించినవే. ఈ పాఠంలో దానికి కారణాలు. ఉపయోగించిన విధానాలు వ్యవసాయ, పారిశ్రామిక రంగాలపై బ్రిటీష్ పాలన ప్రభావం గురించి చర్చిద్దాం.

# 53 బ్రిటీష్ పాలనా సమీక్ష

క్రితం పాఠంలో మీరు ఆంగ్ల సామ్రాజ్య స్థాపన, విస్తరణ, ఆంగ్ల ఆర్థిక విధానాలు తమదేశ అవసరాలను తీర్చటానికే ఉద్దేశింపబడ్డాయని చదివాం. ఈ పాఠంలో ఆంగ్ల సామ్రాజ్య విస్తరణలో బ్రిటీష్‌వారు అనుసరించిన నూతన విధానాలను గురించి చదువుతాం. ఆ విధానాలే ద్వంద్వ పాలన, సైన్య సహాయక పద్ధతి, రాజ్య సంక్రమణ సిద్ధాంతం. ఆంగ్లేయులు అనుసరించిన వ్యవసాయక, పారిశ్రామిక విధానాలు మన ఆర్థిక వ్యవస్థను ఎట్లు నాశనం చేశాయో తెలుసుకుంటాం. వీనినిబట్టి బ్రిటీష్‌వారు చాలా సంవత్సరాలు భారతదేశాన్ని పాలించినా అందులో వీరు అంతర్భాగం కాలేదు. కేవలం విజేతలుగానే మిగిలారు.

**ఒకమార్కు ప్రశ్నలు**

**1. ద్వంద పాలన కంపెనీని బెంగాల్‌లో నిజమైన పాలకులుగా చేసిందని ఏల చెప్పగలవు?**

జ. దివానీ అధికారాన్ని ప్రత్యక్షంగా, నిజామత్ అధికారాన్ని పరోక్షంగా డిప్యూటీ సుబేదార్ ద్వారా కంపెనీ బెంగాల్‌లో నిజమైన పాలకులైనారు.

**2. ద్వంద పాలన బ్రిటీష్ వారి కెట్టి ప్రయోజనాలను కల్గించింది?**

జ. బాధ్యతారహితమైన అధికారాన్ని పొందడమేగాక, బెంగాల్ ఆర్థిక వనరులను సైతం వినియోగించుకొని, కంపెనీ తమ స్థానాన్ని పదిలం చేసుకోవటానికి వీలు కల్పించింది.

**3. బెంగాల్ ప్రజలపై ద్వంద పాలన ఎట్టి ఫలితాన్ని కల్గించిందో ఒకదానిని తెలుపుము?**

జ. బెంగాల్ ఆర్థిక దుస్థితికి మరియు కరువుకు లోనైంది.

**4. సైన్య సహాయక సంధిపై సంతకం చేయుటకు ముందు, వెల్లస్లీ ఏ రెండు సంస్థానాలతో యుద్ధం చేశాడు?**

జ. మైసూరు, మరాఠా రాజ్యాలు

**5. రాజ్య సంక్రమణ సిద్ధాంతం అనగానేమి?**

జ. ఆంగ్ల సార్వభౌమత్వం గుర్తించిన స్వదేశీ రాజులు సంతానహీనులైతే, వారి దత్తతను కంపెనీ అంగీకరింపకపోతే ఆ రాజ్యం బ్రిటీషు వారికి సంక్రమించటాన్ని – రాజ్య సంక్రమణ సిద్ధాంతం అంటారు.

**6. దుష్పరిపాలన అను నెపం ద్వారా డల్హౌసీ ఆక్రమించిన రాజ్యమేది?**

జ. అయోధ్య

**7. భూమిశిస్తు వసూలు విధానంలో బ్రిటీషు వారు వేలంపాట పద్ధతి ప్రవేశపెట్టారు. వేలం పాటదారుడు భూమిశిస్తు చెల్లించకపోతే ఎవరు లబ్ధి పొందుతారు?**

జ. ధనవంతులు, వర్తకులు, సంపన్న రైతులు

**8. నూతన భూస్వామ్య వ్యవస్థ ఏర్పడటానికి గల రెండు కారణాలను తెలుపుము?**

జ. (1) భూములను కౌలుకివ్వటం (2) అధిక కౌలు (3) సాగుచేయని భూస్వాములు

**రెండు మార్కుల ప్రశ్నలు**

**1. భూమిని సాగుచేయని భూస్వాములనగా ఎవరు?**

జ. భూములకు దూరంగా పట్టణ ప్రాంతాలలో నివసించే నూతన భూస్వామ్యవర్గం. వీరు తమ ఏజంట్ల ద్వారా రెవిన్యూ వసూలు చేసుకుంటారు.

**2. సైన్య సహాయక సంధిపై సంతకం చేసిన స్వదేశీ రాజులు తమ స్వాతంత్ర్యాన్ని కోల్పోవుటకు చేసిన సంతకం అని ఎలా చెప్పగలవు?**

జ. స్వదేశీ రాజ్యం సహాయక సంధిలో చేరుట వలన తమ అంతరంగిక, విదేశీ విధానాలను పూర్తిగా బ్రిటీషువారి అనుమతితో నిర్వహించటం, తమ సైన్యాన్ని రద్దుచేసి తమ రక్షణకు ఆంగ్ల సైన్యంపై ఆధారపడటం.

**3. భారతదేశ పారిశ్రామిక రంగంపై 1720, 1813, బ్రిటీషు ప్రభుత్వ చట్టాల ప్రభావమేట్టిది?**

జ. ఎ. 1720 చట్టం – భారతదేశంలో తయారయ్యే వస్త్రాలను ధరించటంపై ఆంక్షలు విధించింది. తత్ఫలితంగా భారతీయ ఎగుమతులు తగ్గాయి.

బి. 1813 చట్టం – కంపెనీ భారతదేశ వర్తక గుత్తాధిపత్యాన్ని రద్దు చేసింది. బ్రిటీషు వారి శ్రామిక ఉత్పత్తులు భారత మార్కెటును ముంచేశాయి.

**4. సంపద తరలిపోవటం అనగానేమి?**

జ. ఎట్టి ప్రతిఫలం లేకుండా భారతీయ సంపద వివిధ రూపాలలో (పన్నులు, హోంఛార్జీలు వగైరా) బ్రిటన్‌కు తరలిపోవటం.

# 54. భారతదేశంలో ఆంగ్లవిద్య

బ్రిటీష్‌వారు ప్రాచీన భారతీయ సంస్కృతికి భిన్నమైన సంస్కృతిని, విద్యను తీసుకొచ్చారని మనకు తెలుసు. ఆధునిక విద్య, సాంకేతిక పరిజ్ఞానము ఐరోపావాసులను భారతీయుల కంటె మిన్నగా తీర్చిదిద్దింది. కంపెనీ వారు తొలి రోజులలో నాటికే అమలులో ఉన్న భారతీయ విద్యావ్యవస్థలో జోక్యం చేసుకోవడానికి ఇష్టపడలేదు. రాజారామ్‌మోహన్‌రాయ్, ద్వారాకానాథ్ ఠాగూర్, మున్నగు భారతీయులు ఆంగ్ల విద్య ఆవశ్యకతను నొక్కిచెప్పారు. కాలగమనంలో కొంతమంది ఇంగ్లీషువారు భారతీయులు మరియు ముస్లింలు ఆధునిక విద్యావ్యాప్తి బోధనకు పాఠశాలలు, కళాశాలలు స్థాపించారు. ఈ కొద్ది కాలములోనే పాశ్చాత్య విద్య జాతీయతా భావానికి, నవభారత నిర్మాణానికి పునాదులు వేసింది.

# 55 మతసంస్కరణోద్యమాలు

భారతదేశంలో ఆధునిక విద్య యొక్క పరిచయాన్ని గూర్చి పరిమితంగానైనా, మీరు ఇంతకు ముందే అధ్యయనం చేశారు. 19వ శతాబ్దం ప్రారంభంలోనే రాజారామ్‌మోహనరాయ్, పండిత విద్యాసాగర్ వంటి వివేకులైన భారతీయులు ఆధునిక విద్యావ్యాప్తిని సమర్ధించడం ప్రారంభించారు – అని మీరు గమనించారు. 1858 తదనంతర కాలంలో భారతదేశంలో మత, సామాజిక సంస్కరణ కోసం ఆందోళన వేగవంతమైంది. ఆలోచనాపరులైన కొందరు భారతీయులు భారతీయ సనాతన, సాంప్రదాయక మతాన్ని సంస్కరించుటకు, వైదిక కర్మకాండలు మూఢ విశ్వాసాలు వంటి వాటిని తిరస్కరించుటకు, భారతీయులకు వేదాంత, విజ్ఞాన శాస్త్రములు సాధించిన పురోగతిని పరిచయం చేయడానికి ఆధునిక ప్రపంచం నుండి భారతదేశం ఏకాంత విధానం (వేరుగా ఉండడం) అంతం చేయుటకు పూనుకున్నారు.

ఈ సంస్కరణోద్యమాలు బ్రహ్మ సమాజం, ఆర్య సమాజం, రామకృష్ణ మిషన్, అలీఘర్ ఉద్యమం మరియు తదితర సంస్థల ఆవిర్భావానికి దారితీశాయి. ఈ సంస్కరణోద్యమాలన్నింటిలోను అంతర్లీనంగా ఉన్న ఐక్యత ఒకటే. అది ఏమంటే ఇవి అన్నీ హేతువాదంనకు (Rationalizm) మరియు మానవత్వాని(Humanizm)కి ప్రాధాన్యమివ్వడం. ఇవి వివేకహీనమైన సంప్రదాయాలను మతాచార్యుల ఆధిపత్యాన్ని ధిక్కరించి వాటి స్థానంలో తర్కము, మానవ సంక్షేమంల దృక్పథం, ధార్మిక గ్రంథములను వ్యాఖ్యానించుటకు గల వ్యక్తిగత హక్కులను నొక్కి చెప్పాయి. ఈ ఉద్యమాలు మధ్యతరగతి ప్రజలకు హక్కులను నొక్కి చెప్పాయి. ఈ ఉద్యమాలు మధ్యతరగతి ప్రజలకు సుసంపన్నమైన భారతీయ సాంస్కృతిక వారసత్వాన్ని గూర్చి వివరించి వారిని చైతన్యవంతులుగా తయారు చేశాయి. ఈ సంస్కర్తలు వైభవోపేతమైన గతాన్ని ఆధునిక వర్తమానంతో మేళవించటాన్ని సమర్ధించారు. ఆవిధంగా వారు భారతీయులలో ఆత్మగౌరవాన్ని ఆత్మవిశ్వాసాన్ని మరియు దేశాభిమానాన్ని వృద్ధి చేశారు. అదే సమయంలో వారు బాహ్య ప్రపంచానికి చెందిన లౌకికవాదంను, జాతీయ దృక్పథంలను ప్రోత్సహించారు.

ఈ పాఠంలో మీరు 19వ శతాబ్దిలో భారతజాతిని జాగృత మొనర్చుటలో ప్రముఖ పాత్ర పోషించిన మత సంస్కరణోద్యమాలను గురించి చదువబోతున్నారు. అవి విద్యా సంస్థలను గ్రంథాలయాలను, వైద్యశాలలను, అనాథ శరణాలయాలను మరియు ఇతర సేవా సంస్థలను స్థాపించడంలో ప్రముఖ పాత్రను పోషించాయి. అయితే కాలగమనంలో వీటిలో కొన్ని సంస్థలు వివిధ మతాల ప్రజల మధ్య సామరస్యమును దెబ్బతీయటానికి కారణమయ్యాయి. ఈ విధంగా ఇవి ఆధునిక కాలంలో ఒకవైపు జాతీయ చైతన్యాన్ని అభివృద్ధి చేయుటకు, మరోవైపు కుల, మతతత్వం పెరుగుదలకు దోహదపడినవి.

**ఒకమార్కు ప్రశ్నలు**

**1. 1854 "ఉడ్స్ నివేదిక" దేని గూర్చి నొక్కి చెప్పింది?**

జ. భారతీయులకు ప్రాథమిక విద్య నందించటాన్ని గూర్చి నొక్కి చెప్పింది.

**2. ప్రార్థనా సమాజాన్ని ఎవరు, ఏ లక్ష్యంతో స్థాపించారు?**

జ. డా॥ ఆత్మారాం పాండురంగ హేతుబద్ధ ఆరాధన, సామాజిక సంస్కరణ అనే లక్ష్యంతో ప్రారంభించాడు.

**3. మహదేవ్ గోవింద రనడేచే స్థాపించబడిన ఏవైనా రెండు సంస్థలను పేర్కొనుము?**

జ. వితంతు పునర్వివాహ సంఘం, డెక్కన్ ఎడ్యుకేషన్ సొసైటీ, పూనా సార్వజనిక సభ.

**4. దయానంద సరస్వతిచే రచించబడిన ముఖ్యమైన గ్రంథమేది?**

జ. సత్యార్థ ప్రకాశము

**5. క్రీ.శ. 1886 ఆర్య సమాజంచే స్థాపించబడిన కళాశాల ఏది?**

జ. దయానంద ఆంగ్లో వైదిక కళాశాల

**6. వివేకానందుని సామాజిక తత్వం ముఖ్య లక్షణమేది?**

జ. సామాన్య జనోద్ధరణ

**7. వివేకానందుని దృష్టిలో అత్యున్నతమైన మతం ఏది?**

జ. పేద మరియు బాధిత వర్గ ఉద్ధరణ

**8. రామకృష్ణ మిషన్‌ను ఎవరు, ఎప్పుడు స్థాపించింది?**

జ. క్రీ.శ. 1897లో, స్వామి వివేకానంద

**9. క్రీ.శ. 1875లో దివ్యజ్ఞాన సమాజము ఏ మూడు లక్ష్యాలతో స్థాపించబడింది?**

జ. ప్రాచీనమత, సిద్ధాంత మరియు శాస్త్ర అధ్యయనం.

**10. దివ్యజ్ఞాన సమాజంచే నడపబడిన వార్తాపత్రికను పేర్కొనుము?**

జ. 'దివ్యజ్ఞాని'

**11. 19వ శతాబ్దంలో ఇస్లాం మతంలో ఆధునిక భావజాలాన్ని చొప్పించడాన్ని ప్రోత్సహించిన సంస్థను పేర్కొనుము?**

జ. 'మహమ్మదీయ సాహిత్య సంస్థ (Mohammadin Literacy Society)

**12. రాయ్‌బరేలీలో సయ్యద్ అహ్మద్‌ఖాన్‌ను ప్రోత్సహించిన తొలి అనుచరులు ఎవరు?**

జ. చేతివృత్తుల వారు

## రెండు మార్కుల ప్రశ్నలు

**1. సయ్యద్ అహ్మద్‌ఖాన్ 1875లో స్థాపించిన సంస్థ ఏది? దాని లక్ష్యాలేవి? తర్వాత ఇది ఎలా పిలువబడింది?**

జ. మహమ్మదీయ ఆంగ్లో ఓరియంటల్ కళాశాల, పాశ్చాత్య విజ్ఞానాన్ని, సంస్కృతులను వ్యాపింప చేయడం దీని లక్ష్యం. దీనిని తర్వాత అలీఘర్ ముస్లిమ్ విశ్వవిద్యాలయం అని పిలిచారు.

**2. సయ్యద్ అహ్మద్‌ఖాన్ సమర్ధించిన మహిళా సామాజిక సంస్కరణలను రెండింటిని పేర్కొనుము?**

జ. (1) ముస్లిమ్ మహిళలు విద్యావంతులు కావాలని అభిలషించాడు (2) పర్దా విధానాన్ని ఎత్తి వేయాలని వాదించాడు.

**3. రాజా రామమోహనరాయ్ సమకాలీన భారత సమాజంలో వివిధ సంస్కరణలను ప్రవేశపెట్టాడు. ఆయన చేపట్టిన మూడు ప్రధానమైన సంస్కరణలను పేర్కొనుము?**

జ. సతిని వ్యతిరేకించాడు. బెంగాలీ సాహిత్యాన్ని ప్రోత్సహించాడు. ఇంగ్లీషు విద్యను కూడా ప్రోత్సహించాడు. విగ్రహారాధనను వర్ణ వ్యవస్థను వ్యతిరేకించాడు.

**4. ఆర్య సమాజపు ముఖ్యమైన లోపం లేక వ్యతిరేక దృక్పథం ఏది?**

జ. ఆర్య సమాజం భారత దేశంలో జాతీయవాద అభివృద్ధికి కృషి చేసినప్పటికీ తర్వాత కాలంలో మత విద్వేష వాతావరణం సృష్టించి వివిధ మతాలకు చెందిన వారి మధ్య మత విద్వేషాలకు కారణమైంది.

**5. అనిబిసెంట్ తనయావజ్జీవితాన్ని దేనికి అంకితమిచ్చింది? ఆమె సాధించిన ఘన కార్యాలలో ఒకదానిని పేర్కొనుము?**

జ. అనిబిసెంట్ తన జీవితాన్ని హిందూ సమాజానికే అంకితం చేసింది. ఆమె సాధించిన ఘనకార్యాలలో కేంద్రీయ హిందూ పాఠశాల స్థాపించడం ఒకటి.

**6. దివ్యజ్ఞాన సమాజం భారతదేశంలో ఎప్పుడు ప్రవేశపెట్టబడినది? దాని ప్రధాన శాఖ ఎప్పుడు, ఎక్కడ ఏర్పరచబడినది?**

జ. క్రీ.శ. 1879లో ప్రవేశపెట్టబడినది. దీని ప్రధానశాఖ క్రీ.శ. 1886లో మద్రాసుకు సమీపంలోని అడయార్‌లో నెలకొల్పబడింది.

## నాలుగు మార్కుల ప్రశ్నలు

**1. బ్రహ్మ సమాజం ముఖ్య సిద్ధాంతాలను పేర్కొనుము?**

జ. బ్రహ్మసమాజం ముఖ్య సిద్ధాంతాలు: హిందూ మత ప్రక్షాళణ, ఏకేశ్వరోపాసనపై విశ్వాసం, మానవులలో హుందాతనముపై శ్రద్ధ వహించింది. విగ్రహారాధనను వ్యతిరేకించింది. 'సతి' వంటి సామాజిక దురాచారాలను ఖండించింది. విగ్రహారాధన పనికి రాదు. యజ్ఞయాగాదులు అవసరం లేదు. వ్యక్తి స్వాతంత్ర్యము, జాతీయ సమైక్యత, దృఢత్వం, సామాజిక సంస్థల ప్రజాస్వామీకరణ అనే సూత్రాలపై ఈ సమాజం శ్రద్ధ వహించింది.

# 56 సంఘ సంస్కరణలు

ఇంతకు ముందు పాఠంలో మీరు 19వ శతాబ్దంలో మొదలైన మత సంస్కరణ ఉద్యమాల(religious reform movements)ను గురించి చదివియున్నారు. ఈ ఉద్యమాలకు రాజారామమోహనరాయ్, స్వామి దయానంద సరస్వతి, స్వామి వివేకానంద, సయ్యద్ అహ్మద్ ఖాన్ వంటి ఆధునిక భావాలున్న వ్యక్తులు(progressive Indians) మార్గదర్శకులు. ఈ ఉద్యమాలు భారతీయులలో పేరుకుపోయిన జడత్వం(స్తబ్ధత) (rigidness)మరియు నిరుత్పాదకత(degeneration)లను తొలగించుటకు ఉపయోగపడినాయి.

19వ శతాబ్దంలో జరిగిన మత మరియు సంఘ సంస్కరణోద్యమాలకు చాలా దగ్గర సంబంధం ఉంది. దాదాపు మత సంస్కర్తలందరూ సంఘ సంస్కరణలకు కృషి చేశారు. దీనికి కారణం దాదాపు అన్ని సంఘ దురాచారాలకు, మతప్రోద్భలం(religious sanction)ఉండడమే. విద్యావంతులైన భారతీయులు కఠిన సంఘ సంప్రదాయాలను మరియు సనాతన ఆచారాలను వ్యతిరేకించారు. మత సంస్కరణలకు దోహదపడిన అదే హేతువాదతత్వం, సంఘ విలువలలో సంస్కరణలకు కూడా కారణమయింది.

20వ శతాబ్దంలో సంఘ సంస్కరణ ఉద్యమం లౌకిక దృక్పథంతో సాగింది. మతపరంగా సనాతన జీవితం గడుపుచున్న అనేకమంది ప్రజలు ఈ ఉద్యమంలో పాల్గొన్నారు. అంతేగాక, సంఘ సంస్కరణావశ్యాకత అవగాహన విద్యాధికుల వర్గం నుండి మొదలై సంఘంలో అట్టడుగు వర్గం వరకు చొచ్చుకుపోయింది.

ఈ సంఘ దురాచారాలను తొలగించుటకు చేసిన పోరాటంలో జ్యోతిబాపూలే, బి.ఆర్.అంబేద్కర్ మరియు మహాత్మాగాంధీ వంటి మహానుభావుల కృషి ఎనలేనిది.

**(ఎ) వ్యాసరూప ప్రశ్నలు (8 మార్కులు)**

**1. స్త్రీ జనోద్ధరణ కోసం రాజారామ్ మోహనరాయ్, ఈశ్వరచంద్ర విద్యాసాగర్‌లు చేసిన కృషిని వివరించండి?**

**జవాబు:-** భారతదేశ చరిత్రలో స్త్రీ జనోద్ధరణ కోసం కృషి చేసిన మహనీయుల్లో రాజారామ్ మోహన్ రాయ్, ఈశ్వర చంద్ర విద్యాసాగర్‌లు అగ్రగణ్యులు. నాటి సమాజంలో స్త్రీ ఎదుర్కొంటున్న దారుణ, దురాచారాలను రూపు మాపడం కోసం వారు అవిరళ కృషి జరిపారు. ముఖ్యంగా నాటి స్త్రీ సమాజాన్ని పట్టి పీడిస్తున్న 'సతి' దురాచారాన్ని రూపుమాపడం కోసం రాజారామ్ మోహన్‌రాయ్ విశేషంగా కృషి చేశారు. భర్త చనిపోతే, భర్తతో పాటు అదే చితిలో భార్యనూ దహనం

చేసే దురాచారాన్ని 'సతి' అంటారు. అప్పట్లో బెంగాల్, రాజ్‌పుతానా, దక్షిణ భారత ప్రాంతాల్లో ఈ దురాచారం సర్వసాధారణంగా ఉండేది. భర్త చనిపోయిన స్త్రీ భర్తతో పాటు తనంతట తాను చితిలో దూకి మరణించేలా చేసే ఒక బలమైన సామాజిక ఒత్తిడి అప్పట్లో స్త్రీల పైన ఉండేది. పరలోక సౌఖ్యం కోసం, మోక్షం కోసం చేయాల్సిన ఒక ఉన్నతమైన కార్యంగా దీనిని పరిగణించేవారు. ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతుందన్న భయం వల్ల ఒక్క విలియం బెంటిక్ మినహా బ్రిటిష్ వారు కూడా ఈ దురాచార నిర్మూలనకు ప్రయత్నించలేదు. కానీ గొప్ప సంఘ సంస్కర్త అయిన రాజారామ్ మోహనరాయ్ 1818 సంవత్సరం నుంచి ఈ దురాచారానికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్య పర్చడం ప్రారంభించారు. హిందూమతం 'సతి'కి వ్యతిరేకమని అనేక ప్రాచీన హిందూమత గ్రంథాలను ఉటంకిస్తూ ఆయన వాదించేవారు. 'సతి'కి వ్యతిరేకంగా సభలు, సమావేశాలు, ఊరేగింపులు నిర్వహించారు. సనాతనవాదుల ఆగ్రహం చవిచూడాల్సి వచ్చినా ఆయన వెరవలేదు. చివరకు రాజారామ్ మోహనరాయ్ చేసిన కృషి ఫలితంగా క్రీ.శ. 1829 డిసెబర్ 4వ తేదీన 'సతి'ని చట్ట వ్యతిరేక చర్యగా నిర్ధారించి, దానిని నిషేధించారు. అదేవిధంగా నాటి సమాజంలో వితంతువుల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉండేది. బాల్య వివాహాల కారణంగా చిన్న వయస్సులోనే భర్తలను పోగొట్టుకుని వితంతువులుగా దుర్భర జీవనం గడుపుతున్న స్త్రీలను ఆదుకునేందుకు ఈశ్వరచంద్ర విద్యాసాగర్ నడుం బిగించారు. వితంతు పునర్వివాహాలను సమాజానికి ఆమోద యోగ్యం చేసేందుకు, వితంతు పునర్వివాహాలను చట్టబద్ధం చేసేందుకు అలుపెరుగని పోరాటం చేశాడు. ఆయన కృషి ఫలితంగా వితంతు పునర్వివాహాలను చట్టబద్ధం చేస్తూ ప్రభుత్వం 1856లో ఒక చట్టం చేసింది. వితంతు పునర్వివాహాల కోసమే కాకుండా బాల్య వివాహాలు, బహు భార్యత్వం తదితర స్త్రీ వ్యతిరేక దురాచారాలను రూపుమాపేందుకు ఈశ్వర చంద్ర విద్యాసాగర్ కృషి చేశాడు. దాంతోపాటు ఆయన ప్రభుత్వ పాఠశాలల తనిఖీ అధికారిగా 35 బాలికా పాఠశాలలను నిర్వహించారు. బెతూన్ పాఠశాలకు కార్యదర్శిగా పనిచేశారు.

**2. కుల వివక్షకు వ్యతిరేకంగా గాంధీజీ, డాక్టర్ అంబేద్కర్‌లు చేసిన కృషిని వివరించండి?**

**జవాబు:-** కుల వివక్షపై పోరాటం సంఘ సంస్కరణోద్యమాల్లో అత్యంత ప్రధానమైన అంశం. ప్రాచీన కాలంలో వృత్తులపై ఆధారపడి, అనంతర కాలంలో అనువంశికంగా మారిన కులం సమాజంలో అసమానత్వానికి, అణచివేతకి కారణమైంది. జాతీయ ఉద్యమ ప్రభావం, సమాజంలో విద్యావంతుల సంఖ్య పెరగడం తదితర కారణాలు కుల వ్యవస్థకు వ్యతిరేకంగా మేధావులు గళమెత్తడానికి కారణమయ్యాయి. అలాంటి మేధావుల్లో ప్రముఖులు గాంధీజీ, డాక్టర్ అంబేద్కర్‌లు. గాంధీజీ తన కార్యక్రమాలన్నింటిలోనూ అంటరానితనం నిర్మూలనకు అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చాడు. ఆయన తన పత్రికకు 'హరిజన్' అనే పేరు పెట్టి, దాని ద్వారా తన సాంఘిక, రాజకీయ, మతపరమైన భావాలను వ్యాపింపజేశారు. అంటరాని వారిని దేవుని యొక్క నిజమైన బిడ్డలు అని భావించి వారికి 'హరిజనులు' అని పిలిచేవారు. ఆయన కృషి కారణంగానే హరిజనులకు దేవాలయాల్లోకి ప్రవేశం సాధ్యమయింది. గాంధీజీ 1932లో 'అఖిల భారత హరిజన సంఘం (All India Harijan Sangh) ను స్థాపించారు.

డా॥ బి.ఆర్. అంబేద్కర్ కూడా కులానికి వ్యతిరేకంగా తీవ్రమైన పోరాటాన్ని సాగించారు. కుల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా తన జీవితాన్ని అంకితం ఇచ్చారు. స్వాతంత్ర్యం అనంతరం రాజ్యాంగ రూపకల్పనలో ప్రధానపాత్ర పోషించిన అంబేద్కర్ అణగారిన వర్గాల అభ్యున్నతికి దోహదపడే అనేక నిబంధనలను రాజ్యాంగంలో పొందుపర్చారు. అంటరానితనం నిర్మూలన కోసం 'అఖిల భారత అణగారిన వర్గాల సమాఖ్య' (All India Depressed Classes Federation) ను స్థాపించారు. కేవలం స్వతంత్ర భారత ప్రభుత్వం మాత్రమే దేశంలోని అట్టడుగు కులాల ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చగలదని నమ్మేవాడు. ప్రజల ఆర్థికస్థితి మారనిదే వారిని సామాజికంగా ఉన్నత స్థితికి తీసుకుపోవడం సాధ్యంకాదని అంబేద్కర్ విశ్వసించేవాడు.

## (బి) – లఘువాక్య సమాధాన ప్రశ్నలు (4 మార్కులు)

**1. బాలికా శిశు హత్య దురాచారం గురించి రాయండి?**

**జవాబు:–** 19వ శతాబ్దం ప్రారంభంలో ఆచరణలో ఉన్న అత్యంత క్రూరమైన దురాచారం 'బాలికా శిశు హత్య'. మగపిల్లలు జన్మించాలని కోరుకనే తల్లిదండ్రులు, తమకు జన్మించిన ఆడశిశువులను పురిట్లోనే చంపేసే అత్యంత హేయమైన దురాచారం బాలిక శిశు హత్య. ఆడపిల్లలు ఆర్థికాభివృద్ధికి ఆటంకాలుగా భావించేవారు. అంతేకాక, ఆ రోజుల్లో ఆడపిల్లలకు వివాహం చేయలేకపోవడం సామాజికంగా ఒక అవమానంగా, మత సంబంధ విధుల ఉల్లంఘనగా భావించేవారు. అందువల్ల అలాంటి సమస్యల బారి నుంచి తప్పించుకోవాలంటే బాలికాశిశు హత్యనే పరిష్కారంగా ఎంచి, చిన్నారి బాలికా శిశువులను కళ్ళు తెరవకముందే చంపేసేవారు.

సామాజికంగా ఈ దురాచారానికి వ్యతిరేకంగా ఆందోళనలు తీవ్రం కావడంతో క్రీ.శ. 1870లో దీనిని నిషేధిస్తూ ఒక చట్టం చేశారు.

**2. జ్యోతిబా పూలే చేపట్టిన సంస్కరణ ఉద్యమాలేవి?**

**జవాబు:–** మహారాష్ట్రలో వితంతు పునర్వివాహ ఉద్యమాన్ని ముందుండి నడిపించిన వ్యక్తి జ్యోతిబాపూలే. పూలే యొక్క ప్రధాన ధ్యేయం బ్రాహ్మణాధిక్యతను సవాలు చేయడమే అయినా, స్త్రీ జనోద్ధారణకు కూడా పూలే విశేషంగా కృషి చేశాడు. సమాజంలో అట్టడుగు వర్గాల వారిని విద్యావంతులను చేయడం ద్వారా వర్ణ వివక్షను రూపు మాపవచ్చని పూలే నమ్మకం. 1851 సంవత్సరంలో పూనాలో బాలికల కోసం ఒక పాఠశాలను ప్రారంభించాడు. అప్పటికి ఆయన వయస్సు 21 ఏళ్ళు. 1854లో అంటరానివారి కోసం ఒక పాఠశాలను ప్రారంభించాడు. సార్వజనిక్ సత్య ధర్మ, 'గులాంగిరీ' గ్రంథాలను రాసి, తన భావాలను వ్యాప్తి పర్చాడు.

**3. భారతీయ స్త్రీలకు వైద్య సహాయం అందించేందుకు స్థాపించబడిన సంస్థలేవి?**

**జవాబు:–** క్రీ.శ. 1885లో డఫ్రిన్ ప్రభువు రాణి భారతీయ స్త్రీలకు వైద్య సహాయం అందించేందుకు భారతీయ స్త్రీలచే

'ది నేషనల్ అసోసియేషన్'ను ప్రారంభించింది. దీని ప్రధాన లక్ష్యం స్త్రీలకు వైద్యులుగా, ఆసుపత్రుల్లో సహాయకులుగా, నర్సులుగా, మంత్రసానులుగా శిక్షణ న్వివడం మరియు ఆసుపత్రులను, చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేయడం. ఈ సంస్థ ఆధ్వర్యంలో భారతీయ స్త్రీలకు ప్రత్యేక వైద్య సేవలు 1914లో ప్రారంభమయ్యాయి. మంత్రసానులకు శిక్షణ ఇవ్వడం కోసం 1903లో లేడి కర్జన్ "విక్టోరియా మెమోరియల్ స్కాలర్‌షిప్ ఫండ్" ను నిర్వహించారు. భారతీయ స్త్రీలకు వైద్య శాస్త్రంలో శిక్షణ న్విడం కోసం 1916లో లార్డ్ హార్డింజ్ ఢిల్లీలో "లేడీ హార్డింజ్ మెడికల్ కాలేజ్"ను ప్రారంభించారు. ఈ సంస్థలతో పాటు "చిత్తరంజన్ సేవా సదనం', ప్రసూతి, శిశు సంక్షేమ సంస్థ అనే రెండు సంస్థలు కూడా భారతదేశంలోని స్త్రీలకు వైద్య సహాయం అందించేందుకు కృషి చేశాయి.

**4. తీవ్రవాద జాతీయ ఉద్యమం స్త్రీ స్వేచ్ఛా ఉద్యమాన్ని ఎలా ప్రోత్సహించింది?**

**జవాబు:-** 20వ శతాబ్దంలో జాతీయ ఉద్యమంలో తీవ్రవాద వర్గం ఆవిర్భావం స్త్రీ స్వేచ్ఛా ఉద్యమానికి ఊపిరులూదింది. వారి ప్రోత్సాహంతో బ్రిటిష్ వారి పాలనకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో స్త్రీలు ప్రముఖపాత్ర పోషించడం ప్రారంభించారు. రాజకీయ ఊరేగింపుల్లో, విదేశీ వస్త్రాలు అమ్మే దుకాణాలను అడ్డుకోవడంలో, ఖాదీ వస్త్రధారణ ప్రచారంలో, ఇతర జాతీయోద్యమ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనసాగారు. సుభాష్ చంద్రబోస్ స్థాపించిన ఇండియన్ నేషనల్ ఆర్మీ (భారత జాతీయ సేన INA) లోనూ చేరి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. స్త్రీలు ఆ విధంగా రాజకీయ, విప్లవ కార్యకలాపాల్లో పాల్గొనడం ద్వారా ఆత్మ విశ్వాసాన్ని పెంచుకోగల్గారు.

**5. 19వ శతాబ్దారంభంలో వితంతు స్త్రీల పరిస్థితిని వివరించండి?**

**జవాబు:-** 19వ శతాబ్దారంభం నాటికే సమాజంలో స్త్రీల పరిస్థితి దయనీయంగా ఉండేది. ఆ స్త్రీలలోనూ భర్తలను కోల్పోయిన స్త్రీల పరిస్థితి మరింత హృదయవిదారకంగా ఉండేది. సమాజం వారిని అంటరానివారిలా చూసేది. హిందూ వితంతువు తన సర్వస్వాన్ని వదులుకుని జీవచ్ఛవంలా బతకాల్సి వచ్చేది. ఆమెకు కనీసం మంచి ఆహారం, మంచి వస్త్రాలు, మొదలైనవి కూడా ఇచ్చేవారు కాదు. ఆమె శుభకార్యాలకు వెళ్ళకూడదు. శుభ్రంగా ఉండకూడదు. వీధుల్లో వితంతువు తమకెదురైతే అశుభంగా భావించేవారు. వితంతువులను ఛీదరించుకునేవారు. బాల్యంలోనే వృద్ధులైన పురుషులతో వివాహం జరిగి, ఆ తరువాత కొన్నాళ్ళకే ఆ భర్త చనిపోవడంతో వితంతువులైన వారి పరిస్థితి మరింత దయనీయంగా ఉండేది. అత్యంత చిన్నవయస్సులోనే భర్తను కోల్పోయిన ఆ స్త్రీ జీవితాంతం పునర్వివాహం చేసుకోకుండా, సమాజం విధించిన ఆంక్షలకు అనుగుణంగా జీవించాల్సి వచ్చేది.

### (సి) 2 మార్కుల ప్రశ్నలు

**1. వితంతు స్త్రీల అభ్యుదయం కోసం కృషి చేసిన ప్రముఖులెవరు?**

**జవాబు:–** ఈశ్వరచంద్ర విద్యాసాగర్, పండిట్ విష్ణుశాస్త్రి, జస్టిస్ రనడే, ఆర్‌జి భండార్కర్, అగార్కర్, డి.కె. కార్వే, కార్సన్‌దాస్ ముల్జి... తదితరులు వితంతు స్త్రీల అభ్యుదయం కోసం విశేషంగా కృషి చేశారు.

**2. 'సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ' ని ఎవరు స్థాపించారు? దాని లక్ష్యాలేంటి?**

**జవాబు:–** 'సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ'ని గోపాలకృష్ణ గోఖలే 1905లో ప్రారంభించారు. ఈ సంస్థ అంటరానితనానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో పాల్గొంది. భారతదేశ సేవ కోసం ఈ సొసైటీ జాతీయ, మత సంస్థలకు శిక్షణ నిచ్చింది. ఆ సంస్థలు దేశ సేవలో, భారతీయుల సంక్షేమం కోసం కృషి చేయాల్సి ఉంటుంది.

### (డి) 1 మార్కు ప్రశ్నలు

**1. 'సతి' దురాచారాన్ని నిషేధించిన సంవత్సరం?**

**జవాబు:–** క్రీ.శ. 1829 డిసెంబర్ 4

**2. వితంతు పునర్వివాహాలకు చట్టబద్ధత కల్పించిన సంవత్సరం?**

**జవాబు:–** క్రీ.శ. 1856

**3. ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (AITUC) ను ఎవరు, ఎప్పుడు స్థాపించారు?**

**జవాబు:–** N.M. జోషి, 1920

**4. క్రైస్తవ మిషనరీ సంస్థల పాఠశాలలను ప్రజలు ఎందుకు ఆదరించలేదు?**

**జవాబు:–** క్రైస్తవ మిషనరీ సంస్థలు తమ పాఠశాలల్లో క్రైస్తవ మత విద్యను ఎక్కువగా బోధించడం వలన వాటిని ప్రజలు ఆదరించలేదు.

# 57 భారత స్వాతంత్ర్యోద్యమ పోరాటం
# 1857 తిరుగుబాటు

భారతదేశ చరిత్రలో క్రీ.శ. 1857 సంవత్సరం ఒక విశిష్ట ఘట్టానికి ప్రతీకగా నిలిచింది. భారతదేశంలో ఆంగ్లేయుల పరిపాలనకు మొదటిసారిగా ఒక సంఘటిత సవాలు (formidable challenge) ఎదురైంది. ఉత్తర భారతదేశం మరియు మధ్య భారత ప్రజలు బ్రిటీష్ వారి పరిపాలనకు వ్యతిరేకంగా ఒక మహా తిరుగుబాటును లేవదీసి, దాదాపుగా బ్రిటీష్ వారిని, భారతదేశం నుండి వెళ్లగొట్టుటకు ప్రయత్నం చేశారు. ఈ తిరుగుబాటు రావడానికి ఏ ఒక్క కారణమో జవాబుదారీ కాదు. ఈ తిరుగుబాటు, తూర్పు ఇండియా వర్తక సంఘం (ఈస్టిండియా కంపెనీ) వారి స్వార్థపూరిత మరియు భారతీయులను అణగదొక్కే పాలనా విధానం వలన ఎన్నో బాధలు పడ్డ భారతీయులు సంఘటితమై చేసిన పోరాటం. క్రీ.శ. 1857లో జరిగిన సంఘటనలు, తూర్పు ఇండియా వర్తక సంఘం పరిపాలనలో భారత సమాజంలోని దాదాపు ప్రతి వర్గానికి చెందిన ప్రజలు పడ్డ బాధలను ప్రతిబింబిస్తాయి. ఆ విధంగా తూర్పు ఇండియా వర్తక సంఘం వారి ప్రధాన లక్ష్యమైన తక్కువగా పనిచేయడం, ఎక్కువ ఆదాయాన్ని పొందడం అనే దానికి వ్యతిరేకంగా కోపోద్రిక్తులైన భారతీయులు చేసిన పోరాటమే ఈ తిరుగుబాటు.

# 58 1857 తిరుగుబాటు

ముందు పాఠంలో, మీరు 1857 తిరుగుబాటుకు కారణాలు మరియు అది జరిగిన తీరుగురించి చదివారు. ఈ తిరుగుబాటు మొత్తంగా ఒక పురాతన చారిత్రక దశను అంతం చేసి, క్రొత్త దశకు బీజంనాటిన ఒక చారిత్రాత్మక ఘటనగా నిలిచింది. ఈ తిరుగుబాటు వలన భారతదేశంలో కంపెనీ పరిపాలన అంతమై, బ్రిటీషు పాలకుల ఆధీనంలో ప్రత్యక్ష ప్రభుత్వం ఏర్పడింది. భారతీయుల దృక్పథం నుండి చూస్తే, ఈ తిరుగుబాటు విఫలమైనప్పటికీ ఈ అనుభవం నుండి నేర్చుకున్న పాఠాల ద్వారా, ఒక విజయవంతమైన జాతీయ పోరాటం చేయడానికి నాంది అయింది. ఆ విధంగా ఈ తిరుగుబాటు బ్రిటీష్‌వారు మరియు భారతీయులు ఇరువురికి చాలా ప్రధాన అంశంగా నిలిచింది.

**వ్యాసరూప సమాధాన ప్రశ్నలు (8 మార్కులు)**

**1. 1857 తిరుగుబాటు స్వరూప, స్వభావాలను వివరించండి?**

**జవాబు:-** 1857 తిరుగుబాటు స్వరూప, స్వభావాలపై చరిత్రకారుల్లో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఇది కేవలం సిపాయిల తిరుగుబాటా?, సిపాయిల్లోని అసంతృప్తి వల్ల చెలరేగిన అలజడా? లేక దీనికి ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంగా భావించవచ్చా?, ఇది వ్యవస్థీకృత ప్రణాళికాబద్ధ తిరుగుబాటా? లేక అప్పటికప్పుడు మొదలైన తిరుగుబాటా? ఈ తిరుగుబాటు భారతీయులందరి ఆకాంక్షలను ప్రతిఫలిస్తుందా? లేక కేవలం స్థానిక తిరుగుబాటా?.

ఇలాంటి పలు కీలక ప్రశ్నలు చరిత్రకారుల్లో వాదనాంశాలు అయ్యాయి. వీటిలోని ప్రతి ప్రశ్నకు అవునని సమాధానమివ్వడానాకి అవసరమైన సమర్థనాంశాలను ఈ తిరుగుబాటు సమకూర్చడం విశేషం. 1857 తిరుగుబాటు మొదట్లో సిపాయిల్లోనే ప్రారంభమయినప్పటికీ, అనంతరం అత్యంత శీఘ్రగతిన దాదాపు దేశమంతటా పాకింది. సిపాయిలు ఢిల్లీకి తరలివెళ్ళి బహదూర్‌షాను చక్రవర్తిగా ప్రకటించడం ద్వారా తిరుగుబాటును ఒక విప్లవంతో కూడిన యుద్ధంగా మార్చారు. అంతేకాకుండా ఈ తిరుగుబాటు కేవలం సిపాయిలకే పరిమితం కాలేదు. తిరుగుబాటుకు ముందు, తరువాత కూడా బ్రిటిష్ వారి అధికారానికి వ్యతిరేకంగా అక్కడక్కడా భిన్న స్థాయిలో తిరుగుబాట్లు చెలరేగాయి.

సిపాయిల తిరుగుబాటు సామాన్య జనంలో బ్రిటిష్ వారి శక్తి, అధికారం పట్ల ఉన్న భ్రమలను తొలగింపజేశాయి. దాంతో సామాన్య ప్రజలు తమ చేతికందిన ఆయుధం (గొడ్డళ్లు, బరిశలు, బల్లాలు మొదలైనవి) తో స్థానికంగా తిరుగుబాటులో పాల్గొన్నారు. సిపాయి దళాలు లేనిచోట కూడా ప్రజలు తిరుగుబాటు చేశారు. బ్రిటిష్ వారి పాలనలో అష్టకష్టాలు పడుతున్న రైతులు, ఇతర వృత్తుల వారు, సాధు సన్యాసులు, అధికారం కోల్పోయిన జమీందార్లు, దేశభక్తి

కల్గిన నాయకులు, రాజులు... ఇలా దాదాపు అన్ని వర్గాల వారు తిరుగుబాటులో పాల్గొన్నారు. సిపాయిల ఆసక్తులు, సామాన్య ప్రజానీకం ఆసక్తులతో సమన్వయం కావడంతో తిరుగుబాటుకు ఒక రాజకీయ రూపం వచ్చింది. అయితే తిరుగుబాటుకు ముందు బ్రిటిష్ వారిపై తిరుగుబాటుకు కొందరు సంస్థానాధీశులు, దేశభక్తి గల నేతలు ప్రణాళికలు సిద్ధం చేసినప్పటికీ, సిపాయిల్లో తిరుగుబాటు అకస్మాత్తుగానే ప్రారంభం కావడంతో, ప్రణాళికాబద్ధ ఉద్యమానికి సమయం లేకుండా పోయింది. మరోవైపు తిరుగుబాటును కేవలం స్థానికంగా చోటుచేసుకున్న అలజడిగా భావించలేము. ఇది ఉత్తర, మధ్య భారతదేశమంతటా వ్యాపించింది. అంతేకాకుండా ఈ తిరుగుబాటును అణచివేయడానికి బ్రిటిష్‌వారు చేసిన కృషిని బట్టికూడా తిరుగుబాటు తీవ్రతను అర్థం చేసుకోవచ్చు.

**2. 1857 తిరుగుబాటు విఫలం కావడానికి కారణాలేంటి?**

**జవాబు:–** "కర్ణుడి చావుకి పలు కారణాలు" అన్నట్లుగా 1857 తిరుగుబాటు విఫలం కావడానికి కూడా అనేక కారణాలున్నాయి. అవి:

1. తిరుగుబాటు వ్యవస్థీకృత, ప్రణాళికబద్ధ యుద్ధంలా కాకుండా అకస్మాత్తుగా ప్రారంభమైంది.
2. తిరుగుబాటుదారులకు ప్రజల మద్దతు లభించింది కానీ దేశం మొత్తం వారి వెనుక నిలువలేదు.
3. వ్యాపారులు, వడ్డీ వ్యాపారులు, విద్యావంతులు, పెద్ద జమీందార్లు, దేశంలోని అనేక రాష్ట్రాల పాలకులు తిరుగుబాటులో పాల్గొనకపోగా, తిరుగుబాటును అణచడంలో బ్రిటిష్ వారికి సహకరించారు.
4. వ్యాపారులు, వడ్డీ వ్యాపారులపై దాడి చేసి, వారి ఖాతా పుస్తకాలను తిరుగుబాటుదారులు కాల్చివేయడంతో వారు తిరుగుబాటుదారులకు మద్దతివ్వలేదు. బ్రిటిష్‌వారిని అభివృద్ధి కారక, ఆధునిక శక్తులుగా భావించిన విద్యావంతులు తిరుగుబాటుకు మద్దతివ్వలేదు. విదేశీ వ్యాపారం ద్వారా అత్యధిక లాభాలు గడించిన పెద్ద వ్యాపారులు తిరుగుబాటు విఫలం కావాలనే కోరుకున్నారు. బ్రిటిష్ వారికి సాయపడటం ఆనందకర, గర్వపడే విషయంలా పెద్ద జమీందారులు భావించారు.
5. స్వార్థపూరితులైన స్వదేశీ రాజులు బ్రిటిష్ వారికే మద్దతిచ్చారు. గ్వాలియర్, సింధియా, ఇండోర్, హోల్కర్, హైదరాబాద్, జోధ్‌పూర్, పాటియాలా, నభా, జింద్, భోపాల్, కాశ్మీర్, నేపాల్ ల పాలకులు, సంస్థానాధీశులు బ్రిటిష్ వారికి భయపడో, వారు చూపిన తాయిలాలకు ఆశపడో వారికే సహకరించారు.
6. తిరుగుబాటుదారుల్లోని అనైక్యత 1857 తిరుగుబాటు వైఫల్యానికి మరో ప్రధాన కారణం. తిరుగుబాటుకు నాయకత్వం వహించిన వారి మధ్య సమన్వయం, పరస్పర వ్యూహాత్మక సహకారం, సమాచార 'సౌకర్యం... మొదలైనవి లేకపోవడం బ్రిటిష్ వారికి కలిసొచ్చింది. దాంతోపాటు అప్పటికి ప్రజల్లో జాతీయవాద భావనలు లేకపోవడంతో వారి మధ్య ఐక్యత లోపించింది.
7. తిరుగుబాటుదారుల వద్ద ఆధునిక ఆయుధ సంపత్తి లేకపోవడంతో వారు బ్రిటిష్ సైన్యాన్ని సమర్థంగా ఎదుర్కోలేకపోయారు.
8. తిరుగుబాటును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న బ్రిటిష్ పాలకులు దాన్ని అణచడానికి సర్వశక్తులు ఒడ్డారు.

**3. 1857 తిరుగుబాటు అనంతరం దేశ పాలనా వ్యవస్థలో వచ్చిన మార్పులేవి?**

జవాబు – బ్రిటిష్ వారికి 1857 తిరుగుబాటు అనూహ్యం. ఆశ్చర్యకరం. అయితే భారతీయుల్లో అప్పుడప్పుడే ప్రారంభమవుతున్న జాతీయ వాద భావనలను బ్రిటిష్ ప్రభుత్వం త్వరితంగానే పసిగట్టింది. దాంతో తదనుగుణమైన చర్యలకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగానే తీసుకున్న కీలక నిర్ణయం – భారతదేశంలో అధికారాన్ని ఈస్టిండియా కంపెనీ నుంచి బ్రిటిష్ చక్రవర్తికి బదలాయించడం. 1858లో ఆ మేరకు బ్రిటన్ పార్లమెంట్లో ఒక చట్టం చేశారు. తత్ఫలితంగా కంపెనీ డైరెక్టర్ల నుంచి అధికారం భారతదేశ వ్యవహారాల కార్యదర్శి (Secretary of State) చేతికి వచ్చింది. ఆయన బ్రిటిష్ కేబినెట్ సభ్యుడు అయి ఉంటాడు. ఆయనకు ఒక కౌన్సిల్ సహకరిస్తుంది. గవర్నర్ జనరల్ పదం పేరు వైస్రాయ్‌గా మారింది. వివిధ దశల్లో పాలనా సంస్కరణలు చేపట్టారు. కొద్దిమంది భారతీయులతో ఇంపీరియల్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేశారు కానీ దానికి వాస్తవాధికారాలు ఇవ్వలేదు. దానిలో భారతీయ సభ్యులకు ఎన్నిక ద్వారా కాకుండా నామినేట్ చేసే విధానం ద్వారా అవకాశం కల్పించేవారు. అందువల్ల బ్రిటిష్ వారి విధేయులకే అందులో స్థానం లభించేది. 1861లో ఇండియన్ కౌన్సిల్స్ యాక్ట్ (భారతీయ మండలుల చట్టం)ను రూపొందించారు. దాని ద్వారా రాష్ట్రాలకు ఎక్కువ అధికారాలు ఇచ్చారు. దాంతో బొంబాయి, మద్రాస్, బెంగాల్‌లలో శాసన మండలులు ఏర్పాటయ్యాయి. ఆ విధంగా వివిధ దశల్లో పరిమితంగానైనా భారతీయులకు పాలనలో భాగస్వాములను చేయడం ప్రారంభించారు. సైన్య పరంగా ఈస్టిండియా సైన్యం బ్రిటిష్ రాణి సైన్యంలో కలిసిపోయింది. తిరుగుబాటులో పాల్గొన్న సైనిక దళాలపై వివక్ష చూపడం ప్రారంభించారు.

తిరుగుబాటును అణచడంలో తమకు సహకరించిన స్వదేశీ రాజులకు బహుమతిగా వారికి తమ వారసులను నియమించుకునే అధికారం కల్పించారు. తమ విలీన సిద్ధాంతాన్ని కూడా మార్చుకుని, భవిష్యత్తులో వారి రాజ్యాలను విలీనం చేసుకోబోమని కూడా హామీ ఇచ్చారు. అయితే, వారి అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం మాత్రం మానలేదు. బ్రిటిష్ వారికి సహకరించిన జమీందార్లకు మాత్రం వారి పూర్వ సార్వభౌమాధికారాన్ని తిరిగి ఇవ్వలేదు. సామాజిక సంస్కరణలు జాతీయ భావనలకు దోహదపడ్తున్నాయని గ్రహించి, సంస్కరణల విషయంలో సహకారం అందించడం మానివేశారు. తిరుగుబాటులో హిందూ, ముస్లిం మతాలు ఐక్యంగా పోరాడటాన్ని గమనించి, వారి మధ్య అపోహలు సృష్టించి, అనైక్యతను పాదుగొల్పడానికి ప్రయత్నించారు.

**(బి) లఘువ్యాస సమాధాన ప్రశ్నలు (4 మార్కులు)**

**1. 1857 తిరుగుబాటులో పాల్గొన్న వారెవరు?**

**జవాబు:–** 1857 తిరుగుబాటు ప్రధానంగా సిపాయిలతో ప్రారంభమైనా, క్రమంగా దేశంలోని దాదాపు అన్ని వర్గాల ప్రజలు అందులో పాల్గొన్నారు. ముఖ్యంగా బ్రిటిష్‌వారి విధానాలతో దారిద్ర్యంలో కూరుకుపోయిన రైతు, శ్రామిక వర్గాలు, కుల వృత్తుల వారు, సాధు సంతువులు, అధికారం కోల్పోయిన జమీందార్లు తిరుగుబాటులో కీలకపాత్ర

పోషించారు. బెంగాల్ సైన్యమంతా తిరుగుబాటులో పాల్గొంది. 20వేల మంది గ్వాలియర్ సంస్థాన సైనికులు, స్థానిక సంస్థానాధీశులైన నానాసాహెబ్, తాంతియాతోపే, ఝాన్సీరాణిలు బ్రిటిష్ సైన్యాన్ని గడగడలాడించారు. అవధ్, రోహిల్‌ఖండ్, దోఆబ్, బుందేల్‌ఖండ్, మధ్య భారతదేశం, బీహార్‌లోని చాలా ప్రాంతాలు, తూర్పు పంజాబ్ ప్రాంతాలు తిరుగుబాటులో పాల్గొన్నాయి. హిందూ, ముస్లింలు ఐక్యంగా తిరుగుబాటుకు సహకరించారు.

**2. 1857 తిరుగుబాటు ఎప్పుడు, ఎలా ప్రారంభమైంది?**

**జవాబు:-** క్రీ.శ. 1857 మే 10వ తేదీన ఈ తిరుగుబాటు మీరట్‌లో ప్రారంభమైంది అంతకుముందు కొవ్వుపూత పూయబడిన తూటాలను ఉపయోగించడానికి నిరాకరించిన 85 మంది భారతీయ సైనికులను ఉద్యోగాల నుంచి తొలగించి, వారికి 10 ఏళ్ళ జైలు శిక్ష విధించి, కాళ్ళకు సంకెళ్ళు వేసి కారాగారంలో వేశారు. దాంతో ఆగ్రహోద్రగ్యులైన సహచర సిపాయిలు వారిని విడిపించి, అక్కడి బ్రిటిష్ అధికారులను సంహరించారు. అలా తిరుగుబాటు ప్రారంభమైంది. ఆ తరువాత వారంతా ఢిల్లీకి తరలివెళ్ళి బహదూర్‌షా ను భారతదేశ చక్రవర్తిగా ప్రకటించి, దేశవ్యాప్త తిరుగుబాటుకు తెరదీశారు.

**3. 1857 తిరుగుబాటును ఒక వ్యవస్థీకృత కుట్రగా భావించవచ్చా?**

**జవాబు:-** 1857 తిరుగుబాటును ఒక ప్రణాళికాయుత, వ్యవస్థీకృత తిరుగుబాటుగా భావించలేము. అయితే అలాంటి ప్రయత్నాలు జరిగినప్పటికీ, అవి ఒక కొలిక్కి రాకమునుపే, అకస్మాత్తుగా తిరుగుబాటు ప్రారంభమైంది. దీనిని వ్యవస్థీకృత తిరుగుబాటుగా పేర్కొనే చరిత్రకారుల వాదన ప్రకారం, అనేక భారతీయ సైనిక దళాలు ఒక రహస్య సంస్థగా ఏర్పడి, 1857 మే 31వ తేదీన తిరుగుబాటు చేయాలని నిర్ణయించాయి. నానాసాహెబ్, ఫైజాబాద్‌కు చెందిన అహ్మద్‌షాలు సైనిక శిబిరాలకు సమన్వయకర్తలుగా వ్యవహరించారు. ఈ కుట్రకు సంబంధించిన విషయాన్ని వివిధ ప్రాంతాలకు చపాతీలు, ఎర్ర కలువలను పంపడం ద్వారా వ్యాపించజేశారు. ఫకీర్లు, సన్యాసులు తిరుగుబాటుకు సంబంధించిన వివరాలను వివిధ ప్రాంతాలకు చేరవేసేవారు. అయితే, ఈ చరిత్రకారుల వాదనకు ఎలాంటి రాతపూర్వక ఆధారాలు లేవు.

**4. 1857 తిరుగుబాటు ఎలా అణచబడింది?**

**జవాబు:-** 1857 తిరుగుబాటును అణచే కార్యక్రమాన్ని బ్రిటిష్ వారు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఈ తిరుగుబాటును తమ సార్వభౌమత్వానికి సవాలుగా వారు భావించారు. దాంతో వారు నిర్దయగా, విచక్షణారహితంగా తమ బలాన్ని ప్రయోగించారు. తిరుగుబాటుదారులను బహిరంగంగా ఉరితీశారు. గ్రామాలకు, గ్రామాలను తగలబెట్టారు. వేలాది మందిని జైళ్లలో వేశారు. భారత్‌లోని తమ వలస ప్రభుత్వం పట్టును కొనసాగించాలన్న పట్టుదలతో, తిరుగుబాటును అణచడం కోసం తమ సర్వశక్తులూ ఒడ్డారు. వారి ఆధునిక, భారీ సైనిక బలం ముందు తిరుగుబాటుదారులు నిలువలేకపోయారు. 1857 సెప్టెంబర్ 20న బ్రిటిష్ దళాలు ఢిల్లీని మరోసారి ఆక్రమించాయి. అక్కడి యువరాజుల

శిరచ్ఛేధనం చేశారు. బహదూర్‌షాను దేశం నుంచి వెళ్ళగొట్టగా, ఆయన రంగూన్ పారిపోయాడు. 1858 జూన్ 17న ఝాన్సీ రాణి యుద్ధ భూమిలోనే వీర మరణం పొందింది. తాంతియాతోపే ఒక జమీందారు చేసిన నమ్మకద్రోహం కారణంగా మరణించాడు. నానాసాహెబ్ కాన్పూర్‌లో ఓటమి పాలై నేపాల్ పారిపోయాడు. అలా 1859 నాటికి తిరుగుబాటు సంపూర్ణంగా అణచబడింది.

**5. 1857 తరువాతి రోజుల్లో భారతీయ కార్మికుల స్థితిగతులను వివరించండి?**

**జవాబు:–** 1857 తిరుగుబాటు అనంతరం భారతదేశ పాలన ఈస్టిండియా కంపెనీ నుంచి బ్రిటిష్ రాణి చేతుల్లోకి వచ్చింది. అయినా భారతీయ కార్మికుల దయనీయ పరిస్థితుల్లో ఎలాంటి మార్పు రాలేదు. వారికి వారాంతపు సెలవు ఉండేది కాదు. రోజుకు 12 నుంచి 16 గంటలు పనిచేయాల్సి వచ్చేది. జీతం కూడా రూ. 4 నుంచి రూ. 20 మధ్య ఉండేది. వారి ఆరోగ్యం గురించి పట్టించుకునే నాథుడే లేడు. అయితే తదనంతర పరిస్థితుల్లో 1881లో ప్రభుత్వం మొట్టమొదటి భారత కర్మాగార చట్టం చేసింది. ఇది బాల కార్మికులకు సంబంధించినది. అనంతరం 1891లో స్త్రీలకు 11 గంటల పని దినాన్ని, వారాంతపు సెలవును ప్రకటిస్తూ మరో చట్టం చేశారు.

### (సి) 2 మార్కుల ప్రశ్నలు

**1. 1857 తిరుగుబాటును అణచడంలో బ్రిటిష్ వారికి సహకరించిన స్వదేశీ రాజులెవరు?**

**జవాబు:–** స్వార్థపూరితులు, భయస్థులు అయిన గ్వాలియర్, సింధియా, ఇండోర్, హోల్కర్, హైదరాబాద్ (నిజామ్), జోధ్‌పూర్, భోపాల్, పాటియాలా, నభా, జింద్, కాశ్మీర్, నేపాల్ సంస్థానాధీశులు, పాలకులు తిరుగుబాటును అణచడంలో బ్రిటిష్ వారికి సహకరించారు.

**2. బ్రిటిష్ వారి జాత్యహంకారంపై నెహ్రూ ఏమన్నారు?**

**జవాబు:–** "భారతదేశంలో మేము (మనం) బ్రిటిష్ వారి పాలన ప్రారంభమైనప్పటి నుంచి జాతి (వర్ణ) విచక్షణను అన్ని రూపాల్లోనూ ఎదుర్కొంటున్నాం. మాటలతో, చేతలతో భారతదేశం ఒక జాతిగా, భారతీయులు వ్యక్తులుగా అవమానింపబడి, హేయంగా చూడబడుతున్నారు. దాంతో బ్రిటిష్ వారికి, భారతీయులకు మధ్య మానసిక అగాధాలు పెరిగాయి" అని బ్రిటిష్ వారి జాత్యహంకారంపై జవహర్‌లాల్ నెహ్రూ వ్యాఖ్యానించారు.

**3. ఇండియన్ సివిల్ సర్వీసెస్ (ICS) కు కొద్దిమంది భారతీయులే ఎంపికయ్యేవారు? ఎందుకు?**

**జవాబు:–** ఈ పరీక్షను లండన్‌లో, ఆంగ్ల మాధ్యమంలో నిర్వహించేవారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణులవాలంటే గ్రీక్, లాటిన్ భాషల్లో పరిజ్ఞానం అవసరం కనుక భారతీయులకు ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించడం కష్టసాధ్యమయ్యేది. అంతే కాకుండా 1878లో ఈ పరీక్షలో పాల్గొనే అర్హత వయస్సును 23 సంవత్సరాల నుంచి 19 ఏళ్ళకు తగ్గించారు.

## (డి) 1 మార్కు ప్రశ్నలు

**1. 'తుఫానును ఆపడానికి వీరు అడ్డుకట్ట లయ్యారని' ఎవరు, ఎవరి గురించి అన్నారు?**

**జవాబు:–** 1857 తిరుగుబాటును అణచడంలో తమకు సహకరించిన భారతీయ పాలకులు, నాయకులు, జమీందారుల నుద్దేశించి గవర్నర్ జనరల్ లార్డ్ కానింగ్ వ్యాఖ్యానించారు.

**2. విక్టోరియా రాణి భారతదేశ రాణి పదవిని ఎప్పుడు స్వీకరించారు?**

**జవాబు:–** క్రీ.శ. 1876 లో

**3. బ్రిటన్, ఇండియాల మధ్య సముద్రాంతర కేబుల్ వ్యవస్థను ఎప్పుడు, ఏ సముద్రం గుండా ఏర్పాటు చేశారు?**

**జవాబు:–** క్రీ.శ. 1870లో, ఎర్ర సముద్రం గుండా

**4. యుద్ధ సైనికులు, యుద్ధేతర సైనికులు అనగానేమి?**

**జవాబు:–** తిరుగుబాటులో పాల్గొన్న భారతీయ సైనికులను యుద్ధేతరులు (non-martials) అనీ, తిరుగుబాటును అణచడానికి సహకరించిన సైనికులని యుద్ధ సైనికులని బ్రిటిష్ ప్రభుత్వం వర్గీకరించింది.

# 59 భారతదేశంలో జాతీయ భావాల వృద్ధి

1858 తదనంతరం 'నవభారతం' వేగవంతంగా వృద్ధి చెందింది. జాతీయస్థాయిలో ప్రజలలో రాజకీయ చైతన్యం పెంపొందెను. భారతీయులు క్రమంగా దేశంలో ఆంగ్లేయుల విధానంలను తెలుసుకొనగలిగిరి. ఆంగ్లేయుల విధానముల ఫలితంగా జరుగుచున్న ఆర్థిక దుస్థితిని అర్ధము చేసుకొనగలిగిరి. ఆంగ్లేయుల వివక్షవిధానాలను, ఏ రంగంలో స్థానికులకు సమ అవకాశాలు ఇవ్వని వారి వైఖరి స్పష్టమయ్యెను. సంఘ సంస్కర్తలు, విద్యావంతులు ప్రజలను మేల్కొనవలసినదిగా, సమయానుకూలంగా మార్పును స్వీకరించవలసినదిగా మేల్కొలిపిరి. ప్రజలలో ఆత్మాభిమానమును, స్వేచ్ఛా భావాలను, సమగ్రతను పెంపొందించసాగిరి.

ఆంగ్లేయులు దేశంలో అనుసరించిన ఏకీకృత పాలనావిధానాలు భారతీయులలో జాతీయతాభావ వృద్ధికి మార్గమును సులభతరం చేసెను. రైల్వేలు, టెలిగ్రాం సదుపాయాలు భారతీయ నాయకుల మధ్య అవగాహన మరింత పెంపొందుటకు ఉపకరించినవి. దేశములో ప్రవేశపెట్టబడిన పాశ్చాత్య విద్యా భారతీయులకు ఆధునిక ప్రపంచానికి దగ్గరకు చేర్చినది. ముద్రణా యంత్రాల ఫలితంగా జాతీయభావాలను ప్రచురించు అనేక పత్రికలు ప్రజలకు అందుబాటులోనికి వచ్చినవి. వీటి అన్నింటి ఫలితం దేశప్రజలు తామంతా ఒక్కటే అను భావనకు దగ్గరైరి.

### (ఎ) వ్యాసరూప ప్రశ్నలు (8 మార్కులు)

**1. భారతీయుల్లో జాతీయ భావాల వ్యాప్తికి కారణమైనవి ఏమిటి? వివరించండి?**

**జవాబు:-** 1857 తిరుగుబాటు అనంతరం భారతీయుల్లో జాతీయవాద భావాలు మొగ్గతొడగడం ప్రారంభమైంది. తదనంతర పరిణామాలు, ఆంగ్లేయుల చర్యలు అనంతర కాలంలో జాతీయభావాల వ్యాప్తికి తోడ్పడ్డాయి. ముఖ్యంగా తమ అవసరాల కోసం, తమ సౌకర్యాల కోసం ఆంగ్లేయులు ప్రారంభించిన కొన్ని సదుపాయాలు, తీసుకున్న కొన్ని చర్యలు భారతీయుల్లో ఐక్యతకు కారణమయ్యాయి. వాటిలో ముఖ్యమైనవి.

**1. ఆధునిక విద్యను ప్రవేశ పెట్టడం:-** భారతదేశంలో తమ రాజకీయ, పాలన, ఆర్థిక ప్రయోజనాల పరిరక్షణ కోసం, భారతీయ గుమస్తా వర్గాన్ని తయారు చేసుకోవడం కోసం ఆంగ్లేయులు భారతదేశంలో ఆధునిక విద్యను ప్రారంభించారు. అయితే ఇది ఆధునిక, జాతీయ, స్వేచ్ఛా భావాలున్న ఒక నూతన భారతీయ విద్యావంతులైన వర్గం రూపొందదానికి కారణమైంది. వారు ఆంగ్లేయుల దోపిడీ విధానాలను అర్థం చేసుకోవడమే కాక, వాటిని భారతీయులకు వివరించడంలో

కృతకృత్యులయ్యారు. వారు పాశ్చాత్య మేధావుల భావనలను, ఆలోచనలను భారతీయ దృక్పథంతో అర్థం చేసుకుని తదనుగుణంగా జాతీయ భావాల వ్యాప్తికి కృషి చేశారు. విద్యావ్యాప్తి వలన భారతీయులకు ఆధునిక ప్రపంచం మరింత దగ్గరయింది.

**2. రవాణా సాధనాల ఏర్పాటు:–** తమ రవాణా అవసరాల కోసం బ్రిటిష్ వారు భారతదేశంలో రైల్వేలను ప్రారంభించారు. రహదారులను, వంతెనలను నిర్మించారు. ఈ రవాణా సాధనాలు కూడా భారతీయుల ఐక్యతకు దోహదపడ్డాయి. ఆ సాధనాలను ఉపయోగించుకున్న భారతీయులు సభలు, సమావేశాలు ఏర్పాటు చేసుకుని జాతీయ భావాలను వ్యాప్తి చేశారు. తపాలా కార్యాలయాలను, టెలీగ్రాఫ్ సౌకర్యాలను ఉపయోగించుకుని భావాల వ్యాప్తికి, సమాచార మార్పిడికి ప్రయత్నించారు.

**పత్రికలు, పుస్తకాలు:–** విద్యావ్యాప్తి, సాంకేతిక పరిజ్ఞాన అందుబాటు పత్రికలు, పుస్తకాల ముద్రణకు ఉపయోగపడ్డాయి. పుస్తకాలు, పత్రికల ద్వారా జాతీయ భావాల వ్యాప్తి, రాజకీయ చైతన్యం ప్రజల్లో విస్తృతంగా పెరిగింది. ఆంగ్లేయుల వివక్షాపూరిత విధానాలను ప్రజలు అర్థం చేసుకోవడం ప్రారంభించారు.

వీటన్నింటితోపాటు ఆంగ్లేయులు అనుసరించిన జాత్యహంకార ధోరణులు, ప్రజావ్యతిరేక చర్యలు, దోపిడీ విధానాలు భారతీయుల్లో జాతీయవాద భావనల వ్యాప్తికి, విస్తృతికి దోహదపడ్డాయి.

**2. భారతీయుల్లో జాతీయ భావాలు బలపడటానికి లార్డ్ లిట్టన్ తీసుకున్న చర్యలు ఎలా కారణమయ్యాయి?**

**జవాబు:–** లిట్టన్ పాలనాకాలం 1870–1880. ఈ నాలుగు సంవత్సరాల్లో లిట్టన్ అనేక భారత వ్యతిరేక చర్యలు చేపట్టాడు. ఇంగ్లండ్‌లోని నూలుమిల్లుల యజమానులకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుని భారతీయ వ్యాపారుల వ్యతిరేకత పొందాడు. భారతదేశం తీవ్ర కరవు పరిస్థితుల్లో ఉండగా ఆఫ్ఘన్ యుద్ధం చేయడం, రష్యా యుద్ధ భయాన్ని ప్రచారం చేయడం, కైజర్–ఇ–హింద్ బిరుదును స్వీకరించిన సందర్భంగా అట్టహాసంగా ఢిల్లీ దర్బార్‌ను ఏర్పాటు చేయడం లాంటి ఖర్చుతో కూడుకున్న, ఆడంబరాలకు పోవడం భారతీయులకు కోపకారణమైంది. 1878లో లిట్టన్ రూపొందించిన లైసెన్సింగ్ విధానం నుంచి యూరోపియన్లను మినహాయిస్తూ తీసుకున్న నిర్ణయం కూడా భారతీయులకు ఆగ్రహం తెప్పించింది. అదే సంవత్సరం ప్రాంతీయ భాషా పత్రికలను నిషేధిస్తూ లిట్టన్ చట్టం చేశాడు. దీని నుంచి ఆంగ్ల పత్రికలను మినహాయించాడు. ఈ చర్యలను భారతీయులు తీవ్రంగా నిరసించారు. సివిల్ సర్వీసెస్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల అర్హత వయస్సును 19 ఏళ్ళకు తగ్గించాడు. దీనికి వ్యతిరేకంగా సురేంద్రనాథ్ బెనర్జీ ఒక ఉద్యమాన్ని నడిపాడు. ఈ విధంగా లిట్టన్ అవలంబించిన భారత వ్యతిరేక విధానాలు భారతీయుల్లో జాతీయ భావాలను మరింత బలోపేతం చేసి ఉద్యమం దేశవ్యాప్తంగా విస్తరించుటకు కారణమయ్యాయి.

**3. జాతీయ భావ వ్యాప్తిలో పత్రికల పాత్ర ఎట్టిది? నాటి కాలంలో ఉన్న ముఖ్య పత్రికలేవి?**

**జవాబు:–** ప్రజాభిప్రాయాన్ని వ్యాప్తి చేసి, దానికి ఉద్యమ రూపు తీసుకురావడంలో పత్రికలది ప్రధాన పాత్ర. భారతదేశంలో 19వ శతాబ్ది చివరి నుంచి పత్రికలు అత్యంత శక్తివంతమైన పాత్రను పోషిస్తున్నాయి. ఆంగ్ల పాలకుల భారత వ్యతిరేక

విధానాలను ప్రజలకు వివరించడంలో, వాటికి వ్యతిరేకంగా ప్రజాభిప్రాయం కూడగట్టడంలో పత్రికలు కీలకపాత్ర పోషించాయి. 1875 నాటికి దేశంలో అధికారిక అంచనాల ప్రకారం, 374 పత్రికలు ప్రాంతీయ భాషల్లో, పాక్షికంగా ఆంగ్ల భాషలో, పాక్షికంగా ప్రాంతీయ భాషలో వెలువడుతున్నాయి. ఇవికాక 147 పత్రికలు కేవలం ఆంగ్లంలో వెలువడుచుండేవి. ప్రాంతీయ భాషా పత్రికలనే ప్రజలు ఎక్కువగా చదువుతుండేవారు. పత్రికల కారణంగానే కలకత్తాకు చెందిన ఈశ్వరచంద్ర విద్యాసాగర్, బొంబాయికి చెందిన దాదాబాయి నౌరోజీ, ఆలీఘర్‌కు చెందిన సయ్యద్ అహ్మద్ ఖాన్ తదితరులు జాతీయస్థాయి నాయకులు కాగలిగారు. ఆ కాలంలో బెంగాల్ నుంచి ది హిందూ, పేట్రియాట్ (ఆంగ్ల భాషలో), అమృతబజార్ పత్రిక (ఆంగ్ల, బెంగాలీ భాషల్లో) వెలువడేవి. ఇతర ప్రాంతాల నుంచి

| | | |
|---|---|---|
| బొంబాయి | : | మరాఠి (ఆంగ్లం), కేసరి (మరాఠి) |
| మద్రాస్ | : | ది హిందూ (ఆంగ్లం), స్వదేశీ మిత్రన్ (తమిళం), కేరళ పత్రిక (మళయాళం) |
| ఉత్తరప్రదేశ్ | : | ది అడ్వొకేట్ (ఆంగ్లం), ఆజాద్ (ఉర్దూ), హిందూస్థాన్, భారత్‌జీవన్ (హిందీ) |
| పంజాబ్ | : | ది ట్రిబ్యూన్ (ఆంగ్లం), కోహినూర్, అక్బరీ ఇ ఆమ్ (ఉర్దూ) |

### (బి) లఘువ్యాస సమాధాన ప్రశ్నలు (4 మార్కులు)

**1. ఆంగ్లేయుల జాత్యహంకార ధోరణులను వివరించండి?**

**జవాబు:-** 1857 తిరుగుబాటు అనంతరం ఆంగ్లేయుల్లో జాత్యహంకార ధోరణులు పెచ్చుమీరాయి. స్వపరిపాలనకు భారతీయులు అనర్హులు అని భావించేవారు. భారతీయులను హీనంగా చూస్తూ, ఏహ్య భావం వ్యక్తపరిచేవారు. తమ నివాసాలను భారతీయ నివాసాలకు దూరంగా వేరుగా నిర్మించుకునేవారు. వారి క్లబ్‌లలో భారతీయులకు ప్రవేశం లేదు. వారితో సమానంగా భారతీయులు రైళ్ళలో ప్రయాణించడం నిషిద్ధం. వారికి సేవలు చేస్తున్న భారతీయులను బానిసల్లా చూసేవారు. న్యాయపాలనలో సైతం ఈ ధోరణులను చూపారు. ఒకే తరహా నేరం చేసిన భారతీయుడికి కఠిన శిక్షను, ఆంగ్లేయుడికి తేలికపాటి శిక్షను విధించేవారు. ఎంతటి ఉన్నత విద్య చదువుకున్న వాడైనా భారతీయ మెజిస్ట్రేట్ ఆంగ్లేయుడిని విచారించడానికి అర్హుడు కాదు. ఇలాంటి జాత్యహంకార ధోరణులను ప్రదర్శించడం వల్ల భారతీయులకు వారి పట్ల శత్రుభావం మరింత పెరిగింది.

**2. భారతీయుల ఆలోచనలను సంఘ సంస్కరణ ఉద్యమాలు ఎలా ప్రభావితం చేశాయి?**

**జవాబు:-** 19వ శతాబ్ది ప్రారంభం నుంచి ఉధృతమైన సంఘ సంస్కరణ ఉద్యమాలు భారతీయుల్లోని మూఢ విశ్వాసాలను, దురాచారాలను నిర్మూలించేందుకు కృషి చేశాయి. ప్రజల్లో విద్యావ్యాప్తికి కృషి చేశాయి. దేశభక్తిని ప్రేరేపించి, జాతీయ భావనలు మొగ్గ తొడగడానికి దోహదపడ్డాయి. ఆర్య సమాజం, ప్రార్థనా సమాజ్, బ్రహ్మ సమాజం మొదలైనవి భారతీయ సంస్కృతి ఔన్నత్యాన్ని చాటేందుకు ప్రయత్నించాయి. వేదాలు విజ్ఞాన సర్వస్వాలనీ చాటి చెప్పాయి. సంస్కరణల ప్రభావంతో భారతీయుల్లో మార్పు రాసాగింది. భారతీయ సంస్కృతి ఔన్నత్యాన్ని, భారతీయుల శక్తి సామర్థ్యాలను గుర్తించసాగారు.

అదే సమయంలో విదేశీ పాలన వల్ల కలుగుతున్న నష్టాలనూ అర్థం చేసుకున్నారు. ఈ విధంగా సంఘ సంస్కరణ ఉద్యమాలు భారతీయుల్లో సానుకూల మార్పుకు కారణమయ్యాయి.

**3. 'ఇల్బర్ట్ బిల్' గురించి వివరించండి?**

**జవాబు:-** లిట్టన్ తరువాత రాజ ప్రతినిధిగా వచ్చిన లార్డ్ రిప్పన్ భారతీయ మెజిస్ట్రేట్‌లకు తెల్లజాతి ముద్దాయిలను విచారించే అధికారాలను కల్పిస్తూ ఒక చట్టం తెచ్చేందుకు ప్రయత్నించాడు. ఈ బిల్లును రిప్పన్ న్యాయ సలహా దారుడు పి.ఇ. ఇల్బర్ట్ రూపొందించినందువల్ల దీనికి 'ఇల్బర్ట్ బిల్లు' అనే పేరు వచ్చింది. ఈ బిల్లును ఆంగ్లేయులు తీవ్రంగా వ్యతిరేకించారు. చివరకు ఆంగ్ల ప్రభుత్వం ఆంగ్లేయులకు అనుకూలంగానే నిర్ణయం తీసుకుని ఆ బిల్లును వెనక్కు తీసుకుంది. దాంతో భారతీయులకు ఆంగ్లేయుల అసలు స్వరూపం స్పష్టంగా అర్థమైంది. ఆంగ్లేయుల జాత్యహంకార ధోరణులకు వ్యతిరేకంగా సంఘటితమయ్యేందుకు ఇల్బర్ట్ బిల్లు ఒక కారణమైంది.

**4. ప్రజల్లో దేశభక్తి పెంపొందుటకు దోహదపడ్డ రచనలేవి?**

**జవాబు:-** ఆంగ్లేయుల దోపిడీ విధానాలను వివరించిన ఎం.జి. రనడే, దాదాబాయి నౌరోజి, ఆర్.సి. దత్తా తదితరులు రాసిన పుస్తకాలు ప్రజలను జాగృతి పర్చడంలో కీలకపాత్ర పోషించాయి. అవే కాకుండా బకించంద్ర ఛటర్జీ రచించిన 'ఆనంద మఠం', దీనబంధు మిత్ర రాసిన 'నీల్ దర్పణ్' జాతీయవాద భావనల వ్యాప్తికి తోడ్పడ్డాయి. ఇంకా లక్ష్మీనాథ్ బైజు బారువా (అస్సామీ), విష్ణుశాస్త్రి చిప్లుకంర్ (మరాఠి), సుబ్రమణ్య భారతి (తమిళం), భరతేందు హరీష్ చంద్ర (హిందీ), అల్తాఫ్ హుస్సేన్ అలీ (ఉర్దూ) ల రచనలు ప్రాంతీయ భాషల్లో వెలువడి ప్రజల్లో దేశభక్తిని పెంపొందింపజేశాయి.

### (సి) 2 మార్కుల ప్రశ్నలు

**1. భారతీయ మేధావులను ప్రభావితం చేసిన పాశ్చాత్య తత్వవేత్తలెవరు?**

**జవాబు:-** వోల్టేర్, రూసో, లాక్, బర్క్, బెంథాం, థామస్ పెయిన్, కార్ల్ మార్క్స్, తదితర విదేశీ తత్వవేత్తల ఆలోచనా విధానాలతో భారతీయ మేధావులు ప్రభావితులయ్యారు.

**2. భారతీయ విద్యావంతులు ఆంగ్లేయులకు ఎందుకు దూరమయ్యారు?**

**జవాబు:-** విద్య ద్వారా సాధించిన విజ్ఞానంతో ఆంగ్లేయుల దోపిడీ విధానాలను అవగతం చేసుకోవడం ఒక కారణం కాగా, భారతీయ విద్యావంతులకు ఉద్యోగావకాశాల్లో ఇచ్చిన హామీని విస్మరించుట, ఉన్నతోద్యోగాలకు వారిని అనర్హులుగా ప్రకటించుట, ఇండియన్ సివిల్ సర్వీసెస్ వయోపరిమితిని 19 ఏళ్ళకు తగ్గించుట తదితర కారణాల వల్ల భారతీయ విద్యావంతులు ఆంగ్లేయ పాలనపై వ్యతిరేకతను పెంచుకున్నారు.

**3. అరవంద ఘోష్‌ను, సురేంద్రనాథ్ బెనర్జీని సివిల్ సర్వీసెస్‌కు ఎందుకు అనర్హులుగా ప్రకటించారు?**

**జవాబు:-** వయోపరిమితి కారణంగా అరవింద్‌ఘోష్‌ను, గుర్రపు స్వారీ రానందుకు సురేంద్రనాథ్ బెనర్జీని సివిల్ సర్వీసెస్‌కు అనర్హులుగా ప్రకటించారు.

# 60 భారత జాతీయోద్యమము (1885-1905)

19వ శతాబ్ది ద్వితీయ భాగంలో భారతీయులలో రాజకీయ చైతన్యం పెంపొందుటకు దోహదపడిన వివిధ అంశాలను గత పాఠంలో అధ్యయనం చేయుట జరిగెను. ఆంగ్ల పాలన నందలి వాస్తవ స్వభావమును అవగాహన చేసుకున్న భారతీయులు తామంతా సంఘటితమై పలు సంస్థలను ఏర్పాటు చేసుకొని ఉద్యమించుటకు సిద్ధమైరి. క్రీ.శ.1857లో తొలిసారిగా ఆంగ్లేయులను ఎదిరించి పోరాడిన భారతీయులు పిమ్మట క్రీ.శ.1859-60లో నీలిమందు తోటల యజమానులకు వ్యతిరేకంగా పోరాడి తమ సత్తాను చూపిరి. క్రీ.శ.1875లో రైతులకు అశాంతి మహారాష్ట్రనందలి అహమ్మద్‌నగర్, పూనాలలో ఉద్యమం రూపుదాల్చెను. రైతులే కాక కొన్ని గిరిజన వర్గాలు, నగరాలలోని ఉన్నత వర్గాలు సైతం తమ నిరసనను తిరుగుబాట్ల రూపంలో వ్యక్తపరిచిరి. విద్యావంతులైన భారతీయ మేధావులు బ్రిటీష్ సామ్రాజ్య వాద విధానాలను, ఆర్థిక దోపిడీ వ్యతిరేకించిరి. ఆంగ్లేయులు పెంచిన పన్నులను, పత్రికలపై ఆంక్షలను, విద్యా విధానాలను, లోపించిన ఉపాధి సౌకర్యాలను, ఆంగ్లేయ జాత్యాంహకారంను తీవ్రముగా భారతీయులు నిరసించిరి. భారతీయులు ప్రజాస్వామ్యానికి అనర్హులని ఆంగ్లేయులు చేసిన ప్రకటన భారతీయుల తీవ్ర ఆగ్రహానికి కారణమయ్యెను.

క్రీ.శ.1885లో 72 మంది రాజకీయ ప్రతినిధులతో భారత జాతీయ కాంగ్రెస్ అవతరించెను. జాతీయ స్థాయిలో అవతరించిన తొలి వేదిక కాంగ్రెస్. నూతన జాతీయ చైతన్యానికి రాజకీయ ఆలోచనలకు కాంగ్రెస్ ప్రతీకగా భావించబడెను. 1885 నుండి కాంగ్రెస్ కొద్దికాలంలోనే ఒక సామాన్య వేదిక స్థాయినుండి ఉద్యమ సంస్థగా మారి దేశంలోని భిన్న వర్గాల ప్రజలను, భిన్న సిద్ధాంతాల నాయకులను కలుపుకొనగలిగింది. ఈ కాలంలో భారతదేశం ఒక నూతనజాతిగా రూపాంతరం చెందగలిగెను. విస్తృతపునాదిపై నిర్మించబడిన జాతీయోద్యమం ప్రపంచ చరిత్రలోనే అతిపెద్ద ప్రజా పోరాటంగా ప్రసిద్ధి చెందెను.

# 61 భారత జాతీయోద్యమము (1905-1918)

జాతీయోద్యమ పురోగతికి తొలి తరానికి చెందిన నాయకులు గట్టి పునాది వేసిరి. ఈ నాయకుల కృషి ఫలములు జాతికి అందించలేకపోయినను తదనంతర కాలపు నాయకులకు సరిఅయిన మార్గంను చూపగలిగిరి.

క్రీ.శ.1905 – 1918 సంవత్సరముల మధ్యకాలంలో జాతీయోద్యమం మరింత ముందుకు సాగెను. స్వాతంత్ర్య ఉద్యమములో అన్ని ప్రధాన ధోరణులు ప్రవేశించినవి. ఈ పాఠంను బెంగాల్ విభజన (క్రీ.శ.1905)తో ప్రారంభించెదం. బెంగాల్ విభజన వ్యతిరేక ఉద్యమం జాతీయోద్యమానికి నూతన దిశను చూపించినది. ఈ ఉద్యమకాలము నుండి మహిళలు, విద్యార్థులు జాతీయోద్యమంలో భాగస్వామ్యులు కాగలిగిరి. ఈ కాలంలో మితవాదుల రాజ్యాంగ ధోరణులు, అతివాదుల ఉద్యమాలు సమాంతరంగా కొనసాగినవి. స్వాతంత్ర్యము కొరకు తీవ్రవాదులు చేసిన త్యాగాలను మరువలేం. ఆంగ్లేయుల 'విభజించు పాలించు' విధానం ఫలితముగా హిందూ–ముస్లిం ఐక్యత దెబ్బతిని వేర్పాటు ధోరణులు ప్రారంభమయ్యెను. మింటో–మార్లే సంస్కరణలు, మాంటేగ్–ఛేమ్స్‌ఫర్డ్ రాజ్యాంగ సంస్కరణలు ఈ కాలంలో జరిగాయి.

జాతీయోద్యమం తీవ్రస్థాయికి చేరుకొని క్రీ.శ.1918 నాటికి గాంధీ ఆగమనం ద్వారా స్వాతంత్ర్యోద్యమము చివరి దశకు చేరుకొనెను.

# 62 భారత జాతీయోద్యమము (1919-1939)

1919–1947 మధ్యకాలంను జాతీయోద్యమంలో చివరి అంకంగా చెప్పవచ్చును. ప్రపంచ చరిత్రలోనే వినూత్నమైన అహింస అను ఆయుధంతో గాంధీ జాతీయ ఉద్యమ అంతిమలక్ష్యంను 1947 నాటికి సాధించెను.

ఈ పాఠంలో 1919–1939 మధ్యకాలంలో జాతీయ ఉద్యమ గమనాన్ని మనం అధ్యయనం చేద్దాం. ఈ కాలంలో జాతీయ ఉద్యమంలో భిన్న సిద్ధాంతాలు ప్రవేశించినవి. గాంధీ సత్యాగ్రహం, భగత్‌సింగ్ విప్లవ పోరాటం, స్వరాజ్య వాదుల శాసనసభల ప్రవేశం, నెహ్రూ సామ్యవాద భావాలు, సుభాష్‌చంద్రబోస్ ఫార్వర్డ్‌బ్లాక్ మొదలైన వేరు వేరు రాజకీయ భావాలు జాతీయోద్యమంలో చూస్తాము. ఈ దశలో యువకులు, వృద్ధులు, స్త్రీలు, పిల్లలు, మేధావులు, కార్మికులు, రైతులు అందరూ ఉద్యమంలో భాగస్వాములైరి. ఈ అధ్యాయంలో జాతీయ ఉద్యమ గమనంతో పాటు మహిళల జాగృతి, అంటరానితనానికి వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమాలు, మద్యపాన వ్యతిరేక ఉద్యమాలు మొదలగునవి అంతర్భాగాలుగా చూడగలం. కాని ఈ దశలో హిందూ–ముస్లిం సంబంధాలు నానాటికి బలహీనపడి మతోన్మాదం పెచ్చుపెరిగెను.

పూర్ణస్వరాజ్ దిశగా సాగిన ఉద్యమంలోని ముఖ్య పరిణామాలను అధ్యయనం చేసెదము.

# 63 పూర్ణ స్వరాజ్య సాధన

క్రితం పాఠంలో మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధీ నూతన జాతీయ నాయకుడుగా ఆవిర్భవించిన వైనాన్ని చదివాం. ఆయన నేతృత్వంలో స్వాతంత్ర్యోద్యమం నూతన మలుపు తిరిగింది. ఆధునిక యుగంలో ప్రంచంలో కనివినీ ఎరుగని ప్రజా ఉద్యమంగా జాతీయోద్యమం మారిపోయింది.

ఎంతటి శక్తి వంతమైన సామ్రాజ్యమైన శాంతియుత ప్రజా ఉద్యమ ధాటికి నిలువలేదని జాతీయోద్యమం నిరూపించింది. శాంతియుత రాజ్యాంగ పద్ధతుల ద్వారా స్వాతంత్ర్యాన్ని ఎలా పొందవచ్చు మన జాతీయోద్యమం ఒక ఉదాహరణ.

ఈ పాఠంలో జాతీయోద్యమంలోని తుది ఘట్టాలను గురించి చదువుతాం. రెండవ ప్రపంచ యుద్ధం జాతీయోధ్యమంపై కల్గించిన ప్రభావం, బ్రిటిషు వైఖరిలో వచ్చిన మార్పును ప్రముఖంగా ప్రస్తావిస్తాం. అధికార మార్పిడిలో, దేశ విభజనలో తలెత్తిన సమస్యలను గుర్తిస్తాం. మన పెద్దల యొక్క త్యాగ ఫలంగా స్వాతంత్ర్యం సిద్ధిఇంచిందని మనన చేసుకుంటాం. ఈ స్వాతంత్ర్యాన్ని గౌరవించి, దేశ సమైక్యతకు కృషి చేయడం మన విధి.

### వ్యాసరూప ప్రశ్నలు (8 మార్కులు)

**1. ఆగస్ట్ ప్రతిపాదన, క్రిప్స్ ప్రతిపాదనలేమిటి? వాటిని కాంగ్రెస్ ఎందుకు తిరస్కరించింది?**

**జవాబు:-** 1940 నాటికి రెండవ ప్రపంచ యుద్ధంలో జర్మనీ ఘన విజయాలు సాధిస్తూ దూసుకుపోతోంది. ఈ సమయంలో భారతదేశంలో జాతీయ కాంగ్రెస్ మద్దతు బ్రిటన్‌కు తప్పనిసరైంది. కేంద్రంలో తాత్కాలిక జాతీయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే యుద్ధంలో బ్రిటన్‌కు సహాయపడగలమని కాంగ్రెస్ ప్రతిపాదించింది. ఈ సందర్భంగా అప్పటి వైస్రాయ్ ఒక ప్రకటన చేశాడు. దానినే ఆగస్ట్ ప్రతిపాదన అంటారు. దానిలోని ముఖ్యాంశాలు (1) యుద్ధ విరమణ తరువాత డొమినియన్ ప్రతిపత్తి పద్ధతిలో పూర్తి బాధ్యతాయుత ప్రభుత్వ స్థాపన (2) అల్ప సంఖ్యాకుల (ముస్లింలు) సమ్మతి లేకుండా బ్రిటిష్ ప్రభుత్వ ప్రస్తుత బాధ్యతలేవీ ఏ ప్రభుత్వానికి బదిలీ చేయబడవు. ఈ ప్రతిపాదనల వల్ల దేశంలోని మతోన్మాద శక్తులకు బలం చేకూరింది. ఈ ప్రతిపాదనలను కాంగ్రెస్ నిర్ద్వంద్వంగా తోసి పుచ్చింది. ఈ లోపు రెండో ప్రపంచ యుద్ధములో సోవియట్ యూనియన్‌పై జర్మనీ దాడి చేసింది. జపాన్ రంగూన్‌ను ఆక్రమించి భారత సరిహద్దుల్లోకి వచ్చింది. ఈ పరిస్థితుల్లో భారతీయుల సహకారం అవసరమని గుర్తించిన బ్రిటన్ ప్రభుత్వం 1942లో కేబినెట్ మంత్రి అయిన సర్ స్టాఫర్డ్ క్రిప్స్‌ను రాయబారిగా భారత్‌కు పంపించింది. ఆయన జాతీయ నాయకులతో విస్తృతంగా చర్చించి పలు ప్రతిపాదనలు చేశాడు. అవి

1. యుద్ధానంతరం భారతదేశానికి డొమినియన్ ప్రతిపత్తి

2. రాష్ట్ర శాసనసభలచే ఎన్నుకోబడిన, స్వదేశీ రాజులు నియమించిన సభ్యులచే రాజ్యాంగ పరిషత్ ఏర్పాటు

3. నూతన రాజ్యాంగాన్ని ఆమోదించని రాష్ట్రాలు, బ్రిటిష్ వారితో ప్రత్యేక ఒడంబడిక చేసుకుని తమ భవిష్యత్తును తామే నిర్ణయించుకోవచ్చు.

4. తక్షణమే అధికార బదిలీ జరగదు

5. ప్రస్తుతం రక్షణ వ్యవహారాల్లో బ్రిటన్ నియంత్రణ కొనసాగుతుంది.

ఈ ప్రతిపాదనలను కాంగ్రెస్ తిరస్కరించింది. జాతీయ ప్రభుత్వ ఏర్పాటే ఏకైక ప్రత్యామ్నాయమని పేర్కొంది. పాకిస్తాన్ ఏర్పాటు ప్రక్రియపై స్పష్టత లేకపోవడంతో ముస్లిం లీగ్ కూడా ఈ ప్రతిపాదనలను తిరస్కరించింది.

**2. భారత స్వాతంత్ర్యోద్యమంలో 'క్విట్ ఇండియా' ఉద్యమ ప్రభావం ఏమిటి?**

**జవాబు:-** క్రిప్స్ ప్రతిపాదనలను అన్ని రాజకీయ పక్షాలు తిరస్కరించడంతో ప్రత్యక్ష ఉద్యమం ద్వారానే స్వాతంత్ర్యం సాధ్యమని భావించిన కాంగ్రెస్ 1942 ఆగస్ట్ 8న 'క్విట్ ఇండియా' తీర్మానాన్ని ఆమోదించింది. ఈ సందర్భంగా గాంధీజీ మాట్లాడుతూ "మనం భారత దేశానికి స్వేచ్ఛను కల్పిద్దాం లేదా ఆ ప్రయత్నంలో మరణిద్దాం... సాధించు లేదా మరణించు DO OR DIE" అనే నినాదాన్ని ఉపదేశించాడు. శాంతియుత పద్ధతుల్లోనే ఉద్యమం సాగాలని కోరాడు. 'భారత్ బోధ్' అంటే దేశవ్యాప్తంగా ప్రజలు ఆ ఉద్యమంలో పాల్గొన్నారు. ఈ ఉద్యమాన్ని అణచివేసేందుకు బ్రిటిష్ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంది. ఉద్యమం ప్రారంభం కావడానికి ముందే ఆగస్ట్ 9వ తేదీననే గాంధీజీ, నెహ్రూ సహా జాతీయ నాయకులందరినీ అరెస్ట్ చేసింది. కాంగ్రెస్‌ను నిషేధించింది. అయినా ఉద్యమం ఆగలేదు. నాయకుల అరెస్టులతో ప్రజలు మరింత ఆగ్రహోద్రగ్యులై దేశవ్యాప్తంగా హర్తాళ్లు, నిరసన ప్రదర్శనలు, సమావేశాలు జరిపారు. బొంబాయి, ఢిల్లీ, కలకత్తా, అమృతసర్, నాగ్‌పూర్ సహా అన్ని ప్రధాన నగరాల్లో ఉద్యమం తారాస్థాయికి చేరింది. అన్ని రాజకీయ పక్షాలు ఉద్యమంలో పాల్గొన్నాయి. ప్రభుత్వ దమనకాండతో ఉద్యమం హింసాత్మకంగా మారింది. పోలీస్‌స్టేషన్లపై దాడులు, రవాణా సౌకర్యాల ధ్వంసం, సహాయనిరాకరణ జోరందుకున్నాయి. అయితే ఈ ఉద్యమాన్ని ప్రభుత్వం పాశవికంగా అణచివేసింది. అరెస్టులు, స్త్రీలపై అత్యాచారాలు, లాఠీ చార్జీలు, కాల్పులు సర్వసాధారణమయ్యాయి. అణచివేయబడినప్పటికీ క్విట్ ఇండియా ఉద్యమం భారత స్వాతంత్రోద్యమ ప్రస్థానంలో కీలక మలుపుగా చరిత్రలో నిల్చిపోయింది. భారత్‌ను వీడక తప్పదన్న విషయం ఈ ఉద్యమం ద్వారా బ్రిటిష్ వారికి స్పష్టమయింది.

**3. భారత జాతీయోద్యమంలో ఆజాద్ హింద్ ఫౌజ్ (భారత జాతీయ సైన్యం) పాత్రను వివరించండి?**

**జవాబు:-** క్విట్ ఇండియా ఉద్యమం తరువాత జాతీయోద్యమంలో కొంత స్తబ్దత నెలకొంది. జాతీయ నాయకులంతా జైళ్ళలో ఉండటం, నూతన నాయకత్వ కొరత ఉద్యమ ఉధృతిని తగ్గించాయి. అయితే ఇదే కాలంలో దేశం వెలుపల స్వాతంత్ర్య పోరాటాన్ని కొనసాగించిన నేత నేతాజీ సుభాష్ చంద్రబోస్. విదేశీ సహకారంతో, అవసరమైతే యుద్ధం చేసి స్వాతంత్ర్యం సాధించాలన్న లక్ష్యంతో ఆయన భారత్ నుంచి తప్పించుకుని సోవియట్ యూనియన్ వెళ్ళాడు. అయితే సోవియట్ యూనియన్ ప్రపంచ యుద్ధంలో బ్రిటన్‌కు మిత్రపక్షం కావడంతో బోస్ ప్రయత్నం సఫలం కాలేదు. దాంతో

ఆయన జర్మనీ వెళ్ళి అక్కడి నుంచి సింగపూర్ మీదుగా జపాన్‌వెళ్ళి ఆ దేశ సాయం కోరాడు. భారత్‌ను ఆక్రమించుకునే ఉద్దేశ్యం తమకు లేదని, బ్రిటన్ తమ శత్రువని, స్వాతంత్ర్య పోరాటంలో భారత్‌కు సహకరిస్తామని జపాన్ ప్రధాని బోస్‌కు హామీ ఇచ్చాడు. అనంతరం 1943 అక్టోబర్‌లో బోస్ సింగపూర్‌లో ఆజాద్ హింద్ విప్లవ ప్రభుత్వాన్ని (స్వేచ్ఛా భారత తాత్కాలిక ప్రభుత్వం) ఏర్పర్చాడు. ఈ ప్రభుత్వాన్ని 9 దేశాలు గుర్తించాయి. బోస్ ఆగ్నేయాసియాలోని భారతీయులను జపాన్ చేతికి చిక్కిన భారతీయ యుద్ధ ఖైదీలతో కలిసి భారత జాతీయ సైన్యాన్ని పునర్వ్యవస్థీకరించాడు. ఝాన్సీ లక్ష్మీ పేరుతో ఒక మహిళా సైన్య విభాగాన్ని కూడా ఏర్పర్చాడు.

జైహింద్, ఛలో ఢిల్లీ నినాదాలతో ఆ సైన్యం జపాన్ సైన్యంతో కలిసి బర్మా నుంచి ఇండియా బయల్దేరింది. ఈ సైన్యాలు మొదట్లో కొన్ని విజయాలు సాధించినా, చివరకు విఫలమయ్యాయి. జపాన్‌పై అమెరికా దాడులు తీవ్రం కావడంతో జపాన్ సేనలు స్వదేశానికి వెళ్లాల్సి రావడంతో భారత జాతీయ సైన్యం బ్రిటన్ సైన్యాన్ని ఎదుర్కోలేకపోయింది. అనంతర పరిణామాల్లో జపాన్ ప్రపంచ యుద్ధంలో ఓడిపోయి మిత్ర పక్షాలకు లొంగిపోయింది. దాంతో బోస్ ఆశయం నెరవేరలేదు. ఆ తరువాత ఒక విమాన ప్రమాదంలో సుభాష్ చంద్రబోస్ మరణించడం ఆజాద్ హింద్ ఫౌజ్‌ను తేరుకోలేని దెబ్బ తీసింది. ఓటమి పాలైనప్పటికీ బోస్‌సేన భారతీయుల స్వాతంత్ర్య ఆకాంక్షను ప్రపంచానికి చూపింది.

**4. మౌంట్ బాటన్ ప్రణాళికను వివరించండి?**

**జవాబు:-** 1947 మార్చిలో వేవెల్ స్థానంలో మౌంట్‌బాటన్ రాజప్రతినిధిగా భారత్ వచ్చాడు. కాంగ్రెస్, ముస్లింలీగ్ నాయకులతో చర్చలు జరిపి ఒక ప్రణాళికను సిద్ధం చేశాడు. ఈ ప్రణాళికను అనుసరించి

i) 1947 ఆగస్ట్ 15న భారత్‌కు స్వాతంత్ర్యం ఇవ్వబడుతుంది.

ii) భారత్ రెండుగా అనగా ఇండియన్ యూనియన్, పాకిస్తాన్ అను రెండు స్వతంత్ర దేశాలుగా విడిపోతుంది.

iii) స్వదేశీ రాజులు ఇండియన్ యూనియన్‌లో కానీ, పాకిస్తాన్‌లో కానీ చేరవచ్చు. లేదా స్వతంత్రంగా ఉండవచ్చు.

iv) ప్రజాభిప్రాయం తీసుకున్న తరువాత బెంగాల్, పంజాబ్ రాష్ట్రాల విభజన జరుగుతుంది.

v) ఇప్పుడున్న రాజ్యాంగ సభ కొనసాగుతుంది. పాకిస్తాన్‌కు వేరే రాజ్యాంగ సభ ఏర్పాటవుతుంది.

మౌంట్ బాటన్ ప్రతిపాదనలు ఆమోదయోగ్యం కానప్పటికీ అప్పుడున్న పరిస్థితుల్లో అంతకుమించిన పరిష్కారం, ప్రత్యామ్నాయం లేకపోవడంతో వాటికి కాంగ్రెస్ ఆమోదం తెలిపింది. దేశవిభజనకు అంగీకరించింది.

మౌంట్ బాటన్ ప్రతిపాదనలపై

"మన ఇరు పక్షాలు (హిందూ, ముస్లింలు) ఒక అంగీకారానికి రాలేకపోయినప్పుడు రాజప్రతినిధికి మరో గత్యంతరం ఏముంటుంది?" అని గాంధీజీ వ్యాఖ్యానించారు. ముస్లింలీగ్ మత రాజకీయాలను బ్రిటిష్ ప్రభుత్వం పెట్టి పోషిస్తూ దేశ విభజనకు కారణమైందన్న విషయం నిర్వివాదాంశం. అందుకే "దేశ విభజనలో బ్రిటిష్ వారు పోషించిన పాత్ర క్షంతవ్యం కాదు" అని నెహ్రూ పేర్కొన్నారు.

### (బి) లఘువ్యాస సమాధాన ప్రశ్నలు (4 మార్కులు)

**1. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో దేశంలోని కాంగ్రెస్ మంత్రివర్గాలన్నీ ఎందుకు రాజీనామా చేశాయి?**

**జవాబు:–** 1939 సెప్టెంబర్‌లో రెండో ప్రపంచ యుద్ధం ప్రారంభమైంది. సామ్రాజ్య కాంక్షతో హిట్లర్ పోలండ్‌పై దాడి చేశాడు. పోలండ్‌కు మద్దతుగా బ్రిటన్, ఫ్రాన్స్‌లు జర్మనీపై యుద్ధానికి దిగాయి. జాతీయ కాంగ్రెస్‌ను కానీ, రాష్ట్రాల్లోని కాంగ్రెస్ మంత్రి వర్గాలను కానీ సంప్రదించకుండానే జర్మనీకి భారత్ శత్రు రాజ్యమని బ్రిటన్ ప్రకటించింది. ఫాసిస్ట్, నాజిస్ట్ నియంతృత్వానికి జాతీయ కాంగ్రెస్ వ్యతిరేకమే అయినా, బానిసత్వంలో మగ్గుతున్న తాము ఇతరుల స్వాతంత్ర్యానికి ఎలా సాయపడగలమని కాంగ్రెస్ భావించింది. యుద్ధ లక్ష్యాలేంటో చెప్పాలని బ్రిటన్‌ను కోరింది. మా స్వాతంత్ర్యాన్ని గుర్తిస్తేనే యుద్ధంలో మద్దతు ఇస్తామని స్పష్టం చేసింది. ఈ సూచనలను బ్రిటన్ పట్టించుకోకపోవడంతో 1939 అక్టోబర్, నవంబర్‌లలో దేశంలోని కాంగ్రెస్ మంత్రి వర్గాలన్నీ రాజీనామా చేశాయి. నాజీ నియంతృత్వానికి, భారత్‌లో బ్రిటన్ నియంతృత్వానికి తేడా లేదని గాంధీజీ బ్రిటన్‌కు స్పష్టం చేశాడు.

**2. ప్రపంచ యుద్ధానంతరం బ్రిటన్ వైఖరిలో మార్పు రావడానికి కారణాలేమిటి?**

**జవాబు:–** రెండో ప్రపంచ యుద్ధంలో విజయం సాధించినప్పటికీ బ్రిటన్ సైనికంగా, ఆర్థికంగా కుంగిపోయింది. స్వదేశంలోనూ పరిస్థితులు దిగజారాయి. అదీగాక యుద్ధానంతరం అగ్రరాజ్యాలుగా ఆవిర్భవించిన అమెరికా, రష్యాలు భారత స్వాతంత్ర్య పోరాటానికి మద్దతు తెలిపాయి. మరోవైపు 1945లో బ్రిటన్‌లో జరిగిన ఎన్నికల్లో లేబర్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఆ పార్టీ గతంలో భారత్‌కు స్వాతంత్ర్యం ఇవ్వడానికి అంగీకరించింది. భారత్‌పై సానుభూతి గల క్లెమెంట్ అట్లీ బ్రిటన్ ప్రధాని అయ్యాడు. భారత్‌లోనూ స్వాతంత్ర్యోద్యమం బలోపేతమయింది. దేశవ్యాప్తంగా బ్రిటిష్ పాలనపై నిరసనలు కొనసాగుతున్నాయి. కలకత్తాలో విద్యార్థులు పోలీసులతో ప్రత్యక్షంగా సంఘర్షణకు దిగారు. 1946లో రాయల్ ఇండియన్ నౌకాదళంలోని ఒక విభాగం తిరుగుబాటు చేసింది. దేశంలోని ప్రధాన నగరాల్లో పాలన స్తంభించింది. ఈ పరిస్థితులన్నీ పరిగణనలోకి తీసుకున్న బ్రిటన్ అణు వైఖరిని మార్చుకుని, భారత్‌కు స్వాతంత్ర్యం ఇవ్వక తప్పదని నిర్ధారణకు వచ్చింది.

**3. 'కేబినెట్ రాయబారం' ప్రతిపాదన లేమిటి?**

**జవాబు:–** భారతదేశానికి అధికారాన్ని అప్పగించే విషయంలో అనుసరించాల్సిన పద్ధతులను చర్చించడం కోసం 1946 మార్చిలో బ్రిటన్ కేబినెట్ మంత్రులు ముగ్గురిని ప్రధాని క్లెమెంట్ అట్లీ భారత్‌కు పంపించాడు. ఆ మంత్రులు (పెగిక్ లారెన్స్, స్టాఫర్డ్ క్రిప్స్, ఏవీ అలెగ్జాండర్) కాంగ్రెస్, ముస్లింలీగ్ నాయకులతో చర్చలు జరిపి పలు సూచనలు చేసింది. దేశ సమైక్యతను కాపాడుతూనే రాష్ట్రాలకు ఎక్కువ స్వేచ్ఛ, అధికారాలు ఇవ్వాలని, కేంద్ర జాబితాలో రక్షణ, విదేశీ వ్యవహారాలు ఉండాలని సూచించింది. బ్రిటిష్ ఇండియాను మూడు ప్రాంతీయ రాష్ట్ర గ్రూపులుగా (ఈశాన్య, మధ్య, వాయువ్య) విభజించాలని పేర్కొంది. వాటికి మత వర్గ ప్రాతిపదికన ఎన్నికలు జరిపి నూతన రాజ్యాంగ రూపకల్పనకు 296 మంది సభ్యులు కల రాజ్యాంగ పరిషత్‌ను ఏర్పాటు చేయాలని సూచించింది. వివిధ రాజకీయ పార్టీలతో కూడిన తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని సూచించింది. అయితే ఈ ప్రతిపాదనల్లో కొన్నింటిని ఆమోదించిన కాంగ్రెస్

మరి కొన్నింటిని తిరస్కరించింది. ముస్లింలకు ఏకైక ప్రతినిధి ముస్లింలీగ్ అనే వాదనను, కాంగ్రెస్‌ను హిందూ ప్రతినిధిగా పేర్కొనడాన్ని వ్యతిరేకించింది.

**4. భారత రాజ్యాంగ ప్రవేశికలోని ముఖ్యాంశాలు ఏమిటి?**

**జవాబు:-** భారత రాజ్యాంగం రూపకల్పన 1949, నవంబర్ 26 నాటికి పూర్తయి, రాజ్యాంగ పరిషత్ ఆమోదం పొందింది. రాజ్యాంగంలోని ప్రవేశికలో రాజ్యాంగం ఆశయాలు, లక్ష్యాలను స్పష్టంగా వివరించారు.

1. అంతరంగికంగా కానీ, బాహ్యంగా కానీ అమరే ఇతర అధికారాలకు లోబడి ఉండదు అనగా భారతదేశం సార్వభౌమాధికార రాజ్యం.
2. సంక్షేమ రాజ్య సాధన, ఆర్థిక అసమానతలను తొలగించే సామ్యవాద సాధనే లక్ష్యం.
3. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం ప్రాతిపదికగా ప్రజాస్వామ్య బద్ధమైన సమాజాన్ని నెలకొల్పడం.
4. ఏ మతాన్ని ప్రోత్సహించని, మత స్వేచ్ఛను ప్రసాదించే లౌకిక రాజ్య స్థాపన
5. ప్రజాస్వామ్య గణతంత్ర అనగా ప్రజలే సార్వభౌమాధికారులు. ప్రజలచే ఎన్నుకోబడిన ఈ నిర్దిష్ట కాల పరిమితితో కూడిన ప్రభుత్వ పరిపాలన ఉంటుంది. ఆ విధంగా భారత సర్వస్వతంత్ర, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర దేశంగా ఆవిర్భవించింది.

**(సి) 2 మార్కుల ప్రశ్నలు**

**1. క్రిప్స్ ప్రతిపాదనలకు గాంధీజీ, నెహ్రూల స్పందన ఏమిటి?**

**జవాబు:-** 'దివాలా తీయు బ్యాంకు మీద రాబోయే తేదీ వేసి ఇచ్చిన చెక్కు' అని గాంధీజీ వ్యాఖ్యానించాడు. ఈ ప్రతిపాదనలు చదవగానే తీవ్ర నిరాశానిస్పృహలకు లోనయ్యానని, ఈ ప్రతిపాదనలకు అంగీకరిస్తే దేశం ముక్క చెక్కలవుతుందని నెహ్రూ ఆవేదన వ్యక్తం చేశాడు.

**2. 1946 నాటి రాజ్యంగ పరిషత్ ఎన్నికల ఫలితాలేమిటి?**

**జవాబు:-** 1946 జులైలో జరిగిన రాజ్యాంగ పరిషత్ ఎన్నికల్లో కాంగ్రెస్, దాని మిత్ర పక్షాలకు 210 స్థానాలు లభించగా, ముస్లింలీగ్‌కు 75 స్థానాలు లభించాయి. దీంతో రాజ్యాంగబద్ధంగా పాకిస్తాన్‌ను సాధించుట అసాధ్యమని భావించిన ముస్లింలీగ్ ప్రత్యక్ష చర్యలకు దిగింది. మతకలహాలకు పాల్పడింది.

**3. భారత తాత్కాలిక ప్రభుత్వం ఎప్పుడు ఏర్పడింది?**

**జవాబు:-** 1946 సెప్టెంబర్‌లో జవహర్‌లాల్ నెహ్రూ, నాయకత్వంలో భారత తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. అక్టోబర్‌లో ముస్లింలీగ్ ప్రభుత్వంలో చేరింది. డిసెంబర్ 9న రాజ్యాంగ పరిషత్ తొలి సమావేశం జరిగింది. బాబూ రాజేంద్రప్రసాద్ రాజ్యాంగ పరిషత్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు.

**4. స్వాతంత్ర్యంతో పాటు వచ్చిన విషాదమేమిటి?**

**జవాబు:-** దేశ విభజన సృష్టించిన మతకలహాలు, మారణకాండ దేశానికి పెను విషాదాన్ని మిగిల్చింది. సరిహద్దు నుంచి కాందిశీకులు తమ ఆస్తిపాస్తులను, కుటుంబ సభ్యులను కోల్పోయి వలస వెళ్ళాల్సి వచ్చింది.

**5. జిన్నా ద్విజాతి సిద్ధాంతాన్ని వివరించండి?**

**జవాబు:-** 1906లో ముస్లింలీగ్ ఏర్పడినా, పాకిస్తాన్ ఏర్పాటు ఆలోచన 1940ల వరకు వారికి రాలేదు. మహమ్మద్ అలీ జిన్నా ద్విజాతి సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. హిందూ, ముస్లింలు మత, సాంస్కృతిక పరంగా రెండు ప్రత్యేక జాతులనీ, అందువల్ల వారి శాంతియుత సహజీవనం సాధ్యం కాదని జిన్నా దృఢాభిప్రాయం. అందువల్ల భారతదేశాన్ని హిందుస్థాన్, పాకిస్థాన్ అనే రెండు ప్రత్యేక దేశాలుగా విభజించాలనే ఒక తీర్మానాన్ని 1940 మార్చి నెలలో ముస్లిం లీగ్ ఆమోదించింది.

## (డి) 1 మార్కు ప్రశ్నలు

**1. బ్రిటన్ ఉరిశిక్ష విధించిన ఆజాద్ హింద్ ఫౌజ్ నాయకులెవరు?**

**జవాబు:-** షా నవాజ్‌ఖాన్, గురుదయాళ్‌సింగ్ థిల్లాన్, ప్రేమ్‌కుమార్ సెహగల్. అయితే వీరి ఉరిశిక్షకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసనలు, ప్రజా ఉద్యమాలు ప్రారంభం కావడంతో ఆ ఉరిశిక్షలను బ్రిటిష్ ప్రభుత్వం రద్దు చేసింది.

**2. 'పెర్ల్ హార్బర్' ఘటన అనగానేమి?**

**జవాబు:-** రెండో ప్రపంచ యుద్ధ కాలంలో అమెరికాలోని పెర్ల్ హార్బర్ (నౌకాశ్రయం) పై జపాన్ దాడి చేసింది. దాంతో అమెరికా కూడా యుద్ధరంగంలోకి ప్రవేశించింది.

**3. బ్రిటన్ భారత్ వదిలి వెళ్ళిపోతుందని ఎవరు, ఎప్పుడు ప్రకటించారు?**

**జవాబు:-** 1947 ఫిబ్రవరి 20న బ్రిటన్ ప్రధాని క్లెమెంట్ ఆట్లీ జూన్ 1948 నాటికి బ్రిటన్ భారత్ వదిలి వెళ్తుందని ప్రకటించాడు. అయితే తదనంతర పరిణామాల్లో ఆ గడవు ఆగస్ట్ 15, 1947 కి మారింది.

**4. 1947 ఆగస్ట్ 15న నెహ్రూ, మాట్లాడిన ప్రసిద్ధ వాక్యాలు ఏవి?**

**జవాబు:-** 1947 ఆగస్ట్ 15 అర్ధరాత్రి, రాజ్యాంగ పరిషత్ సమావేశంలో జవహర్‌లాల్ నెహ్రూ భారతదేశ స్వాతంత్ర ప్రకటన చేశాడు. ఆ సందర్భంగా నెహ్రూ మాట్లాడిన "ప్రపంచమంతా నిద్ర పోతున్న నేటి నడిరేయి సమయంలో, భారతదేశం ఒక స్వేచ్ఛా జీవితంలోకి మేల్కొంటుంది" (At the strike of midnight hour, when the world sleeps, India will awake to life and freedom).

# 64 జాతీయోద్యమం - ఒక సమీక్ష

ప్రతిపాఠంలో జాతీయోద్యమ పురోగమతిని గూర్చి, 1947 ఆగస్టు 15న పూర్ణ స్వరాజ్యం పొందిన రీతిని గురించి చదివాం.

ఈ పాఠంలో జాతీయోద్యమాన్ని సమీక్షించదలచాం. అందుకు ఈ పాఠాన్ని రెండు భాగాలుగా విభజించడం జరిగింది. మొదటి భాగం జాతీయోద్యమ ప్రధానాంశాలు, రెండవ భాగంలో ప్రముఖ జాతీయ నాయకులు వహించిన పాత్రను గూర్చి చదువుతాం.

**వ్యాసరూప సమాధాన ప్రశ్నలు (8 మార్కులు)**

**1. భారత జాతీయోద్యమం ఒక ప్రజా ఉద్యమమని ఎలా నిర్ధారించవచ్చు?**

**జవాబు:–** భారత జాతీయోద్యమం ప్రపంచ చరిత్రలోనే ఒక విలక్షణ అంకం. అహింసాయుత పద్ధతుల ద్వారా రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి, స్వాతంత్ర్యం సముపార్జించుకున్న ఉద్యమాలుగా అది చరిత్రలో నిలిచిపోతుంది. విభిన్న భాషా, సంస్కృతి, సంప్రదాయాల భారతదేశం ఒక్కతాటిపై నిలిచి ఐక్యంగా ఉద్యమం సాగించి, శక్తివంతమైన బ్రిటన్‌పై విజయం సాధించడం అపూర్వం. ఘన విజయానికి కారణం జాతీయోద్యమం ఏ ఒక్క ప్రాంతానికో, వర్గానికో, మతానికో, పరిమితం కాకుండా సకల జన బాహుళ్యం అందులో స్వచ్ఛంధంగా పాలు పంచుకోవడమే. క్రీ.శ.1905లో ప్రారంభమైన బెంగాల్ విభజన వ్యతిరేక వందేమాతరం ఉద్యమం తొలి ప్రజా ఉద్యమం. ఇందులో మేధావులు, విద్యార్థులు, స్త్రీలు, విద్యావంతులు అసంఖ్యాకంగా పాల్గొన్నారు. ఆ తరువాత 1906–1918 మధ్య కాలంలో కాంగ్రెస్‌లోని మితవాదులు, అతివాదులు, విప్లవకారులు తమ కార్యక్రమాల ద్వారా జాతీయత భావాన్ని ప్రజల్లో చొచ్చుకుపోయేలా చేశారు. గాంధీజీ నాయకత్వం అన్ని వర్గాల ప్రజల్ని ఉద్యమంలో మమేకం అయ్యేలా చేసింది. ప్రజల సహకారంతో సాగే శాంతియుత సత్యాగ్రహమే స్వరాజ్య సాధనకు సరైన మార్గమని గాంధీజీ నమ్మాడు. జాతీయ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గ్రామస్థాయి వరకు శాఖలు స్థాపించబడి, జాతీయోద్యమ కార్యక్రమాల్లో పాల్గొన్నాయి. స్థానిక భాషల్లో జాతీయ భావాలను ప్రచారం చేయడం, ఖాదీధారణ, విద్యావంతుల వర్గం ఉద్యమంలో పాల్గొని ప్రజలను చైతన్యవంతం చేయడం తదితర కారణాలతో జాతీయోద్యమం ప్రజా ఉద్యమంగా మారింది అంటరానితనం లాంటి సామాజిక దురాచారాల నిర్మూలన కోసం జాతీయోద్యమం కృషి చేయడం అణగారిన వర్గాలను జాతీయోద్యమంలో భాగస్వాములను చేయగా, స్త్రీ విముక్తి ఉద్యమాల్లో స్త్రీ చైతన్యాన్ని తట్టి లేపాయి.

**2. జాతీయోద్యమంలో జాతీయ కాంగ్రెస్ పాత్రను వివరించండి?**

**జవాబు:-** భారత జాతీయోద్యమం జాతీయ కాంగ్రెస్ నాయకత్వంలోనే కొనసాగి స్వాతంత్ర్య లక్ష్యాన్ని సాధించింది. 1885 లో ఏఓ హ్యూమ్ స్థాపించిన సంస్థ కాలక్రమేణా భారతీయుల స్వేచ్ఛా స్వాతంత్ర్య ఆకాంక్షలకు ప్రతిరూపంగా మారింది. 1885 డిసెంబర్ 28న బొంబాయిలో దీని ప్రథమ సమావేశం జరిగింది. సమావేశానికి డబ్ల్యూ సీ బెనర్జీ అధ్యక్షుడిగా వ్యవహరించారు. దాదాబాయి నౌరోజి, ఫిరోజ్ షా మెహతా, ఆనందాచార్యులు, వివిధ సంపాదకులు సహా 70 మంది ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

భారతదేశంలోని బ్రిటిష్ ప్రభుత్వాన్ని రక్షించేందుకు, దేశంలో బ్రిటిష్ వ్యతిరేక రక్తపాత విప్లవాన్ని నిరోధించేందుకు, ఒక రక్షక కవాటంగా ఉపయోగపడేందుకు మాత్రమే నేటి గవర్నర్ జనరల్ డఫ్రిన్ ఆలోచనల మేరకు ఏజి హ్యూమ్ భారత జాతీయ కాంగ్రెస్‌ను స్థాపించారు. అయితే కాలక్రమేణా జాతీయవాద భావాలున్న నాయకుల ప్రభావంతో జాతీయ కాంగ్రెస్ జాతీయోద్యమ నాయకత్వం చేపట్టింది. మొదట్లో బ్రిటిష్ ప్రభుత్వ విధానాలను సరళంగానే విమర్శించేది. 1885–1905 మధ్య కాలాన్ని మితవాద యుగంగా, జాతీయోద్యమ తొలిదశగా పేర్కొంటారు. ఆ కాలంలో బ్రిటిష్ ప్రభుత్వానికి కాంగ్రెస్ భారతీయుల ప్రయోజనాలకు సంబంధించిన సలహాలు, సూచనలు మాత్రమే ఇచ్చేది. అనంతరం జాతీయ కాంగ్రెస్ దిగువ స్థాయి నుంచి పై స్థాయి వరకు పటిష్టమైన, నిర్మాణాత్మక సంస్థగా రూపు దిద్దుకుంది. జాతీయ నాయకులు కుల, మత, ప్రాంత బేధాలు లేకుండా కాంగ్రెస్ నాయకత్వంలో జాతీయ భావాల వ్యాప్తికి కృషి చేశారు. 1920లో నాగ్‌పూర్‌లో జరిగిన సమావేశంలో అఖిల భారత స్థాయిలో, రాష్ట్ర స్థాయిల్లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలు ఏర్పాటు చేయబడ్డాయి. అప్పటికే జాతీయ కాంగ్రెస్‌కు గాంధీజీ నాయకత్వం వహించడం ప్రారంభించారు. కేవలం ప్రజా ఉద్యమాలు, నిరసన ప్రదర్శనలే కాకుండా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సామాజిక దురాచారాల నిర్మూలన, ఆర్థిక ప్రణాళికలు, గ్రామ పునర్నిర్మాణం, వివిధ అంశాలపై అధ్యయనం, నివేదికల తయారీ, బ్రిటిష్ దోపిడీ విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించుట. తదితర కార్యక్రమాలను కూడా కాంగ్రెస్ చేపట్టింది.

**3. జాతిపితగా గాంధీజీ ఆవిర్భవించిన విధానాన్ని క్లుప్తంగా వివరించండి?**

**జవాబు:-** మహాత్మాగాంధీగా ప్రఖ్యాతి గాంచిన మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ 1869 అక్టోబర్ 2న కయ్‌వాడ్‌లోని పోర్‌బందర్‌లో జన్మించాడు. 1887లో ఇంగ్లండ్ వెళ్ళి బారిస్టర్ పట్టా పుచ్చుకుని 1891లో స్వదేశానికి వచ్చి రాజ్‌కోట్‌లో న్యాయపరంగా ప్రాక్టీస్ ప్రారంభించాడు. 1893లో అబ్దుల్లా అండ్ కంపెని అనే సంస్థ కేసులను వాదించడానికి దక్షిణాఫ్రికా వెళ్ళాడు. అక్కడి శ్వేత జాతీయుల దమనకాండ, జాత్యహంకార ధోరణులు ఆయనను బాధించాయి. అక్కడ స్థిరపడిన భారతీయులు, ఆసియావాసుల కోసం పోరాటం చేసి, ప్రబుత్వ దమన కాండను ఎదుర్కొని, విజయం సాధించాడు. అనంతరం 1915లో స్వదేశానికి తిరిగివచ్చి అహ్మదాబాద్ వద్ద సబర్మతీ ఆశ్రమాన్ని స్థాపించాడు. 1917లో బీహార్‌లోని చంపారన్ రైతులకు నాయకత్వం వహించి వారిని ఆంగ్లో ఇండియన్ తోటల యజమానుల నుంచి కాపాడాడు. అలాగే అహ్మదాబాద్ మిట్లు కార్మికుల డిమాండ్ల సాధనలో, గుజరాత్‌లోని 'ఖేడా' రైతుల పన్ను నిరాకరణ ఉద్యమంలో పాల్గొని విజయం సాధించాడు. భారతీయుల హక్కుల సాధనకు 'సత్యాగ్రహం' అనే పోరాట సాధనాన్ని ఎంచుకున్నాడు. శాంతి,

అహింసలను ఆయుధాలుగా చేసుకున్నాడు. 1919లో రౌలట్ చట్టానికి వ్యతిరేకంగా సత్యాగ్రహం నిర్వహించాడు. 1920లో దేశవ్యాప్తంగా సహాయ నిరాకరణ ఉద్యమాన్ని ప్రారంభించాడు. నవజీవన్, యంగ్ ఇండి పత్రికలను ప్రారంభించి, తన భావాలను ప్రజలకు తెలియ చేసేవాడు. ఈ పత్రికల్లో రాసిన వ్యాసాలకు గాను బ్రిటిష్ ప్రభుత్వం రాజద్రోహం నేరం మోపి ఆరేళ్ళ కారాగార శిక్ష విధించింది. అయితే అనారోగ్య కారణాలతో 1924లో విడుదల చేసింది. గాంధీజీ సిద్ధాంతాలతో, ఆయన వ్యక్తిత్వంతో ప్రభావితులై దేశవ్యాప్తంగా ప్రజలు లసంఖ్యాకంగా జాతీయోద్యమంలో పాల్గొన్నారు. 1930లో దండి సత్యాగ్రహం నిర్వహించాడు. హరిజనులకు ప్రత్యేక నియోజక వర్గాలను కేటాయిస్తూ బ్రిటన్ కమ్యూనల్ అవార్డ్‌ను ప్రకటించింది. దీనికి నిరసనగా గాంధీజీ ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నాడు.

1942లో క్రిప్స్ రాయబారం విఫలం కావడంతో "సాధించు లేదా మరణించు Do or Die" నినాదంతో క్విట్ ఇండియా ఉద్యమాన్ని ప్రారంభించాడు. ఉద్యమ ఉధృతిని చూసిన బ్రిటిష్ ప్రభుత్వానికి భారత్‌కు స్వాతంత్ర్యం ఇవ్వక తప్పదన్న విషయం స్పష్టమైంది. ఈ విధంగా స్వాతంత్ర సముపార్జనలో భారత్ గాంధ్యజీ నేతృత్వంలో విజయం సాధించింది. శాతి, అహింసామార్గం, ఖాదీ ఉద్యమం, జాతీ విద్య, మద్యపాన నిషేధం, లౌకికతత్వం, గ్రామ స్వరాజ్యం, అక్షరాస్యత, హరిజనోద్ధరణ తదితర ప్రజాహిత ఆశయాల కోసం చివరి శ్వాస వరకు గాంధీజీ కృషి చేసి, జాతిపితగా భారతీయుల అభిమానం చూరగొన్నారు.

**4. నెహ్రూ వ్యక్తిత్వాన్ని, స్వాతంత్రోద్యమంలో ఆయన పాత్రను వివరించండి?**

**జవాబు:-** భారత దేశ స్వాతంత్రోద్యమాన్ని, స్వాతంత్ర్యం అనంతరం భారత్ సాగించిన అభివృద్ధి ప్రస్థానాన్ని, జవహర్‌లాల్ నెహ్రూని వేరువేరుగా చూడలేము. స్వతంత్ర భారతదేశ తొలి ప్రధానిగా, ప్రపంచ దార్శనికుడిగా, రచయితగా, అలీన విధాన రూపకర్తగా, పంచవర్ష ప్రణాళికల రూపకర్తగా, నెహ్రూ బహుముఖ ప్రజ్ఞ భారతదేశ ఖ్యాతిని ఖండాంతరాలకు చాటింది.

1889 నవంబర్ 14న నెహ్రూ అలహాబాద్‌లో జన్మించాడు. ఆయన తండ్రి సుప్రసిద్ధ న్యాయవాది మోతీలాల్ నెహ్రూ. జవహర్‌లాల్ నెహ్రూ ఇంగ్లండ్‌లో బారిస్టర్ పట్టా సాధించి 1912లో భారత్ తిరిగి వచ్చాడు. హోం రూల్ ఉద్యమంలో చేరాడు. గాంధీజీతో పరిచయం నెహ్రూలో పెను మార్పులకు కారణమైంది. ఆయన ప్రభావంతో జాతీయోద్యమంలో కీలకపాత్ర పోషించడం ప్రారంభించాడు. జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అనేక పర్యాయాలు (1929, 1936, 1937, 1946, 1951-54) ఎన్నికయ్యాడు. 1927లో బ్రస్సెల్స్‌లో జరిగిన అణగారిన జాతీయుల సమావేశానికి హాజరయ్యాడు. నెహ్రూకు ప్రజాభిమానం మెండు. సామ్యవాద భావాలున్న వ్యక్తి. 1929లో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (AITUC) కి అధ్యక్షుడయ్యాడు. సామ్యవాదం లక్ష్యంగా జాతీయోద్యమం సాగాలని అభిలషించాడు.

1929లో జరిగిన లాహోర్ కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షుడై సంపూర్ణ స్వరాజ్య సాధనే కాంగ్రెస్ లక్ష్యమని తీర్మానించాడు. కాంగ్రెస్ నిర్వహించిన అన్ని ఉద్యమాల్లో నెహ్రూ చురుగ్గా పాల్గొన్నాడు. ఉత్తర ప్రదేశ్‌లో రైతు ఉద్యమానికి నాయకత్వం వహించాడు. 1945లో సిమ్లా సమావేశానికి హాజరయ్యాడు. బ్రిటన్ నుంచి వచ్చిన కేబినెట్ రాయబారులతో 1946లో చర్చలు జరిపాడు. 1946-47 కాలంలో ఏర్పడ్డ తాత్కాలిక ప్రభుత్వానికి నేతృత్వం వహించాడు. నెహ్రూ

సంపూర్ణ లౌకికవాది మతతత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకించాడు. స్వాతంత్ర్యం అనంతరం భారతదేశ తొలి ప్రధానిగా 1964 వరకు బాధ్యతలు నిర్వర్తించాడు. భారతదేశ విదేశాంగ విధాన రూపకర్త, అలీన విధాన రూపకర్త, ఆసియా, ఆఫ్రికాల్లోని వలస దేశాల జాతీయోద్యమాలకు మద్దతు పలికాడు. సామ్యవాద తరహా సమజ స్థాపనకై ఆర్థిక ప్రణాళికలను ప్రవేశపెట్టాడు. ప్రధానిగా అనేక ప్రగతిశీల చట్టాలను రూపొందించాడు. 1955లో నెహ్రూకు 'భారతరత్న' పురస్కారాన్ని ప్రకటించారు. భారతదేశ చరిత్రలో ఒక మహోజ్వల ఘట్టానికి రూపశిల్పిగా నెహ్రూ చరిత్రలో నిలిచిపోతాడు.

### (బి) లఘువ్యాస సమాధాన ప్రశ్నలు (4 మార్కులు)

**1. జాతీయోద్యమంలో స్త్రీల పాత్రను వివరించండి?**

**జవాబు:-** జాతీయోద్యమంలో స్త్రీలు నిర్వర్తించిన పాత్ర విస్మరించలేనిది. 1905లో ప్రారంభమైన వందేమాతరం ఉద్యమంలో స్త్రీలు చురుగ్గా పాల్గొన్నారు. అయితే జాతీయ కాంగ్రెస్ నాయకత్వ బాధ్యతలు గాంధీజీ స్వీకరించిన తరువాతే స్త్రీలు జాతీయోద్యమంలో అసంఖ్యాకంగా, చురుగ్గా పాల్గొనడం ప్రారంభమైంది. 1930లో ప్రారంభమైన ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొనాల్సిందిగా గాంధీజీ స్త్రీలను కోరాడు. దాంతో సంప్రదాయ ఘోషాను వదిలి స్త్రీలు ఉద్యమంలో మమేకమయ్యారు. సంప్రదాయ నగరంగా పేరుగాంచిన ఢిల్లీ నగరంలోనే దాదాపు 1600 మంది స్త్రీలు రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొన్న కారణంగా అరెస్ట్ అయ్యారు. స్త్రీలు నిర్భయంగా, అత్యంత ధైర్య సాహసాలతో నిరసన ప్రదర్శనల్లో పాల్గొని గంటల తరబడి మద్య విక్రమ కేంద్రాల వద్ద, నల్లమదు దుకాణాల వద్ద పికెటింగ్ జరిపారు. తుపాకి గుళ్ళను ఎదుర్కొన్నారు. జైళ్ళకు వెళ్ళారు. గాంధీజీ పిలుపునిచ్చిన ప్రతి ఉద్యమ కార్యక్రమానికి అశేషంగా తరలివచ్చి, జాతీయోద్యమంలో భాగస్వాములయ్యారు. అనీబిసెంట్, సరోజినీనాయుడు తదితరులు జాతీయ వాద రాజకీయాల్లో తమదైన పాత్ర పోషించారు. 1925లో జాతీయ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా సరోజినీ నాయుడు ఎన్నికయ్యారు.

**2. వీరి గురించి లఘు వ్యాఖ్యలు రాయండి (ప్రతిదానికి నాలుగు మార్కులు)**

**ఎ) భగత్‌సింగ్:-** చిన్న వయస్సులోనే దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన విప్లవ వీరుడు సర్దార్ భగత్‌సింగ్. ఆయన పశ్చిమ పంజాబ్‌లోని లైల్‌పూర్ జిల్లా, బంగా గ్రామంలో జన్మించాడు. దయానంద ఆగ్లో-వేదిక్ కళాశాలలో, లాలా లజపతి రాయ్ స్థాపించిన జాతీయ కళాశాలలో విద్యాభ్యాసం చేశాడు. అప్పుడే విద్యార్థి నాయకుడిగా ఎదిగాడు. 1923లో హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్‌లో చేరి, ఆ సంస్థ కేంద్ర కమిటీ జనరల్ సెక్రటరీగా ఎన్నికయ్యాడు సమ్యావాద భావాలకు ప్రభావితుడై 1925లో లాహోర్‌లో నవజవాన్ భారత సభను స్థాపించాడు. యువతరంలో విప్లవ భావాల్ని రగొల్పేందుకు కృషి చేశాడు. నాటి విప్లవ కారులైన యశ్‌పాల్, సుఖ్‌దేవ్, చంద్రశేఖర్ ఆజాద్, సురేంద్రనాథ్ పాండ్య మొదలైన వారితో కలిసి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా విప్లవ కార్యక్రమాలు చేపట్టాడు. 1926లో కాకోరి కుట్ర కేసు నిందితులను విడిపించేందుకు ప్రయత్నించాడు. లాలాలజపతి రాయ్ మరణానికి కారణమైన సౌండర్స్ అనే బ్రిటిష్ అధికారిని రాజ్‌గురుతో కలిసి కాల్చి చంపాడు. 1929లో కేంద్ర భాసనసభ సమావేశ మందిరంలో భగత్‌సింగ్, బతుకేశ్వర దత్తులు బాంబులు వేశారు. ఇంక్విలాబ్ జిందాబాద్ అని నినాదాలు చేస్తూ కరపత్రాలు విసిరారు. పారిపోయే అవకాశం ఉన్నప్పటికీ పారిపోకుండా పోలీసులకు లొంగిపోయారు. రాజద్రోహం నేరం కింద భగత్‌సింగ్‌ను 1931 మార్చి 23న ఉరి తీశారు. భగత్‌సింగ్ గొప్ప పాత్రికేయుడు కూడా. అకాలీ (పంజాబీ), కీర్తి (ఉర్దూ) పత్రికల సంపాదకుడిగా పనిచేశాడు.

**(బి) బాలగంగాధర్ తిలక్:-** అతివాద జాతీయవాది అయిన లోకమాన్య బాల గంగాధర్ తిలక్ దేశభక్తుల్లోకెల్లా రాజు (prince of patriots) గా పేరుగాంచాడు. తిలక్ 1856లో మహా రాష్ట్రలో జన్మించాడు. 1879లో న్యాయశాస్త్రంలో పట్టా సాధించాడు. అగార్కర్, రనడే, నేతాజీ భోదనలతో ప్రభావితుడయ్యాడు. మితవాదులు అనుసరించిన ప్రార్థన, విజ్ఞాపన, నిరసన పద్ధతులపై ఆయనకు విశ్వాసం లేదు. యాచన కాదు, శూరత్వం కావాలని నినదించాడు. 'స్వరాజ్యం నా జన్మహక్కు' అని ఉద్ఘాటించాడు. లజపతిరాయ్, బిపిన్ చంద్రపాల్‌లతో కల్సి అతివాద (జాతీయ) పార్టీని స్థాపించాడు. ఆ తరువాత కాంగ్రెస్‌లో చేరాడు. 1907లో తిలక్ సహా అతివాదులను కాంగ్రెస్ నుంచి బహిష్కరించారు. ఆ తరువాత 1916లో తిరిగి వారిని కాంగ్రెస్‌లో చేర్చుకున్నారు. బ్రిటిష్‌వారి పట్ల విధేయులుగా ఉన్న కాంగ్రెస్ వారిని తిలక్ బ్రిటిష్ సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తులుగా మార్చాడు. ఆయన వేసిన జాతీయ పునాదులపైనే గాంధీ, నెహ్రూ, బోస్ వంటి నాయకులు స్వాతంత్ర పోరాట సౌధాన్ని నిర్మించారు. తిలక్ విద్యావేత్త కూడా. 1880లో పూనాలో న్యూ స్కూల్‌ను, 1885లో ఫెర్గూసన్ కళాశాలను స్థాపించాడు. వేదాలపై గ్రంథ రచన చేసిన పండితుడు తిలక్. 'కేసరి' అనే మరాఠి పత్రికను, మరాఠా అనే ఇంగ్లీష్ పత్రికలను స్థాపించాడు.

**(సి) సర్దార్ వల్లభాయ్ పటేల్:-** స్వాతంత్ర్యం సిద్ధించేనాటికి ముక్క చెక్కలుగా ఉన్న భారతావనిని సమైక్యపరిచి అఖండ ఆధునిక భారతదేశగా మార్చిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్‌దే. 544 సంస్థానాలను భారతదేశంలో విలీన పర్చాడు. వల్లభాయ్‌పటేల్ 1875లో గుజరాత్‌లో జన్మించాడు. ఇంగ్లండ్‌లో బారిస్టర్ చదివి 1915లో భారత్ తిరిగివచ్చి న్యాయవాద వృత్తి చేపట్టాడు. 1916లో గాంధీజీతో పరిచయం ఏర్పడి ఆయన అనుచరుడిగా మారాడు.

1924-28 మధ్య అహ్మదాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షుడిగా పని చేశాడు. జాతీయోద్యమ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నాడు. పటేల్‌కు బాగా పేరు తెచ్చింది 1928 బార్డోలీ సత్యాగ్రహం. బీడు భూములపై ప్రభుత్వం విధించిన పన్నుకు నిరసనగా ఈ ఉద్యమం ప్రారంభమైంది. ప్రభుత్వం అణచివేతకు పాల్పడినప్పటికీ పటేల్ ఓర్పు ప్రదర్శించి, ఉద్యమం విజయవంతం చేశాడు. దీనికి అభినందనగా పటేల్‌కు గాంధీజీ 'సర్దార్' బిరుదును ప్రసాదించాడు. 1931 కరాచీ సమావేశంలో పటేల్ కాంగ్రెస్ అధ్యక్షుడయ్యాడు. 1942 క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నాడు. స్వతంత్ర భారతదేశం ప్రథమ ఉప ప్రధానిగా బాధ్యతలు నిర్వర్తించాడు.

**(డి) మహమ్మద్ అలీ జిన్నా:-** పాకిస్తాన్ నిర్మాతగా భావించే మహమ్మద్ అలీ జిన్నా 1875లో కరాచీలో జన్మించాడు. మత తత్వ వాదిగా దేశ విభజనకు కారణమైన జిన్నా మొదట్లో లౌకికవాది అంటే ఆశ్చర్యం కలుగక మానదు. జిన్నా కూడా ఇంగ్లండ్‌లోనే న్యాయశాస్త్ర పట్టా సాధించాడు. అక్కడ దాదాబాయి నౌరోజితో పరిచయమై ఆయన ప్రైవేట్ కార్యదర్శిగా నియమితుడైనాడు. జిన్నా రాజకీయ జీవితాన్ని నాలుగు దశలుగా విభజించవచ్చు. అవి

1. 1906-1920- ఈ కాలంలో జిన్నా లౌకిక, జాతీయవాది. దేశ సమైక్యవాది.
2. 1920-1928 - ఈ కాలంలో కాంగ్రెస్‌కు దూరమైనా లౌకికవాదిగా, సమైక్యవాదిగానే ఉన్నాడు.
3. 1928-1937 - ఈ కాలంలో జిన్నాలో మార్పు వచ్చింది. 1906లో ఏర్పడ్డ ముస్లింలీగ్‌కు దగ్గరై వేర్పాటు వాదాన్ని సమర్థించడం ప్రారంభించాడు.
4. 1937-47 - ఈ కాలంలో ముస్లింలీగ్‌కు తిరుగులేని నాయకుడయ్యాడు. ద్విజాతి సిద్ధాంతాన్ని

ప్రకటించాడు. మతోన్మాదియై, ప్రత్యేక ముస్లిం రాజ్యంగా పాకిస్తాన్‌ను సాధించాడు. పాకిస్తాన్‌లో ఆయనను "ఖయద్ ఇ అజమ్" గా కీర్తిస్తారు.

### (సి) 2 మార్కుల ప్రశ్నలు

**1. 1930లో బ్రిటిష్ పాలనను విమర్శిస్తూ గాంధీజీ చేసిన ప్రకటన ఏమిటి?**

**జవాబు:-** "బ్రిటిష్ పాలన భారతదేశాన్ని నైతికంగా, భౌతికంగా, సాంస్కృతికంగా, ఆర్థికంగా, ఆధ్యాత్మికంగా సర్వనాశనం చేసింది. ఈ పాలన మన పాలిట శాపం. ఈ ప్రభుత్వాన్ని నేను నాశనం చేయదలిచాను. రాజద్రోహాన్ని నేను మతంగా ఎంచుకున్నాను. మనమెవ్వరినీ చంపవద్దు. ఈ దుష్పరిపాలనను అంతం చేయడం మన ధర్మం"

**2. స్వతంత్ర భారతదేశంలో విద్యాభివృద్ధికి మౌలానా అబుల్‌కలాం ఆజాద్ చేసిన కృషిని వివరించండి?**

**జవాబు:-** స్వతంత్ర భారతదేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్‌కలాం ఆజాద్. నెహ్రూ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వంలోనూ మౌలానా విద్యామంత్రిగా పని చేశారు. మౌలానా దేశ విద్యాభివృద్ధికి విశేషకృషి చేశాడు. విశ్వవిద్యాలయా మాధ్యమిక విద్యా కమిషనల్లను నియమించాడు. అఖిల భారత సాంకేతిక విద్యా సంస్థను పునర్వ్యవస్థీకరించాడు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్, బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, ఖరగ్‌పూర్‌లోని ఐఐటీలను ఏర్పాటు చేశాడు.

### (డి) 1 మార్కు ప్రశ్నలు

**1. స్వతంత్ర భారతదేశ తొలి భారతీయ గవర్నర్ జనరల్ ఎవరు?**

**జవాబుః-** చక్రవర్తి రాజగోపాలచారి

**2. 1931 కరాచీ కాంగ్రెస్ సమావేశం ఏమని ప్రకటించింది?**

**జవాబుః-**1931 కరాచీ కాంగ్రెస్ సమావేశంలో ప్రాథమిక హక్కులు, జాతీయ ఆర్థిక కార్యక్రమాలపై తీర్మానాలు చేశారు. ఆర్థిక స్వాతంత్ర్యాన్ని రాజకీయ స్వాతంత్ర్య ఎజెండాలో పొందుపర్చాలని ప్రకటించారు.

**3. జవహర్ లాల్ నెహ్రూ రచించిన పుస్తకాలేవి?**

**జవాబుః-** డిస్కవరీ ఆఫ్ ఇండియా, ది గ్లింప్సెస్ ఆఫ్ వరల్డ్ హిస్టరీ, ఆటో బయోగ్రఫీ

**4. లాల్-బాల్-పాల్ లనగా ఎవరు?**

**జవాబుః-** అతివాద నేతలైన లాలా లజపతిరాయ్, బాలగంగాధర్ తిలక్, బిపిన్ చంద్ర పాల్‌లను సంక్షిప్తంగా లాల్-బాల్-పాల్ అనేవారు.

**5. గాంధీజీ స్వీయచరిత్ర ఏది?**

**జవాబుః-** మై ఎక్స్‌పరిమెంట్స్ విత్ ట్రూత్ (My experiments with truth)

# 65 స్వాతంత్ర్యానంతర భారతదేశం

ఇంతకుముందే మీరు భారతదేశం, స్వాతంత్ర్యం కొరకు చేసిన అద్భుత పోరాటాన్ని గూర్చి చదవటం ముగించారు. దాదాపు 200సంవత్సరాల పాటు జరిగిన దోపిడీయుత వలసపాలన వలన దేశం అన్ని రంగాలలో అణగద్రొక్కబడి అభివృద్ధి సాధించడంలో వెనుకబడింది. కాబట్టి స్వాతంత్ర్యం సాధించిన మీదట, స్వాతంత్ర్య పోరాట సమయంలో కలలుగన్న బలమైన రాజకీయ పునాదులు, పరిణతి చెందిన ఆర్థిక వ్యవస్థ మరియు ఆధునిక సామాజిక వ్యవస్థలు కలిగిన ఆధునిక భారతదేశ నిర్మాణం ఒక పెనుసవాలుగా మారిందనేది స్పష్టమయింది. క్రొత్తగా స్వేచ్ఛావాయువులు పీల్చుకున్న దేశం, అనేక ప్రయత్నాలు, కష్టనష్టాలకోర్చి ప్రస్తుతస్థాయికి చేరుకుంది. ఈ పాఠంలో మనం ఒక ప్రజాస్వామ్య గణతంత్ర విధానం ఏర్పాటు, రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణల ద్వారా భారత జాతీయ ప్రభుత్వ నిర్మాణం జరిగిన తీరును నేర్చుకుందాం. ఇంకా మనం, భారతదేశములో జరిగిన సామాజిక, ఆర్థిక పునఃనిర్మాణం, విదేశీవిధానం, చివరగా మన పొరుగు దేశాలతో గల సంబంధాలను గురించి కూడా తెలుసుకుందాం.

**వ్యాసరూప సమాధాన ప్రశ్నలు (8 మార్కులు)**

**1. భారత రాజ్యాంగ ప్రవేశిక లేదా పీఠిక** (preamble) లో ఏముంది? వివరించండి?

**జవాబు:-** భారత రాజ్యాంగ ప్రవేశిక లేదా పీఠిక (preamble of the constritution) ఇలా ఉంటుంది.

"భారతదేశ ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వ సత్తాక (సార్వభౌమ), సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి పౌరులందరికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, ఆలోచన, భావప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధన స్వాతంత్ర్యాన్ని, హోదాలోలనూ, అవకాశాల్లోను సమానత్వాన్ని చేకూర్చుటకు, వారందరిలో వ్యక్తి గౌరవాన్ని, జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి 1949 నవంబర్ 26న మన రాజ్యాంగ పరిషత్‌లో (రాజ్యాంగ నిర్మాణ సభ) ఎంపిక చేసుకుని (ఆమోదించుకుని) శాసనంగా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేమే ఇచ్చుకుంటున్నాం"

సార్వభౌమ దేశం – భారతదేశం అంతర్గతంగా, బాహ్యంగా పూర్తి స్వేచ్ఛను కల్గి ఉంది. ఏ బాహ్య శక్తి లేదా ఏ దేశమైనా భారతదేశంపై నియంత్రణ, అధికారం చెలాయించలేదు.

లౌకిక దేశం – ఏ మతాన్ని ప్రోత్సహించదు. అన్ని మతాలు సమానమే

ప్రజాస్వామ్య దేశం – తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజలు తమ తరఫున నిర్ణయాలు తీసుకునే ప్రతినిధులను ఎన్నుకుంటారు.

గణతంత్ర రాజ్యం - దేశాధ్యక్షుడిని ఎన్నుకుంటారు. అనువంశికంగా ఆ పదవిని పొందడం సాధ్యం కాదు.

ఈ విధంగా రాజ్యాంగం యొక్క ఆత్మను ప్రవేశికలో రాజ్యాంగ నిర్మాతలు ఆవిష్కరించారు.

**2. కొత్త రాష్ట్రాల ఏర్పాటు ప్రక్రియను వివరించండి?**

**జవాబు:–** భారత రాజ్యాంగం దేశంలో కొత్త రాష్ట్రాల ఏర్పాటు కోసం ఒక స్పష్టమైన విధానాన్ని రూపొందించింది. ఆ విధానం ప్రకారం రాజ్యాంగంలోని 2వ అధికరణ చట్టం ద్వారా కొత్త రాష్ట్రాల ఏర్పాటు అధికారాన్ని పార్లమెంట్‌కు కల్పించింది. 3వ అధికరణ ప్రకారం "చట్టం ద్వారా పార్లమెంటు (ఎ) ఏ రాష్ట్రం నుంచైనా ఒక భూభాగాన్ని వేరు చేసి కొత్త రాష్ట్రాన్ని ఏర్పాటు చేయవచ్చు లేదా ఏ రాష్ట్రంలోని ఏ భాగానికైనా, మరో రాష్ట్రంలోని ఏ ప్రాంతాన్నైనా కలుపవచ్చు.

(బి) ఏ రాష్ట్ర భూభాగాన్నైనా పెంచవచ్చు

(సి) ఏ రాష్ట్ర భూభాగాన్నైనా తగ్గించవచ్చు

(డి) ఏ రాష్ట్ర సరిహద్దులనైనా మార్చవచ్చు

(ఇ) ఏ రాష్ట్రం పేరునైనా మార్చవచ్చు.

అయితే ఈ మార్పులు చేయడానికి రాష్ట్రపతి సిఫారసుపై మాత్రమే బిల్లు తయారు చేసి, పార్లమెంటులో ప్రవేశపెట్టాలి. ప్రభావిత రాష్ట్రాల శాసన సభల అభిప్రాయాల్ని పరిగణనలోకి తీసుకోవాలి. అయితే అట్టి అభిప్రాయాలకు రాష్ట్రపతి కట్టుబడి ఉండనవసరం లేదు. పార్లమెంటు కేవలం సాధారణ మెజారిటీతో ఆ బిల్లును ఆమోదిస్తే అది రాష్ట్రపతి ఆమోదం అనంతరం చట్టరూపం దాలుస్తుంది. అనంతరం పైన పేర్కొన్న మార్పులను అమలు చేయొచ్చు.

**3. భారతదేశంలో ప్రణాళిక రచన లక్ష్యాలు, ప్రణాళిక చరనా విధానాన్ని వివరించండి?**

**జవాబు:–** 1950లో ప్రధానమంత్రి అధ్యక్షుడిగా ప్రణాళికా సంఘం ఏర్పాటైంది. భారత దేశ ప్రథమ ప్రధాని పండిట్ నెహ్రూ దానికి ప్రథమ అధ్యక్షుడు. రాజ్యాంగం ప్రకటించిన సామాజిక, ఆర్థిక లక్ష్యాలను సాధించే లక్ష్యంతో ప్రణాళికా సంఘం ఏర్పడింది. ప్రణాళిక రచనలో ప్రధానంగా నాలుగు లక్ష్యాలను నిర్ధారించారు. అవి

1) అభివృద్ధి లేదా ఆర్థిక పెరుగుదల:– వ్యవసాయం, పారిశ్రామిక, సేవల రంగాల్లో పురోగతి సాధించడం ద్వారా జాతీయాదాయాన్ని పెంపొందించుకుని ఈ లక్ష్యాన్ని సాధించవచ్చు.

2) స్వయం సమృద్ధి:– ధనరూపంలో, వస్తురూపంలో, ఆహారోత్పత్తుల రూపంలో విదేశాలపై ఆధారపడటాన్ని తగ్గించుకుని, క్రమంగా వాటికి స్వయంగా ఉత్పత్తి చేసుకునే స్థాయికి చేరడాన్ని స్వయం సమృద్ధి అంటారు.

3) సామాజిక న్యాయం:– పేదవారికి, సమాజంలో అణగారిన వర్గాలకు సహాయ సహకారాలు అందించి వారికి ఉన్నత స్థాయి కల్పించడాన్ని స్థూలంగా సామాజిక న్యాయం అంటారు. ప్రణాళజకా రచన లక్ష్యాల్లో ఇది కూడా ఒకటి.

4) సంపూర్ణ ఉపాధి కల్పన:– దేశంలోని నిరుద్యోగ యువతకు, ఇతర వర్గాలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి వారి వ్యక్తిగత అభివృద్ధికి, తద్వారా సమాజాభివృద్ధికి తోడ్పడటాన్ని ప్రణాళిక రచన ఒక లక్ష్యంగా ఏర్పర్చుకుంది.

భారతదేశంలో ప్రణాళిక సంఘం ప్రణాళికా రచనా యంత్రాంగంలో అత్యున్నత అంగం. జాతీయ పంచవర్ష ప్రణాళికలు రూపొందించడం, భారత ఆర్థిక వ్యవస్థ వివిధ రంగాల్లో నమోదు చేసిన అభివృద్ధి సరళులను పరిశీలించడం, తదనుగుణంగా నివేదికలు రూపొందించి, ప్రణాళికా లక్ష్యాలను ఏర్పర్చడం ప్రణాళికా సంఘం ప్రధాన విధి. దీనిలో ప్రధానమంత్రి సహా 8 మంది సభ్యులుంటారు. వారిలో కొందరు కేంద్ర మంత్రులుంటారు. ప్రణాళికా సంఘానికి జాతీయ అభివృద్ధి మండలి (National Development Council) సహాయపడ్తుంది. ఈ మండలిలో రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు. వీరు తమ రాష్ట్రాల అవసరాలను, లక్ష్యాలను ప్రణాళికా సంఘ సభ్యులకు, మండలిలోని ఇతర సభ్యులకు వివరిస్తారు. జాతీయ స్థాయి ప్రణాళికా రచనకు రాష్ట్ర ప్రణాళిక సంఘాలు (State planning board) తమ సహకారం అందిస్తాయి. ప్రణాళికా రచనలో ప్రజా ప్రతినిధులు, అధికారులతో పాటు వివిధ సామాజిక సంస్థల ప్రతినిధులు, సాంకేతిక నిపుణులు పాల్గొంటారు.

**4. భారతదేశ విదేశాంగ విధానంలోని అలీన విధానం గురించి వివరించండి?**

**జవాబు:–** భారతదేశ విదేశాంగ విధానం ముఖ్య సూత్రాల్లో 'అలీన విధానం' ఒకటి. వేరే దేశాలతో ఎటువంటి శాశ్వత రాజకీయ, సైనిక ఒప్పందాలను కలిగి ఉండని ఒక స్వతంత్ర విదేశాంగ విధానంగా దీనిని వివరించవచ్చు. అంతేకాని అగ్ర రాజ్యాలుగా పేరొందిన అమెరికా, రష్యాలకు సమాన దూరంలో ఉండటం కాదు. సూత్రప్రాయ తటస్థ విధానం కూడా కాదు. విదేశీ వ్యవహారాల్లో న్యాయాన్యాయాలను బేరీజు వేసుకుని నిర్ణయం తీసుకునే వెసులుబాటును కల్పించే స్వేచ్ఛాయుత విదేశాంగ విధానంగా అలీన విధానాన్ని అభివర్ణించవచ్చు. అలీన ఉద్యమానికి భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, ఈజిప్ట్ అధ్యక్షుడు నాసర్, యుగోస్లేవియా అధ్యక్షుడు టిటోలు 1950 దశాబ్దం చివరలో శ్రీకారం చుట్టారు. 1955లో ఇండోనేసియాలోని బాడుంగ్‌లో వలసవాదంపై పోరాటానికి ప్రణాళికలు రూపొందించేందుకు 29 ఆఫ్రో–ఆసియా దేశాలు ఏర్పాటు చేసుకున్న సమావేశంలో అలీన విధాన రూపకల్పన జరిగిందని భావిస్తారు. "గతంలో రెండు ప్రపంచ యుద్ధాలకు కారణమవడమే కాకుండా, భవిష్యత్తులో మరల భయంకరమైన భారీ వినాశాలకు కారణం కాగల ఆధిపత్య రాజకీయ కూటములకు వీలైనంత దూరంగా ఉండాలన్నది మన ఉద్దేశం" అన్న నెహ్రూ మాటలు భారతదేశ అలీన విధాన స్ఫూర్తిని వివరిస్తాయి.

నెహ్రూ, నాసర, టిటోల చొరవతో 1961లో యుగోస్లేవియాలోని బెల్‌గ్రెడ్‌లో అలీన దేశాల మొదటి సమావేశం జరిగింది. 1 యూరోప్, 25 ఆఫ్రో–ఆసియా దేశాలు పాల్గొన్న ఈ సమావేశం 27 ముఖ్యాంశాలపై తీర్మానాలు చేసింది. ఈ ఆలీనోద్యమం సామ్రాజ్యవాదం, జాతి వివక్ష, వలస వాదాలకు వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమమని ఇందులో స్పష్టం చేశారు. 7వ అలీనోద్యమ శిఖరాగ్ర సమావేశం 1983లో ఢిల్లీలో జరిగింది. దీనికి ప్రధాని ఇందిరాగాంధీ అధ్యక్షత వహించారు. అయితే అంతర్జాతీయంగా మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో ప్రస్తుతం అలీన విధానం కాలం చెల్లిన విధానమని పరిశీలకులు భావిస్తున్నారు. అంతర్జాతీయ రంగంలో అగ్రరాజ్యాల ప్రాముఖ్యత తగ్గిపోయి, వివిధ దేశాల కూటములు ప్రాధాన్యతను సంతరించుకుంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో అలీన విధానాన్ని సమీక్షించుకోవాలని వారు కోరుతున్నారు.

**5. పొరుగు దేశాలతో భారత్ ఎదుర్కొంటున్న సమస్యలను వివరించండి?**

**జవాబు:–** భారత్ ప్రధానంగా చైనా, పాకిస్తాన్, బంగ్లాదేశ్ అనే మూడు పొరుగు దేశాలతో పలు సమస్యలను ఎదుర్కొంటోంది.

**చైనాతో:–** చైనాతో టిబెట్ వ్యవహారంలోనూ, సరిహద్దు అంశంలోనూ భారత్‌కు విబేధాలున్నాయి. టిబెట్ భారత్, చైనాల సరిహద్దు వ్యూహాత్మక ప్రాంతం. మొదట్లో ఇది చైనా సంస్థానం. అనంతరం 1937లో టిబెటన్ల మలి నాయకుడైన దలైలామా టిబెట్‌కు స్వతంత్ర ప్రతిపత్తిని ప్రకటించాడు. ఆ తరువాత రెండో ప్రపంచ యుద్ధం చైనా టిబెట్‌ను దాదాపు ఆక్రమించుకుంది. 1950 లో చైనా టిబెట్‌ను పూర్తిగా ఆక్రమించుకుని, తమ భూభాగంగా ప్రకటించుకుంది. దీనిని భారత్ ఖండించినప్పటికీ, ఆ తర్వాత అది వారి అంతర్గత వ్యవహారంగా భావించి వదిలివేసింది.

1964లో భారత ప్రదాని నెహ్రూ, చైనా ప్రధాని చౌ–ఎన్–లై మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం టిబెట్‌ను చైనా అంతర్భాగంగా భారత్ గుర్తించింది. అయితే తదనంతర పరిణామాల్లో టిబెట్ మత నాయకుడు దలైలామా సహా ఇతర టిబెట్ స్వాతంత్రోద్యమకారులకు భారత్ ఆశ్రయం ఇవ్వడాన్ని చైనా వ్యతిరేకించింది. చైనాతో ఉన్న మరో వివాదం సరిహద్దు సమస్య. 1914లో ఆంగ్లేయులు, చైనా అధికారుల్ని సంప్రదించి మెక్‌మోహన్ రేఖను భారత్, చైనాల సరిహద్దు రేఖగా రూపొందించారు. అయితే ఇప్పుడు చైనా దానిని గుర్తించడం లేదు. మెక్‌మోహన్ రేఖను దాటుకుని భారత భూభాగాలను ఆక్రమించుకుంటోంది. ఇప్పటికీ అరుణాచల్‌ప్రదేశ్‌లోని అత్యధిక ప్రాంతం తమదేనని వాదిస్తోంది.

**పాకిస్తాన్‌తో:–** పాకిస్తాన్‌తో భారత్‌కున్న ప్రధాన సమస్య కాశ్మీర్. ఇదే అంశంపై 1947–48లో పాకిస్తాన్‌తో యుద్ధం జరిగింది. ఆ సందర్భంగా పాకిస్తాన్ కాశ్మీర్ భూభాగాల్లో కొన్నింటిని అక్రమంగా ఆక్రమించుకుంది. పాకిస్తాన్‌కు వ్యూహాత్మకంగా అత్యంత ప్రధానమైన ప్రాంతం కావడం వల్ల కాశ్మీర్ భారత్‌లో అంతర్భాగంగా ఉండటం పాకిస్తాన్‌కు ఇష్టం లేదు. కాశ్మీర్‌ను స్వతంత్ర రాజ్యంగానో, లేక పాకిస్తాన్‌లో భాగంగానో చేయాలని పాకిస్తాన్ ప్రయత్నం. అందువల్ల కాశ్మీర్లో వేర్పాటువాదానికి ఆజ్యం పోస్తోంది. 1965 లోనూ, 1971 లోనూ పాక్‌తో భారత్ యుద్ధాలు చేయాల్సి వచ్చింది.

**బంగ్లాదేశ్‌తో:–** భారత సహకారంతో పాకిస్తాన్ నుంచి విడిపోయి 1971లో స్వతంత్ర దేశంగా ఏర్పడిన బంగ్లాదేశ్ మొదట్లో భారత్‌తో సత్సంబంధాలనే కొనసాగించింది. 1975 తర్వాత షేక్ ముజీబ్ హత్యానంతరం బంగ్లాదేశ్ వ్యవహార శైలిలో మార్పు వచ్చింది. పాశ్చాత్య, ముస్లిం దేశాలకు దగ్గరై, భారత్‌కు దూరం కాసాగింది. బంగ్లాదేశ్‌తో ఏర్పడ్డ మరికొన్ని వివాదాలు. భారత్‌లోకి బంగ్లా దేశీయుల చొరబాట్లు, కాందిశీకులు, గంగాజల వివాదం. 1971 యుద్ధ కాలంలో, తదనంతరం బంగ్లాదేశ్ నుంచి భారత్‌లోకి ప్రవేశించిన చొరబాటు దార్లు, కాందిశీకులు భారత్ ఆర్థిక వ్యవస్థను ప్రతికూలంగా ప్రభావితం చేయసాగారు. అంతేకాక అస్సాం ప్రాంతంలో వారు శాంతి భద్రతల సమస్యను సృష్టిస్తున్నారు. కలకత్తా నౌకాశ్రయంలో నౌకల రాకపోకల కోసం అవసరమైన 40వేల క్యూసెక్కుల నీటి కోసం భారత్ గంగా నదిపై ఫరక్కా ఆనకట్టను నిర్మించింది. ఆ ఆనకట్ట బంగ్లాదేశ్‌లోని పద్మ నది (బంగ్లాదేశ్‌లో గంగానదిని పద్మ నది అంటారు) సహజ మార్గానికి అడ్డుపడింది. దాంతో బంగ్లాదేశ్‌కు 15వేల క్యూసెక్కుల నీరు మాత్రమే లభ్యమై, వ్యవసాయ, తాగునీటి, అవసరాలకు సరిపోవడం లేదు. దాంతో బంగ్లాదేశ్ భారత్ చర్యలను నిరసిస్తోంది.

## (బి) లఘువ్యాస సమాధాన ప్రశ్నలు (4 మార్కులు)

**1. భారతదేశ సమాఖ్య వ్యవస్థను వివరించండి?**

**జవాబు:-** భారత రాజ్యాంగం భారతదేశాన్ని రాష్ట్రాల యూనియన్‌గా ప్రకటించింది. దేశంలో రెండు రకాల ప్రభుత్వాలుంటాయి. ఒకటి కేంద్ర ప్రభుత్వం, రెండు ప్రతీ రాష్ట్రంలోని రాష్ట్ర ప్రభుత్వం. శాసనాలను రూపొందించే అధికారం ఈ రెండు ప్రభుత్వాలకు ఉంటుంది. అయితే కేంద్ర ప్రభుత్వం ఎక్కువ అధికారాలను కలిగి ఉంటుంది. అందువల్ల భారతదేశం ఏక కేంద్ర లక్షణాలున్న సమాఖ్య రాజ్యం. శాసనాలు రూపొందించే అధికారం కల కేంద్ర జాబితాలో ఎక్కువ అంశాలున్నాయి. అంతేకాకుండా కేంద్ర, రాష్ట్ర చట్టాల మధ్య బేధాభిప్రాయాలు వస్తే కేంద్ర చట్టమే ప్రాధాన్యత కల్గి ఉంటుంది. రాష్ట్రపతికి గల అత్యవసర అధికారాలు కూడా కేంద్రాన్ని ఒక బలమైన వ్యవస్థగా రూపొందించాయి.

**2. భారతదేశంలో స్వదేశీ సంస్థానాల విలీనం ఎలా జరిగింది?**

**జవాబు:-** సర్దార్ వల్లభాయి పటేల్ కేంద్ర మంత్రివర్గంలో చేరగానే స్వదేశీ సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయాల్సిన తక్షణావసరాన్ని గుర్తించాడు. అందుకు ప్రణాళికలు రూపొందించాడు. దేశభక్తి, జాతీయభావాలు కలిగిన రాజులను భారతదేశంలో విలీనం కమ్మని కోరాడు. వారు సానుకూలంగా స్పందించారు. అలా 3 సంస్థానాలు తప్ప దాదాపు అన్ని స్వదేశీ సంస్థానాలు భారతదేశంలో విలీనమయ్యాయి. విలీనం కావడానికి అంగీకరించని మూడు రాజ్యాలు (1) కాశ్మీర్ (2) జునాగఢ్ (3) హైదరాబాద్.

తమ భూభాగంలోకి చొచ్చుకువస్తున్న పాకిస్తాన్ చొరబాటుదారులను తరిమికొట్టడానికి సహకరిస్తే భారత్‌లో విలీనమవుతామని కాశ్మీర్ రాజు రాజా హరిసింగ్ ప్రతిపాదించాడు. జునగఢ్ రాజు పాకిస్తాన్ పారిపోగా, ఆ ప్రాంత ప్రజలు రెఫరెండం ద్వారా భారతదేశంలో విలీనం కావడానికి అంగీకరించారు. మరోవైపు సైనిక చర్య ద్వారా హైదరాబాద్‌ను విలీనం చేసుకున్నారు.

**3. స్వాతంత్ర్యానంతరం స్త్రీల సంక్షేమం లక్ష్యంగా రూపొందించిన చట్టాలేవి?**

**జవాబు:-** స్వాతంత్ర్యానికి పూర్వమే జాతీయ నాయకుల కృషి ఫలితంగా బ్రిటిష్ ప్రభుత్వం సమాజంలో స్త్రీల పరిస్థితిని దిగజార్చిన సతి, బాల్య వివాహాలు వంటి దురాచారాలను నిషేధించింది. వితంతు పునర్వివాహాలకు చట్టబద్దత కల్పించింది. స్వాతంత్ర్యానంతరం హిందూ వారసత్వ చట్టం మొదటిసారిగా స్త్రీలకు వారి తల్లిదండ్రుల ఆస్తిలో వాటా కల్పించింది. వరకట్న నిషేధం, స్త్రీల అక్రమ రవాణాలను నిరోధించుటకు చట్టాలు చేయబడ్డాయి. బాల్య వివాహాలను నిషేధిస్తూ చేసిన చట్టాన్నే 'శారదా చట్టం' అంటారు. తాజాగా గృహహింస నిరోధ చట్టం కూడా స్త్రీల సంక్షేమానికి ఉద్దేశించినదే.

**4. భారతదేశ విదేశాంగ విధానంలోని ప్రధానాంశాలేమిటి?**

**జవాబు:-** భారతదేశం తన విదేశాంగ విధానంలో ప్రధానంగా ఐదు సూత్రాలను అనుసరించింది. దీనినే 'పంచశీల'గా పేర్కొంటారు. అవి

1. భౌగోళిక సరిహద్దు, సార్వ భౌమత్వాలను పరస్పరం గౌరవించుకొనుట
2. పరస్పర దాడులు జరపకుండా ఉండుట
3. ఇతర దేశాల అంతర్గత వ్యవహారాల్లో కలగజేసుకోక పోవడం
4. సమానత్వం, పరస్పర సహకారం
5. శాంతియుత సహజీవనం

వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవడం, అలీనోద్యమ సూత్రాలను పాటించడం, ప్రపంచ శాంతి కొరకు నిరాయుధీకరణను ప్రచారం, వ్యాప్తి చేయడం అనే విధానాలను భారతదేశం అనుసరిస్తుంది.

**5. బంగ్లాదేశ్ ఏర్పాటులో భారతదేశ పాత్ర ఏమిటి?**

**జవాబు:-** చారిత్రకంగా బంగ్లాదేశ్ భారతదేశంలో ఒక భాగం. ఈ భూభాగంలో ముస్లింలు అధిక సంఖ్యలో నివసిస్తుండటం వలన దీనిని 1947లో దేశ విభజన సందర్భంగా పాకిస్తాన్‌లో కలుపబడింది. దాన్ని తూర్పు పాకిస్తాన్‌గా పిలిచేవారు. భౌగోళికంగా భారతదేశం పాకిస్తాన్‌ను రెండు అర్ధ భాగాలుగా అనగా తూర్పు, పశ్చిమ పాకిస్తాన్‌లుగా విభజించింది. ఈ రెండు ప్రాంతాల మధ్య భారతదేశానికి చెందిన 1200 మైళ్ళ భూభాగం ఉంది. ఈ భౌగోళిక విభజన కారణంగా ఆ రెండు భాగాల్లో పలు వైరుధ్యాలు ఏర్పడ్డాయి. తూర్పు పాకిస్తాన్‌లో స్వతంత్ర ప్రతిపత్తి కోసం ఉద్యమం ప్రారంభమైంది. ఆ ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోతున్న 'అవమిలీగ్' పార్టీ 1970-71 పాకిస్తాన్ ఎన్నికల్లో విజయం సాధించింది. కానీ యాహ్యాఖాన్ నాయకత్వంలోని సైనిక ప్రభుత్వం అధికార బదిలీకి అంగీకరించలేదు. అవమిలీగ్ సభ్యులను, నేతలను నిర్బంధించారు. 1971 మార్చిలో సైనిక పాలకులు తూర్పు పాకిస్తాన్‌పై దాడులు చేశారు. భీతావహ పరిస్థితులు ఏర్పడటంతో ఆ ప్రాంతం నుంచి అసంఖ్యాకంగా ప్రజలు భారత్‌లోకి ప్రవేశించారు. ఈ పరిణామం భారత ఆర్థిక వ్యవస్థకు భారంగా పరిణమించింది. దాంతో భారత్ పాకిస్తాన్‌తో సంప్రదింపులకు ప్రయత్నించింది. అది సఫలం కాలేదు. అనంతరం తూర్పు పాకిస్తాన్‌లో జరుగుతున్న స్వాతంత్ర్య పోరాటానికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ భారత్ పార్లమెంటు ఒక తీర్మానం చేసింది. తూర్పు పాకిస్తాన్ ప్రజలకు ఆర్థిక, రాజకీ, భౌతిక సహకారం అందించింది. దాంతో తమ అంతరంగిక వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటోందని పాకిస్తాన్ భారత్‌లోని 9 వాయుసేన స్థావరాలపై 1971 డిసెంబర్ 3న దాడులు చేసింది. తూర్పు పాకిస్తాన్ తరపున భారత్ కూడా యుద్ధంలోకి దిగింది. 13 రోజుల పాటు యుద్ధం జరిగిన తరువాత పాకిస్తాన్ ఓటమిని అంగీకరించింది. దాంతో 1971 డిసెంబర్ 16న భారతదేశం స్వతంత్ర బంగ్లాదేశ్‌ను గుర్తించింది.

### (సి) 2 మార్కుల ప్రశ్నలు

**1. 1947లో అవిభక్త భారతదేశంలో ఎన్ని రాష్ట్రాలున్నాయి? అవి ఏవి?**

**జవాబు:-** 1947లో అవిభక్త భారతదేశంలో 11 రాష్ట్రాలున్నాయి. అవి (1) అస్సాం (2) బెంగాల్ (3) బీహార్ (4) ఒరిస్సా (5) బొంబాయి (6) మద్రాస్ (7) యునైటెడ్ ప్రావిన్సెస్ (8) సెంట్రల్ ప్రావిన్స్ (9) పంజాబ్ (10) వాయువ్య సరిహద్దు ప్రాంత రాష్ట్రము (11) సింద్. వీటితో పాటు ఢిల్లీ, అజ్మీర్, మార్వార్, బ్రిటిష్ బెలూచిస్తాన్‌లు కేంద్ర

ప్రభుత్వ ఆధీనంలో ఉన్నాయి.

**2. 1956లో ఏర్పాటైన రాష్ట్రాలేవి?**

**జవాబు:-** 1956లో 14 రాష్ట్రాలు ఏర్పాటయ్యాయి. అవి:

(1) ఆంధ్రప్రదేశ్ (2) అస్సాం (3) బీహార్ (4) బొంబాయి (5) జమ్మూ, కాశ్మీర్ (6) కేరళ (7) మధ్య ప్రదేశ్ (8) మద్రాస్ (9) మైసూరు (10) ఒరిస్సా (11) పంజాబ్ (12) రాజస్థాన్ (13) ఉత్తరప్రదేశ్ (14) పశ్చిమ బెంగాల్ ఇవి కాకుండా (1) అండమాన్, నికోబార్ దీవులు (2) ఢిల్లీ (3) హిమాచల్‌ప్రదేశ్ (4) మణిపూర్ (5) త్రిపుర (6) లక్షదీవులు, మినికోయ్, అమిందివి దీవులు కేంద్ర పాలిత రాష్ట్రాలుగా ఏర్పడ్డాయి.

**(డి) 1 మార్కు ప్రశ్నలు**

**1. 1960లో బొంబాయి రాష్ట్రం ఏయే రాష్ట్రాలుగా విభజింపబడింది?**

**జవాబు:-** మహారాష్ట్ర, గుజరాత్

**2. సామాజిక పరిణామం అంటే ఏమిటి?**

**జవాబు:-** సమాజానికి చెందిన విభిన్న భావనలు, అంశాలు క్రమేణా కానీ, అకస్మాత్తుగా కానీ మారితే లేదా రూపాంతరం చెందితే దానినే సామాజిక పరిణామం (Social Transformation) అంటారు.

**3. సామాజిక చలనం అంటే ఏమిటి?**

**జవాబు:-** నిమ్న కులాలుగా పిలువబడే జనాభా ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగి ఉన్నతమైన సామాజిక స్థాయిని చేరుకోవడాన్ని సామాజిక చలనం అంటారు.

**4. జాతీయ సమైక్యత అంటే ఏమిటి?**

**జవాబు:-** దేశంలోని ప్రజలంతా వారి వారి మతాలు, భాషలు, వేరైనా తామంతా ఒక్కటే అనే భావనను కల్గి ఉండటాన్ని జాతీయ సమైక్యత అంటారు.

# <u>మోడల్ ప్రశ్న పత్రము</u>

**చరిత్ర**

**కాలం: 3 గం॥** **మొత్తం మార్కులు: 100**

---

**విభాగము-ఎ**

**సూచన: ఈ క్రింది వ్యాసరూప ప్రశ్నలలో 5 ప్రశ్నలకు సమాధానం వ్రాయండి.** **5×8=40 మా.**
**7వ ప్రశ్న తప్పనిసరిగా వ్రాయాలి.**

1) హరప్పా వారికి విదేశాలతో గల వర్తక వాణిజ్య సంబంధాలను గూర్చి వ్రాయండి.

2) గుప్తుల సారస్వత కళారంగాలకు జేసిన సేవ ఎట్టిది?

3) శ్రీకృష్ణ దేవరాయలు విజయనగర రాజులలో ఏవిధంగా గొప్పవాడు?

4) షేర్షా సూర్ ప్రవేశపెట్టిన సంస్కరణలేవి?

5) మధ్యయుగంలో జరిగిన సాహిత్యాభివృద్ధిని వివరింపుము.

6) స్వాతంత్ర్య సముపార్జనలో సుభాష్ చంద్రబోస్ వహించిన పాత్ర ఏమి?

7) మీకిచ్చిన పటంలో అశోక చక్రవర్తి సామ్రాజ్యంలోని ఈ పట్టణాలను గుర్తించండి.

ఎ) పాటలీపుత్రం బి) ఉజ్జయనీ సి) కళింగ డి) సాంచి

(లేదా)

అల్లాఉద్దీన్ ఖిల్జీ సామ్రాజ్యంలోని ఈ పట్టణాలను గుర్తించండి.

ఎ) ఢిల్లీ బి) దేవగిరి సి) చిత్తూర్ ఘడ్ డి) వరంగల్

**విభాగము - బి**

**II. ఈ క్రిందివానిలో ఏవేని తొమ్మిది ప్రశ్నలకు లఘువ్యాస సమాధానం వ్రాయండి.** **9×4=36 మా.**

8) జైన బౌద్ధ సిద్ధాంతములను పోల్చుము.

9) గుప్తుల కాలములో శాస్త్రసాంకేతిక శాస్త్రాల పురోభివృద్ధి గూర్చి వ్రాయండి.

10) భారతీయ సంస్కృతి మిశ్రమ సంస్కృతి అని ఎలా చెప్పగలవు?

11) బాల్బన్ రాజధర్మ స్వభావం.

12) మహమ్మద్ తుగ్లక్ రాజధాని మార్పిడి కార్యక్రమాన్ని ఎందుకు జేపట్టెను?

13) దీన్-ఇ-ల్లాహీ

14) మహారాష్ట్రుల విజృంభణకు గల కారణాలు వ్రాయండి.

15) బాక్లార్ యుద్ధ కారణాలు వ్రాయండి.

16) రాజసంక్రమణ సిద్ధాంతం వ్రాయండి.

17) 1857 తిరుగుబాటు ఫలితాలు ఏమిటి?

18) క్విట్ ఇండియా ఉద్యమము గూర్చి వ్రాయండి.

19) దివ్యజ్ఞాన సమాజం గూర్చి చర్చించండి.

**విభాగము - సి**

**III. ఈ క్రింది వానికి రెండు వాక్యాలలో సమాధానము వ్రాయండి.** **8×2=16 మా.**

20) రెండు ఉపనిషత్ గ్రంథాల పేర్లు వ్రాయుము.

21) వేదవాఙ్మయంలో చెప్పబడిన ధర్మమేమి?

22) ఏ సమూహాలు రాజపుత్రులని పిలువబడుచున్నాయి?

23) రాణా ప్రతాప్ సింగ్

24) తల్లికోట యుద్ధం

25) భక్తి ఉద్యమము

26) వల్లభాయ్ పటేల్

27) గాంధీ సిద్ధాంతాలు

**విభాగము - డి**

**IV. ఈ క్రింది వానికి ఒక వాక్యంలో (లేదా ఒకపదం)లో సమాధానం వ్రాయండి.** **8×1=8 మా.**

28) హరప్పా ప్రజలు పవిత్రంగా భావించిన ఏ వృక్షం నేటికినీ ఆరాధింపబడుచున్నది?

29) ఇండియా అనే పదము ................... అనే గ్రీకు పదము నుండి ఆవిర్భవించినది?

30) "తారిఖ్-ఇ-ఫిరోజ్ షాహి రచించినది ఎవరు?

31) షేర్షా స్థాపించిన "సరాయిల"ను ప్రస్తుతం ఏ పేరుతో పిలుస్తున్నారు?


32) 'సిరి' కోట నిర్మాత ఎవరు?

33) రామకృష్ణ మిషన్ ఎప్పుడు స్థాపించబడినది?


34) గోఖలే మితవాది తిలక్ .................. వాది.

35) ఉక్కు మనిషి అను బిరుదెవరికి గలదు?


. . . . .




1. సింధూనది
2. థార్ ఎడారి
3. ఆరావళి
4. వింధ్య
5. సాత్పుర
6. గంగానది
7. ఉత్తర మైదానాలు
8. బ్రహ్మపుత్ర
9. దక్కన్ పీఠభూమి
10. తూర్పు, పశ్చిమ కనుమలు





1. సోన్‌నది లోయ
2. గంగా
3. బుద్ధపుష్కర్
4. బెలాన్ నది
5. చోటా నాగపూర్ పీఠభూమి
6. మిద్నపూర్
7. సింగ్‌భమ్‌జిల్లా
8. నర్మదానది
9. కర్నూలు
10. తుంగభద్ర





1. బర్జహోమ్ 2. చిర్‌సండ్ 3. మస్కీ

4. సంగన్ కల్లు 5. బ్రహ్మగిరి 6. ఉట్నూరు





1. ఆహార్ 2. మాల్వా 3. నాసిక్ 4. జోర్వే

5. దైమాబాద్ 6. ఇన్‌యామ్‌గన్ 7. మస్కి 8. మహిషదల్ 9. చిరాండ్





1. హరప్పా
2. మొహంజదారో
3. చాన్హుదారో
4. లోథల్
5. కాలిబంగన్
6. బనవాలి





1. గంగానగర్
2. హస్తినాపూర్
3. అహిచ్ఛత్ర
4. మధుర
5. జైపూర్
6. ఉజ్జయిని
7. భోపాల్
8. జబల్‌పూర్
9. వారణాసి
10. లక్నో
11. శ్రావస్తి
12. శ్రీలంక


**షోడశ (పదహారు) మహాజనపదాలు**





1. కాంభోజ
2. గాంధార
3. కురు
4. మత్స్య
5. సౌరాష్ట్ర
6. అవంతి
7. చేది
8. మల్ల
9. పాంచాల
10. కోసల
11. వత్స
12. కాశి
13. మగధ
14. అంగ
15. వజ్జి
16. అశ్మక్
17. బంగాళఖాతం
18. అరేబియాసముద్రం
19. లక్షదీవులు
20. శ్రీలంక
21 హిందూ మహా సముద్రం
22. అండమాన్ నికోబార్ దీవులు.





**అలెగ్జాండర్ యొక్క భారతదేశ మార్గము :** 1. కాస్పియన్ సముద్రం 0, 2. అరళ్‌సముద్రం, 3. సాగ్దియానా, 4. నల్ల సముద్రం, 5. మాసిడోనియా, 6. మధ్యధరా సముద్రం, 7. మెసపోటేమియా, 8. అస్సీరియా, 9. పార్థియా. 10. అలెగ్జాండర్ మార్గము, 11. బాక్ట్రియా, 12. తక్షశిల, 13. గాంధార, 14. పెర్సిపోలిస్, 15. పర్షియా, 16. పర్షియా అగాధం, 17. సిరియా, 18. బాబిలోన్ 19. బాబిలోనియా 20. అరేబియా, 21. ఎర్రసముద్రం, 22. ఈజిప్ట్ 23. లిబియా 24. భారత్, 25. సుసా


అశోకుని సామ్రాజ్యం
250 BC
హిందూ కుష్
మంజీర
కాబూల్
కాశ్మీర్
తక్షశిల
కాందహార్
టిబెట్
తొప్రా
ఇంద్రప్రస్థ
శ్రవస్తి
నేపాల్
అశోకుని సామ్రాజ్యం
గెద్రోసియా
బెలుచిస్తాన్
కపిలవాస్తు
ప్రయాగ
పాటలిపుత్ర
సారనాథ్
కాశి
మగధ
మాల్వా
ఉజ్జయిని
సాంచి
తామ్రలిప్తి
సౌరాష్ట్ర
గిర్‌నార్
భోజాస్
పులిందాస్
తొసలి
సొపార
రస్తికాస్
ఆంధ్రాస్
కళింగ
అరేబియన్ సముద్రం
మస్కి
సిద్ధపుర
వనవాసి
బంగాళాఖాతం
సత్యపుత్ర
చోళులు
కేరళపుత్రులు
పాండ్యాస్
తమ్రపర్ని
హిందూ మహా సముద్రం





**మధ్య ఆసియా సంబంధాలు**


**క్రీ.పూ. 200 – క్రీ.శ. 300**




**ప్రస్తుత భారతదేశ సరిహద్దు**

1. గాంధార
2. కనిష్క సామ్రాజ్యం
3. మథుర
4. సత్రాపీలు
5. మాల్వ
6. ఉజ్జయని
7. శాతవాహనలు
8. చోళులు
9. చేర
10. పాండ్య
11. ఒడిసా


గుప్తుల సామ్రాజ్యం
GUPTA EMPIRE
ఢిల్లీ
మథుర
అయోధ్య
సాంచీ
ఉజ్జయిని
పాటలీపుత్ర
వకటకాస్
వేంగి
అరేబియా సముద్రం
బంగాళాఖాతం
గంగ్సా
పల్లవులు
అండమాన్ నికోబార్ దీవులు
పాండ్య
శ్రీలంక
హిందూ మహా సముద్రం




1. కపిక 2. పురుషపురం 3. కాశ్మీరు 4. స్థానేశ్వర్ 5. ఇంద్రప్రస్త


6. గంగా 7. జమున 8. సింధ్ 9. గూర్జరాస్ 10. కచ్ఛ

11. వల్లభి 12. ఐహోలు 13. వాతాపి 14. చేర రాజ్యం 15. పాండ్యరాజ్యం


16. చోళ రాజ్యం 17. పల్లవులు 18. తూర్పు చాళుక్యులు

19. కళింగ రాజ్యం 20. కామరూప 21. నేపాల్


# MAPS





BABAR'S EMPIRE
1530
Samarkhand
FARGHANA
Balkh
BADAKHSHAN
KHORASAN
Herat
AFGHANISTAN
Kabul
Ghazni
Kandahar
PESHAWAR
KASHMIR
Attock
Sialkot
Lahore
Ambala
Samana
Panipat
RAJASTHAN
Marwar
Delhi
Amarkot
Ajmer
KANWAH
Agra
Ranthambhar
Chittor
GUJARAT
Chanderi
Jaunpur
Gaur
MALWA
Kalinjar
Chunar
Sasaram
BENGAL
KHANDESH
GONDWANA
BERAR
AHMADNAGAR
GOLKONDA
BIDAR
ORISSA
BIJAPUR
ARABIAN SEA
BAY OF BENGAL
VIJAYANAGARA EMPIRE
CEYLON
Boundary OF The Empire



SHER SHAH'S EMPIRE - 1545
AFGHANISTAN
Kabul
Kandahar
Attock
Rohtas
Multan
Panipat
Bikaner
Delhi
Amarkot
Ajmer
Agra
Bilgram
Jaunpur
ABU
Chittor
Gwallior
Kanuj
Chausa
Hajipur
GUJARAT
Udaipur
Chandari
Kalinjar
Chunar
Rajmahal
Sasaram
Gaur
Rohtasgarh
Ujjain
REWA
Chinsura
KHANDESH
BERAR
GONDWANA
ORISSA
AHMADNAGAR
GOLKONDA
BIJAPUR
VIJAYANAGARA EMPIRE
ARABIAN SEA
BAY OF BENGAL
CEYLON
Boundary OF The Empire



AKBAR'S EMPIRE
1605
TRANS-OXIANA
Herat
AFGHANISTAN
Hindukoh
Kabul
Peshawar
Srinagar
Ghazni
Attock
Khandahar
Sialkot
Lahore
KANGRA
Matsang
Multan
Panipat
Bhakkar
Delhi
Fatehpursikri
Agra
Amarkot
Ajmer
Chittor
Kanuj
Chunar
Ujjain
Sasaram
Tanda
GUJARAT
Baroda
Burhanpr
Asirgarh
Surat
Ratanpur
GONDWANA
Sonargaon
Daulatabad
Ahmadnagar
Nander
AHMADNAGAR
BIDAR
BIJAPUR
GOLKONDA
Rajamundry
Raichur
GOA
ARABIAN SEA
POLY GARS
Kanchi
BAY OF BENGAL
Tanjore
CEYLON
Boundary OF The Empire
Semi-independent kingdoms


AURANGAZEB'S EMPIRE - 1707
AND
EUROPEAN SETTELMENTS.
Kabul
Peshawar
KASHMIR
Kandahar
Lahore
SIKHS
Multan
Delhi
JATS
Mathura
RAJPUTS
Narnaul
Agra
Jaipur
SATNAMIS
Ajmer
Allahabad
Chittor
BUNDELAS
Patna
Ahmadabad
Chandranagore (F)
Dacca
Surat (B)
Daulatabad
Diu (P)
Daman (P)
Aurangabad
Calcutta (B)
Bassein (P)
Ahmadnagar
Bombay (B)
Balasore
Chittagong
Raigarh
MARATHAS
GOLKONDA
Yanam (F)
ARABIAN SEA
Machilipatnam
BAY OF BENGAL
GOA (P)
BIJAPUR
Pulicat (D)
MADRAS (B)
Sadras (D)
Pondicherry (F)
St David (B)
Mahe (F)
Nagapatam (D)
Calicut
Tanjore
Cochin (D)
Madurai
Boundary OF The Empire


MAHARASHTRA
BAGLANA
Daman
Bassein
Salssette
Bombay
Chaul
Janjira
Chandur
Daulatabad
Aurangabad
Kalyan
Ahmadnagar
Kirkee
Poona
Rajgarh
Satara
Kalyani
Golkonda
Bijapur
Kolhapur
ARABIAN SEA
GOA
Karwar
Bellary
Sira
Bangalore
Vellore
Madras
Arni
Gingi
Pondicherry
Porto novo
Tanjore
Madhura
Quilon
BAY OF BENGAL
CEYLON
SHIVAJI'S EMPIRE -1680
Sivaji's Territories
Maharashtra


BRITISH POSSESSIONS
[WELLESLEY]-1805
Kabul
KASHMIR
Peshawar
AFGHANS
R. Jhelum
R. Chenab
Lahore
R. Ravi
R. Sutlej
Multan
Cis-sutlej
Bahawalpur
TIBET
Rampur
NEPAL
Delhi
OUDH
Lucknow
RAJPUTS
SIND
Gorakhpur
HOLKAR
SINDHIA
GAIKWAR
Allahabad
Benares
BIHAR
MARATAS
BENGAL
Broach
BHONSLA
Nagapur
Calcutta
Surut
R. Tapti
Diu (P)
Bassein
Assaye
Cuttack
Salsette (B)
Bombay (B)
Poona
R. Godavari
ARABIAN SEA
PESHWA
NIZAMS TERRITORIES
Satara
NORTHERN SARKARS
R. Krishna
GOA (P)
Bellary
Yanam (F)
BAY OF BENGAL
KARNATAKA
Cuddapah
MYSORE
COORG
Madras
CARNATIC
Calicut
COCHIN
Tanjore
Karikal
BRITISH EMPIRE
TRAVANCORE
CEYLON


BRITISH
EMPIRE
[DALHOUSIE] - 1856
KABUL
AFGHANISTAN
KASHMIR
INDEPENDENT PATHAN TRIBES
PUNJAB
TIBET
PATIA LA
BAHAWALPUR
RAMPUR
DELHI
RAJPUTANA
KHAIRPUR
AJMER
Jaipur
Karauli
OUDH
NEPAL
SIKKIM
BHUTAN
SIND
SINDHIA
JALAUN
ASSAM
JHANSI
ALLAHABAD
BIHAR
CUTCH
BHOPAL
REWA
BENGAL
TIPPERAH
BURMA
GUJAR AT
UDAIPUR
Diu (P)
BERAR
NAGPUR
Sambal pur
DAMAN (P)
Calcutta
ARAKAN
NIZAM OF HYDERABAD
BOMBAY (B)
Satara
HYDERABAD
ARABIAN SEA
yanam (F)
GOA (P)
BAY OF BENGAL
MANGALORE
MYSORE
MADRAS
MADRAS
CALICUT
PONDICHERRY (F)
COCHIN
KARIKAL (F)
TRAVAN CORE
CEYLON
BRITISH EMPIRE


THE
INDIAN UNION
AND
PAKISTAN
15th, AUGUST, 1947.
AFGHANISTAN
Kabul
KASHMIR
JAMMU
Srinagar
WEST PUNJAB
EAST PUNJAB
TIBET
Quetta
Lahore
Bikaner
Delhi
WEST PAKISTAN
RAJPUTANA
Jaipur
Sind
AJMER
UNITED
Gwalior
PROVINCES
NEPAL
Katmandu
Sikkim
BHUTAN
Lucknow
Assam
Karachi
Allahabad
Patna
Manipur
CENTRAL INDIA
CENTRAL
BIHAR
EAST PAKISTAN
Dacca
BURMA
EASTERN STATES
Nagpur
BERAR
PROVINCES
Daman (P)
BOMBAY
ARABIAN SEA
Bombay
Bastar
Cuttack
HYDERABAD
GOA (P)
MYSORE
yanam
MADRAS
Bangalore
BAY OF BENGAL
Madras
Mangalore
Laccadive Islands
Pondicherry
Calicut
Karikal
Cochin
CEYLON